సాహితీ
నవ సౌరభాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
23-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 234, పేజీలు : 10+6 వెల : 6.50

మహిళా కోటా బిల్లును వెంటనే అమలు చేయాలి: రాహుల్

ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

5లో

# సిఐడి కస్టడీకి చంద్రబాబు

## నేడు, రేపు ప్రశ్నించనున్న అధికారులు
## రాజమండ్రి సెంట్రల్ జైలులోనే విచారణ
## ఫొటోలు, విడియోలు విడుదల చేయొద్దు
## సీల్డ్‌కవర్‌లో నివేదిక ఇవ్వాలని సూచన
## రిమాండ్ రెండు రోజులు పొడిగింపు

**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో నేరారోపణ ఎదుర్కొంటున్న చంద్రబాబుకు ఏసీబీ కోర్టు రెండు రోజుల సీఐడీకస్టడీ అనుమతిని ఇస్తూ తీర్పు చెప్పింది,నిబంధనలకు లోబడి ఆయనను రేపు, ఎల్లుండి కస్టడీకి తీసుకుని విచారించాలని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది.చంద్రబాబున్యాయవాది,సీఐడీ న్యాయవాది విచారణలో ఉండాలని ఏసీబీ న్యాయమూర్తి వెల్లడించారు.కేవలం రెండు రోజుల పాటు చంద్రబాబు కోర్టు ఆదేశాలకు అనుగుణంగా విచారించాలని ఆదేశించింది.ఆయనను ఐదు రోజులు కస్టడీ అప్పగించాలని సీఐడీ కస్టడీ పిటిషన్‌లో కోరింది. రాజమండ్రి సెంట్రల్ జైలులోనే విచారించాలని ఏసీబీ న్యాయమూర్తి ఆదేశించారు. విచారణ ఫోటోలుగాని,విడియోలుగాని బయటకు రాకూడదని హెచ్చరించారు. విచారణంశాలను సీల్డు కవర్‌లో అప్పగించాలని న్యాయమూర్తి ఆదేశించారు.తొలుత చంద్రబాబును సీఐడీ కస్టడీకి అనుమతించిన న్యాయమూర్తి ఆయనను ఎక్కడ విచారిస్తారని ప్రశ్నించారు.ఆయన ప్రస్తుతమున్న జైలులో విచారిస్తామని సీఐడీ అధికారులు తెలిపారు.సీఐడీ అధికారుల వివరాలు తనకు తెలిపాలని కోరారు.ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విచారణకు అనుమతించారు. ఆదివారం సాయంత్రం కస్టడీ ముగిసిన తరువాత విడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరు పరచాలని న్యాయమూర్తి ఆదేశించారు.

**చంద్రబాబుతో వర్చువల్‌గా మాట్లాడిన న్యాయమూర్తి:** కస్టడీ పిటిషన్‌పై తీర్పు ఇవ్వడానికి ముందు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి హిమబిందు రిమాండ్‌ను రెండురోజులుపాటు పొడిగిస్తూ ఆదేశాలు జారీచేసారు.ఈ సందర్భంలో ఆమె చంద్ర ≫2




# క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

## తనను కస్టడీకి అనుమతించవద్దని కోరిన చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీశాసనసభలో విపక్షనేత చంద్రబాబుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురయింది.ఆయన స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది.ఈ కేసునపై శుక్రవారం హైకోర్టు ధర్మాసనం న్యాయమూర్తి క్వాష్ పిటిషన్ డిస్మిస్డ్ అంటూ ప్రకటించారు.తన ఆసనం నుంచి లేచి వెళ్లిపోయారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏపీ అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు నాయుడుపై సీఐడీ ఇటీవల కేసునమోదు చేసింది.ఆయనకు విజయవాడ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి హిమబిందు 14రోజుల రిమాండ్ విధించారు.దీంతో చంద్రబాబ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నివాసానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనను సత్కరిస్తున్న మహిళలు

## కొత్త ప్రజాస్వామ్య వ్యవస్థకే
# మహిళాబిల్లు తెచ్చాం
## - ప్రధాని నరేంద్ర మోడీ
### పిఎంను అభినందించిన మహిళలు, ఎంపీలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** మహిళా రిజర్వేషన్ బిల్లు సాధారణ బిల్లు కాదని, నవీనభారతావని కొత్త ప్రజాస్వామ్య వ్యవస్థ నిబద్ధతను స్పష్టంచేస్తోందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఉభయ సభల్లో ఆమోదంపొంది చట్టరూపంలోకి వస్తున్న తరుణంలో పార్లమెంటులోని మహిళా ఎంపిలందరూ ప్రధానిమోడీని కలిసి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి మహిళామోర్చా ఆధ్వర్యంలో బిల్లు ఆమోదం పొందడంపై అభినందన కార్యక్రమం కూడా ఏర్పాటుచేసారు. పూర్తిమెజార్టీతో ఉన్న పటిష్టమైన ప్రభుత్వం ఉంటే సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లుసైతం ఆమోదం పొందు తుందనడానికి మహిళా రిజర్వేషన్ బిల్లు నిదర్శనమన్నారు. ఎన్డీయే ప్రభుత్వం మహిళాసాధికారత ≫2

# అసెంబ్లీలో మళ్లీ అదే సీన్

## గందరగోళంతో ఆరంభమైన సభ
### చంద్రబాబు కుర్చీపై నిలబడటం కాదు, కూర్చోండి అని బాలకృష్ణతో అన్న మంత్రి అంబటి
### మిగిలిన సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన టిడిపి సభ్యులు



స్పీకరు తమ్మినేని సీతారామ్, శాసనసభలో విజిల్ వేస్తున్న బాలకృష్ణ, స్పీకరు పోడియం వద్ద ఆందోళన చేస్తున్న టిడిపి సభ్యులు


**విజయవాడ,సెప్టెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశంలో రెండవ రోజైన శుక్రవారం నిన్నటి దృశ్యాలు చోటు చేసుకున్నాయి.సవాళ్ళు,ప్రతిసవాళ్ళు చోటు చేసుకున్నాయి.టీడీపీ ఎంఎల్‌ఏల సస్పెన్షన్ల పర్వం కొనసాగింది.వీటిని నిరసిస్తూ టీడీపీలో పలువురు సభ్యులు సభను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి.బిగ్గరగా నినాదాలు చేసుకుంటూ బయటకు వెళ్ళారు.ఇక నేటి సభలో ప్లకార్డుల ప్రదర్శిస్తూ టీడీపీ సభ్యులు స్పీకరు తమ్మినేని సీతారామ్‌పై కాగితాలు చించి ఆయనపై వేసారు.ఫైళ్ళను విసిరారు.ఆయనను పూర్తిగా చుట్టుముట్టి చంద్రబాబు అక్రమ అరెస్ట్ వ్యవహారంలో తాము ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చకు పట్టుబట్టారు.సైకో సీఎం జగన్,చంద్రబాబును బేషరత్తుగా విడుదల చేయాలంటూ నినాదాలు చేసారు.దాంతోవారిపై వైకాంగ్రెస్ సభ్యులు విరుచుకుని పడ్డారు. దీంతో సభ ఆరంభం నుంచే అంతా రచ్చరచ్చగా కొనసాగింది.ఈ పరిణామాల నడుమ టీడీపీ సభ్యుల వైఖరిపై సిఎం జగన్ తీవ్ర అహసనం ప్రదర్శించారు.ఒక పక్క పోడియం వద్ద టీడీపీ శాసనసభ్యులు ఆందోళన చేస్తుంటే సభ కార్యకలపాలకు ఆటంక కలిగిస్తూ ఈలలు(విజిల్స్) వేసారు.వారి చర్యలపై వైకాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు తీవ్ర స్వరంతో తిప్పికొట్టారు. నిన్న మీసాలు, తొడగొట్టావు,ఇప్పుడు ఈలలు వేస్తున్నావు.మీ బావ బండారంబయట పడుతుందని భావిస్తున్నావా? అంటూ పలువురు అధికార పార్టీ ఎంఎల్‌ఏలు వ్యాఖ్యానించారు. మంత్రి అంబటి రాంబాబు సభలో లేచి నిలబడి మాట్లాడుతూ బాలకృష్ణ,గోరంట్ల బుచ్చయ్యచౌదరి, గద్దె రామ్మోహనరావులు విజిల్స్ వేయడాన్ని తప్పుపట్టారు. హిందుపురం ఎంఎల్‌ఏ బాలకృష్ణ విపక్షనేత చంద్రబాబు కుర్చీ ఎక్కి నిలబడటాన్ని ప్రస్తావిస్తూ బాలకృష్ణగారు అది చంద్రబాబు కుర్చీ,దానిపై నిలబడటం కాదు అంటూ బిగ్గరగా వ్యాఖ్యానించారు.బాలకృష్ణ తన తండ్రిని చంద్రబాబు వెన్నుపోటు పొడిచి ఆయన పదవి లాక్కొన్న అంశాన్ని గుర్తు చేసుకొండి చంద్రబాబు సీట్లో కూర్చోండి అంటూ వ్యాఖ్యానించారు.ఈక్రమంలో 10నిమిషాలపాటు స్పీకరు ≫2

# ఇంజినీరింగ్‌లో 77% సీట్ల భర్తీ

## సాంకేతిక విద్యా కమిషనర్ చదలవాడ నాగరాణి



**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీరింగ్ కళాశాలల్లో 77శాతం సీట్లు భర్తీ అయ్యాయి.సాంకేతిక విద్యాకమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపిన సమాచారాన్ని అనుసరించి రెండో విడుత కౌన్సెలింగ్‌లో కలిపి ప్రభుత్వ.ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు,ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో మొత్తం 1,21,997 కన్వీనరు కోటాసీట్లుండగా 94,407 సీట్లు భర్తీ అయ్యాయి.ప్రభుత్వవర్శిటీ కళాశాలల్లో 7,531సీట్లుండగా 5,513 మంది ప్రవేశాలు పొందారు,ప్రైవేటుకళాశాలల్లో 1,10,343 సీట్లుకుగాను 85,111 భర్తీ అయ్యాయి. ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో 4,123 సీట్లుండగా 3,783 మంది ప్రవేశాలు పొందారు.కేవలం రెండో విడతకు ≫2






# తెలుగు రాష్ట్రాలకు మరో రెండు 'వందే భారత్'లు

## రేపు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులలో భాగంగా తాజాగా ఈనెల 24న తెలుగు రాష్ట్రాల్లో కాచిగూడ-యశ్వంతపూర్-కాచిగూడ, విజయవాడ-చెన్నై-విజయవాడల మధ్య మరో రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రవేశ పెడుతున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. కాచిగూడ-యశ్వంతపూర్- కాచిగూడ,విజయవాడ-చెన్నై-విజయవాడల మధ్య తిరిగే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈ మార్గాల్లో అత్యధిక వేగంతో తిరిగే తొలిరైళ్లుగా అధికార ప్రతినిధి తెలిపారు. ఈ నెల 24 న్యూఢిల్లీ నుంచి వీడియో లింక్ ద్వారా జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభిస్తుండగా, ఈకార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, సహాయమంత్రులు రావుసాహెబ్ దానారావు పాటిల్, దర్శన్ విక్రమ్‌జర్దోదస్ పాల్గొంటుండగా, కాచిగూడ రైల్వే స్టేషన్‌లో జరిగే కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై ≫2

# తేదీ లేకుండా ఒప్పందమా?

## 'స్కిల్ స్కాం'లో అవినీతి కప్పి పుచ్చేందుకు చంద్రబాబు యత్నించారు: ఆర్థిక మంత్రి బుగ్గన



**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** అవినీతికి అత్యంత సునాయాసంగా కప్పి పుచ్చేందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నించారని ఏపీ ఆర్థికశాఖ,సభావ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేసారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో టెండర్లు విధానం లేకుండా నామినేషన్స్ ఆధారంగా డొల్ల కంపెనీలకు ప్రాజెక్ట్‌ను అప్పగించారన్నారు.ఇక చేసేది దొంగతనం అందులో కూడా తన మార్కు ఉండే విధంగా చంద్రబాబు వ్యవహరించారన్నారు.పైగా చంద్రబాబును చూసి ఆ కంపెనీ వచ్చిందని చంద్రబాబు చెబుతున్నారన్నారు.శుక్రవారం ఏపీ అసెంబ్లీలో మూడు కీలక బిల్లులను ఆమోదించారు.శాసనసభలో ఆరంభంలోనే ప్రశ్నోత్తర సమయంలో టీడీపీ ఎంఎల్‌ఏ చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై చర్చకు వాయిదా తీర్మానం స్పీకరుకు అందించారు. ఆయన తిరస్కరించడంతో సభలో టీడీపీ ఆందోళనకు దిగింది.ఈ సమయంలో బుగ్గన స్కిల్ స్కామ్‌పై స్వల్పకాలిక చర్చ జరుపుతున్నట్లు ప్రకటిం చారు. టీడీపీ సభ్యుల్లో కొందరు సస్పెండ్ కావడంతో ఆ పార్టీ ఎంఎల్‌ఎలంతా సభ బయటకు వెళ్ళారు.ఈ క్రమంలో స్కిల్ స్కామ్‌పై ఏపీ శాసనసభలో స్వల్పకాలిక చర్చజరిగింది.ఈ సందర్భంగా బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ తేదీ అనేది లేకుండా ఈ వ్యవహారంలో ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. తేదీ లేకుండా ఒప్పంద చేసుకోవడం విడ్డూరంఅన్నారు.2015-16లో రూ.371కోట్లువిడుదల చేసారన్నారు.డిజైన్‌టెక్‌అనేది డొల్లకంపెనీ అన్నారు. ఎంఒయు ≫2



శుక్రవారంరాత్రి గరుడ సేవకు పోటెత్తిన భక్తులు

# సకలం 'గరుడ' మయం!

## ఏడుకొండలవాడి వాహనసేవకు పెద్దసంఖ్యలో భక్తులు
## మధ్యాహ్నానికే నిండిన గ్యాలరీలు

**పి.పద్మనాభమ్/తిరుమల**

ఏదాడిలో తొమ్మిదిరోజులు జరిగే ఏడుకొండలస్వామి బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన 108వైష్ణవ దేశాలలో ఎంతో ప్రాధాన్యత ఉన్న గరుడసేవకు భక్తులు అశేషంగా తరలిరావడం పరిపాటి. శ్రీనివాసుడికి జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు శుక్రవారం రాత్రి జరిగిన గరుడవాహనసేవకు దక్షిణాది రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. మాఢవీధుల్లోని 200గ్యాలరీల్లోనే దాదాపు 2లక్షలమంది భక్తులు కూర్చున్నారు. తమిళభక్తులకు అత్యంతపవిత్రమైన పెరటాసిమాసం తొలి శనివారం కూడా ≫2

23-09Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:21 AM Page 1





శుక్రవారం తిరుమలలో భక్తుల రద్దీని పర్యవేక్షిస్తున్న పోలీసు అధికారులు

# సకలం 'గరుడ' మయం!

≫ కలిసి రావడంతో ముందురోజే లక్షలాదిమంది భక్తులు తిరుమలకు చేరుకున్నారు. గరుడసేవపై సర్వాలంకార భూషితుడైన మల యప్పను వీక్షించి తమ కోర్కెలు చెబుదామని విచ్చేసిన భక్తులతో మధ్యాహ్నం 12గంటలకే తిరుమల మాఢవీధులు భక్తులతో నిండిపోయాయి. బ్రహ్మోత్స వాలకు శుభముహూర్తం ఖరారైన రోజుల్లోనే గరుడసేవ రద్దీ నెలరోజుల ముందుగానే ఊహించిన టిటిడి అధి కారులు ఆ దిశగా అన్ని చర్యలు ,ఏర్పాట్లు చేప ట్టారు. మరీ ప్రస్తుత ధర్మకర్తలమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి అనుభ వజ్ఞులు కావడంతో మాఢవీధుల్లోకి భక్తులు చేరు కునేలా ప్రవేశ మార్గాల గేట్లను సూచిస్తూ బోర్డులు ఏర్పాటుచేయడం, ప్రసారసాధనాల ద్వారా ప్రకటిం చడం జరిగింది. అనూహ్యంగా వచ్చిన భక్తుల సం ఖ్యతో మాఢ వీధులు పూర్తిగా నిండిపోయాయి. మధ్యాహ్నం 12గంటలకు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2లక్షల మంది భక్తులు నిండిపోయారు. వెలుపల ఉన్న భక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవడానికి పోలీసులతో రాంభగీచా విశ్రాంతి గృహాలు, లేపాక్షి కూడలి, వరాహస్వామి గేట్, పడమరమాఢవీధి గేట్ల వద్ద కొంత అసౌకర్యానికి గురయ్యారు. సుమారు70 వేలమందివరకు భక్తులు తిరుమల లోనే పలు చోట్ల వెలుపల వేచివున్నారు. 3గంటల సమయంలో ఏకంగా గ్యాలరీలను టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి మాఢవీధుల్లో వేచివున్న భక్తులను పలకరించి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మోత్స వాల్లో దాదాపు ఐదు వేలమంది పోలీసుఅధికారులు, సిబ్బంది బందో బస్తు నిర్వహించారు. ముందుగానే 6లక్షల లడ్డూ లు సిద్ధం చేసి నిల్వ వుంచుకోవడంతో భక్తులకు లడ్డూప్రసాదాల కొరత రానీయలేదు. అల్పాహారం గా రెండులక్షలకుపైగా పులిహోర ప్యాకెట్లు, పాలు, కాఫీ, సుండల్, కిచిడీ పంపిణీ చేశారు. దాదాపు 1,500మంది శ్రీవారిసేవకులు, టిటిడి అధి కారు లు భక్తులసేవలో తరించారు. సేవాభావంతో విధు లునిర్వహించిన అధికారులను అభినందించారు.

**అలిపిరి వద్ద ఆగిపోయిన వాహనాలు:** గరుడసే వరోజు తిరుమలకు పూర్తిగా ద్విచక్రవాహనాలను నిషేధించిన టిటిడి ,పోలీసు అధికారులు సాయం త్రం 4గంటలకేనాలుగుచక్రాల వాహనాలను కూడా అలిపిరి వద్ద ఆపివేశారు. తిరుమలలో 40ప్రాం తాల్లో పార్కింగ్ సదుపాయం 12వేల వాహనాలకు మాత్రమే సరిపోయింది. ఈ కారణంగా సుదూర ప్రాంతాల నుంచేగాక తిరుపతి పరిసరాల్లోని భక్తులు కూడా తమతమ వాహనాలను అలిపిరిలోనే ఆపివేసి ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి తిరుమలకు చేరుకోవాల్సి వచ్చింది. తిరుమలలో పలుప్రాం తాల్లో భక్తులకు వీలుగా జర్మన్‌షెడ్లు ఏర్పాటుచేసి ఎల్ఇడి స్క్రీన్లు ద్వారా గరుడసేవ వీక్షించేలా వసతులు కల్పించారు. ఈ ఏడాది అదనంగా మరో 50వేలమంది భక్తులకు ఆలయం ఎదురుగా వున్న గ్యాలరీల్లో, తూర్పు మాఢవీధి గ్యాలరీల్లోనికి భక్తు లను రాత్రి 9గంటల తరువాత అనుమతించి వాహనసేవ వీక్షించేలా పోలీసులు చక్కగా సేవ లందించారు.

# సిఐడి కస్టడీకి చంద్రబాబు

≫బాబుతో వర్చువల్‌గా మాట్లాడారు. చంద్ర బాబుకు జైలు ఎటువంటి సౌకర్యాలున్నది అడి గారు.ఆయనకు ఆహారం,భద్రత అంశాల్లో అం దుతున్న చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అసౌకర్యం ఉన్నా తనకు తెలపాలని కోరారు. ఆయనను సీఐడీ కస్టడీ కోరుతున్నట్లు న్యాయమూర్తి చంద్రబాబుకు తెలిపారు. తాను ఈ కేసుతో సంబంధంలేని వ్యక్తినని చంద్రబాబు న్యాయమూర్తికి తెలిపారు. తనను కస్టడీకి అనుమతించవద్దని కోరారు.కేవలం తనపై రాజకీయ కక్షలతోనే తనను కేసులో ఇరికించారని చంద్రబాబు ఆమెకు తెలిపారు.చంద్రబాబుకు రిమాండ్‌లో ఏటువంటి ఇబ్బంది వచ్చిన వెంటనే తనకు దృష్టికి తీసుకుని రావొచ్చునని వివరించారు. అనంతరం ఆమె కస్టడీ పిటిషన్‌పై తీర్పు వెలువరించేందుకు సిద్ధమవ్వగా,హైకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీర్పు వస్తుందని ఆయన తరపు న్యాయ వాదులు తెలియజేసారు. దాంతో న్యాయమూర్తి హైకోర్టు క్వాష్ కోర్టులో తీర్పు అనంతరం చంద్ర బాబు కస్టడీ పిటిషన్‌పై తీర్పును ఇచ్చారు.

## క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

≫ చేసారు. ఏపీ హైకోర్టులో వాదనలు మూడు రోజుల క్రితం జరిగాయి.ఈ కేసులో దాదాపు అయిదుగంటల పాటు వాదనలు కొనసాగాయి.ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వు చేసినట్లు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రకటిం చింది. రెండు రోజుల్లో తీర్పు వెల్లడించనున్నట్లు తెలిపింది.ఈ కేసులో ఇరుపక్షాల తరుపున ఐదుగురు న్యాయవాదులు వాదనలు వినిపించారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ అసలు ఈ కేసులో అవకతవకలు జరిగిందనడానికి ఆధారాలు ఎక్కడ, డబ్బులు పోయాయని సీఐడీ ఆరోపించిం దని,అదే నిజమైతే డబ్బు ఎక్కడికి వెళ్ళిందో ఆధా రాలు చూపకపోవడం నైపుణ్య కేంద్రాలు ఇప్పటికి తెరిచే ఉండటం, వాటిలో యువతకు శిక్షణ సైతం కొనసాగుతున్న పరిస్థితులను చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టుకు వివరించారు.రాజకీయ కోణంలో కుట్రపూరితంగా ఈ కేసులో చంద్ర బాబును ఇరికించారని హైకోర్టు దృష్టికి తీసు కెళ్ళారు.ఈ కేసులో ఫిర్యాదే ఓ అభూత కల్పని అని,ఎఫ్ఐఆర్ చట్టవిరుద్ధంగా ఉందంటూ చంద్ర బాబు తరపు న్యాయవాదులు హరీశ్ సాల్వే,సిద్దార్ లూద్రా హైకోర్టు ధర్మాసనం ముందు తమ వాద నలు వినిపించారు. సీఐడీ తరపున వర్చువల్‌గా సుప్రీంకోర్టు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు విన్పించారు.పక్కా నిందితునిగా చంద్రబాబు స్కిల్ స్కామ్‌లో ఉన్నారని ముకుల్ హైకోర్టుకు వివ రించారు.ఆయన క్వాష్ పిటిషన్‌కు అనర్హుడన్నారు. ఎఫ్ఐఆర్ వేసిన వెంటనే చంద్రబాబును అరెస్ట్ చేయలేదు. రెండేళ్ళ అన్ని సాక్ష్యాలు సేకరించాకే అరెస్ట్ చేసారని తెలిపారు.పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చి చంద్రబాబు క్వాష్ పిటిషన్ కొట్టివే యాలని ముకుల్ రోహిత్గీ విధించారు. సెక్షన్319 ప్రకారం చార్జీషీట్లు ఎన్ని అయినా వేయవచ్చు నన్నారు.ఎంతమంది సాక్షులను అయినా చేరొ చ్చునని సిఐడి తరపున న్యాయవాదులు ముకుల్ రోహిత్గీ,ఎజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి హైకోర్టుకు తమ వాదనలో వివరించారు. రూ.371 కోట్లు ఎక్కడికి వెళ్ళాయో నిగ్గు తేల్చాల్సి ఉందని వారు హైకోర్టుకు వివరించారు. నిబంధనలకు వ్యతి రేకంగా ఎంవోయూ నుంచి సబ్ కాంట్రాక్టుకు ఎలా వెళ్ళింది? అని ప్రశ్నించారు.అన్ని బోగస్ కంపెనీలు కలిపి ప్రజాధనాన్ని లూటీ చేసాయన్నారు.ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా నిధులు దుర్వినియోగం జరిగిందని వాదించారు.ఈ డీల్‌కు ఆమోదం లేదని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.చంద్రబాబు పథకం ప్రకా రమే తన అనుచరులతో కలిసి బోగస్ కంపెనీల పేరుతో రూ.371 కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నా రని సీఐడీ న్యాయవాదులు హైకోర్టుకు వివరిం చారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.ఈ పిటిషన్‌పై హైకోర్టు నేడు తీర్పు చెప్పింది,చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది.ఈ కేసులో సీఐడీ వాదనలు హైకోర్టు ఏకీభవించింది.చంద్రబాబు హైకోర్టులో క్వాష్ పిటి షన్‌లో ప్రతికూల తీర్పు వచ్చిన నేపథ్యంలో ఆయ న తరపు న్యాయవాదులు సుప్రీం కోర్టును ఆశ్ర యించే దిశలో సమాలోచనలు చేస్తున్నారు. అంత ర్జాతీయ న్యాయవాది హరీశ్ సాల్వే, సుప్రీం కోర్టు న్యాయవాది సిద్దార్ లూథ్రాలు చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై అన్ని సెక్షన్లను ఉటంకిస్తూ, తీర్పులను ఉదాహరిస్తూ వాదించినా సీఐడీ తన ప్రతివాదనన గట్టిగానే విన్పించింది. కేసు విచారణ దశలో ఉం డగా పలు అంశాలు వెలుగులోకి వస్తుండగా ప్రతి వాది క్వాష్ పిటిషన్ వేయడం సరికాదన్న సీఐడీ వాదనలతో ఏపీ హైకోర్టు ఏకీభవించింది.



శుక్రవారం నిడదవోలు కాలువలో జలదీక్ష చేస్తున్న టిడిపి శ్రేణులు

# తీపర్రులో కుందుల ఆధ్వర్యంలో జలదీక్ష

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసుల్లో అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు పిలుపు మేరకు 10 రోజున పెరవలి మం డలం తీపర్రులో నిడదవోలు కాలువలో నిడదవోలు నియోజకవర్గ టిడిపి నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ జలదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి భారీగా టిడిపి శ్రేణులు, అభి మానులు తరలివచ్చారు. అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టు చేసిన చంద్రబాబును విడుదల చేయాలని కోరారు.

ఈ కార్యక్రమానికి అంబటి వెంకటరమణ, నిడదవోలు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిర్రా చిన ఆశీర్వాదం, నిడదవోలు పట్టణ మాజీ తెలుగు యువత అధ్యక్షుడు, వాకలపూడి వెంకట రత్నం, కరుటూరి సరయ్య, ఆకుల అన్నవరం, కొండపల్లి నరేష్, మద్దుకూరి రాధా, కంటిపూడి రామకృష్ణ గజ్జరాపు శ్రీనివాస్, కరుటూరి లీలా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లు తెచ్చాం

≫కు కృషిచేస్తున్నదని, దశాబ్దకాలంగా మహిళాశక్తి మరింత విస్తరించిందని అన్నారు. రాజకీయపార్టీల్లోకొన్ని మహిళా బిల్లునుపార్లమెంటులో చించివేసాయని, అలాంటి పార్టీలు కూడా ఇపుడు మహిళాబిల్లుకు మద్దతిచ్చాయని మోడీ స్పష్టంచేసారు. ఆర్జేడీ, సమాజ్‌వాదిపార్టీలనుద్దేశించే మోడీ ఈపరోక్షవ్యాఖ్యలుచేసినట్లు తెలుస్తోంది.ప్రతి ఒక్కరాజకీయ పార్టీ ఈ బిల్లుకు మద్దతిచ్చిందన్నారు. మహిళా బిల్లు తమ హయాంలో ఆమోదం పొందడం బిజెపికి దక్కిన అదృష్టమని అన్నారు. కొన్ని నిర్ణయాలు దేశ అదృష్టాన్ని మార్చే శక్తిని కలిగి ఉంటాయని అన్నారు. ఇపుడు ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుకూడా అటువంటి దేనన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లు సత్వరమే చట్టరూపంలోకి వస్తుందని, రాష్ట్రపతి ఆమోద ముద్రపడిన తర్వాత నోటిఫికేషన్ వెలువడుతుందని ఇదంతాచట్టప్రకారం నిర్వహించే విధానమని మోడీ మహిళా ఎంపిలకకు చెప్పారు. ఈనెల 20,21 తేదీల్లో కొత్త చరిత్రనమోదయిందన్నారు. లోక్‌సభ, రాజ్యసభల్లో పూర్తిమెజార్టీతో ఈ బిల్లు ఆమోదం పొందిందని గుర్తుచేసారు.ఇదంతా కేవలం శక్తివంతమైన, స్థిరమైన నిర్ణయాత్మక ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు సహకరించడంవల్లనే వీలు కలిగిందని మోడీ అన్నారు. మహిళా సాధికారతతోకూడినఅ భివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న మోడీ ఇచ్చిన హామీల్లో మహిళా బిల్లుకూడా కీలకం. మహిళల భద్రత, రక్షణ, గౌరవం ఇనుమడింపచేసేవిధంగడా ఎన్డీయే ప్రభుత్వం అనేక పథకాలు, కార్యాచరణలు అమలుచేస్తోందన్నారు.

## ఇంజినీరింగ్‌లో 77% సీట్ల భర్తీ

≫ 1,277 మంది మాత్రమే కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.రెండో విడుత కౌన్సిలింగ్‌కు 50,378మంది ఐచ్చికాలు నమోదు చేసుకున్నారు.వారిలో 9120 మందికి సీట్లు కేటాయించినట్లు తెలిపారు.సీట్లు పొందిన వారు ఈ నెల 25 లోపు కళాశాలల్లో చేరాల్సి వుంటుంది.

## మరో రెండు 'వందే భారత్'లు

≫సౌందర్ రాజన్, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, విజయవాడలో జరిగే ప్రారం భోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అంబ్దుల్ నజీర్, ముఖ్య మంత్రి వైస్‌జగన్‌మోహన్‌రెడ్డి, రైల్వేఅదనపు జనరల్ మేనేజర్ ఆర్. ధనుం జయులు ఆయా డివిజన్‌లో డిఆర్‌ఎంలు, విభాగాల సంబంధిత ఉన్నతా ధికారులు పాల్గొంటారన్నారు. ఈ రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు లకు ఒక్కో సర్వీసుకు ఒక్కొక్కటి చొప్పున ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలతోపాటు, ఏడేసిచొప్పున చైర్ కార్ బోగీలను ఏర్పాటు చేశారు. ఒక్కో రైల్లో 530 మంది ప్రయాణికులు ప్రయాణించ ఏర్పాట్లు చేశారు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:22/09/23

DAY - SINGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 639214
2nd Prize Rs.7000/- 68297
3rd Prize Rs.3500/-
01540 21655 30844 34686 51295
67099 68814 75942 82702 87022
4th Prize Rs.200/-
0059 1180 1356 3306 3364 3654 6285
6353 7392 9243
5th Prize Rs.100/-
0341 1378 1455 1960 3489 3574 5292
7772 8042 9912
6th Prize Rs.50/-
0229 0980 1955 3389 4997 6421 8324
0329 0985 1967 3396 5120 6542 8615
0335 1036 2188 3576 5182 6691 8631
0397 1062 2215 3597 5330 6781 8797
0435 1097 2256 3964 5488 6862 8854
0461 1112 2323 3985 5576 6947 8878
0473 1199 2436 4018 5622 6954 9164
0535 1329 2589 4225 5671 7292 9495
0546 1417 2698 4242 5690 7394 9597
0638 1619 2821 4405 5700 7522 9782
0674 1626 2826 4499 5727 7637
0757 1671 2847 4524 5793 7748
0796 1678 2987 4613 5826 8038
0835 1719 3126 4685 6048 8142
0908 1862 3343 4814 6273 8188

DAY - KUIL SERIES Dr No:205
1st Prize Rs.100000/- 452300
2nd Prize Rs.7000/- 11468
3rd Prize Rs.3500/-
10754 12459 13978 52322 56061
58752 70787 76094 89582 99966
4th Prize Rs.200/-
0334 2920 4074 4082 4881 5369 5385
5393 5411 8181
5th Prize Rs.100/-
0146 0208 1241 3023 3891 4287 5545
8165 8857 9580
6th Prize Rs.50/-
0085 1357 2641 4285 5475 7446 9111
0302 1437 2713 4336 5544 7526 9143
0341 1464 3101 4388 5791 7529 9381
0468 1619 3204 4389 5901 7587 9541
0494 1627 3378 4641 6179 7729 9614
0575 1688 3493 4675 6230 7775 9726
0717 1706 3577 4760 6514 7785 9729
0756 1713 3612 4956 6534 7978 9931
0792 1789 3682 4984 6688 8034 9971
1160 2116 3899 5004 6777 8311 9975
1196 2154 3910 5048 6930 8336
1211 2317 4033 5307 6940 8473
1236 2396 4106 5322 7031 8893
1276 2406 4146 5436 7164 8908
1292 2530 4244 5464 7203 8918

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:22/09/23

DAY - ROSA SERIES Dr No:205
1st Prize Rs.100000/- 743125
2nd Prize Rs.7000/- 62466
3rd Prize Rs.3500/-
26784 31114 42309 53982 60779
61936 68537 77788 89383 89403
4th Prize Rs.200/-
1165 1660 2474 3664 4007 7566 8047
8335 8784 9072
5th Prize Rs.100/-
2091 2829 3465 4093 5152 5179 5770
6726 6894 8082
6th Prize Rs.50/-
0062 1396 2463 3958 5437 7110 9120
0073 1431 2794 3971 5698 7390 9172
0085 1601 2802 4052 5718 7589 9395
0205 1643 2857 4072 5745 7806 9404
0247 1683 3028 4123 5764 7995 9511
0331 1768 3083 4218 5946 8057 9538
0402 1830 3103 4441 6003 8089 9546
0682 1835 3120 4627 6034 8108 9746
0752 1924 3480 4786 6055 8349 9936
0788 1927 3536 5060 6164 8569 9941
0941 1931 3561 5177 6870 8586
1168 2188 3637 5250 6871 8822
1170 2251 3659 5384 6875 8836
1289 2267 3716 5393 7025 8938
1301 2446 3830 5421 7070 9036

DAY - DEAR SERIES Dr No:205
1st Prize Rs.100000/- 893656
2nd Prize Rs.7000/- 49600
3rd Prize Rs.3500/-
13672 23369 41873 43413 44401
47018 58306 59104 73643 93841
4th Prize Rs.200/-
2749 3537 5002 5443 6202 6492 7476
7904 8633 8718
5th Prize Rs.100/-
0804 2613 3615 3952 4003 7212 7584
8510 9264 9733
6th Prize Rs.50/-
0056 1774 3524 4676 6215 7722 9336
0303 1985 3635 4696 6270 7726 9677
0319 2076 3640 4787 6327 7965 9683
0330 2146 3719 4859 6499 8118 9698
0579 2151 3778 4948 6619 8198 9747
0669 2258 3782 4988 6932 8271 9786
0706 2309 3957 5109 7006 8552 9809
0904 2344 3966 5213 7031 8585 9836
0941 2376 4145 5389 7109 8646 9846
0975 2628 4190 5659 7126 8798 9921
1256 3017 4214 5738 7157 8810
1339 3276 4255 5781 7188 8860
1449 3285 4429 5839 7210 9049
1458 3289 4448 5881 7330 9079
1724 3388 4509 6035 7713 9176

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:22/09/23

DAY - THANGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 795403
2nd Prize Rs.7000/- 12286
3rd Prize Rs.3500/-
10528 27264 29576 30389 47904
76286 78997 82578 84533 90521
4th Prize Rs.200/-
0126 1061 2618 2757 5737 7095 7315
7718 8193 9523
5th Prize Rs.100/-
3260 3491 3734 4179 4254 4965 5233
6073 7355 8158
6th Prize Rs.50/-
0063 1643 2765 4285 5820 7652 8742
0226 1645 2816 4391 6308 7689 8793
0266 1676 2909 4499 6319 7799 8830
0308 1711 2947 4564 6345 7838 8966
0343 1729 3174 4762 6348 7991 9242
0390 1965 3254 4967 6612 7999 9467
0830 2006 3267 5011 6961 8040 9476
1084 2040 3333 5210 7193 8111 9479
1116 2172 3353 5252 7283 8192 9705
1161 2259 3370 5375 7334 8291 9925
1308 2266 3688 5439 7431 8294
1351 2292 4025 5448 7516 8318
1568 2313 4085 5623 7524 8532
1588 2385 4239 5689 7621 8569
1620 2698 4243 5769 7650 8673

DAY - VAIRAM SERIES Dr No:64
1st Prize Rs.50000/- 218182
2nd Prize Rs.7000/- 52324
3rd Prize Rs.3500/-
11268 24547 24938 33014 48078
63761 71502 83714 89946 92932
4th Prize Rs.200/-
0108 0186 2072 2110 2131 3580 3979
7310 8808 9907
5th Prize Rs.100/-
0953 3007 3104 3508 4123 5580 6226
8400 8629 8702
6th Prize Rs.50/-
0129 1493 2964 4613 6052 7465 8941
0284 1557 3002 4649 6071 7554 9080
0294 1558 3095 4719 6119 7676 9108
0309 1648 3230 4720 6249 7694 9174
0607 1735 3651 4997 6403 7732 9198
0648 1867 3708 5175 6423 7859 9280
0652 1944 3816 5219 6610 7890 9298
0686 2103 4059 5235 6657 7894 9332
0920 2209 4068 5390 6792 7968 9511
0988 2300 4167 5439 6922 8200 9678
1059 2507 4206 5662 7064 8259
1264 2635 4220 5669 7069 8305
1309 2690 4245 5868 7130 8701
1322 2746 4462 5877 7340 8745
1415 2892 4567 5903 7364 8795

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:22/09/23

DAY - NALLANERAM SERIES Dr No:205
1st Prize Rs.50000/- 957217
2nd Prize Rs.7000/- 83580
3rd Prize Rs.3500/-
15546 16521 22000 39890 62482
63103 69506 76285 89532 90892
4th Prize Rs.200/-
0991 1088 1171 1265 2351 5635 7179
7527 9191 9323
5th Prize Rs.100/-
0739 1767 1919 3696 4643 5344 5818
6152 6526 9377
6th Prize Rs.50/-
0109 1140 2467 4079 5674 6988 9354
0162 1193 2556 4222 5834 7024 9396
0178 1222 2582 4298 5865 7282 9581
0379 1266 2730 4442 5933 7795 9612
0388 1310 2749 4625 6218 8213 9617
0473 1335 2788 4762 6269 8217 9726
0541 1478 2810 4849 6368 8222 9827
0738 1509 2970 4910 6417 8672 9830
0773 1554 3318 4927 6490 8718 9852
0846 1649 3380 4944 6558 8759 9931
0904 1782 3605 4982 6560 8829
1070 1899 3667 5201 6656 9177
1116 2012 3771 5275 6697 9255
1119 2025 3785 5288 6757 9280
1124 2162 3901 5427 6782 9334

DAY - MANI SERIES Dr No:64
1st Prize Rs.50000/- 218648
2nd Prize Rs.7000/- 75853
3rd Prize Rs.3500/-
00898 20860 31508 32111 32228
56976 63192 92923 93969 97700
4th Prize Rs.200/-
0341 1426 2005 2491 3384 5254 5287
7751 7839 7956
5th Prize Rs.100/-
0501 2813 3196 4945 5300 6879 7365
7832 9224 9704
6th Prize Rs.50/-
0099 1584 2806 4199 5669 7217 9010
0137 1656 2912 4312 5720 7271 9118
0143 1735 2973 4512 5733 7587 9129
0155 1759 3031 4621 5739 7665 9174
0210 1885 3090 4676 5954 7722 9226
0373 1960 3162 4822 6363 7825 9257
0529 1974 3212 4834 6481 7891 9289
0711 2019 3229 4856 6590 7962 9326
0800 2138 3324 4920 6678 8000 9484
1023 2205 3342 5140 6984 8007 9857
1035 2255 3713 5154 7078 8260
1104 2734 3778 5243 7098 8307
1145 2785 4066 5403 7151 8418
1210 2797 4112 5505 7198 8510
1573 2798 4147 5603 7203 8681

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:22/09/23

DAY - KUMARAN SERIES Dr No:205
1st Prize Rs.50000/- 742436
2nd Prize Rs.7000/- 29332
3rd Prize Rs.3500/-
02582 04671 06798 08817 23980
26087 55267 57833 86659 87162
4th Prize Rs.200/-
0250 0514 2084 3270 3997 4238 5798
5908 6051 8085
5th Prize Rs.100/-
2996 3035 3156 4990 5948 6562 8014
8393 9517 9627
6th Prize Rs.50/-
0047 1013 2127 3880 6808 8173 9140
0062 1030 2255 4330 6821 8220 9227
0095 1080 2391 4786 6995 8222 9385
0150 1619 2423 4791 7038 8251 9388
0158 1645 2527 4996 7096 8300 9544
0269 1679 2638 5142 7216 8436 9553
0283 1732 2890 5289 7255 8559 9586
0363 1743 2940 5292 7278 8566 9660
0388 1775 3101 5516 7356 8742 9749
0390 1814 3103 5683 7660 8798 9898
0526 1876 3392 5693 7728 8800
0575 1947 3439 5951 7738 8926
0595 1981 3485 6117 7985 8946
0756 1982 3604 6178 8095 9016
0777 2029 3698 6274 8110 9047

DAY - VISHNU SERIES Dr No:205
1st Prize Rs.50000/- 663922
2nd Prize Rs.7000/- 37140
3rd Prize Rs.3500/-
06416 09021 09791 11590 30512
54757 61880 87309 99767 99971
4th Prize Rs.200/-
0523 3010 4190 4705 5191 5551 6736
7580 8718 9118
5th Prize Rs.100/-
0201 2334 4286 4333 4678 6799 7363
8136 8687 9397
6th Prize Rs.50/-
0165 1529 3474 5599 7172 8455 9421
0203 1594 3743 5647 7210 8456 9428
0300 1636 3849 5744 7254 8504 9580
0356 1760 4027 5776 7301 8518 9637
0513 2106 4103 5784 7437 8527 9649
0618 2172 4129 5953 7854 8533 9769
0818 2346 4228 6077 7892 8586 9832
0969 2424 4231 6395 7924 8617 9844
0974 2581 4366 6465 8023 8689 9873
1243 2677 4369 6741 8095 8765 9907
1245 2799 4435 6744 8121 8810
1327 2824 4571 6900 8144 8877
1331 2979 4776 6963 8218 8915
1482 3219 4905 7102 8301 9119
1503 3231 5344 7130 8394 9214

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:22/09/23

SWARNALAXMI SERIES Dr No:205
1st Prize Rs.50000/- 187945
2nd Prize Rs.7000/- 76537
3rd Prize Rs.3500/-
19104 21218 32431 43500 54201
65833 76921 87339 98248 98845
4th Prize Rs.200/-
0761 1762 2455 2506 3768 5162 6360
7643 9236 9541
5th Prize Rs.100/-
0566 0684 1664 2570 3791 3961 6633
6887 7322 8061
6th Prize Rs.50/-
0075 1044 1867 4480 5549 7128 8566
0167 1048 1872 4522 5827 7388 8663
0227 1102 1943 4570 5828 7400 8809
0375 1123 2144 4587 5925 7591 8909
0448 1197 2154 4617 5926 7624 8967
0485 1212 2369 4670 5956 7637 9092
0561 1237 2569 4790 6040 7657 9210
0576 1246 2853 4886 6273 7662 9449
0635 1343 2963 4897 6464 7675 9457
0668 1442 3286 4937 6515 7990 9847
0672 1540 3788 5036 6597 8164
0717 1567 3828 5066 6602 8184
0800 1612 4086 5092 6744 8232
0853 1751 4207 5365 7083 8254
0891 1861 4356 5508 7123 8449

DAY - LION SERIES Dr No:64
1st Prize Rs.50000/- 564336
2nd Prize Rs.7000/- 64761
3rd Prize Rs.3500/-
18603 29289 29841 31813 42668
53452 53965 75355 86691 97511
4th Prize Rs.200/-
0453 1447 3294 4968 5346 5557 6052
6309 7693 7746
5th Prize Rs.100/-
0111 0592 4829 5175 5493 6098 7471
7792 8489 9609
6th Prize Rs.50/-
0204 1454 2828 4095 5313 7029 9301
0376 1458 2882 4254 5333 7076 9313
0455 1660 2921 4285 5471 7274 9522
0460 1778 2968 4391 5756 7646 9674
0483 1808 3100 4726 5765 7676 9746
0806 1978 3111 4791 5824 7710 9747
0889 1985 3352 4837 5964 8176 9800
0935 2039 3354 4878 6101 8291 9836
1052 2052 3659 4906 6249 8414 9856
1130 2296 3729 4926 6410 8420 9935
1312 2299 3788 5031 6604 8549
1331 2334 3802 5193 6728 8587
1379 2438 3920 5265 6784 9001
1399 2576 4031 5307 6860 9250
1442 2798 4050 5310 6913 9252

# తేదీ లేకుండా ఒప్పందమా?

≫ పూర్తయ్యాకే ఓ కంపెనీ స్థాపించారు.కీలక పదవుల్లో ఓ ప్రైవేటు వ్యక్తిని పెట్టారు,గంటా సుబ్బా రావు అనే ఈ వ్యక్తిని అందలం ఎక్కించారు.ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీలు దర్యాప్తు చేస్తే మనం పట్టించుకో కుండా ఉండాలా?,దోచుకుని దొరికితే సన్మానం చేయాలా?అని ప్రశ్నించారు.ఇందులో సుమన్‌బోస్ కీలక వ్యక్తిఅన్నారు.ఆయన గుజరాత్‌లో సోమేంద్రబోస్ అని, ఇక్కడ సుమన్‌బోస్ అని సంతకం చేసారన్నారు. ఈ స్కామ్‌లో తనకు నచ్చిన వ్యక్తిని చంద్రబాబు పెట్టుకున్నారన్నారు.మనకు ఇంటర్నెట్‌లో స్కిల్ అం శాలకు సంబంధించి చాలావరకు ఫ్రీగానే దొరుకుతుండగా సీమెన్స్ కంపెనీ రూ.3వేల కోట్లు ఇస్తుం దంటూ కట్టుకథని చెప్పారన్నారు. ప్రభుత్వ డబ్బును బయటకు తీయడానికే ఈ పని చేసార న్నారు.ప్రభుత్వ డబ్బును బయటకు తీయడానికే ఈ పని చేసారు.ప్రభుత్వ డబ్బును రూ.371కోట్లు తీసేసి,రూ.మూడువేల కోట్లు ఎవరో ఇస్తారంటూ కథలు వినిపించారన్నారు.ఇందులో చాలా క్లియర్ స్కామ్‌కు తెరలేపారు.టెండర్లకు పోకుండా రూ.371 కోట్లు ఎలా ప్రభుత్వ నిధులను బయటకు లాగాలానే స్కామ్‌లో భాగంగానే ఇది జరిగిందన్నారు.రూ.3వేల కోట్లు ఒక సృష్టి అయితే తద్వారా ఒక క్రెడిట్ పొందాలనే ప్రయత్నాన్ని చంద్రబాబు చేసారన్నారు.ప్రభుత్వ నిధులు లాగేయడానికి సీమెన్స్ కంపెనీని చంద్రబాబు వాడుకున్నారన్నారు.స్కిల్ స్కామ్‌ను గమనిస్తే దీనికి సంబంధించిన ఒప్పందాలపై 13చోట్లు సంతకాలు చేసారని మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యానించారు. ఐఏఎస్ అభ్యంతరాలను చంద్రబాబు పట్టించుకోలేదన్నారు.చంద్రబాబు అవినీతికి ఐటీశాఖ నోటీసులే సాక్ష్యం అన్నారు. కేవలం సాంకేతిక కారణాలే కోర్టులో చెబుతున్నారన్నారు. ఈ చర్చలో మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ డొల్ల కంపెనీలు పెట్టి స్కిల్ స్కామ్‌లో ఇష్టం వచ్చినట్లుగా అడ్డంగా దోచుకున్నారు. ఏ మొహం పెట్టుకుని నీతిపాలన చేసామని చెప్పుకుం టున్నారన్నారు.రూ.371 కోట్లు స్కామ్ జరిగితే అది పెద్దస్కామా అంటూ ఆయన అనుకూలమాధ్యమాలు కథనాలు రాస్తున్నాయన్నారు.చంద్రబాబు కానుకలోను అవినీతి చేసారన్నారు.చంద్రబాబు హాయంలో బెల్లం స్కామ్ కుడా జరిగిందన్నారు. చేసిన నేరాలకు జైల్లో చంద్రబాబు ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిదన్నారు.ప్రత్యేక హోదా అక్కర్లేదని స్వీట్లు పంచాడన్నారు. చంద్రబాబు కుదుర్చుకుందని చీకటి ఒప్పందమేనన్నారు.

# అసెంబ్లీలో మళ్లీ అదే సీన్

≫ సభను వాయిదా వేసారు.సభ తిరిగి ప్రారంభమైనప్పటికి టీడీపీ శాసనసభ్యుల ఆందోళన కొనసా గించారు.ఈ క్రమంలోసభలో పరిస్థితులను వీడియో తీస్తున్న బెండాళం అశోక్,అచ్చెన్నాయుడుపై స్పీకరు తమ్మినేని సీతారామ్ తీవ్ర స్వరంతో వారిపై మండిపడ్డారు.వారిని సభనుంచి సమావేశాలు పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ గందరగోళ పరిస్థితుల నడుమ సభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ లేచిసభలో స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌పై స్వల్పకాలిక చర్చను చేపడుతున్నట్లు ప్రకటిం చారు.తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు స్పీకరు పోడియంను చుట్టుముట్టి చేస్తున్న ఆందోళన పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు.అసెంబ్లీలో ముఖ్యమైన బిల్లులు పాస్ చేస్తున్న తరుణంలో టీడీపీ సభ్యులు ఈలలు వేయడం ఏమిటీ,ఇప్పటికి సభలో పద్ధతులు మీరి ఇద్దరిని సమావేశాలు పూర్తయియ్యే వరకు సస్పెండ్ చేసిన తరువాత ఇంకా టీడీపీ శాసనసభ్యులు సభలో సభా సంప్రదాయాలకు విరుద్ధంగా ఆందో ళన చేస్తున్నారంటే వారి ఆలోచన సరిగ్గాలేదన్నారు.సభలో గందరగోళం సృష్టిస్తున్న టీడీపీ ఎంఎల్ఏలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి,నిమ్మకాయల రామానాయుడు,రామకృష్ణబాబులపై చర్యలు తీసుకోవాలని స్పీకరుకు సూచించారు.దీంతో వారిని సభ నుంచి ఒక రోజు పాటు సస్పెండ్ చేస్తూ స్పీకరు తమ్మినేని సీతారామ్ ఆదేశాలు జారీ చేసారు.తెలుగుదేశం శాసనసభ్యుల వ్యవహార సరళి చాలా అనుచితంగా ఉందని స్పీకరు వ్యాఖ్యానించారు.శాసనసభా సంప్రదాయాల పట్ల,స్పీకరు పట్ల ఏ మాత్రం గౌరవభావం లేకుండా వారు వ్యవహరిస్తున్నారన్నారు.సభలో నేడు స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్ స్వల్పకాలిక చర్చ జరుగుతుంటే గందరగోళం ఏమిటనీ మండిపడ్డారు.ప్రశ్నోత్తరాల సమయానికి కుడా అడ్డుతగులుతున్నారన్నారు.ఇదేంత వరకు సమంజసం ఆలోచించండి.తనను ఎందుకు అనుచితంగా చూస్తున్నారంటూ ఆయన వారిని ప్రశ్నించారు.ఈ దశలో నలుగురికి మంచి చెప్పాల్సిన పెద్దమనిషి గోరంట్ల బుచ్చయ్య చౌదరికుడా సభలో అనుచితంగా వ్యవహరించడం సరికాదని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.ఈ పరిణామాల నడుమ టీడీపీ సభ్యులందరు బయటకు వెళ్తూ తాము ఈ సెషనంతా సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. అంతకు ముందు సభలో టీడీపీ సభ్యుల ప్రవర్తనపై అధికార పార్టీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణకు మెంటల్,చంద్రబాబు సీట్లో ఇవాళ బాలకృష్ణ కూర్చున్నారు.పైనుంచి ఎన్టీఆర్‌చూసి సంతోషపడి ఉంటారన్నారు.మానసికంగా సమస్యలున్న బాలకృష్ణను సభలోకి రానిస్తే మనల్ని గన్తో కాల్చినా కేసులుండవనా న్నరు.మాజీ మం త్రి కన్నబాబు మాట్లాడుతూ చంద్రబాబును జైల్లోకి దోమలను పంపి చంపేందుకు కుట్ర జరుగుతుందని టీడీపీ నేత ఒకరు అడ్డగోలుగా ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబుపై బయోవెషన్స్‌ను కుడా పురమాయిస్తు రంటూ ఓ అడ్డగోలు కథ అల్లుతున్నారన్నారు. చంద్రబాబు విజనరీ కాదు.ప్రిజనరీ అన్నారు.ఇప్పటి వరకు ఈ కేసులో 10మందిని అరెస్ట్ చేసారన్నారు. ఏడుగురు నిందితులు బెయిల్‌పై బయటకు వచ్చారు.బెయిల్ మీద వచ్చిన సుమన్‌బోస్ బాబుకు మద్దతు పలకడం విడ్డూర మన్నారు.17మంది వాంగ్మూలాలను మెజిస్ట్రేట్ ముందు రికార్డు చేసారు.గొప్ప నాయకుడిలా చంద్రబాబు ఫోజులిస్తున్నారన్నారు.దమ్ము ధైర్యం ఉంటే టీడీపీ సభ్యులు చర్చకు రావాలని వ్యవసాయశాఖ మంత్రి కాకా ణి గోవర్ధన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో చంద్రబాబు అనే సైకో పాలన ఎప్పుడోపోయిందని మంత్రి జోగిరమేష్ వ్యాఖ్యానించారు.ఇక రెండవ రోజు తెలుగుదేశం సభ్యులు ప్రదర్శనగా అసెంబ్లీకి వచ్చారు.

**శాసనమండలిలోను టీడీపీ సభ్యుల ఆందోళన:** శాసనమండలి సమావేశాలు రెండవ రోజు శుక్రవారం ఉదయం 10గంటల ప్రాంతంలో ఆరంభమయ్యాయి. మండలి చంద్రబాబు అరెస్ట్‌పై వాయిదా తీర్మానంను టీడీపీ సభ్యులు మండల చైర్మన్ మోషెన్ రాజుకు అందజేశారు.జాబ్ కాలెండర్‌పై పీడీఎఫ్ ఎంఎల్‌సీలు వాయిదా తీర్మానం అందచేసారు.వాయిదా తీర్మానాలను చైర్మన్ తిరస్కరించారు.ఈ దశలో టీడీపీ సభ్యులు చైర్మన్ పోడియం దగ్గర చంద్రబాబుపై వాయిదా తీర్మానానికి పట్టుబట్టారు. ప్రాపర్ ఫార్మేట్‌లో వస్తే చర్చిస్తామన్నారు.అయినప్పటికి నినాదాలు చేసారు.దీంతో 10నిమిషాలు సమావేశాన్ని వాయిదా వేసారు మండలి చైర్మన్, మండలిలో టీడీపీ సభ్యులు ప్లకార్డులతో నిరసన తెలిపారు.అరుపులు కేకలతో సమావేశం గందరగోళంగా మారింది.ఈ నడమ మండలి క్వశ్చన్ అవర్ కొనసాగింది.ఈ క్రమంలో అయిదు టీడీపీ సభ్యు లను చైర్మన్ పోడియం వద్దకు వెళ్ళేందుకు ప్రయత్నించారు.వారిని అక్కడ నుంచి పంపించాలని మం డలి చైర్మన్ మార్షల్స్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా టీడీపీ సభ్యులు పంచుమర్తి అనురాధ,పరుచూరి అశోక్ బాబులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసారు.చేతనైతే చంద్రబాబు అవినీతిపై చర్చకు రావాలని విద్యా మంత్రి బొత్స సత్యనారాయణ సవాల్ చేసారు.

## వారం - వర్జ్యం

**23-9-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
అష్టమి మ.12.18; మూల మ.2.56
వర్జ్యం: మ.1.22-2.56
మరల రా.12.02-1.33
శుభ సమయం: లేదు
రాహుకాలం: ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** విశాల హృదయంతో వ్యవహరి స్తారు. శుభ కార్య యత్నాలు కలిసి వస్తాయి. వాహన మరమ్మతులు చేస్తారు.

**వృషభం:** రాజకీయ రంగంలోని వారికి అనుకూలం. కొనుగోళ్లు సాగిస్తారు. కీలక విషయాల గురించి చర్చిస్తారు.

**మిథునం:** క్రీడాకారులకు శుభ యోగం. దీక్షా కార్యక్రమాలు చేపడతారు. మిత్రుల సలహాలు, సూచనలు పాటిస్తారు.

**కర్కాటకం:** మీ అభిప్రాయాలతో పెద్దలు కూడా ఏకీభవిస్తారు. అవకాశాలు కలిసి వస్తాయి.

**సింహం:** సొంత నిర్ణయాలు తీసుకుంటారు. సెంటిమెంట్ విషయాలు కలిసి వస్తాయి. వాహన యోగం.

**కన్య:** విలాసాలకు, వినోద కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తారు. దైవ దర్శనం చేసుకుంటారు.

**తుల:** ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. మానసిక వత్తిడికి దూరంగా ఉంటారు.

**వృశ్చికం:** శుభ వార్తలు వింటారు. సల హాలు ఇచ్చేవారు అధికంగా వుంటారు. పుకార్లను నిజమని నమ్ముతారు.

**ధనుస్సు:** పార్ట్ టైం జాబ్ వర్కులను సంపాదిస్తారు. ఆశించిన రుణాలు లభిస్తాయి.

**మకరం:** రచనా వ్యాసంగాలు సాగిస్తారు గృహాలంకరణకు ప్రాముఖ్యతనిస్తారు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కుంభం:** చర్చలు సాగిస్తారు. ఆహార నియమాలు పాటించడం మంచిది. ఆర్థిక స్థితి మెరుగ్గా ఉంటుంది.

**మీనం:** అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటారు. చెల్లింపుల విషయాల గురించి ఎక్కువగా ఆలోచిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ల్యాండర్, రోవర్‌పై ఇంకా ఉత్కంఠ

## పార్లమెంటు ఉభయ సభల్లో ప్రశంసల జల్లులు, చంద్రయాన్-3పై చర్చోపచర్చలు

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 ద్వారా ప్రయోగించిన విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు నిద్రావస్థ నుంచి మేల్కొని మళ్లీ పరిశోధనలు ప్రారంభిస్తాయా అన్నదానిపై ఇంకా సందిగ్ధం వీడలేదు. అయితే దేశ వ్యాప్తంగా చంద్రయాన్-3 విజయోత్సవాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రత్యేకించి పార్లమెంటు ఉభయ సభల్లో చంద్రయాన్-3పై ప్రత్యేక చర్చ ప్రారంభించారు. చంద్రయాన్-3 ప్రయోగం, దానిని విజయవంతం చేసిన తీరుపై ఇస్రో శాస్త్రవేత్తలను పార్లమెంటు ఉభయ సభలు అభినందించాయి. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, ప్రాజెక్టు డైరెక్టర్ వీరముత్తువేల్‌లను ప్రశంసల జల్లులతో కేంద్రమంత్రులు, ఎంపీలు ముంచెత్తారు. ముఖ్యంగా కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్ ఇస్రో శాస్త్రవేత్తలను మరోసారి ప్రశంసించి చంద్రయాన్-3తో ప్రపంచరికార్డు సాధించినందుకు అభినందించారు. రాజ్యసభలో ఇంతకు ముందే వేణుంబాక విజయసాయిరెడ్డి, బీద మస్తాన్ రావులు చంద్రయాన్-3పై ప్రసంగించగా, లోక్‌సభలో నరసారావుపేట ఎంపి కృష్ణదేవరాయలు, రాజమండ్రి ఎంపి మార్గాని భరత్, శ్రీకాకుళం ఎంపి కె.రామ్మోహన్‌నాయుడుతదితరులు ప్రశంసించారు. మన రాష్ట్రంలోని శ్రీహరికోట నుంచి ఈ ప్రయోగం జరగడం పట్ల గర్వంగా ఉందని ఎంపిలు పేర్కొన్నారు. శుక్రవారం తెల్లవారుజామున చంద్రయాన్-3 నుంచి సిగ్నల్స్ అంగినట్లు ఇస్రో ముందుగా ప్రకటించింది. విక్రమ్ ల్యాండర్ నుంచి సిగ్నల్ అందాయని, జాబిల్లి దక్షిణ ధ్రువంపై అది క్షేమంగా ఉందని ఇందులో పేర్కొన్నారు. మొదట కౌరవ్ స్టేషన్ నుంచి సిగ్నల్స్ అందినట్లు చెప్పారు. అయితే అనంతరం ఈ సిగ్నల్స్ పూర్తిగా చంద్రయాన్-3 నుంచి వచ్చాయా అన్నది కొంత సందేహంగా ఉంది.

ప్రస్తుతానికి అక్కడ శాస్త్రవేత్తలు ఊహించిన దాని కన్నా ఎక్కువ మైనస్ వాతా వరణం ఉండటంతో విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు ఇక పనిచేసే అవకాశం లేదని కొందరు అంటున్నారు. మైనస్ 140 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండి ఉంటే ఫలితం వేరేగా ఉండేదని, అక్కడ మైనస్ 200 డిగ్రీల కన్నా ఎక్కువ చలి వాతావరణం వల్ల ల్యాండర్, రోవర్‌ల లోని కొన్ని సాంకేతిక ఉపకరణాలు పనిచేసే అవకాశం లేదంటున్నారు. అయితే ఇప్పటికే మన ప్రజ్ఞాన్, విక్రమ్‌లు ఆశించిన మేరకు చంద్రుడి దక్షిణ ధ్రువంపై పరిశోధనలు చేసి భూకేంద్రాలకు ఎప్పుడో సమాచారం అందించేశాయి.




జాబిల్లి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్, కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ మంత్రి జితేంద్రసింగ్

# పాదయాత్రకు బయలుదేరిన బేబినాయన అరెస్ట్

## 52మంది తెలుగుతమ్ముళ్ల ధర్నా, అరెస్ట్



**బొబ్బిలి, సెప్టెంబర్ 22ప్రభాతవార్త:** చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆర్‌విఎస్‌కెకెరంగా రావు(బేబినాయన)ఆద్వర్యంలో వివిధరూపాలలో ధర్నా చేసారు. 22న చంద్రబాబునాయుడు సంఘీ భావంగా బొబ్బిలిలో ఉన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయం నుంచి సింహాలం దేవస్థానంకు కాలినడకన వెళ్ళి మొక్కు చెల్లించుకొంటానని ముందుగా తెలియజేసారు. శుక్రవారం కోట నుంచి ఉదయం బయలుదేరి వెళ్ళుటకు సిద్దం కావడంతో డిఎస్పీ టి శ్రీధర్ ఆద్వర్యంలో సిఐలు నాగేశ్వరరావు, తిరుమలరావు ఎస్సై ప్రసాద్ ఇతర సిబ్బంది కలిసి బేబినాయన దీక్షను భగ్నంచేసి అడ్డుకొని బలవంతంగా కారులో ఎక్కించికొని బొబ్బిలి పోలీస్ స్టేషన్‌ల్లో కాకుండా మొరకముడిదాం మండలం బుదరాయివలస గ్రామం పోలీస్ స్టేషన్‌లో ఉంచిం చారు. అనంతరం ఉన్న కార్యకర్తలు బొబ్బిలి బస్ స్టాండ్ కూడలిలో ధర్నాచేసారు. దీనిని పోలీసులు బలవంతంగా 52మంది తెలుగుతమ్ముళ్ళు అరెస్టులు చేసి నిర్బందించారు. ఇలా చేయడంపై రాష్ట్రవ్యాప్తంగా బేబినాయనకు సంఘీ భావం తెలియజేయడం విశేషం, ఈకార్యక్రమంలో తెంటు లక్ష్మనాయుడు, రాంబర్కిశరత్, ఇతరకార్యకర్తలు అరెస్ట్ చేసారు. జనసేన పార్టీ రాష్ట్రకార్యక్ర మాల కార్యదర్శి పాలూరు బాబు, అతని అను చరులు, చీపురుపల్లి ఇన్‌చార్జీ కిమిడి నాగార్జున, మాజీ మంత్రి ఆర్‌వి సుజయకృష్ణరాంగారావు విజయనగరం జనసేనపార్టీనేత గురాన అయ్యలు తమ సంఘాభావం తెలియజేసారు. ఆటవిక పాల నను ముగించేవరకు అందరం ఒక్కటవ్వాలని పిలుపు నిచ్చారు.



మంత్రి బొత్స, మాజీ మంత్రి కన్నబాబు

# ప్రజలను ఈ విధంగానూ మోసం చేస్తారా?:మంత్రి బొత్స

**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు ప్రవర్తన చూస్తుంటే నిజాన్ని అసత్యమని ప్రజలను నమ్మించడానికి నానా పాట్లు పడుతున్నట్లు అర్ధమవుతుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సమావేశాలు టీడీపీ ఎంఎల్ఎలు చర్చలు కోసం రావడం లేదని. కేవలం రచ్చ చేయడానికి వస్తున్నారని ఏద్దేవా చేసారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ అసెంబ్లీ సమయాన్ని వృధా చేయడం ధ్యేయంగా టీడీపీ పెట్టుకుందన్నారు. అసభ్యకరంగా ప్రవర్తించి బయటి వెళ్ళిపోతుందన్నారు. అవినీతి కేసులో ఇరుకున్న చంద్రబాబు కేసుపై రెండు రోజులుగా సభలో అసభ్యకరంగా ప్రవర్తిస్తోందన్నారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు అరెస్ట్‌పై సభలో చర్చిద్దామంటే రాకుండా పారిపోతుందన్నారు. చంద్రబాబు నీతిమంతుడు. నిజాయితీ పరుడు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ టీడీపీ సభలో నినాదలు చేయడం సబబుకాదన్నారు. ఇలా కుడా ప్రజలను మోసగించాలని టీడీపీ ప్రయత్నిస్తోందన్నారు. రెండు రోజులుగా సభలో టీడీపీ మాట్లాడే భాష చూస్తుంటే అసహ్యం కలుగుతోందన్నారు. చంద్రబాబుపై సీఐడీ కేసు నమోదు చేసింది. కోర్టుకు ఆధారాలు చూపించింది. న్యాయస్దానం ఆ మేరకు స్పందించింది. ఈ విషయంలో వ్యాఖ్యానించడం సరికాదన్నారు. చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఏమీ జరిగిందో ప్రభుత్వం వివరించిందన్నారు. అదే అంశాన్ని శాసనసభలో చర్చించామన్నారు, ఇదే సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి కన్నబాబు మాట్లాడుతూ చంద్రబాబు అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతు న్నాయన్నారు. ఆయన బాగోతాలను ఎవ్వరు దాచి పెట్టలేరన్నారు.

# టిడిపికి బ్రాహ్మణి సారధ్యం తప్పదా?

## వ్యూహంలో భాగమే అయ్యన్నతో ప్రకటన

**విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్ర రాజకీయాలు రోజురోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. రాష్ట్ర రాజకీయాలు వేడిక్కెడానికి టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు చేయడమే. ప్రభుత్వం టీడీపీని నాశనం చేయడానికే ఎన్నికలు సమీస్తున్న కొద్దినెలలు ముందు చంద్రబాబును ప్రభుత్వం లేనిపోని అరోపణలతో అరెస్టు చేసిందని టీడీపీ ఆరోపిస్తోంది. ఒకవైపు మాజీ సీఎం చంద్రబాబును అరెస్టుతో టీడీపీలో టెన్షన్ కొనసాగుతుంటే మరోవైపు మిగిలిన రాజకీయపార్టీలు , ప్రజానీకం టీడీపీ భవిష్యత్తు పరిణమాలపై చర్చించుకుంటున్నారు. స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులు దుర్వినియోగంపై ప్రభుత్వం చంద్రబాబును అరెస్టు చేశారు. ప్రస్తుతం చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న విషయం పాఠకులకు తెలిసిందే. చ ంద్రబాబు అరెస్టుతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. కేవలం టీడీపీలో కాకుండే అధికార పార్టీలోనూ రాష్ట్రంలో రాజకీయాలు మలుపు తిరిగాయి. చంద్రబాబు అరెస్టుతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు బ్రేక్ పడింది. ప్రస్తుతం చంద్రబాబుని జైలు నుంచి బయటకు తీసుకువచ్చే పనిలో ఢిల్లీలో కొద్దిరోజులుగా బిజీగా ఉన్నారు. కానీ మరోవైపు లోకేష్ కూడా ప్రభుత్వం అరెస్టు చేస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ నుంచి రాజమండ్రికి రాగానే లోకేష్‌ను అరెస్టు చేస్తారని సమాచారం టీడీపీకి ఉంది. ఈ విషయంపై ఢిల్లీలో సీనియర్ నాయకులు చర్చించారు. శుక్రవారం హైకోర్టు చంద్రబాబు క్యాష్ పిటిషన్‌ను డిస్మస్ చేయడం, ఏసీబీ కోర్టు రెండు రోజులకు కస్టడీకి అనుమతి ఇవ్వడం వంటి పరిణామాలతో టీడీపీలో మరింత గందరగోళం నెలకొంది. ఈ తరుణంలో భవిష్యత్తులో ఎటువంటి పరిణామాలు ఎదురైన ఎదుర్కొనడానికి స్వర్గీయ ఎన్టీఆర్ కుటుంబంలోనూ, పార్టీలో తీవ్ర స్థాయి లో చర్చలు జరుగుతున్నాయి. పార్టీ బాధ్యతలు ఎవరు భుజాన వేసుకుంటారు? కేడర్‌కు మరింత మనోస్థైర్యం కల్పించడానికి చర్చలు జరుగుతున్నాయి. చంద్రబాబు అరెస్టు తర్వాత ఇప్పటివరకు ఒక్క జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణరామ్ తప్ప స్వర్గీయ ఎన్టీఆర్ కుటుంబమంతా చంద్రబాబుతో ఉన్నాయి. కొన్ని సంవత్సరాలుగా జూనియర్ ఎన్టీఆర్ మాత్రం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. చంద్రబాబు అరెస్టు కొనసాగితే సినీనటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ పార్టీని నడిపించగలరా? అంత ఈజీ కాదనే అభిప్రాయం పార్టీలోనూ, అభిమానుల్లోనూ వ్యక్తమవుతోంది. ప్రస్తుతం పార్టీలో అందరీ నోట నారా చంద్రబాబు నాయుడు కోడలు, బాలకృష్ణ కుమార్తె నారా బ్రాహ్మణి పేరు వినిపిస్తోంది. బ్రమ్మణికి రాజకీయాల్లోకి వచ్చేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని పార్టీలో సీనియర్లు చర్చించుకుంటున్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ మనవరాలిగా, చంద్రబాబు కోడలుగా పార్టీని నడిపించే అన్ని అర్హతులు ఉన్నాయని పార్టీ కేడర్‌లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే పార్టీలో సీనియర్ నాయకుడు, మాజీ మంత్రితి, పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు నారా బ్రాహ్మణి నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధమేనని ప్రకటించారు. టీడీపీ ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొందని ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొంటామని అయ్యన్న ప్రకటించారు. లోకేష్ జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని, టీడీపీని నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, అది సాధ్యం కాదని అయ్యన్న ప్రభుత్వానికి హెచ్చరించారు. పార్టీలో నాయకులకు కొరత లేదని అయ్యన్న స్పష్టంచేశారు. ఈ మాటలన్నీ ఎన్టీఆర్ కుటుంబం అయ్యన్నతో ప్రకటించారని పార్టీ వర్గాలు అంటున్నాయి. వ్యూహంలో భాగంగానే బ్రాహ్మణి పేరును అయ్యన్నతో ప్రకటంచారని పార్టీ వర్గాలు అంటున్నాయి. అందువల్ల చంద్రబాబు అరెస్టు, ఆ తర్వాత లోకేష్ అరెస్టు ఉంటుందని వదంతులకు ఫుల్‌స్టాపు పెట్టాలంటే , కేడర్ చెక్కు చెదరకుండా ఉండడానికి వెంటనే నిర్ణయం తీసుకోవడం మంచిదని పార్టీలో సీనియర్లు అభిప్రాయం వ్యక్తం చేశారని సమాచారం. ఇటీవల మీడియా ముందుకు వచ్చి బ్రాహ్మణి రాజకీయాలపై బాగానే మాట్లాడిందని, పాలిటిక్స్‌పై అవగాహన ఉందని కేడర్ అంటోంది. బ్రాహ్మణి రాజకీయాల్లోకి వస్తే, నందమూరి కుటుంబం సెంటిమెంట్ పార్టీకి బాగానే కలిసి వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదీ ఇలా ఉండగా, టీడీపీకి వెన్నుమొక బిసిలే. బీసీ ఓటు బ్యాంకు చేజారిపోకుండా పార్టీలో కొనసాగుతున్న సీనియర్ బీసీ నాయకులకు ప్రాధాన్యత ఇస్తూ, నారా బ్రాహ్మణికి పార్టీ బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందని పార్టీ కేడర్ అభిప్రాయపడుతున్నాయి. ఇక ఎన్నికల సమయం దగ్గర పడుతోంది. లోకేష్ అరెస్టు అయితే బ్రాహ్మణి రాజకీయంగా యాక్టివ్ అవ్వడానికి సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే రాజమండ్రిలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా క్యాండిల్ ర్యాలీని చేపట్టారు. లోకేష్ అరెస్టు అయితే ఆగిపోయిన యువగళం పాదయాత్రను బ్రాహ్మణి ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. అయితే, ఏం జరుగుతుందో కొద్ది రోజులు వేచిచూడాల్సిందే.





# వాహనం బేరర్లు, మేళం సిబ్బందికి దాత ఉదారత

**తిరుమల,సెప్టెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు వేంకటేశ్వరస్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు గరుడవాహనసేవ సందర్భంగా స్వామివారి వాహనాలను మోసే మోతదారులు, మేళం సిబ్బందికి దాత తన ఉదారతను చాటుకున్నారు. 2లక్షలు రూపాయలు విలువైన 120 పంచెలను బహుమానంగా అందించారు. ఈ పంచెలను ఉదయం పల్లకీ ఉత్సవం అనంతరం వైభవోత్సవమండపంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి చేతుల మీదుగా దాత తమిళనాడుకు చెందిన తంగదొరై అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ తులసీప్రసాద్ పాల్గొన్నారు.

# నిరసన దీక్షలో జెసి సోదరులు

## దివాకర్ రాకతో కార్యకర్తల్లో ఉత్సాహం, అధికారులు సర్వనాశనమవుతారన్న జెసి

**అనంతపురం,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో :** టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా తొందరగా జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ శుక్రవారం తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండల కేంద్రంలో టిడిపి నాయకులు చెన్నకేశవ స్వామి గుడి ఎదురుగా నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు అనంతపురం మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి హాజరు కావడం విశేషం. కొద్ది కొద్దికాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్న మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి యాడికి పర్యటనకు రావడం విషయం అభిమానుల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులపై విరుచుకుపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు చేసి అధికారులు సర్వనాశనం అయిపోతారని జెసి వ్యాఖ్యానించడం విశేషం. 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని అన్యాయంగా జైల్లో ఉంచడం సరైంది కాదన్నారు. 70 సంవత్సరాల వయస్సులో తానే జైలుకు వెళ్లి వచ్చానని, 74 యేళ్ల వయసులో ఉన్న చంద్రబాబు జైలుకు వెళ్లిన భయపడే ప్రసక్తే లేదన్నారు. చంద్రబాబు ప్రజల కోసం ఎన్ని త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల సొమ్ము తిన్నవారెవరు బాగుపడే అవకాశాలే లేవన్నారు. ఆయన జైలుకు వెళ్లడం వల్ల ప్రజల్లో మరింతసానుబూతి పెరిగిందని పేర్కొన్నారు. ప్రజలు రోడ్లపై వచ్చే అవకాశం ఉందని, ప్రజలురోడ్లపైకి రాకముందే చంద్రబాబుని విడుదల చేయాలని జెసి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.




యాడికి దీక్ష శిబిరం వద్ద మాట్లాడుతున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, నిరసన దీక్షలో మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



# 'కమనీయం శ్రీకాంతుని రూపం'

## పల్లకిపై మోహినీ అలంకార కటాక్షం

**తిరుమల,సెప్టెంబర్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరుడుగా ఆవిర్భవించి స్వయంగా బ్రహ్మదేవుని చేత బ్రహ్మోత్సవాలు జరిపించుకొంటారనే విశ్వాసం నేటికీ ఉంది. అంతటి మహిమాన్వితుడు శ్రీనివాసుడు బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు ఉదయం కమనీయమైన శ్రీకాంతునిరూపం ధరించి జగత్సమ్మోహకంగా భక్తులకు దర్శనభాగ్యమిచ్చాడు. శుక్రవారం ఉదయం శృంగారరసాధిదేవతగా మోహినీరూపంలో భక్తులకు మోక్షంకలిగించాడు. ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీనివాసుడు దంతపుపల్లకిపై చేతిలో బంగారపుచిలుకను ధరించి మరోరూపంలో పక్కనే శ్రీకృష్ణుడు అలంకృతుడై కన్నులపండువగా ఆలయంముందుకు విచ్చేశారు. 'పుంసాంమోహసరూపాయ' అన్నట్లు శ్రీమహావిష్ణువు ఏరూపం ఎత్తినా, పురుషులకు కూడా సమ్మోహకుడవుతాడు. ఇక మోహినీ రూపంలో చెప్పాల్సిన అవసరం లేదు. భక్తులకు అభయమిచ్చాడు. ఏనుగులు, అశ్వాలు ముందుకు కదులుతుండగా భక్తుల కోలాటాలు, డ్రమ్స్‌వాయిద్యాలు, ఇతర కళాప్రదర్శనల నడుమ ఊరేగింపు అత్యంత రమణీయంగా జరిగింది. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తనలీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలుకాక తప్పదని స్వామివారు చాటి చెప్పారు. తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరని ఈ మోహినీ రూపంలో ప్రకటించాడు. అన్ని వాహనాలు వాహనమండపం వద్దనుండి బయలుదేరితే మోహినీఅలంకారం ఆలయం ముందు నుండే కదలడం విశేషం. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, బోర్డు సభ్యుడు యానాదయ్య, టిటిడి జెఇఒ సదా భార్గవి, వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, సివిఎస్ఒ నరసింహకిశోర్ ,జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



అశేషభక్తకోటి మధ్య గరుడునిపై దర్శనమిస్తున్న మలయప్ప

# గరుడునిపై జగన్నాటకసూత్రధారి

## దివ్యమంగళరూప దర్శనంతో భక్తజనం పులకింత

**తిరుమల,సెప్టెంబర్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజురాత్రి జరిగే గరుడవాహనసేవకు 108 దివ్యదేశాల్లోనే అత్యంత విశిష్టత సంతరించుకుంది. గరుడునిపై ఏడుకొండలవాడిని దర్శించుకుంటే తమ జన్మం పావనమవుతుందని హిందూ భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే ఏడాదిలో జరిగే గరుడసేవలకు భక్తుల నుంచి అంతటి పవిత్రత, ప్రాధాన్యత కనిపిస్తుంది. వార్షిక బ్రహ్మోత్సవాలలో ఐదవ రోజు శుక్రవారంరాత్రి జగన్నాటకసూత్రధారి శ్రీమలయప్పస్వామి తనకిష్టమైన గరుడునిపై విహారిస్తూ భక్తజనానికి దర్శనమిచ్చాడు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత విశేషసర్వాలంకభూషితుడైన మలయప్పను సర్వాంగసుందరంగా, లక్ష్మీకాసుల హారం, పచ్చల హారంతో అలంకరించిన అర్చకులు 7గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చి ఊరేగించారు. చల్లటివాతావరణంలో వింజామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామ్మరణల మధ్య మెల్లగా మలయప్ప స్వామి భక్తకోటిని కరుణించడానికి ఆలయమాఢవీధుల్లో ఊరేగడానికి కదిలాడు. ఆద్యంతం భక్తుల భక్తిపారవశ్యంతో గరుడునిపై కటాక్షించాడు. గోదాదేవి ప్రత్యేక పూలమాలలు ,సహస్రనామమాలహారం అలంకృత ఛత్రాలు స్వామివారి గరుడవాహనసేవకు మరింత శోభను చేకూర్చాయి. గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజేశారు. గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు. మెల్లగా మాఢవీధుల్లో వేచివున్న భక్తజనానికి స్వామివారు నేనున్నానంటూ అభయమిచ్చాడు.



# మధ్యాహ్నానికే నిండిన కొండ!

## ఉదయం నుండే గరుడవాహనానికి పోటెత్తిన భక్తులు

### తిరుమలలో 2.50లక్షలమంది భక్తులు , సౌకర్యాలు భేష్ అయినా తప్పని తిప్పలు

**తిరుమల,సెప్టెంబర్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** స్వయంగా బ్రహ్మదేవుడే ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి బ్రహ్మోత్సవాలు జరిపిస్తారని, ఇందులో 108 వైష్ణవ దివ్యదేశాలలో ఎంతో విశిష్టమైన గరుడసేవ వీక్షణం భక్తులకు ముక్తిదాయకమని విశ్వాసం ఉంది. ఇదే నేపథ్యంలో బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజురాత్రి జరిగే గరుడసేవకు శుక్రవారం ఉదయంనుండే భక్తులు తిరుమలకు చేరుకోవడం, ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో గంటలతరబడి వేచివుండటం జరిగింది. రాత్రి 7గంటలకు గరుడవాహనసేవ వాహనమండపం వద్దనుండి మొదలైనా ఉదయం11గంటల నుండే భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. గరుడవాహనసేవ వీక్షణకు తెలుగురాష్ట్రాల్లోనుండేగాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాలనుండి భారీగా భక్తులు రావడంతో తిరుమలకొండలు భక్తజనసందోహంగా మారింది. శుక్రవారం మధ్యాహ్నాం 2గంటలకు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2.10లక్షల మంది భక్తులు నిండిపోయారు. మిగిలిన భక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవడానికి ప్రత్యేక క్యూలైన్ల వద్ద వేచిఉండాల్సి వచ్చింది. కొండపై ఎక్కడ భక్తులను అక్కడే నిలువరించారు. దాదాపు 50వేల మందివరకు భక్తులు తిరుమలలోనే పలు చోట్ల వెలుపల వేచివుండటం విశేషం. సాయంత్రం 4గంటల తరువాత భక్తులను గ్యాలరీల్లోకి అనుమతించలేదు. ఉదయానికే ఒకలక్షమందివరకు భక్తులు వున్నారు. ఉదయం 11గంటలనుండి మధ్యాహ్నాం 1గంటవరకు తిరుమలలో ఆలయతూర్పుమాఢవీధి, దక్షిణమాఢ, ఉత్తర పడమరవీధుల్లో గ్యాలరీలు పూర్తిగా నిండిపోయాయి. మధ్యాహ్నాం 12గంటలనుండి భక్తులకు నిరంతరాయం గా భక్తులకు అల్పాహారం, సాయంత్రం సుండలు, తదితర అన్నప్రసాదాలు, తాగునీరు, టీ, మజ్జిగ పంపిణీచేశారు. మధ్యాహ్నాం 3గంటలకు ఆలయ మాఢవీధులు, అనేక ప్రాంతాలలో గ్యాలరీల్లో భక్తుల సౌకర్యాలపై టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, డిఐజి అమ్మిరెడ్డి, గోపీనాధజెట్టీ, తిరుపతిజిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, నెల్లూరు ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి, తిరుమలఅదనపు ఎస్‌పి మునిరామయ్య, టిటిడి సివిఎస్‌వో నరసింహకిశోర్ ఎక్కడికక్కడే ఎప్పటికప్పుడు సిబ్బంది, భక్తుల సౌకర్యాలపై ఆరాతీస్తూ తనిఖీలు చేశారు.

వార్త


మానవత్వం విజయం పొందాలంటే సాత్వికశక్తి అవసరం.

–బాబా ఆమ్టే

# భద్రత కంటే రాబడే ముఖ్యమా?


మానవుడి సుఖానికి, సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే. మరి ఆ సోపానాలు మృత్యువుకు మార్గాలు అయితే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రోడ్డు ప్రమాదాలలో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారిసంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. రహదారి భద్రత విషయంలో ఎన్నోసార్లు న్యాయస్థానాలు అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్ద పెద్ద ప్రమాదాలు జరిగినప్పుడో లేక ప్రముఖులు ఎవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడో అన్ని స్థాయిల్లో చర్చలు జరుగుతాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించిడం,ఆ తర్వాత మరిచిపోవడమో, లేక మరిచిపోయినట్లు నటించడమో ఆనవాయితీగా మారిపోయింది. ఫలితంగా యేడాదియేడాదికి ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఈ రోజు, ఆరోజు అనికాదు దేశంలో రక్తసిక్తం కాని రోజంటూ ఉండదు. మొన్న ఆదివారం తెలంగాణకు చెందిన ఎనిమిది మంది మిత్రుల బృందం పయనిస్తున్న వాహనం మహారాష్ట్రలోని అమరావతి జిల్లా చిక్కల్‌దార్ సమీపంలో ఘాట్‌రోడ్డుపై అదుపు తప్పడంతో రెండు వందల అడుగుల లోతు లోయలో పడిపోయింది. నలుగురు అక్కడికక్కడే మరణించగా మరో నలుగురు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. అంతకుముందు రోజు చిత్తూరుజిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మరణించగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం నల్గొండ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మరణించారు. రహదారి భద్రతలో వేగంకన్నా ప్రాణం మిన్నఅనే ప్రధాన సూత్రాన్ని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నారు. మరొకపక్క గంటకు రెండువందల కిలోమీటర్లకుపైగా దూసుకువెళ్లే అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతాపరమైన ఏర్పాట్లతో వాహనాలను తయారు చేస్తున్నారు. ఇంకొకపక్క ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ఎప్పటికప్పుడు ప్రకటిస్తున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. అయినా ప్రమాదాల సంఖ్యఅంతకంతకు పెరుగుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా ప్రమాదాల పెరుగుదలలో భారతదేశం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. ప్రపంచ వ్యాప్తంగా యేటా రహదారి ప్రమాదాల్లో దాదాపు పద్నాలుగు లక్షలమందికి పైగా ప్రాణాలు కోల్పోతున్నట్లు అంచనా. భారత్‌లో 2018లోనే దాదాపు లక్షాయాభైవేల మంది చనిపోయారు. ప్రపంచంలోని మోటారు వాహనాల్లో భారత్‌లో ఉన్నది రెండు శాతం మాత్రమే. అయినా మొత్తం రహదారి ప్రమాదాల్లో పదకొండు శాతం భారత్‌లోనే జరగడం ఆందోళనేకాదు ఆవేదనకలిగిస్తుంది. ఇక ప్రమాదాల్లో క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంచనాలకే అందడం లేదు. కొందరు శాశ్వత వికలాంగులుగా మారిపోతున్నారు. ఆస్తినష్టం కూడా భారీగానే జరుగుతున్నది ఆస్ట్రేలియా, బ్రిటన్ తదితర దేశాల్లో ఆయా ప్రభుత్వాలు సమర్థవంతమైన చట్టాలు తీసుకురావడంవల్ల కొంతవరకు ప్రమాదాలు నియంత్రించ గలిగాయి. భారత్‌లో ప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. 2014 జూన్‌లో అప్పటి కేంద్రమంత్రి జోగినాథ్ ముండే రహదారి ప్రమాదంలో మరణించినప్పటి నుంచి ఈ రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు ప్రయత్నాలను తీవ్రతరం చేశారు. 2020 నాటికి రహదారి ప్రమాదాల మరణాలను సగానికి తగ్గించాలంటూ బ్రెసిలియా ఒప్పందంపై భారత్ సంతకం చేసిన తర్వాత నూతన బిల్లుకు రూపకల్పన జరిగింది. మోటార్ వాహనాల సవరణ బిల్లు 2019కి పార్లమెంటు ఆమోదముద్ర వేసింది. నిబంధనలను అతిక్రమించే వాహనదారులపై భారీగా జరిమానాలను విధించాలని ప్రతిపాదించింది. ఈ చట్టంతోనైనా కొంతలో కొంత మార్పువస్తుందని ఆశించారు.కానీ తగ్గడం అటుంచి పెరిగిపోతున్నాయి. ఇక ఈ ప్రమాదాల్లో మరణించేవారి మృతదేహాలను కడసారి చూపులకైనా ఇంటికి తీసుకువెళ్లాలని మనసులో ఉన్నా ఆర్థిక పరిమితుల దృష్ట్యాఎందరో ప్రమాదం జరిగిన ప్రదేశంలోనే ఖననం చేసి వెళ్లిపోతున్నారు. ఇక ఒంటరిగా ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురై, ఏ ఆధారం లేక గుర్తింపునకు నోచుకోలేకమరణించే వారివి అనాథశవాలుగా మిగిలిపోతున్నాయి. మరికొన్ని ప్రమాదాలు వెలుగు చూడకుండా పోలీసు రికార్డులకు ఎక్కకుండా కనుమరుగైపోతున్నాయి. ఈ ప్రమాదాలకు ఎన్నో కారణాలున్నా మద్యం కీలకపాత్ర పోషిస్తుందనేది అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. ఈ మద్యానికి మాదకద్రవ్యాలు తోడౌతున్నాయి. అయినా ఆదాయ ఆరాటంలో మద్యాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. రహదారుల పక్కనే అందుబాటులో ఉండేవిధంగా మద్యం షాపులు పెట్టించి అమ్మేందుకు ప్రభుత్వాలే ప్రోత్సహించడం దురదృష్టకరం. దీనివల్ల ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం విచారకరం. ఒకపక్క మద్యం సేవించండి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి అంటూ మరొకపక్క మద్యం తాగి వాహనాలను నడిపితే శిక్షలు తప్పవని హెచ్చరిస్తూ కేసులు పెట్టి భారీగా జరిమానాలు విధించి ఖజానాను నింపుకోవడం ఎంతవరకు సమంజసం? ఇప్పటికైనా పాలకులు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడమాని మానవతాదృష్టితో ప్రమాదాల నివారణకు నడుంకట్టాలి. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యుదేవతల్లా రోడ్లపై వీరవిహారం చేసి వేలాది మంది ప్రాణాలను బలికొనక తప్పదు.

సరైన ప్రదేశంలో, సరైన విషయం చెప్పడం ఎంత అవసరమో, తగనిచోట, తగనిమాట చెప్పకుండా ఉండటం అంతే అవసరం.



రాల్ఫ్‌వాల్డో ఎమర్సన్

మూర్ఖులకు వివేకం బోధించడం వృథా, శ్రమ. బొగ్గును ఎంత కడిగినా తెల్లబడదు.



కబీరు

# మోసాల ఊబిలో బ్యాంకులు!

**బ్యాంకింగ్ వ్యవస్థ ఎంత అభద్రతతో కొనసాగుతున్నదో జరిగిన,జరుగుతున్న ఈ మోసాలు రుజువు చేస్తున్నాయి.ఎన్ని చట్టాలున్నా నిబంధనలు ఎంత కఠినతరం చేసినా తనిఖీ వ్యవస్థలను ఇవి అమలు చేసి బ్యాంకుల్లోని ప్రజాసొమ్మును కాపాడేందుకు నెలనెలా వేలు,లక్షల రూపాయల జీతభత్యాలు తీసుకుంటున్న అధికారగణంఉన్నా ఈ దోపిడీ మాత్రం ఆగడంలేదు. బ్యాంకులను మోసంచేసి ఇలా వేల కోట్లు దోచుకోవడం ఇది మొదటిది కాదు. చివరిది కూడా కాదు. ఇప్పటికే ఎందరో ఘరానాపెద్దలు వేలాది కోట్లరూపాయలను బ్యాంకులకు టోపీపెట్టి విలాసవంతమైన జీవితాన్ని విదేశాల్లో గడుపుతున్నారు.**

దామెర్ల సాయిబాబ

ఒక్కసారి మోసపోతే దగా చేసిన వారి తప్పు. రెండోసారి దగా పడితే మోసపోయిన వారిది కూడా తప్పంటారు పెద్దలు. ఒకసారి కాదు రెండుసార్లు కాదు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ వందల సార్లు పాలకులు మోసపోతూనే ఉన్నారు. అధికారంలో ఎవరు ఉన్నా, కారణాలు, కారకులు ఎవరైనా,ఈ దోపిడీ యధేచ్ఛగానే జరుగుతున్నది. ఎన్నివేల కోట్ల రూపాయలు అక్రమార్కుల పాలయ్యాయో లెక్కలకు అందకపోవచ్చు. బ్యాంకుల్లో ఉన్న ప్రజాసొమ్మును భోంచేయడం, విదేశాలకు పారిపోవడం పరిపాటిగా మారిపోతున్నది.వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీకానీ అంతకుముందు పారిశ్రామికవేత్త విజయ్‌మాల్యాకానీ బ్యాంకులను వేలాదికోట్ల రూపాయలు మోసంచేయడం ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తోంది. వారు,వారి సన్నిహితులు దేశసరిహద్దులు దాటిపోయిన తర్వాత కానీ పాలకులు కళ్లుతెరవలేదు. బ్యాంకింగ్ వ్యవస్థ ఎంత అభద్రతతో కొనసాగుతున్నదో జరిగిన, జరుగుతున్న ఈమోసాలు రుజువుచేస్తున్నాయి. ఎన్నిచట్టాలున్నా నిబంధనలు ఎంత కఠినతరం చేసినా తనిఖీ వ్యవస్థలను ఇవి అమలుచేసి బ్యాంకుల్లోని ప్రజాసొమ్మును కాపాడేందుకు నెలనెలా వేలు, లక్షలరూపాయలు జీతభత్యాలు తీసుకుంటున్న అధికారగణం ఉన్నా ఈదోపిడీ మాత్రం ఆగడంలేదు. బ్యాంకులను మోసంచేసి ఇలా వేలకోట్లు దోచుకోవడం ఇది మొదటిది కాదు.చివరిది కూడా కాదు. ఇప్పటికే ఎందరో ఘరానా పెద్దలు వేలాది కోట్లరూపాయలను బ్యాంకులకు టోపీపెట్టి విలాసవంతమైన జీవితాన్ని విదేశాల్లో గడుపుతున్నారు. చట్టాలున్నా,నిబంధనలున్నా జంకుగొంకు లేకుండాపోతున్నారు. అంతేకాదు అటు దర్యాప్తు అధికారులపట్ల కూడా పెద్దగా భయభక్తులు లేకుండాపోయాయి. కర్రలేని వారిని గొర్రెకూడా కరుస్తుందంటారు.అలాఉంది మన దర్యాప్తు అధికారుల పరిస్థితి. చట్టంలో కూడా కొన్ని లోపాలు ఉన్నాయనేది కూడా నిజమే కావచ్చు. మన రాజ్యాంగ నిర్మాతలు కులమత, వర్గ లింగబేధాలు లేకుండా అందరికీ సమానంగా వర్తించేవిధంగా శాసనాలతో రాజ్యాంగాన్నిరూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలుచేస్తారనే ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగి, దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాదిరూపాయలు పంచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్ఠంగా రికార్డులు తయారుచేసి అవసరమైన సాక్ష్యాలతో కోర్టు ముందు నిలబెట్టి నేరాన్ని రుజువుచేయడంలో అధికారులు విఫలం అవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులే కేసు వీగిపోయేలా తయారుచేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టులముందు రుజువులు సర్వంసిద్ధం చేసినపుడు రాజకీయ కారణంగా పాలకులు మోకాలొడ్డిన సందర్భాలున్నాయి. ఇలాంటి పాలకుల చర్యలు సమర్థవంతంగా దర్యాప్తుచేసే అధికారుల్లో నిస్పృహ పెంచుతున్నారు. ఇక చట్టం అప్పటిపరిస్థితులకు అనుగుణంగా తయారుచేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే దర్యాప్తు అధికారుల వాదన కూడా సమంజసమే కావచ్చు. కానీ ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద తేడాలేకుండా ఎంతవరకూ చిత్తశుద్ధితో వ్యవహరించగలరనేదే ముఖ్యం. నిరుపేదలు పోలీస్ స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో, వారిని ఏదో నేరంలో అదుపులోకి తీసుకున్నపుడు ఎలా ప్రవర్తిస్తారో అలాగే ఘరానా పెద్దల విషయంలో ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. అందుకే వైట్‌కాలర్ నేరాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. మద్యం వ్యాపారి విజయ్‌మాల్యా కేసునే తీసుకుందాం. ఆయన మోసం 2011లోనే ఆరంభమైంది.అయినా 2016వరకు ఫిర్యాదు చేయడానికి కూడా బ్యాంకులు ముందుకు రాలేదు.ఆయన వెనుకవున్న రాజకీయశక్తి అలాంటిది. భారతీయ బ్యాంకులకు ఆయన దాదాపు తొమ్మిదివేల కోట్లకుపైగా టోకరా వేసారు. 2016లో పలు బ్యాంకులు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి.ఆయన విదేశాలకు వెళ్లకుండా ఆదేశాలివ్వాలని,సుప్రీంకోర్టును చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం స్పందించేలోగా ఆయన విదేశాలకు వెళ్లిపోయారు.

## ఒక్క మాట

ఆయన 2017లో లండన్‌లో అరెస్టు అయిన వెంటనే బెయిల్ దొరికింది. భారత్‌కు తీసుకువచ్చేందుకు దర్యాప్తు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఇంకా కొలిక్కిరాలేదు. ఇపుడు వడ్డీతోకలిసి దాదాపు అప్పు 20వేల కోట్లవరకూ చేరి ఉండవచ్చు. ఆ సంగతి అటుంచితే కేసు దర్యాప్తుకు ఎన్నికోట్లు ఖర్చుపెట్టారో?ఎన్ని వ్యయప్రయాసలకు లోనవుతున్నారో? లెక్కకు అందదు. ఇక సాఫ్ట్‌వేర్ కంపెనీ సలహాదారుగా పనిచేసిన దీపక్ తల్వార్ ఆదాయం పన్ను ఎగవేయడంలో బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్ లాంటిప్రాంతాలనుంచి పెద్ద ఎత్తున లావాదేవీలు జరిపారు. భారీగా మోసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆయుధాల వ్యాపార రంగంలో అత్యంత వివాదాస్పదుడుగా పేరుపొందిన సంజయ్‌భండారి ఇంటిపై జరిపిన దాడుల్లో రక్షణశాఖ కొనుగోళ్లకు సంబంధించిన అత్యంత రహస్య కీలక సమాచారం లభించింది. అధికారిక రహస్య చట్టాల కింద ఢిల్లీలోని న్యాయస్థానం ఆయన్ను నేరస్తుడిగా ప్రకటించింది. దర్యాప్తు అధికారులు అప్రమత్తం అయ్యేలోగా ఆయన విదేశాలకు పారిపోయారు. ఇలా ఎన్నో కేసులను ఉదహరించవచ్చు. ఇక పలు బినామీ కంపెనీల పేరుతో ఖాతాలను తెరిచి బ్యాంకులను భారీగా మోసం చేసారన్న ఆరోపణలపై ఆంధ్రాబ్యాంకు మాజీ డైరెక్టర్ ఒకరిని 2018లో అరెస్టుచేసారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర పూణె జోన్ మాజీ అధిపతి దాదాపు800 కోట్లరూపాయలకుపైగా దగాచేసారని 2017లోనే సిబిఐ అరెస్టుచేసింది. నిబంధనలను అతిక్రమించి ఒక సరుకు రవాణా కంపెనీకి ఫోర్జరీ పత్రాల ఆధారంగా 2800 కోట్లరూపాయలు రుణం ఇచ్చినట్లు ఆయన ఆరోపణలు ఎదుర్కొన్నారు. అలాగే కెనరా బ్యాంకు, విజయా బ్యాంకులను మోసంచేసి దాదాపు 790 కోట్లరూపాయలమేరకు రుణం పొంది ఆ సొమ్ము ఇతర అవసరాలకు మళ్లించిన కేసులో అజిత్‌గ్రూప్ డైరెక్టర్‌ను పోలీసులు అరెస్టుచేసారు. ఈగ్రూపు సంస్థలు దాదాపు 11 వేలకోట్లకుపైగా అప్పులుతీసుకుని తిరిగి చెల్లించలేకపోతున్నాయి. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సారథ్యంలో 25 బ్యాంకుల కన్సార్టియం కోల్‌కత్తాకు చెందిన జ్యూయలెరీ హౌస్‌పేరుతో అప్పులు తీసుకుని రెండువేల కోట్లకుపైగా నష్టం చేకూర్చినందుకు ఆ సంస్థ ప్రమోటర్‌ను అరెస్టుచేసారు. న్యూఢిల్లీలోని బ్యాంక్ ఆఫ్ బరోడా అశోక్ విహార్‌శాఖలోని 2016లో ఐదువేల కోట్ల విదేశీ మారకద్రవ్యం బదలీ కుంభకోణం వెలుగు చూసింది. ఈకేసులో మనీష్‌తోపాటు మరోనలుగురు దర్యాప్తు అధికారులను అరెస్టు చేసారు. గుజరాత్‌కు చెందిన ఏబీజీ షిప్‌యార్డు లిమిటెడ్ సంస్థ 2012–2017 మధ్యకాలంలో దాదాపు 22వేలకోట్ల రూపాయలకుపైగా బ్యాంకులకు ఎగనామం పెట్టింది. ఈ సంస్థ చేతిలో మోసపోయింది ఒకటోరెండో కంపెనీలు కాదు. ఏకంగా 28బ్యాంకుల కన్సార్టియంకు కుచ్చు టోపీ పెట్టింది. ఈ దగా ఒకటి రెండేళ్లలో జరగలేదు ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నా దాదాపు 90కి పైగా సంస్థలకు బ్యాంకుల నుండి తీసుకొన్న డబ్బు మళ్లిస్తున్నా పసిగట్టలేకపోయారంటే ఏమనుకోవాలి? ఇలా చెప్పుకుంటూపోతే గత రెండుమూడు దశాబ్దాలుగా బ్యాంకులను మోసం చేసే ఘరానా పెద్దలు పెరిగిపోతున్నారు. ఇందులో ఆయా బ్యాంకులకు సంబంధించిన కొందరు అధికారులు కూడా చేతులు కలుపుతున్నారనేది కాదనలేని వాస్తవం. 2019–20 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో 4,413 మోసాలు జరిగి లక్షానలభైఎనిమిదివేల కోట్ల మేర దగా చేశారు. ప్రైవేట్ బ్యాంకుల్లో కూడా ముప్పైనాలుగువేల కోట్లవరకు దగా జరిగినట్లు రిజర్వుబ్యాంకు నివేదిక వెల్లడించింది. సాధారణ ఖాతాదారుడు బ్యాంకుకువెళ్లి లక్షరూపాయలు అప్పుకావాలంటే సవాలక్ష ప్రశ్నలు అడుగుతారు. నెలల తరబడి బ్యాంకుచుట్టూ తిప్పించుకుంటారు. ఇచ్చే రుణానికి నాలుగురెట్లు అదనంగా విలువ ఉన్నఆస్తులను తనఖా పెట్టుకుంటారు. మూడు వాయిదాలు కట్టకపోతే ఎన్‌పిఎ అంటూ, ఆస్తుల రికవరీ, పత్రికా ప్రకటనలు ఇచ్చి నానాయాగీ చేస్తారు. ఇటీవల కాలంలో అప్పుల వసూళ్లకు బ్యాంకులు ప్రైవేటు వ్యక్తులను నియమించుకుంటున్నాయి. కొన్ని బ్యాంకులైతే ఈ అప్పులను వసూలు చేయడంలో వడ్డీ వ్యాపారస్తులను మించిపోతున్నాయి. కానీ అదే బ్యాంకు యాజమాన్యాలు పెద్దల విషయంలో ఇందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. రాజకీయ పలుకుబడితోనో, లేక దక్షిణలు సమర్పించుకుంటూనో ఏదో రకంగా డబ్బు సంపాదించ గలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకూ పెరిగిపోతున్నది. అందుకే ఒకరిని మించి ఒకరు పోటీపడి ఇటు ప్రజలను అటు బ్యాంకులను మోసం చేసి కోట్లకు పడగలెత్తుతున్నారు. వైట్‌కాలర్ నేరాలు ప్రధానంగా బ్యాంకును మోసంచేసే వారిపై మరింత కఠినంగా వ్యవహరించాలి. అవసరం అయితే చట్టాన్ని సవరించాలి. ●

# చింతలపూడి ఎత్తిపోతలు పూర్తయ్యేనా?

కె.శ్రీనివాస్

ఎన్నికల సమయం దగ్గరకు రావడంతో మళ్లీ తెరపైకి చింతలపూడి ఎత్తిపోతల పథకం వచ్చింది. గత నాలుగున్నర ఏళ్లుగా చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులుఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ముందుకు సాగలేదు. మరలా అధికార ప్రధాన ప్రతిపక్షపార్టీలు మాత్రం హామీలతో చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రాంత రైతులు, ప్రజలపై మోసపూరిత హామీల వర్షం కురిపిస్తున్నాయి. 2008లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చింతలపూడి ఎత్తిపోతలు పథకం రూ.1701 కోట్ల అంచనాతో ఫేజ్–1 పనులు ప్రారంభించారు. ఆ తర్వాత 2017లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ఫేజ్–2 డిజైన్ రూపొందించారు. ఈ డిజైన్ ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి, ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో తొమ్మిది నియోజకవర్గాలకు సాగు, తాగునీరును అందించేందుకు గోదావరి జలాలను ఎత్తిపోసేందుకు చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించారు. ఈ ఎత్తిపోతలు పథకం ద్వారా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని రెండులక్షల ఎకరాల నూతన ఆయకట్టుకు, కొవ్వాడ కాలువ ప్రాజెక్టు కింద ఉన్న 17వేల ఎకరాలకు, ఎర్రకాలువ ప్రాజెక్టు కింద ఉన్న 28వేల ఎకరాలకు, తమ్మిలేరు ప్రాజెక్టు కింద ఉన్న25వేల ఎకరాలకు,ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని నాగార్జున సాగర్ ఎడమ కాలువ జోన్–3 పరిధిలో ఉన్న2లక్షల 10వేలఎకరాల ఆయకట్టు స్థిరీకరణ మొత్తం కలిపి నాలుగు లక్షల 80వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించేలా డిజైన్ రూపొందించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి, ఉమ్మడి కృష్ణాజిల్లాల పరిధిలో పోలవరం, చింతలపూడి దెందులూరు, నూజివీడు, గోపాలపురం నందిగామ, మైలవరం తిరువూరు ప్రస్తుత (ఎన్టీఆర్‌జిల్లా) గన్నవరం (ప్రస్తుత కృష్ణాజిల్లా) 9 నియోజకవర్గాల్లో 33 మండలాల్లో నాలుగు లక్షల 80వేల ఎకరాలకు సాగునీటితోపాటు 410 గ్రామాలకు



21 లక్షల జనాభాకు తాగునీరు అందించబడుతుంది. 200 చెరువులలో నీటిని నింపుకోవడానికి 10 లిఫ్టులు కింద 35వేల ఎకరాలకు పరోక్షలబ్ధి చేకూరుతుంది. మొదట ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని రెండులక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఈపథకం రూపొందించారు. ఆ తర్వాత ఈ పథకాన్ని ఉమ్మడి కృష్ణాజిల్లాలకు కూడా విస్తరింపచేసి రూ.4909.80 కోట్ల రూపాయలతో పరిపాలన ఆమోదం తెలుపుతూ జీవో 94ను 2016 సెప్టెంబర్ 3న ఉత్తర్వులు జారీ చేశారు. జీవో జారీ చేసి ఏడుసంవత్సరాలు పూర్తి అవుతున్నది.ఎన్నికలు సమీపించడంతో అధికార, ప్రతిపక్షపార్టీలకు చింతలపూడి ఎత్తిపోతల పథకం ఎజెండాగా మారింది.తెలుగుదేశం జాతీయ ప్రధానకార్యదర్శి ఈ పథకం మేమే పూర్తిచేస్తాం అని హామీలు ఇస్తున్నారు. మరి వీరి ప్రభుత్వంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇచ్చి ఉంటే ప్రాజెక్టు పనులు మరింత ముందుకు సాగి ఉండేవి. అధికారంలోకి వచ్చిన వెంటనే భూనిర్వాసిత రైతులకు న్యాయంచేస్తాం, ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా స్వయంగా చింతలపూడిలో ఇచ్చిన హామీపై ఇప్పుడేమి మాట్లాడుతారు. నాలుగున్నర సంవత్సరాలుగా మాటతప్పం మడమతిప్పం అంటూనే చింతలపూడి ఎత్తిపోతల భూనిర్వాసిత రైతులను పాలకులు మభ్యపెడుతూనే ఉన్నారు. ఎప్పటికప్పుడు రైతుల నెత్తిపై శఠగోపం పెడుతున్నారు.ఎన్నికల సందర్భంగా మాత్రమే పాలక పార్టీలకు చింతలపూడి ఎత్తిపోతలపథకం గుర్తుకురావడం బాధాకరం.రైతులు ప్రజలప్రయోజనాలను పట్టించుకోకుండా ఓట్లకోసం ఈపథకాన్ని వాడుకోవడం అన్యాయం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ పథకం భూనిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం అందించాలి.తగినన్ని నిధులు కేటాయించి ఈపథకాన్ని వెంటనే పూర్తిచేయాలి.రానున్నది ఎన్నికలకాలం.కాబట్టి రైతులు, ప్రజానీకం తమ పోరాటాన్ని కొనసాగించి చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తిఅయ్యేందుకు ఐక్యంగా కృషిచేయాలి. ●

# పేద విద్యార్థులకు 'డిజిటల్ బోధన' అందేనా?

వి.వి.రమణ

డిజిటలైజేషన్ ఉపయోగించడంలో ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు సైతం కొవిడ్–19కు ముందు, తర్వాత అని నిస్సందేహంగా చెప్పుకోవాల్సిందే. ఎంతో అభివృద్ధి చెందిన దేశాలైనా అన్ని విభాగాలలో డిజిటల్ ఉపయోగించడంలో కొవిడ్–19 ముందు కంటే తరువాత పెరిగిందనే చెప్పాలి. ప్రస్తుత యుగంలో ఎంత పెద్ద చదువులు చదివినప్పటికీ టెక్నాలజీ పరంగా అవగాహన లేకపోతే వారిని నిరక్షరాస్యులుగానే భావించే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నది. అందుకనే భావితరాల వారికి ఇలాంటి పరిస్థితి లేకుండా ఉండటానికి పేద విద్యార్థులకు టెక్నాలజీని అందించడానికి ప్రభుత్వం నిత్యం కృషిచేస్తుంది. గ్లోబలైజేషన్‌లో భాగంగా టెక్నాలజీ గొప్పతనం, ప్రస్తుత యుగంలో వాటి అవసరం గురించి దానిని చిన్నతరగతుల నుండే విద్యార్థులకు అలవాటు చేయదలచి రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలను డిజిటలైజేషన్ చేసి టెక్నాలజీ ద్వారా ఈనాటికి ఎక్కువ మొత్తంలో డిజిటల్ విద్యను అందించడంలో సఫలీకృతం అవుతున్నదని అనేక విషయాల ద్వారా మనకు తెలుస్తుంది. కొవిడ్–19 సమయంలో వాట్సాప్ గ్రూపులతో ఆన్‌లైన్ తరగతులతో ప్రారంభమై నేడు తరగతి గదులలో స్మార్ట్ టీవీలో, టాబ్స్‌లో, ఆన్‌లైన్ తరగతులు, తరగతి గదుల్లో ఐఎఫ్‌పిల ద్వారా క్లాసులు నిర్వహించడం వరకు పాఠశాలలను డిజిటలైజేషన్ చేసి ప్రపంచంతో మన విద్యార్థులు టెక్నాలజీలో పోటీపడే విధంగా అడుగులేస్తుంది. తరగతి గదిలో బ్లాక్ బోర్డులు, శుద్ధ ముక్కలు నుండి ఇంగ్లీషు ల్యాబ్‌లో సిడి, ఎల్సిడి నుండి తర్వాత గ్రీన్ బోర్డు, వైట్‌బోర్డుల నుండి నేడు టెక్నాలజీలను ఉపయోగించుకుంటూ స్మార్ట్ టీవీలతో, ట్యాబ్‌లతో ఆన్‌లైన్ ఐఎఫ్‌పిలతో డిజిటలైజేషన్స్‌లో తరగతులను నిర్వహించుకునే నూతన విధానంలో ప్రభుత్వ బడులు అడుగులు వేస్తున్నాయి. అంతేకాకుండా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎక్కడికెళ్లినా వారి చేతిలో టాబ్స్‌ఉండి వాటి ద్వారా కంటెంట్ నేర్చుకునే పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయి. జాతీయ నూతన విద్యావిధానం 2020 ప్రణాళిక సైతం అత్యున్నత నాణ్యత గల విద్య అందరికీ సమానంగా అందుబాటులో ఉండేందుకు పలు విప్లవాత్మక సంస్కరణలు ఆవిష్కరించాలన్నది లక్ష్యం. దీనికి ముందే మన రాష్ట్రంలో విద్యావిధానాలలో భాగంగా విద్యా డిజిటలైజేషన్ కోసం బీజం పడింది. 2020 ఎడ్యుకేషన్ పాలసీ



గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పాఠశాల విద్యలో 100 శాతం ఉండాలని నిర్దేశించింది. అది రాష్ట్రంలో 98 శాతం సాధించిందని నీతి అయోగ్ కొనియాడింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన రెండు శాతం కూడా సాధించడానికి కృషి చేసింది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో వర్చువల్ తరగతులు నిర్వహిస్తున్నప్పటికీ అవి నామమాత్రంగా కొన్ని స్కూళ్లలోనే ఉండేవి. ఇప్పుడు వాటిని ఆధునీకరించి అంత డిజిటలైజేషన్‌తో పూర్తిగా మార్పు చేయడం ఎంతో శుభపరిణామం. గతంలో ధనిక విద్యార్థులు, పట్టణ విద్యార్థులు ఉపయోగించే ఆన్‌లైన్ తరగతులవైపు డిజిటల్ క్లాస్ వైపు గ్రామీణ విద్యార్థులు, పేదవిద్యార్థులు ఎంతో ఆశగా ఎదురుచూసేవారు. వాళ్లు కూడా టెక్నాలజీని నేర్చుకుని ఉపయోగించాలని కలలుకనే పరిస్థితి ఉండేది. నేడు మన రాష్ట్ర ప్రభుత్వం ఆ కలలను సాకారం చేయడానికి ఎక్కడో మారుమూల ప్రాంతాలలోఉన్న పాఠశాలలను సైతం ఆధునీకరించి తరగతి గదిలో ఐఎఫ్‌పి బోర్డులను ఉపయోగించుకునే అవకాశం అందుబాటులోకి తీసుకొచ్చింది. అంతేకాకుండా విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసి వాటి ద్వారా విద్యార్థులు టెక్నాలజీ నేర్చుకుని ఆన్‌లైన్ తరగతులను అందిపుచ్చుకుంటున్నారు అంటే కేవలం రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్కరణలో చేసిన ఒక గొప్ప విధానపరమైన రూకల్పన అని చెప్పవచ్చు. డిజిటలైజేషన్‌లో భాగంగా ప్రతి మారుమూల ప్రాంతంలో ఉన్న చిన్న పాఠశాలలకు సైతం డిజిటల్ తరగతులను అందించేందుకు సుమారుగా 45వేల పాఠశాలలకు ఫైబర్ నెట్ కనెక్షన్ అందించేందుకు ప్రభుత్వం కృషి చేసింది. ఫైబర్ కనెక్టివిటి, ఇంటర్నెట్, ఉపగ్రహాల ద్వారా డిటిహెచ్ విస్తరణ సహాయంతో డిజిటల్ విద్యారంగం నవ్యపదంలో పయనిస్తుంది. ఎంత చదువుకున్నా టెక్నాలజీ తెలియకపోతే వారిని నిరక్షరాస్యులతో సమానంగా చూసే యుగంఇది. అలాంటి సమస్య రాకుండా టెక్నాలజీ, డిజిటల్ యుగంలో దూసుకెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, వారికి బోధించే ఉపాధ్యాయులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన టాబ్స్‌లను పంపిణీ చేయడం కోసం సుమారుగా 685.87 కోట్ల రూపాయలు పేద విద్యార్థుల కోసం విద్యాభివృద్ధి కోసంఖర్చు చేసింది. రాబోవు రోజుల్లో ఈ బడ్జెట్ మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదంతా భవిష్యత్ తరానికి పెట్టుబడిగా చెప్పవచ్చు. డిజిటలిజంలో విద్యను అందించేందుకు దాదాపు 1.34 లక్షల మంది ఉపాధ్యాయులకు తరగతి గదిలో టెక్నాలజీని ఉపయోగించే విధానంపై ప్రత్యక్ష శిక్షణ ఇస్తున్నారు. అంతేకాకుండా అన్ని తరగతులకు సంబంధించిన ఉపాధ్యాయులకు సైతం ఆన్‌లైన్ ద్వారా దీక్ష యాప్‌లో కూడా కొన్ని రకాల కంటెంట్‌కు సంబంధించిన ట్రైనింగ్ ఇస్తూనే ఉంటారు. ●

# ప్రజావాక్కు

### ఓటు రాజకీయాలు

రెండువేల పద్నాలుగుకి ముందు గ్యాస్ సిలిండర్ ధర 400 రూపాయలు ఉండేది. బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక దాని ధర పెరిగి పెరిగి 1200 రూపాయలు అయింది. రాఖీ పండగ సందర్భంగా మోడీ మహిళలకు ఇస్తున్న కానుక అంటూ బండ ధరను 200 రూపాయలు తగ్గించి వెయ్యికి అందిస్తున్నారు. ఇదీ ఎక్కువే కదా! ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు జరగవలసి ఉంది కాబట్టి ఈ మాత్రమైనా తగ్గించారు. లేకుంటే ఈ తగ్గుదలా ఉండేది కాదు. మరోవంక లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభ ఎన్నికలు ఏకకాలంలో జరిపితే తమకే విజయావకాశాలు అధికంగా ఉంటాయనే ఉద్దేశ్యంతో జమిలి ఎన్నికల ప్రతిపాదన తెచ్చింది.ప్రతిపక్షపార్టీలు బలపడక ముందే ఎన్నికలు నిర్వహించాలని తొందరపడుతోంది. గతంలో కూడా ఎన్నికలుజరిగే ముందు పుల్వామా సంఘటన చోటు చేసుకుంది. దాన్ని ప్రచారం చేసుకుని లబ్ధి పొందింది. తన స్వార్థ ప్రయోజనాలకోసమే బిజెపి పనిచేస్తుంటుందని చెప్పడానికి ఈ చర్యలే ఉదాహరణ.

–ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నినాదంగానే మిగిలిన నిరుద్యోగం

ఏడు దశాబ్దాల స్వాతంత్య్ర భారత్‌లో పేదరికం, నిరుద్యోగ నిర్మూలన ఒక నినాదంగానే మిగిలిపోయింది. పేదరికం నిరుద్యోగం పరస్పర ప్రభావిత అంశాలు. పేదరికం, నిరుద్యోగానికి దారితీస్తేనిరుద్యోగం పేదరికాన్ని విస్తృతపరుస్తుంది. నిరుద్యోగ యువత సామాజిక అశాంతికి దారితీయడం శోచనీయం. దేశ యువత నిరాశ నిస్పృహల్లో చిక్కొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు యువతను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకునే సంస్కృతి మారాలి. ప్రతి రాజకీయ పార్టీయువత సాధికారిత సాధనదిశగా శిక్షణ అవగాహన చైతన్య సదస్సులు,నిర్వహించి యువతను తీర్చిదిద్దాలి. ప్రభుత్వభృతి పెన్షన్‌మీద ఆధారపడేవిధానాలకు స్వస్తి పలకాలి.

–ఎన్. కనకయ్య, హైదరాబాద్

### దొరికేంతవరకే దొరలు

చిదంబరం,మనీష్ సిసోడియా, రేవంత్, జగన్, తాజాగా చంద్రబాబు వీరంతాసెలబ్రెటీలు.సమాజంలో పేరు ప్రఖ్యాతులు ఉన్నవారు. ఇలాంటి వారి వద్దకు వెళ్లవలసిన అవసరం పోలీసులకి ఎందుకుఉంటుంది. ఏఆధారాలు లేకుండా అదుపులోకి ఎందుకు తీసుకుంటారు. అనవసరంగా పెద్ద మనుషుల వరకు వెళ్లి వారు తమ డిపార్టుమెంటుకి చెడ్డపేరు ఎందుకుతెచ్చుకుంటారు. అని కనీసపు ఆలోచన చేయకుండా అందరు పోలీసులనే తప్పుపడుతుంటారు.

–శ్రీవిద్య, హైదరాబాద్

### మహిళాబిల్లు చరిత్రాత్మకం

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 22 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'నారీ శక్తి వందన్ అధినీయం'కు లోక్‌సభ ఆమోదం తెలపడం చారిత్రాత్మకం.మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభ ఏకగ్రీవంగా ఆమోదించడం దేశ చరిత్రలోనే సంచలన మార్పుగా అభివర్ణించవచ్చు. రాజ్యాంగ సవరణ బిల్లుకు సంబంధించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 368(2) ప్రకారం ఈబిల్లు ఆమోదం పొందడం దీని ప్రకారం సభలోని మొత్తం సభ్యులు మూడింట రెండోవంతు మంది మద్దతు తెలపాల్సి ఉండగా 454మంది ఎంపిలు అనుకూలంగా ఇరువురు ఎంపిలు వ్యతిరేకంగా ఓటు వేయడం సుమారు ఎనిమిది గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన చర్చలో 60 మంది ఎంపిలు పాల్గొని అందులో 27మంది మహిళా ఎంపిలు పాల్గొని బిల్లుపై అధికార విపక్షసభ్యులు, విమర్శలు, వాదోపవాదాలు జరిగి ఎట్టకేలకు ఈబిల్లు పాస్ అయింది.

–కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అనవసర రాద్ధాంతం

రాజకీయ నాయకుడు ఎవరైనా అరెస్టు అవగానే జరగరానిదేదో జరిగిపోయినట్లు బ్రహ్మాండంబద్దలైపోయినట్లు మా నాయకుడిని అరెస్టు చేయడం అన్యాయం. అక్రమం అంటూ గొడవ చేయడం హింసకు పాల్పడటం పాలక పార్టీ వారే పనిచేస్తారంటూ నెపం వారిపై నెట్టేయడం రాజకీయ పార్టీల వారికి మామూలైపోయింది. జగన్‌అరెస్టు అయినప్పుడు కూడా ఇలానే జరిగింది. ఆయనపై కక్షగట్టి అరెస్టు చేయించారని అప్పట్లో జగన్ అభిమానులు రెచ్చిపోయి విధ్వంసం సృష్టించారు. కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై చంద్రబాబు నాయుడే జగన్‌ను అరెస్టు చేయించారని వారిని బాగాతిట్టుకున్నారు.శాపనార్థాలుపెట్టారు.ఇప్పుడు చంద్రబాబువిషయంలోను అలానే జరుగుతోంది. చంద్రబాబు అరెస్టుకు జగనే కారణమంటున్నారు. అందరూ ఆయన్నే నిందిస్తున్నారు. ఎవరు కరెక్ట్? ఎవరు రాంగ్? ప్రజలు ఎవర్ని నమ్మాలి?

–మిథునం, హైదరాబాద్

### మినీ బస్‌డిపోలు ఏర్పాటు చేయాలి

రెండుతెలుగురాష్ట్రాల్లో మినీబస్‌డిపోలు ఏర్పాటు చేయాలి. మినీ డిపోలుంటే బస్సులకు ఇంధనం మార్చుకోవడానికి, టిక్కెట్ మిషన్‌లు మోరాయిస్తే మార్చుకోవడానికి అవకాశం కూడా ఉంటుంది.పాలకులు ఇచ్చినవాగ్దానాలలో మినీ బస్ డిపోలుకూడాఉన్నాయి.సత్వరం మినీబస్‌డిపోలు ఏర్పాటుకు సంబంధిత అధికారులతో ప్రతిపాదనలు తీసుకొని నిర్మితమయ్యే విధంగా చూడాలి.

–షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

వార్త, విశాఖపట్నం, శనివారం 23, సెప్టెంబరు 2023

# చైర్మన్‌జీ! మీ కుర్చీ చాలా విశేషమైనది!

## ధన్‌ఖడ్‌పై జయాబచ్చన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 22:** మహిళా కోటా బిల్లుపై ఎగువసభలో జరిగిన చర్చసందర్భంగా సమాజ్‌వాదీ పార్టీ ఎంపి జయాబచ్చన్ ఛైర్మన్‌జగదీప్ ధంకర్‌ఉద్దేశించి ఆసక్తికరమైన చర్చ నడిచింది. బిల్లుపై మాట్లాడుతూ జయాబచ్చన్ సార్ మీకుర్చీ చాలా ఆసక్తికరమైన కుర్చీ అని అన్నారు. మీరు



ఎందుకు వెనక్కి వచ్చి ఇక్క సుదీర్ఘంగా కూర్చున్నారో నాకు ఇప్పుడు తెలిసింది. ఈరోజు ఏదయినా మంచి జరిగింది అంటే అది మీ కుర్చీవల్లనే అని ఆమె పేర్కొన్నారు. కొందరు మహిళా ఎంపిలకు కూడా అవకాశం ఇచ్చి అధ్యక్షస్థానంలో ఉండి సభను నడిపించే ఛాన్స్ ఇచ్చారని ధంకర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత ప్యానెల్ వైస్‌ఛైర్ పర్సన్లతోపాటు 13 మంది ఎంపిలు ధన్‌కర్‌తోపాటే సభా కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఇదేవిధానం కొనసాగాలని, అయితే కంటితుడుపుగా కాకుండా ఇదే తీరు కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు. లేనిపక్షంలో ఈ సభలోని మహిళలు మీపై ప్లాస్టిక్ సర్జన్‌ముద్రవేస్తారని ఛలోక్తి విసిరారు. దీనికి ధంకర్‌కూడా తక్కువేమీ తినలేదు. మీఫైర్‌పవర్ నాకు తెలుసుగా అంటూ బదులిచ్చారు. రాజ్యసభలో మహిళాకోటా బిల్లు ముందురోజు క్లియర్ అయింది.



# ఉదయనిధికి సుప్రీం నోటీసులు

**చెన్నై, సెప్టెంబరు 22:** తమిళనాడు ముఖ్యమంత్రి కొడు కు, మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై కొన్ని వ్యాఖ్య లు చేశారు. అంటరానితనం పోవాలంటే సనాతన ధర్మం నాశనం కావాలని స్పష్టం చేశారు. దీనిపై దేశవ్యాప్తంగా పలువురు ఆందోళన చేశారు. ఉదయనిధిపై ఎఫ్‌ఐఆర్ నమోదుచేయాలంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. పిటిషన్ను స్వీకరించిన తమిళనాడు ప్రభుత్వం ఉదయనిధి స్టాలిన్ నుంచి సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీచేసింది. న్యాయమూర్తులు అనిరుద్ధ బోస్, బేల ఎమ్ త్రివేదితో కూడిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి, ఉదయనిధికి నోటీసులు జారీచేసింది. పిటిషనర్‌కు మొదటి దశలో అధికార పరిధి గల హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉందని పేర్కొన్నారు.' మీరు హైకోర్టుకు వెళ్లండి. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మీ ప్రార్థన. మీరు మమ్మల్ని పోలీసు స్టేషన్‌గా మారుస్తున్నారు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిటిషన్‌లో అభ్యర్థించిన విధంగా ఆర్డర్‌ను ఆమోదించడానికి హైకోర్టుకు సమాన సామర్థ్యం ఉందని పేర్కొంది. అయితే పిటిషనర్ తరఫున వాదించిన సీనియర్ న్యాయవాది, ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన కొన్ని విషయాలు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని సూచించారు. 'రాష్ట్రమే ఫలానా మతానికి వ్యతిరేకంగా విరుచుకుపడినప్పుడు, పిల్లలను ఒక నిర్దిష్ట మతానికి వ్యతిరేకంగా మాట్లాడమని బలవంతం చేసినప్పుడు, సుప్రీంకోర్టు మాత్రమే పరిష్కారమని వాదించారు. రాజ్యాంగబద్ధమైన అధికార యంత్రాంగం మతపరమైన భావాలను రెచ్చగొట్టే కేసు అని, అందువల్ల సుప్రీంకోర్టు రావాల్సి వచ్చిందని సీనియర్ న్యాయవాది అన్నారు. ఉదయనిధి తన వివాదాస్పద వ్యాఖ్యలపై పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు దాడి చేయడంతో, అతడి వ్యాఖ్యలు భారీ రాజకీయ వివాదానికి దారితీసినప్పటికీ, మంత్రి తర్వాత అతను తన మాటలకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.

# అరుణాచల్ అథ్లెట్లకు వీసాలు నిరాకరించిన చైనా

## ఆగ్రహించిన భారత్, కేంద్ర క్రీడలమంత్రి పర్యటన రద్దు



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 22:** చైనాలో జరగనున్న 19వ ఆసియా క్రీడలకు సంబంధించి భారత్‌కు చెందిన క్రీడాకారులపై చైనా వివక్ష చూపుతున్నది. అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన అథ్లెట్లకు వీసాలతోపాటు అక్రిడిటేషన్‌ను నిరాకరించినట్లు తేలింది. దీనిపై తాజాగా భారత్ స్పందించింది. క్రీడాకారులను అడ్డుకునేందుకు చైనా ఉద్దేశ్యపూర్వకంగానే ఈచర్యలకు దిగిందని చెపుతూ అధికారికంగా నిరసన తెలిపింది. అంతేకాకుండా కేంద్రక్రీడలమంత్రి అనురాగ్‌ఠాకూర్ చైనా పర్యటన కూడా రద్దుచేసుకున్నట్లు వెల్లడించారు. భారత విదేశాంగశాఖసైతం మంత్రిపర్యటన రద్దుచేసుకున్నట్లు ధృవీకరించింది. చైనాలోని హ్యాంగ్‌జౌలో జరుగుతున్న 19వ ఆసియా క్రీడల ప్రవేశానికి భారత్‌కు చెందిన కొందరుక్రీడాకారులకు అక్రిడిటేషన్ నిరాకరించినట్లుప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఉద్దేశ్యపూర్వకంగానే భారత క్రీడాకారులపై చైనా ఈ వివక్ష చూపిస్తోందని క్రీడా వర్గాలు ధ్వజమెత్తాయి. స్థానికత, వర్గం ఆధారంగా తమ పౌరులను భిన్నంగా చూడటాన్ని భారత్ తిరస్కరిస్తోంది. అరుణాచల్‌ప్రదేశ్ ఎల్లప్పుడూ భారత్‌లోభాగమే అని భారత విదేశీ వ్యవహారాలశాఖ కార్యదర్శి అరిందమ్ బాగ్చిపేర్కొన్నారు. భారత క్రీడాకారులపై ఉద్దేశ్యపూర్వకంగానే ఈచర్యలకు దిగుతోందని, బీజింగ్‌లోకూడా భారత్ నిరసన తెలిపింది. నిబంధనలు ఉల్లంఘించడమేనని, తనన రపయోజనాలకోసం అవసరమైన చర్యలు తీసుకునే హక్కు భారత్‌కు ఉందని విదేశాంగశాఖప్రకటన విడుదలచేసింది. సరిహద్దులపరంగా పదేపదే కవ్వింపులకు పాల్పడుతున్న చైనా ఇటీవలే అరుణాచల్, ఆక్సాయ్‌చిన్‌లను తమ భూభాగంలో చూపుతూ విడుదలచేసిన మ్యాప్ వివాదాస్పదం అయింది. భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది.సరిహద్దు వివాదాలను మరింత రెచ్చగొట్టడమేనని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎలాంటి ఆధారాల్లేకుండా మ్యాప్‌లు ఎందుకు రూపొందించినట్లని ప్రశ్నించింది. దౌత్యమార్గాల్లో నిరసన వ్యక్తంచేసినా చట్టప్రకారమే చేసామంటూ చైనా తన చర్యను సమర్థించుకుంటోంది. ఇందుకు సంబంధించి ఆసియా ఒలింపిక్స్ కౌన్సిల్ ఎథిక్స్ ప్యానెల్‌ఛైర్మన్ వీజిఝూంగ్ వాదన మరోలా ఉంది..చైనాలో అడుగుపెట్టేందుకు భారత అథ్లెట్లకు వీసాలు ఇచ్చారని, ఆవీసాలను చైనా ప్రభుత్వం నిరాకరించిందనడం వట్టిదేనని అన్నారు. దురదృష్ట వశాత్తూ భారత అథ్లెట్లే ఆ వీసాలను తాము అంగీకరించేదిలేదని చెప్పారని విజిఝూంగ్ తెలిపారు.

# మహారాష్ట్రలో మళ్లీ వేడెక్కిన రాజకీయం

## శరద్‌పవార్ వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ వేసిన అజిత్ పవార్ వర్గం



ముంబయి, సెప్టెంబరు 22: మహారాష్ట్ర రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. ఎన్సీపి చీఫ్ శరద్ పవార్ వర్గం, అజిత్ పవార్ వర్గం ఒకదానిపై మరొకటి అనర్హత పిటిషన్లు దాఖలు చేశాయి. కొందరు ఎమ్మెల్యేలు ఇంకా శరద్ వర్గానికి మద్దతుగా నిలుస్తుండటంతో అజిత్ వర్గం ఈ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. అజిత్ పవార్ క్యాంపుకు మద్దతు పలుకుతున్న 41 మంది ఎమ్మెల్యేలపై శరద్ పవార్ క్యాంప్ అనర్హత పిటిషన్ దాఖలు చేసిన వెంటనే అజిత్ వర్గం ఈ పిటిషన్ వేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పిటిషన్‌లో జయంత్ పాటిల్, జితేంద్ర అవహద్, రోహిత్ పవార్, రాజేశ్ తోపే, అనిల్ దేశ్‌ముఖ్, సందీప్ క్షీర్‌సాగర్, మాన్సింగ్ నాయక్, ప్రజక్తా తన్‌పురే, రవీంద్ర భూసరా, బాలాసాహెబ్ పాటిల్ పేర్లను పేర్కొన్నారు. నవాబ్ మాలిక్, సుమన్ పాటిల్, అశోక్ పవార్, చేతన్ తుపూ పేర్లను మినహాయించారు.

# చైనాను అడ్డుకోవాలంటే భారత్‌తో సంబంధాలను బలపర్చుకోవాలి

**వాషింగ్టన్, సెప్టెంబరు 22:** రిపబ్లికన్ పార్టీ తరఫున అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిత్వ రేసులో ఉన్న భారత సంతతి వ్యాపారవేత్త వివేక్ రామస్వామి భారత్‌తో సంబంధాలపై కీలక వ్యాఖ్యలుచేశారు. భారత్ వంటి దేశాలతో సంబంధాలను పెంపొందించేందుకు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. చైనా నుంచి అమెరికా వాణిజ్య స్వాతంత్ర్యం పొందాలంటే భారత్, ఇజ్రాయెల్, బ్రెజిల్, చిలీ వంటి దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని వివేక్ రామస్వామి చెప్పినట్లు న్యూయార్క్ ఓ కథనంలో పేర్కొంది. చైనా ఆధిపత్యాన్ని అడ్డుకునేందుకు ఆయన నాలుగు అంశాలతో ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించింది. అమెరికా ఫార్మా రంగం చైనాపై ఆధారపడడాన్ని తగ్గించేందుకు భారత్, ఇజ్రాయెల్‌తో సంబంధాలను విస్తరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. కంప్యూటర్ చిప్స్ తయారీ కోసం ఉపయోగించే లిథియం వంటి ఖనిజాల దిగుమతి కోసం చైనాకు బదులుగా భారత్, బ్రెజిల్, చిలీ వంటి దేశాలను ఆశ్రయించాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీ కోసం ఉపయోగించే ఖనిజాల కోసం అమెరికా అధికంగా చైనాపైనే ఆధారపడుతోందని, ఫలితంగా ఎలక్ట్రిక్ వాహనాలపై అమెరికా అందించే సబ్సిడీలతో పరోక్షంగా చైనాకు లబ్ధి చేకూరుతుందని వివేక్ రామస్వామి తెలిపారు. దానికి బదులుగా ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీకి అవసరమైన మినరల్స్‌ను భారత్, బ్రెజిల్, చిలీ వంటి దేశాల నుంచి దిగుమతి చేసుకోవచ్చని సూచించారు. చిప్స్ తయారులో చైనా ఆధిపత్యాన్ని తగ్గించేందుకు జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలను పునర్వ్యవస్థీకరించుకోవాలని అభిప్రాయపడ్డారు. మరోవైపు రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం రేసులో వివేక్ రామస్వామి వేగంగా దూసుకెళుతున్నారు. ఇటీవల నిర్వహించిన జిఓపి పోల్స్‌లో ఆయన మూడో స్థానం నుంచి రెండో స్థానానికి ఎగబాకారు. అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం జరుగుతున్న రేసులో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 39శాతం మంది మద్దతుతో మొదటి స్థానంలో ఉండగా, 13 శాతం మంది మద్దతులో వివేక్ రామస్వామి రెండో స్థానానికి చేరుకున్నారు.



వివేక్ రామస్వామి

# భారత్, కెనడా వివాదం

# అమెరికా స్వరం మారుతోందా?

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో అమెరికా స్వరం మెల్లిగా మారుతోంది. తాజాగా అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాక్ సలీవాన్ మాట్లాడుతూ భారత్‌కు ప్రత్యేక మినహాయింపులు ఏమీ లేవని వ్యాఖ్యానించారు. దౌత్యవేత్తలతో ప్రైవేటుగా ఏం సంభాషణ జరిగిందో వెల్లడించను. కానీ ఈ విషయంలో మేము భారత్‌లోని అత్యున్నత స్థాయి దౌత్యవేత్తలతో టచ్‌లో ఉన్నాం. ఇక ముందు కూడా ఉంటాం. ఇది అమెరికాకు ఆందోళనకరం. మేము తీవ్రంగా పరిగణించే విషయం. నిరంతరం దీనిపై సంప్రదింపులు చేస్తాం. ఈ విషయంలో భారత్‌కు ప్రత్యేకమైన మినహాయింపు లేదు అని పేర్కొన్నారు. భారత్‌తో సంబంధాలు బలోపేతం చేసుకునే క్రమంలో కెనడా వైపు బలంగా మాట్లాడటం లేదనే వాదనను అమెరికా ఎన్ఎస్ఎ సలీవాన్ తోసిపుచ్చారు. కెనడా ఆరోపణలను బైడెన్ కార్యవర్గం తీవ్రంగా పరిగణించిందని పేర్కొన్నారు. జి20లోనే నిజ్జర్ హత్యపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రస్తావించారని బ్రిటన్ పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ కథనం వెలువరించింది. ముఖ్యంగా ఆంగ్లో సాక్సన్ దేశాల సమూహమైన ఫైవ్ ఐస్ గ్రూప్‌లోని పలు సభ్యదేశాలు కూడా అదే సమయంలో తమ ఆందోళనను వ్యక్తం చేసినట్లు పేర్కొంది. వాస్తవానికి జి20 సదస్సు సందర్భంగా కెనడా, భారత్ ప్రధానుల మధ్య చర్చలు జరిగాయి. ఇవి ముగిసిన వెంటనే కెనడాలోని ఖలిస్థాన్ కార్యకలాపాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ భారత్ ప్రకటన వెలువరించింది. మరోవైపు నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందనడానికి బలమైన కారణాలున్నాయని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అన్నారు. ఆయన ఐక్యరాజ్యసమితిలోని కెనడా దౌత్య బృందంతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కెనడా వ్యక్తిని కెనడాభూమిపై చంపడంలో భారత్ పాత్ర ఉందని వ్యాఖ్యానించారు.



# యుపిలో మరో ఎన్‌కౌంటర్ - మహిళా కానిస్టేబుల్‌పై దాడి చేసిన నిందితుడు హతం

**లక్నో, సెప్టెంబరు 22:** ఉత్తరప్రదేశ్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. రైల్లో ఓ మహిళా కానిస్టేబుల్‌ను వేధించిన కేసులో ప్రధాన నిందితుడు శుక్రవారం పోలీసుల కాల్పుల్లో హతమయ్యాడు. గత కొంతకాలంగా పరారీలో ఉన్న అతడిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా, ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. కాల్పుల్లో మరో ఇద్దరు నిందితులు గాయపడినట్లు యుపి పోలీసులు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. ఆగస్టు 30న సరయూ ఎక్స్‌ప్రెస్‌లో ఓ మహిళా కానిస్టేబుల్‌పై దాడి జరిగింది. సీటు విషయంలో ఆమెతో ఓ వ్యక్తి గొడవపడ్డాడు. అది కాస్త ఘర్షణగా మారి, నిందితుడు తన స్నేహితులతో కలిసి ఆమెను తీవ్రంగా గాయపర్చాడు. అనంతరం అయోధ్య స్టేషన్ రాగానే వారంతా రైలు దిగి పారిపోయారు. రైలు కంపార్ట్‌మెంట్‌లో రక్తపు మడుగులో స్పృహకోల్పోయి ఉన్న ఆ మహిళా కానిస్టేబుల్‌ను రైల్వే పోలీసులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి వాట్సప్‌లో వైరల్ అయిన వార్తలను సుమోటోగా స్వీకరించిన అలహాబాద్ హైకోర్టు, యుపి ప్రభుత్వం, రైల్వే పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితులను గుర్తించి, అరెస్టు చేయాలని యుపి పోలీసులను ఆదేశించింది. ఈ క్రమంలోనే దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక సమాచారం ఆధారంగా ప్రధాన నిందితుడిని అనీశ్ ఖాన్‌గా గుర్తించారు. అతడిని అరెస్టు చేసేందుకు అయోధ్యలో సోదాలు చేపట్టారు. పోలీసులను చూసిన అనీశ్, అతడి అనుచరులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో పోలీసులు ఎన్‌కౌంటర్ జరపాల్సి వచ్చింది. ఈ కాల్పుల్లో గాయపడిన అనీశ్, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. మరో ఇద్దరు నిందితులు కూడా గాయపడినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఓ పోలీసుకు తూటా గాయాలయ్యాయని పేర్కొన్నారు.

# రమేష్ బిధూరి వ్యాఖ్యలపై స్పీకర్ ఆగ్రహం

## సంజాయిషీ నోటీసులు జారీచేసిన బిజెపి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** పార్లమెంటుప్రత్యేక సమావేశాల వేళ ఢిల్లీకి చెందిన బిజెపి ఎంపి రమేష్ బిధూరిచేసిన వ్యాఖ్యలు దురామరంరేపాయి. బహుజన్ షమాజ్‌పార్టీకిచెందిన ఎంపి డానిష్ ఆలీపై లోక్‌సభలో ఆయన చేసిన వ్యాఖ్యలను విపక్షాలు ఖండించాయి. ఆయనను సస్పెండ్‌చేయాలనికాంగ్రెస్ పార్టీ డిమాండ్‌చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాసైతం రమేష్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తంచేయగా బిజెపి ఆయనకు షోకాజ్‌నోటీసులు జారీచేసింది. చంద్రయాన్3 విజయంపై చర్చ సందర్భంగా బిదూరి బిఎస్పీ ఎంపి డానిష్ ఆలీని అభ్యంతరకర పదజాలంతో దూషించారు. ఈ వ్యాఖ్యలనను తర్వాత రికార్డులనుంచి తొలగించారు. బిదూరీ వ్యాఖ్యలపట్ల విపక్షాలు అభ్యంతరంవ్యక్తంచేసాయి. డానిష్ ఆలీగురించి బిదూరీచేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయం. ఇలాంటి పదజాలం గతంలో ఎప్పుడే లేదని, పార్లమెంటు కొత్తభవనం ఇలాంటి మాటలతోప్రారంభం కావడం బాధాకరమని బిదూరీ వ్యాఖ్యలు బిజెపి ఉద్దేశ్యాన్ని స్పష్టంచేస్తోందని, ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. ఓబిసిలను ముస్లింలను అవమానించడం బిజెపి సంస్కృతిలోభాగమని టిఎంసి ఎంపి మహువా మోయిత్రా అన్నారు. ముఏస్లిం ఎంపి పట్లబిజెపి ఎంపి రమేష్ బిదూరిచేసిన వ్యాఖ్యలను ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్‌యాదవ్ ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలతో దేశంలోని పార్లమెంటరీ సాంప్రదాయాలకు తిలదకాలిస్తున్నారని విమర్శలుచేసారు. ప్రధాని ఆదేశాలప్రకకారమే పార్లమెంటులోప్రతిపక్ష ఎంపిపై బిజెపి సభ్యులు అసభ్యపదజాలం వినియోగించడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. ఎంపీ వ్యాఖ్యలపట్ల స్పీకర్ ఓంబిర్లా ఆగ్రహం వ్యక్తంచేసారు. భవిష్యత్తులో పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రక్షణమంత్రిరాజ్‌నాథ్‌సింగ్ విచారం వ్యక్తంచేసారు. తనపై చేసిన వ్యాఖ్యలను ప్రివిలేజ్‌కమిటీ పరిశీలనకు పంపించాలనికోరుతూ డ్యానిష్ ఆలీ లేఖరాసారు. అభ్యంతరకర పదజాలం వినియోగించడంపై బిజెపి బిదూరీకి షోకాజ్‌నోటీసులు జారీచేసింది. రమేష్ బిదూరి మాట్లాడుతునన సమయంలోనే పక్కనే ఉన్న బిజెపినేత హర్షవర్ధన్ నవ్వుతూ కనిపించడంకూడా విమర్శలకు తావిచ్చింది. దీనిపై ఆయన సోషల్‌మీడియా వేదికగా స్పందించారు. రమేష్ ఏంమాట్లాడారో తనకు సరిగా వినిపించలేదని, తనకు సంబంధం లేకపోయినా కావాలనే ఈ వివాదంలోకి లాగుతున్నారంటూ పోస్ట్‌చేసారు.



# సోర్స్‌కోడ్‌పై ఆడిట్ నిర్వహించాలని పిల్

## నిరాకరించిన సుప్రీం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో (ఇవిఎం) ఉపయోగించిన సాఫ్ట్‌వేర్‌పై ఆడిట్ చేయాలని దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు భారత సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు చూపించే ఆధారాలేవీ పిటిషనర్ సమర్పించలేదని పేర్కొంది. ఈవిఎం సోర్స్‌కోడ్‌పై ఆడిట్ నిర్వహించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం పరిశీలించింది. అనంతరం సదరు పిటిషన్‌ను కొట్టివేసింది.' ఎన్నికల నియంత్రణను కేంద్ర ఎన్నికల కమిషన్‌కు అప్పగించారు. అయితే ఎన్నికల సంఘం నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలను పిటిషనర్ కోర్టుకు అందించలేదు. ముఖ్యంగా ఇవిఎంలపై అనుమానాలు కలిగించే ఏ సమాచారాన్ని ఇవ్వలేదు' అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. కొన్నేళ్ల క్రితం బ్యాలెట్ స్థానంలో తీసుకువచ్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోంది. అయితే వాటి పనితీరుపై కొందరు అనేక సందర్భాల్లో అనుమానాలు వ్యక్తంచేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఇవిఎంలలో ఉపయోగించిన సోర్స్ కోడ్‌పై ఆడిట్ చేపట్టాలని కోరుతూ సునిల్ ఆహ్యా అనే వ్యక్తి ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు.' సోర్స్ కోడ్ అనేది ఇవిఎంకు ఎంతో కీలకం. ఇది ప్రజాస్వామ్య మనుగడకు సంబంధించింది' అని అందులో పేర్కొన్నారు. ఇదే విషయంపై ఆడిట్ నిర్వహిం చాలంటూ సుప్రీంకోర్టులో ప్రజాప్రయో జన వ్యాజ్యం దాఖలు చేయగా, అక్కడ చుక్కెదురయ్యింది.

# ట్రూడోకు షాక్.. పాపులారిటీలో ప్రతిపక్షనేత ముందజ

**ఒట్టావా, సెప్టెంబరు 22:** ఖలిస్థాన్ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో భారత్‌తో వివాదం ముదురుతున్న వేళ కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడోకు షాక్ తగిలింది. కెనడాలో ప్రధానిగా ఆయన పాపులారిటీ గణనీయంగా పడిపోయింది. ప్రధానిగా ప్రతిపక్ష నేత పియారీ పొయిలివ్రే వైపు దాదాపు 40 శాతం మంది కెనడా ప్రజలు మొగ్గుచూపుతున్నట్లు తేలింది. ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా జస్టిస్ ట్రూడో ఆయన కంటే వెనుకపడిపోయారు. కెనడాకు చెందిన ఒక సంస్థ నిర్వహించిన పోల్స్‌లో ఈ విషయం వెల్లడైంది. 2025లో కెనడాలో ఎన్నికలు జరగనున్నాయి. వీటిల్లో ప్రతిపక్ష కన్జర్వేటివ్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలున్నట్లు ఈ పోల్స్ చెబుతున్నాయి. ఈ యేడాది ప్రారంభంతో పోలిస్తే మరో ఐదు శాతం పియరీ పాపులారిటీ పెరిగింది. ట్రూడో పాపులారిటీ నిలకడగా 31శాతం వద్దే స్థిరపడింది. ఇక జస్టిస్ ట్రూడో ప్రభుత్వానికి ప్రస్తుతం మద్దతు ఇస్తున్న ఎన్‌డిపి నేత జగ్మీత్‌సింగ్ పాపులారిటీ కూడా నాలుగు శాతం పతనమైంది. ప్రస్తుతం ఆయనకు మద్దతు 26శాతం నుంచి 22శాతానికి తగ్గింది. అన్నింటి కంటే ముఖ్యంగా దాదాపు 60శాతం మంది ప్రజలు ట్రూడో పదవి నుంచి వైదొలగాలని కోరుకుంటున్నట్లు ఈ పోల్స్‌లో తేలింది. ప్రస్తుతం కెనడా ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సమస్యలతో కొట్టుమిట్లాడుతోంది.

దీనికి తోడు అక్కడి ఆరోగ్య, గృహ రంగాల సమస్యల పరిష్కారంలో కూడా ట్రోడో ప్రభుత్వం విఫలమైంది. ఈ మూడు రంగాల్లో పియరీ వద్ద మెరుగైన ప్రణాళికలు ఉన్నట్లు పోల్స్‌లో పాల్గొన్నవారు చెబుతున్నారు. తాజాగా భారత్‌తో వివాదం విషయంలో ప్రతిపక్ష నేత పియరీ ఆచితూచి స్పందించారు. ప్రధాని ట్రూడో అన్ని సాక్ష్యాలు, వాస్తవాలతో ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎటువంటి సాక్ష్యాలు చూపించడం లేదని విమర్శించారు.

# ఉద్యోగం పోలీసు శాఖలో, విధులు ఉగ్రవాదంలో!

**శ్రీనగర్, సెప్టెంబరు 22:** ఉద్యోగమేమో పోలీసు శాఖలో..చేసేదేమో ఉగ్రవాదులకు సహకారం. ఒక డిఎస్పీ నిర్వాకమిది. జమ్మూకశ్మీర్ పోలీసు శాఖలో డిఎస్పీగా పనిచేస్తున్న షేక్ ఆదిల్ ముస్తాక్, ఉగ్ర ఆపరేటీవ్‌లకు సహకరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా అతడిపై దర్యాప్తు చేస్తున్న అధికారిని దీనిలో ఇరికించాలని యత్నించాడు. తాజాగా ముస్తాక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతడిని శ్రీనగర్‌లోని న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చి ఆరు రోజుల కస్టడీకి తీసుకొన్నారు. జులైలో పోలీసులు ఓ ఉగ్రవాదిని అరెస్టు చేశారు. అతడి ఫోన్‌ను విశ్లేషించారు. అనంతరం సదరు ఉగ్రవాదిని విచారించగా, డిఎస్పీ ఆదిల్ ముస్తాక్‌తో తాను నిరంతరం టచ్‌లో ఉన్నట్లు వెల్లడించాడు. చట్టం కన్ను గప్పడంలో అతడు తనకు సాయంచేసినట్లు ఉగ్రవాది వెల్లడించాడు. టెలిగ్రామ్ యాప్ ద్వారా ముస్తాక్ ఉగ్రవాదితో మాట్లాడడం, మెసేజ్‌లు చేయడం వంటివి చేసినట్లు సీనియర్ అధికారులు గుర్తించారు.' డిఎస్పీకి ఉగ్రవాదికి మధ్య 40 ఫోన్‌కాల్ సంభాషణలు జరిగాయి. అరెస్టును తప్పించుకోవడం, న్యాయసాయం పొందడంపై డిఎస్పీ అతడికి సలహాలు ఇస్తున్నాడు' అని ఈ కేసును దర్యాప్తుచేస్తున్న సీనియర్ అధికారి వెల్లడించారు. సదరు డిఎస్పీకి వ్యతిరేకంగా టెక్నికల్ సాక్ష్యాలతో పాటు నగదు ఎలా అతడి వద్దకు చేరిందనే అంశాలను కూడా సేకరించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈక్రమంలో ఉగ్ర నగదు సేకరణపై దర్యాప్తు చేస్తున్న అధికారినే కేసులో ఇరికించాలని ఆదిల్ యత్నించినట్లు పోలీసులు చెబుతున్నారు. ' ఈ యేడాది ఫిబ్రవరిలో ఉగ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.31 లక్షలు స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసులో ముజ్మిల్ జహూర్ అనే వ్యక్తి కీలకమని గుర్తించి వేట మొదలుపెట్టారు. మరో వైపు అరెస్టు అయిన వారిలో ఒక వ్యక్తి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌పై అవినీతి ఆరోపణలు చేసినట్లు ఆదిల్ ఓ ఫిర్యాదును సృష్టించాడు' అని దర్యాప్తు అధికారి పేర్కొన్నారు. లష్కరే తొయిబాకు నిధులు సేకరించే ముజ్మిల్ జహూర్‌తో డిఎస్పీ ఆదిల్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. అతడిని ఆదిల్ అరెస్టు నుంచి తప్పించినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఉగ్రవాదుల నుంచి డిఎస్పీ రూ.5 లక్షలు సొమ్ము తీసుకొన్నట్లు తేలింది. దర్యాప్తు అధికారులపైనే ఉగ్రవాదులు ఆరోపించినట్లు తప్పుడు ఫిర్యాదులను కూడా ఆదిల్ సృష్టించాడు. జులైలో ముజ్మిల్‌ను పోలీసులు అరెస్టు చేయడంతో అతడి విషయం వెలుగులోకి వచ్చింది.



# జైలును నైట్‌క్లబ్, ఆటస్థలం, జూగా మార్చేసిన ముఠా

## వెనిజులాలోని టోకోరన్ జైలుపై 11వేల మంది పోలీసుల దాడి

**వెనిజులా, సెప్టెంబరు 22:** వెనిజులాలోని ఓ జైలు నుంచి పెద్ద ఎత్తున బిట్‌కాయిన్, మైనింగ్ మెషీన్లు, రాకెట్ లాంచర్లు బయటపడడం సంచనలమైంది. జైలు గదిని ఆటస్థలంగా, నైట్ క్లబ్‌గా, జూగా మార్చేసిన ముఠా నుంచి వీటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 11వేల మంది పోలీసులు, సైనికులు ట్యాంకులు, సాయుధ వాహనాలతో పెద్ద టోకోరన్ జైలుపై గురువారం దాడిచేసి తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు. ఈ ఆపరేషన్‌లో ఓ సైనికుడు మృతి చెందాడు. యేడాదికిపైగా ప్లాన్ చేసి ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు అంతర్గత, న్యాయశాఖ మంత్రి రెమిగియో సెలబాలస్ తెలిపారు. జైలు గది నుంచి స్నిపర్ రైఫిల్స్, పేలుడు పదార్థాలు, రాకెట్ లాంచర్లు, గ్రేనేడ్లతో పాటు కొకైన్, గంజాయి, ఖరీదైన దిచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. అంతేకాకుండా ఖైదీలతో కలిసి ఉంటున్న వారి భార్యలు, గార్ల్‌ఫ్రెండ్స్‌ను బయటకు పంపినట్లు పేర్కొన్నారు. జైలు నుంచి స్వాధీనం చేసుకున్న వాటిని బయట మీడియాకు ప్రదర్శించారు. అందులో బకెట్ల కొద్దీ బులెట్లు, మెషీన్ గన్ బులెట్ బెల్టులు, క్రిప్టో కరెన్సీల బిట్‌కాయిన్లు తయారు చేసే మిషన్లు వంటివి ఉన్నాయి. అలాగే టివిలు, మైక్రోవేవ్‌లు, ఎసిలు ఉన్నాయి. వాటిని చూసిన మహిళలు అవన్నీ తమవేనని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంతేకాకుండా జైలును జూలా మార్చేశారని, ఖైదీలు నిప్పు అంటించడంతో కొన్ని జంతువులు చనిపోయినట్లు మంత్రి తెలిపారు.

# భారత్‌లో ప్రజాస్వామ్య దాడిపై చాలా మంది పోరాడుతున్నారు - ఓస్లో విశ్వవిద్యాలయంలో రాహుల్ వ్యాఖ్యలు

**ఓస్లో, సెప్టెంబరు 22:** నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్‌లోని ప్రజాస్వామ్యానికి సంబంధించి ప్రతి ఒక్కటీ మార్పునకు గురయ్యాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఇప్పుడు బలహీన పడుతోందని, జనాభాలో ఎక్కువ మందిని మాట్లాడటానికి అనుమతించడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం తీవ్ర దాడికి గురవుతున్నప్పటికీ దేశం దానిని రక్షించుకుంటోందని అన్నారు. ఆ రక్షణ కనుక ఆగిపోయినప్పుడు భారత్ ఇక ప్రజాస్వామ్య దేశం కాదని తాను చెబుతానని పేర్కొన్నారు. మన ప్రజాస్వామ్య నిర్మాణంపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా ఇప్పటికీ చాలా మంది పోరాడుతున్నారని, అదింకా ముగియలేదని, తాము గెలుస్తామని భావిస్తున్నట్లు రాహుల్ చెప్పుకొచ్చారు. ఈ నెల మొదట్లో నార్వేలోని ఓస్లో విశ్వవిద్యాలయంలో రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యల వీడియోను కాంగ్రెస్ పార్టీ నిన్న విడుదల చేసింది. ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తలపైనా రాహుల్ స్పందించారు.



ఇండియా పేరు భారత్‌గా మారిందని విపక్ష ఇండియా కూటమి కూడా పేరు మార్చుకుంటే, అప్పుడు ప్రధాని మరోమారు దేశం పేరును మారుస్తారని ఎద్దేవా చేశారు.

# మహిళాకోటా బిల్లును తక్షణమే అమలుచేయాలి

## ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 22:** మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలుచేయాలని వాయనాడు ఎంపి, ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ డిమాండ్‌చేసారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసుకున్న ప్రభుత్వం అమలుకు మాత్రం జనాభా గణన, పునర్విభజన లింకులు జతచేసిందని ఆయన ఆరోపించారు. మహిళాకోటా బిల్లు వాయిదాకు ఈ రెండూ ఒక సాకుగా బిజెపి, ఎన్డీయే ప్రభుత్వానికి లభించిందని ఆయన స్పష్టంచేసారు. ఈ కసరత్తు మొత్తం కేవలం ఎన్నికలకోసమేనని, వెంటనే అమలుచేసి బిజెపి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. విపక్షం ఈ బిల్లును ఒక ఆటపట్టించే భ్రమగా మాత్రమే ఉందని దుయ్యబట్టింది. ఈ బిల్లుద్వారా మహిళలకు లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో 33శాతం సీట్లను కేటాయించాల్సి ఉంటుంది. బిల్లును తనకు అనుకూలంగా మార్చుకునేందుకు వీలుగా జనాభాగణన, పునర్విభజన సాకులు తెస్తోందని ఇండియా కూటమినేతలు విమర్శించిన సంగతి తెలిసిందే.

# హిజాబ్‌ను కాదంటే పదేళ్ల జైలు శిక్ష

**రియాద్, సెప్టెంబరు 22:** ఇస్లాం సంప్రదాయం ప్రకా రం బహిరంగ ప్రదేశాల్లో హిజాబ్ ధరించేందుకు విముఖత వ్యక్తం చేసే మహిళలకు, ఇందుకు మద్దతు తెలిపేవారికి భారీ శిక్షలు విధించేలా ఇరాన్ పార్లమెంటు బిల్లును ఆమోదించింది. దీని ప్రకారం గరిష్టంగా పదేళ్ల వరకు జైలుశిక్ష విధించే అవకాశముంది. హిజాబ్ ధరించని మహిళలకు సేవలందించే వ్యాపారులకు సైతం ఈ చట్టం వర్తిస్తుంది. గతేడాది హిజాబ్ వివాదం కారణంగా పోలీస్ కస్టడీలో మృతి చెందిన మహసా అమిని (22) ఘటనకు సరిగ్గా ఏడాది పూర్తయిన నేపథ్యంలో ఇరాన్ ఈ బిల్లును తీసుకు రావడం గమనార్హం. ఈ బిల్లు రాజ్యాంగ పరిరక్షకులుగా పనిచేసే మతాధికార సంస్థ గార్డియన్ కౌన్సిల్ అంగీకారం పొందాల్సి ఉంది. ఈ అంగీకారం కూడా పొందాక ప్రాథమికంగా మూడేళ్లపాటు బిల్లు అమలులోకి వస్తుంది.



# ఒక కుటుంబంలా కలిసి పనిచేద్దాం

## - చేయి చేయి కలిపిన బండారు బ్రదర్స్

## - టిడిపి, జనసేన కలయికతో వైఎస్సార్సీ ప్రభుత్వం పతనం ఖాయం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణులు ఒకే కుటుంబంలా కలిసి ముందుకు సాగుదాం అని, విజయమే లక్ష్యంగా సమిష్టిగా పనిచేద్దామని, ఈ కలయికతో వైసిపి ప్రభుత్వం పతనం ఖాయమైందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బండారు శ్రీనివాస్ అన్నారు. కొత్తపేట నియోజకవర్గ రాజకీయాల్లో కొత్త మార్పులకు శుక్రవారం బీజం పడింది.



ఇన్నాళ్ళూ నియోజకవర్గంలో టిడిపి, జనసేన పార్టీలకు ఇంచార్జులుగా ఉంటూ ఉప్పూ నిప్పుగా రాజకీయాలు చేసిన అన్నదమ్ములు బండారు సత్యానందరావు, బండారు శ్రీనివాస్‌లు రాష్ట్రంలో చోటు చేసుకున్న తాజా రాజకీయ పరిణామాలతో చేయి చేయి కలిపారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ రావులపాలెం టిడిపి కార్యాలయం వద్ద జరుగుతున్న రీలే నిరాహార దీక్షా శిబిరం ఈ అరుదైన ఘటనకు వేదికైంది. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద జరుగుతున్న రీలే నిరాహార దీక్షలు శుక్రవారం 10వ రోజుకు చేరుకున్నాయి. టిడిపి బీసీ సెల్ ఆధ్వర్యంలో నాయకులు రీలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలకు నియోజకవర్గంలోని కల్లుగీత కార్మికులు, చేతి వృత్తుల వారు, మేదర, గంగిరెడ్ల తదితర అన్ని బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారు అధిక సంఖ్యలో వచ్చి మద్దతు తెలిపారు.

-జనసేన పార్టీ సంఘీభావం... జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కొత్తపేట నియోజకవర్గ పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్ పార్టీ శ్రేణులతో కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించారు. స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ కాపు కళ్యాణ మండపం వద్ద నుంచి పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా టిడిపి కార్యాలయం వద్దకు చేరుకుని దీక్షలకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ తన అన్న బండారు సత్యానందంరావుతో కలిసి దీక్షా శిబిరంలో కూర్చోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న నరకాసురుడు జగన్‌ని తరిమికొట్టడానికి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు శ్రీకృష్ణుడిగా, పవన్ కళ్యాణ్ అర్జునుడిగా యుద్ధం చేయనున్నారన్నారు. టిడిపి, జనసేన కూటమి జగన్ నియంతృత్వ పాలనను పాతాళానికి తొక్కి అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. సంఘీభావం తెలిపిన జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజలకు సేవలందించిన చంద్రబాబును ఈ జగన్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి శారీరకంగా, మానసికంగా హింసించడం దారుణమన్నారు. ఈ దుష్ట రాక్షస పాలనను అంతమొందించడానికి టిడిపి, జనసేన కలిసి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు టిడిపి చేపట్టే ప్రతీ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు.

# రాష్ట్రంలోని పశువులన్నింటికీ బీమా సదుపాయం : సిఎం వైఎస్ జగన్



## - డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనాలు

## - వాహనాల్లో 20 రకాల పేడ సంబంధిత పరీక్షలు, 15 రకాలు రక్తపరీక్షలు చేసే ల్యాబ్ ఏర్పాటు

**విజయవాడ, సెప్టెంబరు22, ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పాడి పశువులన్నింటికీ బీమా సదుపాయం కలిస్తామని వైసీపీ సీఎం జగన్ తెలిపారు. పశుగణనను పూర్తి చేసి అక్టోబరులో పథకం ప్రారంభానికి సాధ్యమైనంత వరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రమాదవశాత్తు, రోగాల వల్ల పశువులు చనిపోతే రైతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితులు వస్తాయన్నారు. ఇలాంటి సమయంలో వారికి అండగా నిలిచేందుకు ఈ పథకం తోడ్పడుతుందన్నారు. బీమా మొత్తంలో 80శాతం ప్రీమియంను ప్రభుత్వమే భరిస్తోందన్నారు. పశు సంవర్థక రంగంలో సంచలనాత్మక సంస్కరణలను తీసుకుని వస్తున్నట్లు గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపదను ఆరోగ్యవంతంగా పెంచడంతో పాటుగా పాల ఉత్పత్తి పెంచుతామన్నారు. పశువులకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా పాడిరాదులు ఇంటి ముంగిటే వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా కేటిల్ డ్యాక్టర్ కాన్సెప్ట్ అమలు చేస్తామన్నారు. పశువైద్యశాలల్లో నాడు-నేడు కింద పనులు చేపట్టాలన్నారు. మండలం ఒక యూనిట్‌గా తీసుకుని ప్రతి చోటా వెటర్నరీ వైద్య సదుపాయాలు ఉండేలా సమగ్ర ప్రణాళిక అమలు చేయాలన్నారు. వ్యవసాయరంగానికి పాడి పరిశ్రమను అనుసంధానం చేసి పలు సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. 108 అంబులెన్స్ తరహాలోనే ఇప్పుడు పశువులకు కూడా సేవలందించడానికి, పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం అత్యాధునిక సౌకర్యాలతో ప్రభుత్వం తీసుకొచ్చిన డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య "సేవ" పథకం అమలులోకి వచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా దాదాపు రూ.278 కోట్ల వ్యయంతో మొత్తం 340 సంచార పశు వైద్యశాల వాహనాలను కొనుగోలుతో పాటు వాటి నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రస్తుతం అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక వాహనం చొప్పున 175 వాహనాలను నేటి నుంచి అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వివరించారు. తొలి విడతలో నియోజకవర్గానికి ఒక వాహనం చొప్పున కేటాయించనున్నారు. ఇందుకుగాను రూ.143 కోట్లతో 175 పశువుల అంబులెన్స్‌లను కొనుగోలు చేసామన్నారు. రెండో దశలో రూ.135కోట్లతో మరో 165 అంబులెన్స్‌లను ఏర్పాటు చేసామన్నారు. వాహనాల్లో 20 రకాల పేడ సంబంధిత పరీక్షలు, 15 రకాలు రక్తపరీక్షలు చేసే ల్యాబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఏ చిన్న ఆపద వచ్చినా ఒక ఫోన్ కాల్‌తో నిమిషాల్లో ఆదుకుంటామనడమే విజయవాడ ఇచ్చిన సేవలందిస్తున్నట్టు డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య 'సేవ' పథకం ద్వారా సహాయక చర్యలు అందుబాటులోకి వస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో సైతం పాడి పశువులతో పాటు, పెంపుడు జంతువులకు అత్యవసరమైన, నాణ్యమైన పశువైద్య సేవలు అందించేందుకు వీలుగా ఈ వాహనాల నిర్వహణకు కూడా మన ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ... ఒక్కొక్క వాహన నిర్వహణకు నెలకు రూ.1.90 లక్షల చొప్పున మొత్తం రెండేళ్లకు గాను దాదాపు రూ.155కోట్ల నిధులను కేటాయించడం జరిగింది. సంచార పశువైద్యశాలల ద్వారా పశు ఆరోగ్య సేవలతో పాటు అనారోగ్య పశువు ఉన్న చోటనే సత్వరమే పశువ్యాధి నిర్ధారణ చేసి, ఖచ్చితమైన నాణ్యమైన పశువైద్యం అందించడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో పశువ్యాధుల వ్యాప్తి, నిర్మూలన వంటి అంశాలను అంచనా వేయడంతో పాటు కృత్రిమ గర్భోత్పత్తి సేవలు అందించడం జరుగుతుంది. ఈ వాహనంలో 20 రకాల పేడ సంబంధిత పరీక్షలు, 15 రకాల రక్త సంబంధిత పరీక్షలు నిర్వహించేందుకు గాను మైక్రోస్కోప్ సౌకర్యము ఉన్న చిన్న ప్రయోగశాల, అవసరమైన మందులు, కృత్రిమ గర్భధారణ సేవలు మరియు పశువును వాహనంలోకి ఎక్కించేందుకు హైడ్రాలిక్ సౌకర్యం ఉండేలా తీర్చిదిద్దారు. రాష్ట్రాన్ని పశుగణ రంగంలో దేశములోనే ప్రథమ స్థానంలో ఉంచాలని, పశుపోషణను మరింత లాభసాటిగా మార్చాలని పశుపోషకులకు మరింత చేరువగా అత్యుత్తమ పశువైద్య సేవలు అందించాలని టోల్ ఫ్రీ నెంబర్ 1962తో పశువైద్య టెలి మెడిసిన్ సౌకర్యం ఏర్పాటు చేశారు.

# అసెంబ్లీలో ఎమ్మెల్యే బాలకృష్ణ వెకిలి వేషాలు మానుకోవాలి: మంత్రి రోజా



**విజయవాడ,సెప్టెంబర్22, ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో ఎంఎల్ఏ బాలకృష్ణ వెకిలి వేషాలు మానుకోవాలని ఏపీ పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా హితవు చెప్పారు. నిన్న మీసం తిప్పి, తొడ కొట్టి సభా సంప్రదాయాలను అవమాన పరిచిన బాలకృష్ణ ఈ రోజు విజిల్స్ వేయడం ద్వారా తన వెర్రితనం చాటుకున్నారు. అసలీతి చేసి ఆయన బావ జైలుకు వెళ్తే అసెంబ్లీలో రచ్చ ఏమిటన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే న్యాయస్థానాల దగ్గరకు వెళ్ళి తమ ప్రతాపం చూపాలన్నారు. అసెంబ్లీలో చేసే గొడవేదో అక్కడ చేస్తే చట్టం ఎలా వ్యవహరిస్తుందో అర్ధమవుతుందన్నారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడుతూ అవినీతి పాల్పడిన 420 చంద్రబాబు యువతకు, ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో వర్ల జరపాలని టీడీపీ నోటీసు ఇచ్చిందన్నారు. తీరా చర్చ సమయానికి పారిపోయిందన్నారు. స్కిల్ స్కాంలో 90శాతం సీమెన్ కంపెనీ గ్రాంటుగా ఇస్తుందని రాసారు. ఆ నిధులు ఎక్కడ రాలేదన్నారు. జీఎస్‌టీనోటీసు, ఎంఓయూలు నియమనిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. 2017లోనే ఈ కేసు బయటపడింది. ఇన్ని అంశాలు పరిశీలించాక అవినీతి జరిగిందని నిర్ధారణకు వచ్చాకే బాబును జైలు పంపారన్నారు. స్కిల్ స్కాంతో పాటు ఇన్నర్‌రింగ్ రోడ్డు, ఫైబర్‌నెట్ వంటి ఇతర అవినీతి అంశాలపై చర్చకు సిద్ధమన్నారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే మెకానికల్ ఉన్నతాధికారుల బదిలీలు

## - గుంతకల్లు సి అండ్ డబ్ల్యు సీనియర్ డిఎంఇగా ముఖేష్‌కుమార్ నగార్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో పనిచేస్తున్న మెకానికల్ విభాగం ఉన్నతాధికారులను బదిలీలు చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం తిరుపతిలోని సిఆర్ఎస్ వర్క్‌షాపు డిప్యూటీ సీఎంఇగా పని చేస్తున్న ముఖేష్‌కుమార్ నాగార్‌ను, గుంతకల్లు సి అండ్ డబ్ల్యు సీనియర్ డిఎంఇగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో అగ్నేయ రైల్వేలో సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తూ పర్సనల్ కౌన్సిలర్ కేశ్వర్‌ను తిరుపతి వర్క్‌షాపు మేనేజర్ (సమన్వయం)గా నియమించారు. గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఎంఇగా పనిచేస్తున్న ఎం.శ్రీనివాస్‌ను రైల్వే బోర్డు ఆదేశాలు మేరకు నైరుతి రైల్వే జోన్‌కు బదిలీ చేశారు. సికింద్రాబాద్‌లోని లాలాగూడ వర్క్‌షాపు డిప్యూటీ సీఎంఇగా పనిచేస్తున్న రాక్షపల్లి దయాళ్ శ్రీ వార్గను గుంతకల్లు సీనియర్ డిఎంఇగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో గుంటుపల్లిలోని రాయనపాడు వర్క్‌షాపులో డిప్యూటీ సీఎంఇగా పని చేస్తున్న కె.రవీంద్రనాథ్‌ను, సికింద్రాబాద్‌లోని లాలాగూడ వర్క్‌షాపు డిప్యూటీ సీఎంఇగా బదిలీ చేశారు. మధ్య రైల్వే జోన్‌కు బదిలీపై వెళ్ళేసిన కె.విజయ్‌కుమార్‌ను...

# లోక కళ్యాణం కోసం వినాయక హోమాలు-పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** లోక కళ్యాణార్ధం ప్రతి ఏటాది ఇక్కడి బేరివారి మండపం వద్ద నిర్వహించే వినాయక చవితి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వినాయక హోమాలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ సారథ్యంలో ఇక్కడ భారీ ఎత్తున నవగ్రహ హోమాల్ని ఏర్పాటు చేశారు. 1994 నుంచి ఇక్కడి బేరివారి మండపం వద్ద హోమాలు నిర్వహించడం ఆనవాయితీ. పంటలకు నియమైన జిల్లాలోని తూర్పు మండలాల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు పండాలని గాముల నిండాలని, ప్రజలు అభివృద్ధి పథంలో నడవాలని హోమాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం నుంచి బేరి వారి మండపం వద్ద భారీ ఎత్తున రెండు హోమ గుండాలను ఏర్పాటు చేసి వేదపండితులు వర్షవేక్షణలో ప్రత్యేకంగా రప్పించిన వేదపండితుల వేదఘోషతో పట్టణం దద్దరిల్లింది. హోమాల పొగతో పునీతమైంది. ఈ ప్రాంతాల్లో ఓ వైపు వర్షాభావం మరో వైపు రైతులకు గిట్టుబాటు ధరలేక ఇబ్బందిపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రత్యేకంగా పూజించటమే శరణ్యంగా హోమాలు నిర్వహిస్తున్నారు. సాధారణంగా వర్షాల కోసం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వరుణ జపం నిర్వహించటం ఆనవాయితీ. సాంప్రదాయబద్ధంగా ఈ జపాన్ని నిర్వహించటం ముఖ్యంగా ఆలయం వద్ద అభిషేకం నిర్వహిస్తే వర్షాలుసమృద్ధిగా కురుస్తాయని నమ్మకం ఈ ప్రాంతాల్లో ఉంది. శుక్రవారం పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపం వద్ద వినాయక హోమాల్ని నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు జరిపి వినాయకుని ప్రార్ధించారు. ఈకార్యక్రమాలకు బిజెపి నాయకులు కార్యకర్తలు సహకరించారు. పట్టణ ప్రముఖులు హాజరై వినాయకుని ప్రార్ధించారు. ఉదయం నుంచి హోమాలు నిర్వహించి మధ్యాహ్నం పూర్ణాహుతి గావించారు. నిలువెత్తు వినాయకునికి పూజలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో కోలా.విశాలాక్షి, కోలా.బాలాజీ, బిజెపి నాయకులు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు.



శ్రీకాళహస్తిలోని బేరివారి మండపం వద్ద ప్రారంభం చేసిన హోమాల్లో పాల్గొన్న కోలా ఆనంద్‌కుమార్

సహపంక్తి భోజనాలు: వినాయక హోమాల సందర్భంగా బేరివారి మండపం వద్ద కోలా ఆనంద్ సారథ్యంలో భారీ ఎత్తున సహపంక్తి భోజనాల్ని ఏర్పాటు చేశారు. వేలాది మందికి ఇక్కడ భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ట్రాఫిక్‌ను మధ్యాహ్నం వరకు వివిసి సర్కిల్ నుంచి అనుమతించలేదు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించటంలో పట్టణ సిఐ అంజూ యాదవ్, ట్రాఫిక్ నిర్వాహకులు రియాజ్‌బాషా, జనార్దన్‌నాయుడు వారి సహచరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాలను కొండమిట్ట వరసిద్ధి వినాయక భక్త బృందం సారథ్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కోలా ఆనంద్‌తో పాటు మేకాగారం సుబ్రమణ్యం రెడ్డి, సాయి, కోనేటి అయ్యప్ప, వజ్రం కిషోర్, సొట్ట సుకుమార్ తదితరులుపాల్గొన్నారు. పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన వినాయక విగ్రహల వద్ద ప్రతిరోజు అన్నదానాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం చాలా చోట్ల నిమజ్జనం కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.

# ద్విచక్ర వాహనం, కారు ఢీ - ఇద్దరు మృతి

**బంగారుపాళ్యం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాల తిలకించటానికి వస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మొగిలి వద్ద శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకొంది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. బైరెడ్డిపల్లి మండలం రామన్నపల్లికి చెందిన ముగ్గురు ద్విచక్ర వాహనంలో కాణిపాకంకు బయలు దేరారు. మార్గమధ్యలో మొగిలిలో వెలసిన స్వయంభూ మొగిలీశ్వరస్వామి దర్శనం కోసం రోడ్డు క్రాస్ చేస్తుండగా ముగ్గురు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనంను కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్రంగా గాయాలు అయ్యాయి. రామన్నపల్లికి చెందిన వెంకటమునీ (50), నారాయణగౌడు(42), శ్రీరాములురెడ్డి(42) ద్విచక్రవాహనంలో కాణిపాకం బయలుదేరారు. మార్గమధ్యంలో మొగిలీశ్వరుడి దర్శనం కోసం జాతీయ రహదారిలో రోడ్డును క్రాస్ చేస్తుండగా చిత్తూరు నుండి పలమనేరు వైపు వెళ్తున్న కారు ఈ ద్విచక్రవాహనంను ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయపడిన వెంకటమునీ, నారాయణగౌడులను వెంటనే చికిత్స నిమిత్తం 108 వాహనంలో బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వీరు ఇద్దరు మృతి చెందారు. మరో అంబులెన్స్‌లో తీవ్రంగా గాయపడిన శ్రీరాములురెడ్డిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఆచార్య నాగార్జునలో ఇంటిగ్రేటెడ్ సివిల్స్ కోర్సు

## - తక్షశిల ఐఎఎస్ అకాడమీతో ఎంఒయు

## - కోర్సును లాంఛనంగా ప్రారంభించిన వీసి ఆచార్య రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు22, ప్రభాతవార్త:** వర్సిటీ నూతనంగా ప్రారంభించిన ఎమ్.ఎ పబ్లిక్ పాలసీ పేరుతో ఇంటిగ్రేటెడ్ ఐఎస్ కోచింగ్ కోర్సును శుక్రవారం వీసి ఆచార్య పి.రాజశేఖర్ లాంచనంగా ప్రారంభించారు. తక్షశిల ఐఎఎస్ అకాడమీతో జరిగిన ఎంఒయులో భాగంగా కోర్సును ఏర్పాటుచేశారు. అనంతరం వీసి మాట్లాడుతూ భారతదేశంలో సివిల్ సర్వీసెస్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సివిల్ సర్వీసెస్ హోదాలో సమాజంలో ఉన్న ప్రతి ఒక్క సెక్టార్‌కు ప్రతినిధిగా ఉంటారన్నారు. ప్రతీ వ్యక్తి జీవితంలో ఏదోఒక రంగంలో నైపుణ్యత ఉంటుందని దానిని ఎంపిక చేసుకునే విధానం సరిగా ఉంటే వారి లక్ష్యాల సాధన సాధ్యమౌతుందన్నారు. సివిల్ సర్వీసెస్ ఆలోచన ఉన్నవారందరు ఏరంగం, కృషి, పట్టుదల, అంకితభావం, మానసిక ప్రశాంతతను అలవర్చుకోవాలన్నారు. ఏరంగంలో వారైనా ఆయా రంగాల్లో రాణిస్తే సంతృప్తి ఉంటుందనే భావన నేడు సమాజంలో నెలకొందని, సివిల్ సర్వీసెస్ సాధిస్తేనే విజయవంతమైన జీవితం అనే అపోహలు ఉండకూడదన్నారు. ఆయితే ఈ రంగంలో అత్యున్నత ప్రాధాన్యత ఉందని, సమాజంలో, సంఘంలో ఎంతో విలువైన వ్యక్తిగా గుర్తింపబడతారన్నారు. నేటి రోజుల్లో సివిల్ సర్వీసెస్‌గా ఎంపికైన వారి పేరు పేపర్ ప్రకటన రాగానే వారిపై సమాజంలో ఉన్న వాతావరణ దృష్టిసారిస్తారన్నారు. అయితే కొత్తగా సివిల్ సర్వీసెస్ లోక్కలు ఉన్నవారు ఏళ్ళగతను పెంపొందించుకోవాలన్నారు. ముఖ్యంగా సివిల్ సర్వీసెస్ సాధ్యమయ్యేందుకు ఒక లక్ష్యంతో ఉండాలన్నారు. ఎన్నుకుంటున్న యువత సెలెక్షన్లకు ఆకాశం ఇస్తున్నారని వీరిలో అధికశాతం హార్డ్‌వర్క్ చేయడంద్వారా వారి లక్ష్యాలను పొందుతారన్నారు. ప్రతీ మనిషి ఆసరాలు తీర్చేందుకు సివిల్ సర్వీసెస్ దోహదపడతాయన్నారు. ఇందుకు ప్రధానంగా ఆణగారిన వర్గాలు, పేదలు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి తోడ్పాటునందించాలన్నారు. ఏదైనా ఒక లక్ష్యం వైపు వెళ్లాలంటే అందులో సానుకూల దృక్పథం ముఖ్యమన్నారు. అనుకున్న లక్ష్యాలు సాధించేవరకు విశ్రమించకూడదన్నారు. వర్సిటీలో సివిల్స్ కోచింగ్ ఏర్పాటు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తక్షశిల ఐఎస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ బిఎస్ఎన్.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఒక ప్రభుత్వ విశ్వవిద్యాలయంలో ఎంఒయు చేసుకోవడంతో పాటు ఐఎస్ వంటి శిక్షణ కోర్సును అందించడం తమ తక్షశిల అకాడమీ పుణ్యంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంఒయు సందర్భంలో వీసి రాజశేఖర్‌తో చర్చించినప్పుడు ఆయన ఇచ్చిన హామీతో ఎంతో సంతోషం వేసిందన్నారు. వర్సిటీలో వరల్డ్ క్లాస్ మౌళిక సదుపాయాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా సివిల్ సర్వీసెస్‌కు డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్‌ను కంబైన్డ్ చేస్తు ఎంఏ పబ్లిక్ పాలసీ పేరుతో ఇంటిగ్రేటెడ్ సివిల్స్ కోర్సును అందించడం ఎంతో ఉపయుక్తం అన్నారు. ఇంటర్‌ఫ్లజిగల వారు ఈ కోర్సులో చేరవచ్చునన్నారు. నేడు వర్సిటీలో ప్రారంభమైన ఈ కోర్సు రాబున్న రోజుల్లో సౌత్ ఇండియా, నార్త్ ఇండియాల నుంచి ప్రవేశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వర్సిటీ అధికారులు ధన్యవాదాలు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ మాట్లాడుతూ వర్సిటీ అనుసంధానంగా నడుస్తున్న ఈ కోర్సు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుందన్నారు. అభ్యర్థులు సివిల్స్ సాధించాలంటే సంకల్పం ఉండాలన్నారు. హెచ్ఆర్‌డి డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో సివిల్స్ కోర్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్స్ ఆచార్య స్వరూపరాణి, ఆచార్య సిద్దయ్య, ఆచార్య శ్రీనివాసరెడ్డి, ఆచార్య ప్రమీలారాణి, విదేశీ విద్యార్థుల విభాగం డైరెక్టర్ ఆచార్య జి.చెన్నారెడ్డిలు నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



జ్యోతి వెలిగించి ఇంటిగ్రేటెడ్ కోర్సును ప్రారంభిస్తున్న వీసి ఆచార్య రాజశేఖర్



ఆలయంలో పవిత్రోత్సవాలకు బ్యాంకులోని నగలను తీసుకున్న దృశ్యం పాల్గొన్న ఇఓ కె వి సాగర్‌బాబు వారి సహచరులు

# 25 నుంచి శ్రీకాళహస్తీశ్వరుని పవిత్రోత్సవాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో వార్షిక పవిత్రోత్సవాలు ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయాధికారులు శుక్రవారం ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం అధికారులు, సిబ్బంది పవిత్రోత్సవాలకు స్వామి అమ్మవార్లకు అలంకారాల్లో ప్రత్యేకతకు ఈ ఏడాది లాకర్లోని ఏడు వారాల నగలను బయటకు తీశారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ కె వి సాగర్‌బాబుతో పాటు అకౌంటెంట్ యుగంధర్, కల్యాణి, అర్చకులు సూరి గురుకుల్, నారాయణ పాల్గొన్నారు. ప్రతి ఏడాది పవిత్రోత్సవాలను శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదాయం మేరకునిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. ఆలయంలో నిత్యం జరిగే పూజలు, అభిషేకాలు, సేవలకు సంబంధించి తెలిసి తెలియక జరిగే తప్పిదాలను నివృత్తి చేయటానికి మూలవిరాట్టుకు పునరేత్తజం తెచ్చే విధంగా పూజలను చేపట్టారు. ఐదు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించే ఈ పూజలకు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంది. ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద పూజలు ప్రారంభిస్తారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత ఉత్సవాలు, సేవలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయంలో నిర్వహించే సేవలకు పూజలకు నియమ నిబద్ధతతో నిర్వహిస్తున్నారు. శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో నిర్వహించే ప్రతి ధార్మిక కార్యక్రమాన్ని లోక క్షేమార్థం నిర్వహించటం శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డితో వర్సిటీ కార్యక్రమాల్ని రూపొందించి అమలు చేస్తున్నామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. ఇక్కడి ఆచార వ్యవహారాలు ప్రత్యేకత ఉంటుందన్నారు. మూలవిరాట్టుకు మంత్రంతో నూతన తేజస్సు తీసుకురావటం వల్ల ఈ ప్రాంతాల్ని సస్యశ్యామలం కావాలని దర్శించుకున్న భక్తులకు దేవతా మూర్తుల ఆశీస్సులు లభించి ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఐశ్వర్యవంతులతో తుల తూగాలని, పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని దోషాలన్నీ హరించాలని పూజా కార్యక్రమాలు సంప్రదాయపద్ధతితో శైవాగమ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాలు ఐదు రోజులుగా నిర్వహిస్తున్నట్లు చైర్మెన్ వివరించారు.

# శేషవాహనంపై లంబోదరుడి చిద్విలాసం



**కాణిపాకం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సర్వాలంకృతుడైన స్వామివారు ఉభయదేవేరులతో కలసి ఉదయం చిన్న శేషవాహనం, రాత్రి బంగారు పెద్ద శేషవాహనంపై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను అభయమిస్తూమిచ్చారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, కార్వానపల్లె, వడ్రంపల్లె, మిట్టయిండ్లు, మిట్టఇండ్లు, కొత్తపల్లె, అడవిగుండ్లపల్లె, బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరుమణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాలకు చెందిన కమ్మవారి ఒక్కారు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉదయం ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలను నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో ఉంచి అర్చకులు వేద పండితులు మంత్రఘోష నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు చిన్నశేషవాహనంపై అధిరోహించి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా స్వామివారికి తక కలశ శ్రీరాట్టికను నిర్వహించారు. అలాగే రాత్రి అలంకార మండపంలో మరో మారు అర్చక స్వాములు ప్రత్యేకపూజలుచేసినస్తు అనంతరం సిద్ధి బుద్ధి సమేతులైన గణనాధుడు మిరిమిట్లు గొలిపే రీతిలో అలంకరించిన బంగారు పెద్దశేషవాహనంపై గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందుచేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహనరెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాబు, సురేష్, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేవా..లేక రౌడీవా

## - అసెంబ్లీలో బాలకృష్ణ తీరుపై వైసిపి ఇన్‌చార్జ్ ఫైర్

**హిందూపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** గౌరవప్రదమైన చట్టసభల్లో హుందాగా వ్యవహరించాల్సింది పోయి మీసాలు తిప్పుతూ, తొడలు కొట్టడం రౌడీయిజాన్ని తలపిస్తున్న చేయడం చూస్తుంటే ఎమ్మెల్యే వా లేక రౌడీవా అని వైసిపి హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీరును ఖండిస్తూ ఆమె మీడియాతో మాట్లాడారు. శుక్రవారం జరిగిన శాసనసభ సమావేశంలో బాలకృష్ణ విజిల్ వేస్తూ సభను అడ్డు తగిలి విమర్శించారు. తనని ఎన్నుకున్న ప్రజల సమస్యల పరిష్కారానికి ఏ రోజు కూడా శాసనసభలో మాట్లాడలేదని గుర్తు చేశారు. తన బావ స్కిల్ స్కాంలో పట్టుబడి జైలు పాలు అయితే ఆయన కోసం ఈ రోజు అసెంబ్లీకి వస్తున్నావా అని ఎద్దేవా చేశారు. రెండుమార్లు హిందూపురం ఎమ్మెల్యేగా ఉన్న మీరు ఎన్ని రోజులు అసెంబ్లీ సమావేశాలకు హాజరైనా మీరు ఎన్ని రోజులు హాజరయ్యారని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలు అనుకున్నట్లుగా లేక సినిమా షూటింగ్‌లు అనుకుని మీరు ఇక్కడ వచ్చినట్లు వ్యవహరిస్తే వైసిపిలో భయపడే వారు ఎవరూ లేరని స్పష్టం చేశారు. మీరు గతంలో తీసిన సినిమాల్లో డైలాగు మీరు వల్లె వేస్తూ సినిమాల్లో మాదిరి అక్కడ తిరుగుతూ కష్టాలు సృష్టించొద్దని అన్నారు. సినిమా లాంటి జగనన్న ముందు కాదని తెలుసుకోవాలి. వరుస స్కాములతో చంద్రబాబు కటకటాల పాలు అయినప్పటికీ వైఎసిపి నాయకులు రైతులకు దీక్షలు, కూలి ఇచ్చి జనాన్ని ర్యాలీలకు తీసుకొస్తే మీ డ్రామాలను చూసి ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీని ముఖ్యంగా మిమ్మల్ని హిందూపురం ప్రజలు ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.



# శ్రీ సిటీలో పోష్ చట్టంపై అవగాహన సదస్సు

**సత్యవేడు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నివారణకు 'పోష్' చట్టం అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. ఈకార్యక్రమాన్ని శ్రీసిటీ, మద్రాస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్, కొనార్డ్ అడెనార్ స్టిఫ్టంగ్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి. ఇందులో గుర్తింపు పొందిన పోష్ శిక్షకులు శ్రీమతి తెలగా పోర్చెన్లన్ స్పీకర్‌గా పాల్గొన్నారు. శ్రీసిటీ హెచ్‌ఆర్ ఏజెఎం శివకుమార్ సదస్సులో పాల్గొన్న వారికి సాధర స్వాగతం పలికి, వక్తలను పరిచయం చేశారు. చెన్నైకు చెందిన ఎంఎంఏ ప్రతినిధి సతీష్ కుమార్ ఈసదస్సు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. శ్రీమతి తెలగా కార్యక్రమ ముఖ్యాంశాలను చెబుతూ 2013 పోష్ చట్టం ఆధారంగా విశాఖ వర్సెస్ రాజస్థాన్ ల్యాండ్‌మార్క్ తీర్పు ఫలితం ఎలా వచ్చిందో ఉదాహరణతో లైంగిక వేధింపు అర్థాన్ని వివరించింది. పోష్‌లో భాగమైన అంతర్గత ఫిర్యాదుల కమిటీ పాత్ర, ఫిర్యాదు దాఖలు విధానాలపై ఆమె వర్చించారు. కంపెనీలలో లైంగిక వేధింపులకు సంబంధించిన యదార్థ సంఘటనలను వివరిస్తూ దానిని నిరోధించడంతో యజమాన్యాల భాధ్యతను గుర్తు చేశారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి స్పందిస్తూ మహిళా వేధింపుల పట్ల అవగాహన, వేధింపుల నుండి ఎలా బయటపడాలో తెలుసుకోవడంతో పాటు సురక్షితమైన సమ్మిళిత పని వాతావరణాన్ని సృష్టించడంలో ఇటువంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈశిక్షణలో వివిధ పరిశ్రమలకు చెందిన వందకు పైగా ఉద్యోగులు హాజరయ్యారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం, 23 సెప్టెంబర్, 2023


## 59వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం


11లో

విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి



విశాఖ నూతన పార్టీ కార్యాలయంలో జిల్లా అనుబంధ అధ్యక్షులతో సమావేశం నిర్వహించిన పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి సమావేశంలో పాల్గొన్న వైఎస్ఆర్‌సీపీ విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాష్ట్ర అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు -విశాఖపట్నం, ప్రభాతవార్త

## సానుభూతి కోసం చంద్రబాబు తిప్పలు

### జీఎస్టీలో టాప్ టెన్‌లో ఏపీ -రెండులక్షల దాటిన రాష్ట్ర తలసరి ఆదాయం :ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి

అవినీతి కేసులో అడ్డంగా దొరికిపోయిన జైలు కెళ్లిన చంద్రబాబుపై సానుభూతి కల్పించే విషయం లోపచ్చకుల మీడియా తిప్పలు పడుతోందని రాజ్య సభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. నాడు నక్సైల్స్ క్లైమోర్ మైన్ పేలిస్తేనేరాని సానుభూతి తప్పుచేసి అడ్డంగా దొరికిపోయి జైలుకు వెళ్తే ఏ విధంగా వస్తుందని ఆయన ప్రశ్నించారు. 2024 ఎన్నికల కోసం ఇదో దింపుడు కళ్లెం ఆశ అని ఆయన పేర్కొన్నారు. సెల్‌ఫోన్, కంప్యూటర్, మ్యూజికల్‌రింగ్ మాత్రమే కాదు విద్యుత్, బల్బు, విమానం, నౌకలాంటి మరికొన్నింటిని కూడా చంద్రబాబే కనిపెట్టి అల్జీమర్స్ మిగతా 11లో

## ఉత్తర నియోజకవర్గం జెసిఎస్ మండలం -2 సమీక్ష

### ముఖ్య అతిథిగా పాల్గొన్న వై.వి.సుబ్బారెడ్డి


11లో



### మంత్రి అమర్నాథ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన

## సిపి రవిశంకర్ అయ్యన్నార్



విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

విశాఖ నగర పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రవిశంకర్ అయ్యన్నార్ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో మంత్రి అమర్నాథ్‌ని కలుసుకున్న సి.పి.రవి శంకర్ అయ్యన్నార్ విశాఖ నగరంలోని శాంతిభద్రతలు తదితర అంశాలపై చర్చించుకున్నారు.

## టీడీపీ బ్రహ్మాస్త్రం.. బ్రాహ్మణి ..!!

### నారా బ్రాహ్మణి సారధ్యం వహించక తప్పదా!? -వ్యూహంలో భాగమే అయ్యన్నతో ప్రకటన

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర రాజకీయాలు రోజురోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. రాష్ట్ర రాజకీయాలు వేడిక్కడానికి టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు చేయడమే. ప్రభుత్వం టీడీపీని నాశనం చేయడానికే ఎన్నికలు సమీస్తున్న కొద్ది నెలలు ముందు చంద్రబాబును ప్రభుత్వం లేనిపోని అరోపణలతో అరెస్టు చేసిందని టీడీపీ ఆరోపిస్తోంది. ఒకవైపు మాజీ సీఎం చంద్ర బాబును అరెస్టుతో టీడీపీలో టెన్షన్ కొనసాగుతుంటే మరోవైపు మిగిలిన రాజకీయపార్టీలు, ప్రజానీకం టీడీపీ భవిష్యత్తు మిగతా 11లో



## దేవన్ గెలుపు... ఆపేదెవరు...

తిప్పల దేవన్ రెడ్డికు మద్దతుగా గాజువాక ప్రజలు... రియల్ హీరో ఎమ్మెల్యే నాగిరెడ్డి అడుగుజాడలలో తనయుడు దేవన్ రెడ్డి ... నిత్యం ప్రజలతో మమేకం ... కష్టాలలో చేదోడు వాదోడుగా... భవిష్యత్ ఎమ్మెల్యే దేవన్ అంటూ ప్రజలు నీరాజనాలు


11లో

### జగన్‌రెడ్డికి దేవుడు

## మంచి బుద్ధి ప్రసాదించాలి

### ఉత్తర నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి విజయబాబు



విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

జగన్‌రెడ్డికి దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలి అని తెలుగుదేశం పార్టీ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి విజయబాబు అన్నారు. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మిగతా 11లో

### కేంద్ర ఉక్కు కార్యదర్శి

## నాగేంద్రనాథ్ సిన్హాను కలిసిన ఎంపీ జీవీఎల్

### ఆర్ఐఎన్ఎల్ ప్లాంట్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారించాలని చర్చ


11లో

## శ్రీసంపత్ వినాయగర్ రాజ గణపతిగా దర్శనం



విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ఆసీలమెట్టలో వేంచేసియున్న శ్రీ సంపత్ వినాయగర్ స్వామివారికి వినాయకచవితి నవ రాత్రి ఉత్సవంలో భాగంగా శుక్రవారం నవ రాత్రి ఉత్సవములలో ఐదోవరోజు శ్రీ స్వామి వారికి హోమం, అభిషేకాలు, మంగళహారితి ప్రసాద స్వీకారం తదుపరి ఉభయదాతలుచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం నారాయణసేవ భక్తులకు అన్నదానము నిర్వహించారు. అనంతరం శ్రీ గణపతి స్వామి వారిని రాజగణపతిగా అలంకరించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థపక ధర్మకర్త వ్యవస్థాపక కుటుంబ సభ్యులు, ప్రముఖ అద్యత్మికవేత్త ఎంవి రాజశేఖర్, దేవాలయం అర్చకులు పి మోహన్‌స్వామి సిబ్బంది, ప్రసాద్, గోవింద్ వేదపండితులు, నాదస్వర కళాకారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### మార్కెట్ యార్డ్ అభివృద్ధికై

## మంత్రికి వినతిపత్రం సమర్పించిన ఎలమంచిలి సూర్యనారాయణ


11లో

## పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున


11లో

## నాణ్యతతో కూడిన సేవలు అందించడమే గడపగడపకు మన ప్రభుత్వం లక్ష్యం

### 50వ వార్డు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు


11లో



## సీఎం జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన వంశీకృష్ణ యాదవ్

### యాదవకుల భవనానికి స్థలం కేటాయించిన సీఎంకి ప్రత్యేక ధన్యవాదాలు -బీసీలకు వెన్నుముకగా నిలిచి, అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం వైసీపీ మాత్రమే -శాసనమండలిలో సభాఅధ్యక్షత వహించిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ





విశాఖపట్నం సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని సచివాలయం ప్రాంగణంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ కలిశారు. విశాఖ నగరంలో ఎండాడలో యాదవ్ కులస్తుల భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించి గత 10సంవత్సరాల క్రితం విశాఖలో ఇచ్చిన మాట ప్రకారం స్థలం కేటాయించిన రాష్ట్ర ఋఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మాట తప్పని నేత అంటూ ఎమ్మెల్సీ సీఎంకి అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్థలం కోటాయింపులు సహకరించిన వైసీపీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన శాసనమండలి చైర్‌పర్సన్ ప్యానెల్ సభ్యులైన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ శాషనమండలిలో సుమారు గంటాపాటు సభాధ్యక్షత వహించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలును సంబంధిత మంత్రి ద్వారా తెలియపరిచారు. ఎంతో అనుభవం వున్న వ్యక్తిగా సభాధ్యక్షత వహించారు.

## స్థాయి సంఘం సమావేశంలో అన్ని అంశాలు ఆమోదం

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి


11లో

## ప్రజాబలం ఉన్న పార్టీ టిడిపి

### ఎన్నికేసులు పెట్టినా భయపడే ప్రసక్తేలేదు : టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలుఅనిత



**పాయకరావుపేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**

అభివృద్ధి, సంక్షేమ పథకాలద్వారా ప్రజల్లో పాతుకుపోయిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఎన్నికేసులు పెట్టిన భయపడే ప్రసక్తే లేదని టిడిపి రాష్ట్రతెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ జిల్లాప్రధానకార్యదర్శి పల్లావిలియంకేరి ఆధ్వర్యంలో దళితులు శుకృవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈదీక్షలో మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పాల్గొని మాట్లాడారు. చంద్రబాబునాయుడిపై స్కిల్‌స్కాం పేరుతో అక్రమంగా కేసుపెట్టి అరెస్టుచేసారని ఆస్కాంకు చంద్రబాబునాయుడుకు ఎలాంటి సంభందంలేదని అన్నారు. జగన్ కక్షసాధింపుచర్యలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికలలో తగిన గుణపాఠం చెపుతారని అన్నారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో దోమలు కుట్టి డెంగ్యూతో ఒకవ్యక్తి చనిపోతే జైల్లో అసలు దోమలే లేవని జైలు అధికారులు చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. డెంగ్యూవ్యాధి దోమలు కుడితేనే వస్తుందని ఆవిషయం జైలు అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. కేవలం 331కోట్ల అవినీతి ఆరోపణలపై చంద్రబాబును ఒక దొంగగా ముద్రించి రాష్ట్రప్రభుత్వం అరెస్టుచేసిందని మరి 45వేలకోట్ల రుపాయలు అవినీతికి పాల్పడి 11సంవత్సరాలుగా బెయిల్‌పై తిరుగుతున్న జగన్మోహన్‌రెడ్డిని గజదొంగ అని అనాలని అన్నారు. తనపై వైసిపి ప్రభుత్వం 20అక్రమ కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. పులివెందులలో ఒకమహిళకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించడానికి వెళితే తనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పెట్టారని విమర్శించారు. దళితులు నిర్వహించిన నిరాహారదీక్షకు మండలటిడిపి అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణ టిడిపిఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, నియోజకవర్గమహిళాఅధ్యక్షురాలు రమాకుమారి, మద్దతు ప్రకటించారు. ఈకార్యక్రమంలో యాళ్ళవరహాలబాబు, గుల్లానాగరాజు, సూరాసుబ్రహ్మణ్యం, , తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులు గెడ్డంబుజ్జిని కలిసిన టిడిపి సస్పెండ్ నాయకులు



**పాయకరావుపేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**

టిడిపిపార్టీ సస్పెండ్ అయిన ఉమ్మడిజిల్లాల టిడిపి మాజీఉపాధ్యక్షులు గొర్రెలరాజబాబు, టిడిపి మాజీ పట్టణపార్టీఅధ్యక్షులు మజ్జూరినారాయణరావులు తమ వర్గీయులతో కలిసి శుకృవారం జనసేన రాష్ట్ర నాయకులు గెడ్డంబుజ్జి స్వగృహం వద్ద కలిసారు. కొద్దిసేపు రాజకీయాలపై చర్చించుకుని సస్పెండ్ నేతలు టిడిపికి మద్దతు ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. అదేసమయంలో మాజీ ఎమ్మెల్యే అనితకు టిడిపి టికెట్ఇస్తే మీలాగే మేము కూడా పనిచేయమని జనసేన నేతతో సస్పెండ్ నేతలు అన్నట్లు తెలిసింది. మాజీఎమ్మెల్యే అనితకు కాకుండా టిడిపి టికెట్ ఎవరికి ఇచ్చినా జనసేన పూర్తిగా సపోర్టు చేయాలని వారుకోరినట్లు బోగట్టా. ఈకార్యక్రమంలో మంగవరం మాజీ సర్పంచ్ దేవవరపుఆనంద్‌కుమార్, కలిగట్లశ్రీను, బొయిడిరాజబాబు, సుంకర సూరిబాబు, గొల్లపల్లినాగు, భజంత్రీలశివ, పడాలకోటి, ముత్తుజగదీష్, కోడూరినూకరాజు, థామస్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కన్నూరుపాలెంలో టీడీపీ నిరసన దీక్షలు



**కశింకోట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మండలంలోని కన్నూరుపాలెంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ 2019 ఎన్నికలలో జగన్మోన్‌రెడ్డి రాజకీయంగా కనుమరువ్వడం ఖాయమని తెలిపారు. జగన్ పాలనంతా అవినీతిమయమని తెలిపారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే వైసీపీ అవినీతి మంత్రులను జైలుకు పంపించడం ఖాయమని తెలిపారు. గుడివాడ అమర్‌నాథ్, ఐటి మంత్రి కాదని, అవినీతి మంత్రి అని అన్నారు. అంతకు ముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొంతిన శ్రీనివాసరావు, కాయల మురళి, కూండ్రపు రామునాయుడు, వేగి గోపి, సిదిరెడ్డి శ్రీనివాసరావు, ఉగ్గిన రమణమూర్తి, రెడ్డి సూరిబాబు, అక్కునాయుడు, ఎర్రినాయుడు, బాబరు, నైనంశెట్టి రమణారావు, కడ్మిశెట్టి నర్సింగరావు, కాండ్రేగుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అవంతి జాబ్ మేళాకు హాజరైన వివిధ ప్రాంతాల అభ్యర్థులు




**మాకవరపాలెం సెప్టెంబరు 22 ప్రభాతవార్త**

విధార్థులు ఫ్యాకేజీ కంపెనీలు ఎంపిక చేసుకుంటూ కాలయాపన చేసే కంటే చదువు పూర్తియిన వెంటనే చిన్న ఉద్యోగంతోనే ప్రారంభించి ఉన్నత స్థానం సాధించాలని అవంతి ప్రిన్సిపాల్ సి.మోహన్‌రావు అన్నారు. ఈమేరకు శుక్రవారం స్థానికి అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎపిఎస్ఎస్‌డి అవంతి సంయుక్త ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈజాబ్ మేళాలో పలు పేరున్న కంపెనీలు పాల్గొని అభ్యర్థులలో సామర్థ్యాలు గుర్తించి కంపెనీలు ఎంపిక చేయడం జరిగింది. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాబ్‌మేళాలో పాల్గొన్న అభ్యర్థులనుద్దేశించి మాట్లాడుతూ ఎంత ప్రయాణమైన ఒక్క అడుగుతోనే ప్రారంభమౌతుందన్న విషయం గ్రహించాలన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చుకున్న యువత,యువకులకు ఉపాధి శిక్షణ ఇవ్వడంతోపాటు వివిధ వ్యాపార సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. జాబ్‌మేళాలో జాతీయ,అంతర్జాతీయ వ్యాపార సంస్థలైన మిరాకిల్ సాఫ్ట్‌వేర్ డా:రెడ్డి ల్యాబ్ లిమిటెడ్ అరబిందోఫార్మా డెక్కన్ ఫైన్ కెమికల్స్ యోకోహామ్ ఆఫ్-హైవేటైర్స్ ముతూట్ ఫైనాన్స్ అపోలో ఫార్మసీ రిలయన్స్ జియో నవతా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ సమస్త్‌ఫైనాన్స్ యంగ్‌ఇండియా ఇండియా హౌసింగ్ ఫైనాన్స్ వంటి 15 కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసాయి. జాబ్‌మేళాలో 184మంది రెండవ ప్రక్రియలో అర్హత సాధించగా 93మంది అభ్యర్థులను ఎంపికచేసినట్లు అవంతి కళాశాల శిక్షణ,ప్లేస్మెంట్ అధికారి డా.టి.శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో అవంతి అధ్యాపకులు అవంతి కళాశాల పరిపాలనాధికారి దానియేల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్య.కా.సంఘం రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి



**కొయ్యూరు, సెప్టెంబర్22, ప్రభాతవార్త**

ఈనెల 25,26,27తేదీల్లో బాపట్లనగరంలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘం 22వ మహాసభలకు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని సిపిఐనేతలు కోరారు. ఇందులోభాగంగా శుక్రవారం ప్రచారపోస్టర్లను విడుదల చేసారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ-కార్పోరేట్‌సంస్థలు తయారుచేసిన వస్తువులకు రోజురోజుకూ రేట్లు అమాంతంగా పెరిగిపోతుంటే తరతరాలుగా రైతులు పండించిన పంటలకుమాత్రం గిట్టుబాటుధరను ప్రభుత్వాలు ఇవ్వడంలేదన్నారు. పిఎంకిసాన్, రైతుభరోసా వంటి పథకాలు కేవలం రైతులకు కంటితుడుపు మాత్రమేనని, అవి రైతులకు ఏమేరకు ఉపయోగపడడంలేదన్నారు. ప్రభుత్వాలు ప్రగల్భాలు పలకడమేతప్పా రైతులకు చేసిందేమీ లేదన్నారు. రైతులకు పెట్టుబడిఖర్చు విపరీతంగా పెరిగిపోతుంది తప్పా, లాభం లేదన్నారు. రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వాల తీరే కారణమన్నారు. రైతులు,కార్మికుల సమస్యల పరిష్కారానికై సాగిస్తున్న పోరులో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్రమహాసభలను విజయవంతంచేయాలని అల్లూరిజిల్లా వ్యవసాయ కార్మికసంఘ గౌరవాధ్యక్షులు కామెడి సింహాసనం, అధ్యక్షులు సెగ్గెనత్తిబాబు, ఎర్రబొమ్మల ఎంపిటిసి, కార్యదర్శి వియ్యపునానాజీ, గుమ్మారంబాబు, మాజీసర్పంచ్ కురుకు బొర్రంనాయుడు, మాజీసర్పంచ్ ఇరువాదేముడు, ఇరువారాజు, వంతలక్ష్మి, పెట్టపోతురాజు, పొట్టిక సత్యనారాయణ, సతీష్ అన్నారు.

## గ్రామ వాలంటీర్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**కొయ్యూరు, సెప్టెంబర్22, ప్రభాతవార్త**

గ్రామవాలంటీర్ల పోస్టులభర్తీకై అర్హులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరుతున్నట్లు కొయ్యూరు ఎంపిడిఓ లాలంసీతయ్య శుక్రవారం ఒకప్రకటనలో కోరారు. మండలంలోని ఉు.బీడిపాలెం గ్రామసచివాలయం పరిధిలోని ఖాళీగా ఉన్న క్లస్టర్ 3,6 అలాగే బకులూరు గ్రామసచివాలయం పరిధిలోని క్లస్టర్ 7 లకు గాను గ్రామవాలంటీర్లను నియమించనున్నట్లు ఎంపిడిఓ వివరించారు. ఈనెల25తేదీలోగా అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని, 26న పరిశీలనలుంటేని, 27న ఇంటర్వ్యూలు నిర్వహించి, ఎంపికైనవారికి 29న ధృవపత్రాలు అందించనున్నట్లు తెలిపారు. కాగా ఎంపికైన అభ్యర్థులు అక్టోబర్1న విధుల్లో చేరవచ్చునని ఎంపిడిఓ వివరించారు.

### ఈనెల 25న అభివృద్ధి పనులపై ప్రత్యేక సమావేశం

ఈనెల25న మండలపరిషత్ కార్యాలయంలో అభివృద్ధిపనులపై ప్రత్యేకసమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ లాలంసీతయ్య తెలిపారు. మండలంలోని అన్నిపంచాయతీల్లో వేసవితాగునీరు, జలజీవన్ మిషన్, గడపగడపకు మనప్రభుత్వంతోపాటు అలాగే ఇతర అభివృద్ధిపనులపై సమీక్షించనున్నట్లు వివరించారు. జిల్లాకలెక్టర్ ఆదేశానుసారం నిర్వహిస్తున్న ఈ సమావేశానికి మండలంలోని అన్నిశాఖల అధికారులు పూర్తి సమాచారంతోనూ, అలాగే సర్పంచులు,ఎంపిటిసిలు, సచివాలయ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు విధిగా హాజరుకావాలని కోరారు.

## స్రీనిధి రుణాల వసూలు లక్ష్యం పూర్తి చేయండి : జిల్లా ఏజిఎం కామరాజు



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**

గత ఏడాది స్రీనిధి రుణాలు వసూల్లో రాజవొమ్మంగి మండలం వెనుకబడి ఉందని ఆలక్ష్యం పూర్తి అయ్యితేనే కొత్త రుణాలు ఇవ్వడానికి వీలుపడుతుందని స్రీ నిధి జిల్లా ఏజియం కామరాజు అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో ఏపియం ఆదినారాయణ అద్యక్షతన 59 విఓఏలతో స్రీ నిధిపై సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏజియం మాట్లాడుతూ రూ.30 లక్షల 50 వేలు రుణబకాయిలు వసూలు చేసి జమచేస్తే మరలా రూ.2కోట్లు స్రీనిధి రుణాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. రుణాలను చెల్లించడానికి బ్యాంకుల వద్ద పడిగాపులు పడకుండా పేటియం మిషన్ ఒకటి రాజవొమ్మంగి మండల సమైఖ్య కార్యాలయానికి ఇచ్చినట్లు ఏజియం వెల్లడించారు. ఒక్కో విఓ ఆమిషను తీసుకుని వెళ్ళి గ్రామాల్లో బకాయిలు చెల్లింపులకు విఓలాగిన్, యస్.హెచ్.జి ఐడితో ఆన్‌చేసి ఆన్‌లైన్‌లో సొమ్ములు చెల్లించే వెసులుబాటు ఉందన్నారు. ప్రతీ విఓఏకు ఒక మిషను ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఏజియం కామరాజు, ఏపియం ఆదినారాయణ, సిసిలు పూర్ణిమ, నిర్మల, గౌరమ్మ, సింహాచలం, సూర్యనారాయణ, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, అనూష, 59 విఓఏలు పాల్గొన్నారు.

## డి.మల్లవరం రోడ్డు పనులు ప్రారంభం



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లబ్బర్తి వెళ్ళే ఆర్అండ్‌బి రోడ్డు జంక్షన్ నుండి డి.మల్లవరం గ్రామానికి రూ.1కోటి ఎన్ఆర్.ఇజియస్ నిధులుతో 1.5 కి.మీ. బిటి రహదారి పనులకు తంటికొండ సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి పూజలను చేసి ప్రారంబించారు. నూతన జాతీయ రహదారి దగ్గరలో ఆర్అండ్‌బి రోడ్డు ప్రక్కనే ఉన్న ఈగ్రామానికి రోడ్డు సౌకర్యం కావాలని గడపగడపకూ మన ప్రభుత్వంలో వచ్చిన ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి దృష్టికి గ్రామస్థులు తెచ్చారన్నారు. సమస్యను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్ దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగిందని సర్పంచ్ అన్నారు. రహదారి సమస్యను పరిష్కరిస్తున్నందుకు గ్రామస్థులు ప్రజాప్రతినిధులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తంటికొండ పంచాయతీసర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, ఉపసర్పంచ్ పల్లి వెంకటరమణ, దూసరపాము పంచాయతీ సర్పంచ్ చీడి శివ, వార్డుమెంబర్లు భీమరాజు, సత్తిబాబు, గ్రామస్థులు గంగరాజు, రాజబాబు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు రాజవొమ్మంగి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికపై హర్షం



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ కేంద్రంలో 21 తేదీన జరిగిన డివిజన్ స్థాయి ఆటలు, యోగపోటీల్లో రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు కాకినాడలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు డి.వి.గోపాలకృష్ణ తెలిపారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ యోగాలో అండర్..17లో భాగంగా ఎన్.జితేంద్ర (8వతరగతి), ఎన్.వినయ్ ఆదిత్య (8వతరగతి), అండర్..14లో ఎల్.శివ (7వతరగతి), ఏ.జగదీష్ (7వతరగతి)లు ఎంపికయ్యారన్నారు. అండర్..17 కబడ్డీ పోటీల్లో ఆర్.దినేష్ (10వతరగతి) విద్యార్థి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు వివరించారు. జిల్లాస్థాయికి విద్యార్థులు ఎంపిక కావడానికి మంచి తర్ఫీదుని ఇచ్చిన యోగ ఉపాధ్యాయులు కె.లోవయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు వి.పాల్‌బాబు, విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు. ఈనెల 29 తేదీన కాకినాడ నాగమల్లితోట సమీప స్పోర్ట్ గ్రౌండ్‌లో జిల్లాస్థాయి యోగా పోటీలు, 27న కబడ్డీ పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని గోపాలకృష్ణ అన్నారు. ప్రధానోపాధ్యాయులు డి.వి.గోపాలకృష్ణ, యోగ ఉపాధ్యాయులు కె.లోవయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు వి.పాల్‌బాబు, పి.రేష్మ, కె.నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతుల్లో ఖర్చు తక్కువతో బర్లీనారు పెంపకం : బాగా తగ్గిన పొగాకు సాగు



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో వాణిజ్యపంట అయిన బర్లీ పొగాకు నారుముడులు పెంచడంలో ఆధునిక పద్ధత్తులు వైపు ముందడుగు వేస్తున్నారు. కాని మాత్రం గణనీయంగా తగ్గినట్లు తెలుస్తోంది. మూడు దశాబ్దాల చరిత్రగల బర్లీ పొగాకుకు చరిత్ర ఉంది. బర్లీ పొగాకు సాగు ఒక్క రాజవొమ్మంగి మండలంలో 1993సం.లో 5వేల ఎకరాల్లో సాగు చేయడం జరిగేది. నేడు మండలమంతా 500 ఎకరాలు లోపు నాట్లు వేసినట్లు సమాచారం. తక్కువ ఖర్చుతో ఆధాయం వచ్చే బర్లీ పొగాకుపై మక్కువ చూపే రైతులు నేడు వర్షాలు సకాలంలో లేక సాగు తగ్గడానికి ప్రధాన కారణమని రైతులు అనుకొంటున్నారు. రాజవొమ్మంగి, లబ్బర్తి, లాగరాయి, వట్టిగడ్డ, ఎర్రంపాడు, పెదగర్రంగి, కొమరాపురం, పాకవెల్లి వరకూ అన్ని గ్రామాల్లో బర్లీ పొగాకు సాగు చేపట్టారు. ఇక బర్లీపొగాకు (బ్యాంకెట్ ఏ.1 రకం, వివల్.5, వివల్.8 రకాలు) నారు పెంపకంలో రైతులు ఆధునిక పద్ధత్తులను పాటిస్తున్నారు. గతంలో బర్లీ పొగాకు నారు పెంచడానికి మడులు కట్టి నారు పెంచడంలో కూలీలు, కలుపు నివారణ, తెగుళ్ళ బెడదతో లక్షల రూపాయిలు ఖర్చు చేయాల్సివచ్చేది. నారు అమ్మిన తరువాత పెట్టుబడి వస్తే ఆనారుమడి రైతు ఊరట కలిగేది. నేడు కోకోపిట్, వర్మికంపోస్టుతో నారు పెంచి ఆనారు విడివిడిగా ట్రేలో నాటి షెడ్డుల్లో పెట్టి తక్కువ నీటితో నారు పెంచడం జరుగుతుంది. ఇలా పెంచడంలో నారు గుంపుగా పెరిగే ఆస్కారం లేదు. మాగుడు, బ్లాక్‌సంక్ వంటి చీడపీడలు సమస్య తగ్గిందని రైతులు అంటున్నారు. నీటి సమస్య లేకుండా ఈసాగు వలన చాలా ఉపయోగం ఉంటుందని రైతులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. షెడ్డులో నారుపెంపకానికి బరకాలు, కోకోపిట్, వర్మీకంపోస్టు, ఎరువుని రైతుకు ఒక వాణిజ్య కంపెనీ రైతులకు తోడ్పాటు నిస్తున్నట్లు తెలిసింది. ప్రకృతి వ్యవసాయ పద్ధత్తుల్లో బర్లీసాగు చేస్తే భూమికి రక్షణతో బాటు రైతులకు సాగు ఖర్చు మరింత తగ్గుతుందని పలువురు రైతులు అంటున్నారు.

## గంబూజియా చేప పిల్లలతో దోమలు గుడ్డు దశలో నియంత్రణ

### అసిస్టెంట్ మలేరియా ఆఫీసరు వెంకటేశ్వరరావు



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**

దోమలను గుడ్డు దశలోనే నియంత్రణకు గంబూజియా చేపపిల్లల ఉపయోగకరమని రంపచోడవరం డివిజన్ అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో గల చెర్వులో గంబూజియా చేపపిల్లలు వేసే కార్యక్రమం సర్పంచ్ చీడి శివ చేతులు మీదుగా జరిగింది. ఈసందర్భంగా రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.లిఖిత ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ శుక్రవారం పొడివారంగా ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు. ప్రతీ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమతెరలను వినియోగించాలన్నారు. అనంతరం బడదనాంపల్లి, సింగంపల్లి, ఉర్లాకులపాడు, లబ్బర్తి, చీడిపాలెం గ్రామాల్లో గల చెర్వుల్లో గంబూజియా చేపపిల్లలను వదలడం జరిగింది. మండలంలో 1200 చేపపిల్లలను చెర్వులో వదిలినట్లు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్ అన్నారు. ఈకార్యక్రమంలో చీడి శివ, డా.లిఖిత, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ పల్లాల సోమరాజురెడ్డి, ఎఎన్ఎమ్ సుజాత, హెల్త్అసిస్టెంట్ లక్ష్మయ్య, యం.యల్.హెచ్‌పి రేవతి, యంపిటిసి నల్లా సత్యనారాయణ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, మంతెన ముసలయ్య, కనిగిరి పరంజ్యోతిరాజు, కలవలపల్లి రాంబాబు, ఆవాల ఏసుబాబు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన బాబూరావు - సమస్యలు ప్రస్తావన



**నక్కపల్లి, సెప్టెంబర్22, ప్రభాతవార్త**

పాయకరావుపేట నియోజకవర్గంపైన మత్స్యకారుల సంక్షేమం కోసం పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాయకరావుపేట శాసన సభ్యులు, ఎస్సీ,ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ గొల్లబాబూరావు ధన్యవాదాలు తెలుపుతూ, నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి జగనో మ్హన్‌రెడ్డి పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 40వేలమంది మత్స్యకారులు జీవిస్తుండగా, వారి అభివృద్ధికోసం నక్కపల్లి మండలంలో ఒక జెట్టి నిర్మాణం ఫిష్ ల్యాండింగ్ సెంటర్ మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, వాటి పనులు మొదలుపెట్టడానికి అటవీశాఖ, రెవెన్యూశాఖ మద్యఉన్న ఇబ్బందులు తొలగించాలని సభలో ప్రస్తావించారు. ఎన్నికలు వచ్చేలోపల ఈ రెండు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేయాలని సభలో కోరారు. ఇదిలా ఉండగా కోటవురట్ల మండలం పందూరు బ్రిడ్జీ శిధిలావస్థకు చేరిందని, నూతన బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని, ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు నుంచి కోటవురట్ల వెళ్లేందుకు రహదారి సక్రమంగా లేదని, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఆ 15 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బాబూరావు సభలో ప్రస్తావన తీసుకురాగా, స్పందించిన సంబంధిత మంత్రులు మంజూరుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

## ఏసీపీ మోసెస్‌పాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టు తిలక్



**గాజువాక, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

హార్బర్ సబ్ డివిజన్ అసిస్టెంటు పోలీస్ కమీషనర్ మోసెస్‌పాల్ ను సీనియర్ జర్నలిస్టు ఎం.వి.తిలక్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. శుక్రవారం ఏసీపి కార్యాలయంలో తిలక్ కలిసి పలు సమస్యలను ఏసీపి దృష్టికి తీసుకెళ్లారు. ముందుగా ఆయనను శాలువాతో కప్పి, పుష్పగుచ్ఛానిచ్చి సత్కరించారు. అనంతరం తిలక్ మాట్లాడుతూ డివిజన్ పరిధి వన్ టౌన్, మల్కాపురం, న్యూపోర్టుపోలీస్టేషన్‌లో ఉన్న పలు సమస్యలను ఆయనకు వివరించారు. పలు చోట్ల శాంతిభద్రలకు విఘాతం కలిగే కార్యక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రధానంగా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, అలాగే కాలీ ప్రదేశాలలో కొంతమంది యువత చీకటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనిపై స్పందించిన ఏసీపీ మోసెస్‌పాల్ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడే ప్రసక్తి లేదని, పౌర జీవనానికి అటంకం కల్గించిన వారు ఎంతటివారైన ఉపేక్షించేది లేదని, శాంతి భద్ధలకు విఘాతం కల్గించేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తిలక్ వెంట స్టీల్ ఉద్యోగి మంగరాజు ఉన్నారు.

## చంద్రబాబు అరెస్టు దుర్మార్గమైన చర్య

### విశాఖ పార్లమెంటరీ టిడీపి లీగల్ సెల్



**గాజువాక, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

స్కిల్ డవలప్మెంట్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా ఇరికించి అరెస్టు చేయడం దుర్మార్గమని దీనిని విశాఖ పార్లమెంటనీ తెదేపా లీగల్ సెల్ పూర్తిగా ఖండిస్తుందని లీగల్ సెల్ అధ్యక్షుడు కె.వి.స్వామి పేర్కొన్నారు. శుక్రవారం పాత గాజువాక లో లీగల్ సెల్ అధ్యక్షులు కె.వి.స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షాలో న్యాయవాదులు కూర్చోని సంఘీభావం తెలిపారు. ఈ సంధర్భంగా కె.వి.స్వామి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పట్ల ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు రాజ్యాంగానికి విరుద్ధం అని అన్నారు. 14ఏళ్ళ పాటు సి.యం. గా 14ఏళ్ళపాటు ప్రతిపక్షనాయకుడుగా సేవలందించిన గొప్ప వ్యక్తిని జైలో పెట్టడం వైకాపా అరాచకపాలనకు నిదర్శనం అని అన్నారు. ఇప్పిటికై భేషరతుగా చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వెన్నెల ఈశ్వరరావు, రెయ్యి విశ్వనాధం, జనసేన లీగల్ సెల్ ప్రతినిధి కరణం కళావతి, బి. అప్పలరెడ్డి, కె.గోవిందరావు, టి. శ్రీనివాసరావు, జి.అప్పారావు, వి.రాజ్‌కుమార్, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వలసంపేటలో ఇక స్టేట్‌బ్యాంకు సేవలు




**కొయ్యూరు, సెప్టెంబర్22, ప్రభాతవార్త**

మండలంలోని వలసంపేటలో స్టేట్‌బ్యాంకు ఇండియా సేవలు శుక్రవారం ప్రారంభించారు. ఖాతాదారులకు బ్యాంకుసేవలు మరింత అందుబాటులోనికి తేవాలన్న సదుద్దేశ్యంతో వలసంపేటలో బిసిపాయింట్ ఏర్పాటుచేసినట్టు బ్యాంకు బిసిపాయింట్ మేనేజ్మెంట్ సుర్ల మణికంత తెలిపారు. ఈ పాయింట్‌లో సొమ్ము జమ, విత్‌డ్రాలతోపాటు ఇకెవైసి తదితర బ్యాంకుసేవలు అందుబాటులో ఉండనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో టిడిపినేత లోతాభీమరాజు, తెలుగురైతు రాష్ట్రకార్యదర్శి స్థానిక ఉపసర్పంచ్ సడ్డా వెంకటరమణ, విఆర్వో భూపతిరాజు, మాజీసర్పంచ్ పొట్టికలక్ష్మణరావు, పడాలసత్తిబాబు అలాగే పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుమల నగర్ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో వైభవంగా చవితి ఉత్సవాలు



**గాజువాక, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని జీవయంసీ 87వ వార్డు పరిధి శ్రీ తిరుమల నగర్ చిల్డ్రన్ పార్క్‌లో శ్రీ తిరుమల నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి మహోత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్స వాలలో భాగంగా 5వ రోజు శుక్రవారం సంఘం ప్రతినిధి నమ్మి రాము ఆధ్వర్యంలో హిందు సాంప్రదాయాల కొనసాగింపుగా సహస్ర దీపాలంకరణ, సేవగరిడి, సాము గరిడి నిర్వహించారు. ఈ సంధర్భంగా సంఘం ప్రతినిధి నమ్మిరాము మాట్లాడుతూ ఎకో వైజాగ్ లో భాగంగా ప్లాస్టిక్ ప్రయత్యామ్నాయంగా స్టీల్ ప్లేట్స్, గ్లాసులు, విస్తరి ఆకు కప్పులు వాడుతూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాలువపై నుండి జారిపడిన వ్యక్తి మృతి



**నక్కపల్లి, సెప్టెంబర్22, ప్రభాతవార్త**

తన ఇంటి వద్దనున్నకాలువ పలకపైనుండి దాటుతుండగా, అదుపు తప్పి క్రిందపడిన సంఘటనలో ఓ మృతిచెందాడు. మండలంలోని చినదొడ్డిగల్లుకు చెందిన శరణపు సత్తిబాబు (59) తన ఇంటివద్దనున్న కాలువ దాటుతుండగా అదుపు తప్పి క్రిందపడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. హుటాహుటిన కుటుంబ సభ్యులు కాకినాడ జిల్లా తుని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు హెచ్.సి వెంకటరావు కేసునమోదు చేసి నమోదు చేస్తున్నారు.

## జిల్లా పోటీలకు ఎంపికైన విదార్ధినిలు



**నక్కపల్లి, సెప్టెంబర్22, ప్రభాతవార్త:**

మండలంలోని బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినీలు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికు అండర్ 14 -17 పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం కోటవురట్ల మండలంలో జరిగిన నియోజకవర్గస్థాయి పోటీల్లో బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినీలు ప్రిని ్సపాల్ కె.ఎస్.కుమారి ఆధ్వర్యంలో పి.ఈ.టి బి.శశికళ, ఎస్.పద్మల ఆధ్వర్యంలో ఖో ఖో, రన్నింగ్, వాలీబాల్, షాట్‌ఫుట్, యోగా పోటీల్లో పాల్గొన్నారు. ఆ పోటీల నుంచి జిల్లా స్థాయికి టి.ప్రియ, అలేఖ్య, స్వీటీ, లహరి, ఇందుప్రియదర్శిని, హారిక, చంద్రిక, వర్ధిని, కవితలు ఎంపికయ్యారు. వీరిని ప్రిన్సిపల్ అభినందించారు.

## నవరనూకరాజుకు సత్కారం



**నక్కపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రుల్లో భాగంగా పూజా కార్యక్రమాల్లో భాగస్వాములైన సంఘ సేవకులు నవరనూకరాజు శర్మకు శనివారం భక్తుల నుంచి సత్కారం అందింది. మాజీ సర్పంచ్ వీసం వెంకటలక్ష్మి చేతుల మీదుగా శర్మ మాస్టార్‌ను ఘనంగా కాలనీ యువకులు, మహిళలు, హర్బా సభ్యులు అల్లాడ వీరలక్ష్మి, కొండబాబు, బొడ్డా ప్రసాదు, అల్లాడ కుటుంబీకులు, కాలనీ వాసులు, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, రాములతోపాటు పలువురు ఉన్నారు.

## బొడ్డేడ ప్రసాదుకు సత్కారం



**నక్కపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

నక్కపల్లి, పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పిన జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాదును జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్, పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు చిక్కాల రామారావు, నక్కపల్లి పార్టీ అధ్యక్షులు శీరం నర్సింహమూర్తిలు మర్యాదపూర్వకంగా శనివారం కలసి ఘనంగా సత్కరించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో బొడ్డేడ ప్రసాదును కలిసిన వారిలో గొర్ల బాబూరావు, యలమంచిలి తాతబాబు, వరిపల్లి నగేష్, లొడగల చంద్రరావు, గొర్ల నాగఅప్పలరాజు, సిద్ధాబత్తుల నూకతాత, సూరకాసుల గోవిందు, కరణం ఈశ్వరరావు, బచ్చల రాజులు ఉన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు నక్కపల్లి కేజిబివి విద్యార్థులు



**నక్కపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పోటీలకు నక్కపల్లి కేజిబివి పాఠశాలకు చెందిన విద్యార్థినులు వివిధ ఆటలకు ఎంపికయ్యారు. ఇందులో అండర్ 17 కబడ్డీ పోటీలకు తొమ్మిదవ తరగతి చదువుతున్న అనిత, ఐశ్వర్యలు ఎంపిక కాగా, అండర్ 4 (కబడ్డీ)కి సిహెచ్ కవిత, వి.దీపిక, కోకో అండర్ 14కి ఎం.అనూష, పి.త్రివేణి, అండర్-2కి (కోకో) పి.రేణుకాలు ఎంపిక కావడంతో విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. కబడ్డీ, కోకో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులకు పిడి ఎం.అమ్మాజీల ఆధ్వర్యంలో పాఠశాల ప్రత్యేకాధికారి ఎస్కె. సలీమా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

# పేద గిరిజన అంధుల కుటుంబాన్ని ఆదుకోవాలని మాజీ మంత్రి బాలరాజు విజ్ఞప్తి

## -క్రికెట్‌లో రాణిస్తున్న రావణికి ప్రోత్సాహమివ్వాలి



జగదాంబ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

పేద గిరిజన కుటుంబాన్ని ఆదుకోవానిమాజీ మంత్రి బాలరాజు మాజీ ఎంపి, ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్‌సిపి ఇన్‌చార్జి వైవి సుబ్బారెడ్డికి లేఖ రాశారు. దీనిలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం రంగసింగిపాడు గ్రామంలో వాస్తవ్యుడు గోపాలకృష్ణకు అయిదుగురు సంతానం అందులో ముగ్గురు పిల్లలు అంధులుగా వివరించారు. గోపాలకృష్ణ కుమార్తె రావని ఇంటర్ మొదటిసంవత్సరం ఇంటర్ చదువుతుందని, క్రికెట్ ఆటలో కూడా రాణిస్తూ ఇటీవల ఇంగ్లాండ్‌లో జరిగిన ప్రపంచ అంధుల క్రికెట్ మ్యాచ్‌లో మొదటి బహుమతి కప్ గెలిచారని తెలిపారు. గోపాలకృష్ణ కుటుంబం చాలా పేద గిరిజన కుటుంబం కనుక ఆయన కుమార్తె క్రికెట్‌లోరాణించిన రావణికి, గోపాలకృష్ణకు ప్రభుత్వం నుండి తోడ్పాటు అందించాలని మాజీ మంత్రి బాలరాజు మాజీ ఎంపి సుబ్బారెడ్డికి విజ్ఞప్తి చేసారు.సుబ్బారెడ్డిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్, డాక్టర్ ఎస్.ఎ.రెహ్మాన్,తిప్పల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దేశాల మధ్య శాంతికోసం భారతదేశం చురుకైన పాత్ర పోషించాలి

జగదాంబ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో ఎల్‌బి కాలేజ్‌లో గల గాంధీ సెంటర్ సెమినార్ హాల్లో అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా సమావేశం జరిగింది. సంస్థ చైర్మన్ నరవప్రకాశరావు అధ్యక్షతవహించగా గాంధీ సెంటర్ అధ్యక్షులు ఆచార్య వి.బాలమోహన్‌దాస్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ దేశాల మధ్య శాంతికోసం దేశాలు అన్ని కృషి చేయాలని భారతదేశం చురుకైన పాత్ర వహించాల్సిన అవసరం ఉందన్నారు. దేశాల మధ్య సమస్యలు సమన్వయంతో, స్నేహబంధం , సహకారంతో కలిసి పరిష్కరించుకోవాలని కోరారు.సంస్థ చైర్మన్ నరవ ప్రకాశరావు శాంతిని నెలకొల్పడం కోసం ఐక్యరాజ్యసమితి చేస్తున్నకృషిని ని వివరించారు. అన్నిదేశాలు ఐక్యరాజ్య సమితి చేస్తున్న కృషికి బలాన్ని సహకారాన్ని అందించాలన్నారు.అనంతరం శాంతికి పాటుపడతామని హాజరైన వారితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో కార్యదర్శి బేగ్, ప్రజ్ఞాన్‌కమార్,నాయుడు, కమల్, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# వరకట్నం, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా గురజాడ కృషి మరువలేనిది



జగదాంబ, సెప్టెంబర్ 22, ప్రభతవార్త

తన రచనలు ద్వారా సమాంలోపరివర్తన తీసుకొచ్చిన రచయిత, పాత్రికేయులు గుజాడ అప్పారావు అని ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ అధ్యక్షులు డా.ఎంతేఎన్ వర్మ అన్నారు. గురువారం గురజాడ అప్పారావు 161వ జయంతి సందర్భంగా సిరిపురంలోని గురజాడ కళాక్షేత్రంలో ఉన్నఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులరిర్పఆచరు.న ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూఉత్తరాంధ్ర వాసిగా ఆ రోజుల్లోఎంతో దూరదృష్టితో సమాజంలో వరకట్నం, బాల్యవివాహాలకు వ్యతరేకం సామాజిక అసమానతలపై గురజాడ చేసిన కృషి మరువలేమన్నారు. ఈ కార్య క్రమంలో యుజెఎఫ్ విశాఖపట్నం అధ్యక్షులు కె.రాము, డి.హరనాథ్, కె.చక్రవర్తి ,డి.శివకుమార్‌రెడ్డి,కనకరావు, అరుణ్‌కుమార్,టినారాయణమూర్తి, ఎస్.నారాయణ, రామకృష్ణమెహన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర మాధుర్యాన్ని పంచిన అక్కినేని గీతాలు



జగదాంబ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో జరుగుతున్న అక్కినేని సంబరాలు-2023 కార్య క్రమంలో భాగంగా రెండో రోజు శుక్రవారం సాయంత్రం జరిగిన అక్కినేని గీతాల స్వరమాధుర్యం ప్రేక్షకులను అలరించిది. అక్కినేని నాగేశ్వరరావు నటించిన చిత్రాల్లోని విరహ గీతాలను భక్తి గీతాలను స్వరవధ్యం కళాంజలి, సరిగమప ,స్వరార్చన సంస్థల ప్రతినిధులు ఎంవిఆర్ నాగేశ్వరరావు, పుండరీకుమార్, భూపతిరావుల గళాల నుంచి జాలువారిన హిట్‌సాంగ్స్ అందరిని అలరించాయి. నగరానికి చెందిన కళారంగ ప్రముఖులు సన్‌మూర్తి, ఫణిభూషణ్,రాజేంద్రప్రసాద్,పల్లావెంకటేష్ తదితరులు జో ్యతి ప్రజ్వలన చేసి సినీ సంగీత విభావరిని ప్రారంభించారు.అక్కినేని నటంచిన పలు చిత్రాల్లోని అద్భుతమైన పాటలతో మూడు రోజులపాటు కార్యక్రమాన్ని నిర్వహించడం ముదావహం అన్నారు.

# చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టిడిపి అనుబంధ సంఘాల నిరసన

జగదాంబ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టిడిపి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జివిఎంసి మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో విశాఖ టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు పల్లాశ్రీనివారావు, అనుబంధ సంఘాల అధ్యక్షులు , ప్రధానకార్యదర్శులు ప్రతినిధులు పాల్గొన్నారు.న్యాయదేవత బొమ్మ పట్టుకుని విన్నూత్నంగా నిరసనను నాయకులతో కలిసి విశాఖ పార్లమెంట్ తెలుగుమహిళ అధ్యక్షురాలు అనంతలక్ష్మి ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. శాంతయుతంగా నిరసనలు చేస్తుతేపోలీసులను పెట్టి అడ్డుకుంటున్నారు.

### మేము అరెస్టులకు భయపడం...

ఎన్ని అరెస్టులు చేసనాచంద్రబాబు బయటకు వచ్చే వరకు మా పోరాటాన్ని కొనసాగిస్తాం.సిక్ కేసులో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకువస్తారు.ఈ కార్యక్రమంలో విశాఖ అధ్యక్షుడు పల్లాశ్రీనివాసరావుతో కలిసి విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెలే గండిబాబ్జి,రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండినజీర్, అనుంధ సంఘ అధ్యక్షులు సర్వసిద్ది అనంత లక్ష్మి, బుడుమూరి గోవింద్,తమ్మిన విజయ్‌కుమార్, కోటనరేష్,ఉరుకూటి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్‌లో భారీ అన్నసమారాధన



నక్కపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

నక్కపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి సుమారు మూడు వేల మంది భక్తులు ఈ అన్న సమారాధనలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు.మాజీ సర్పంచ్ వీసం వెంకట లక్ష్మి, వార్డు సభ్యులు అల్లాడ వీరలక్ష్మి, కొండబాబు దంపతులతో పాటు నిర్వాహకులు బొడ్డ ప్రసాదుతో పాటు పట్టణానికి చెందిన అల్లాడ తాతారావు, రాము, సన్యాసిరావు, వారి కుటుంబీకులు దర్శించుకున్నారు.


CLASSIFIEDS

వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, **PEDDINTI NAGAREDDY, CHANGED** my name to **PIDDINTI NAGAREDDY** vide affidavit dated 20-09-2023 sworn before notary M.D. V. Prasada Rao, Visakhapatnam.

(Ro.No.27695)

★ I, **BORRA PRAKASH S/O BARRI ACHUTRAO** R/o 43-21-15/1 FNo.101 Aakansha Homes, Venkatarajunagar, Vizag changing my name from Borra Prakash to Barri Prakash S/o Barri Achutrao henceforth being called as **BARRI PRAKASH** for all purposes.

(Ro.No.27820)

★ I, **MOHAMMAD GOUSE MOHIDDIN** S/o. Mohammad Tajuddin, R/o 44-27-7/3/1, Near Masjid, Rly New Colony Vizag changing my name from Mohammad Gouse Mohiddin to Mohammad Ghouse Mohiddeen S/o Mohammad Tajuddin henceforth being called as **MOHAMMAD GHOUSE MOHIDDEEN** for all purposes.

(Ro.No.27885)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# యువతలో సేవాభావానికి ఎన్ఎస్ఎస్ కీలక భూమిక




## -ఎన్ఎస్ఎస్ దినోత్సవంలో గీతం ప్రొ.వైస్ ఛాన్సలర్

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

గాంధీ మహాత్ముని శతజయంతి ఉత్సవాలలో భాగంగా 50సంవత్సరాల క్రిందట దేశంలో ప్రారంభం అయిన జాతీయ సేవా పధకం (ఎన్ఎస్ఎస్) యువతను సమాజ సేవకులుగా చైతనన్యపరచడంలో కీలక భూమిక వమిస్తోందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రొ.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఆవిర్భావ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు మన చుట్టూ ఉండే ప్రజలు సమూహమే సమాజమని, ప్రజలు ఎదుర్కొనే చిన్న సమస్యలపై స్పందించి సహాయపడగలగడం సామాజిక బాధ్యత అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ఏజ్‌కేర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఎన్ఎస్ రాజు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా యువతలో సమాజం పట్ల అవగాహన సమస్యలను అర్ధం చేసుకునే తత్వం నాయకత్వలక్షణాలు బృందాలుగా పనిచేసే సామర్ధ్యం పెరుగుతాయన్నారు.పుస్తకాలుద్వారా తెలుసుకునే విజ్ఞానంతో పాటు సమాజం నుంచి తెలుసుకునే పరిజ్ఞానం జీవితానికి ఉపయోగపడుతుందన్నారు. ఎంపిక ప్రజలలో వివిధ అంశాలపై అవగాహన పెంచడానికి వలంటీర్లు ఏ విధంగా ప్రణాళికతో ముందుకు సాగాలి అనే అంశాలను వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ గీతంలో 22ఎన్ఎస్ఎస్ యూనిట్ల ద్వారా రెండు వేల మందికి పైగా వలంటీర్లు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పిల్లలలో పోషకాహార లోపాలను గుర్తించడం పల్స్‌పోలియో, ప్లాస్టిక్ నిషేదం వంటి అంశాలను ఎంచుకుని ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. సేవా భావం గల యువతను ప్రోత్సహించడానికి కార్పొరేట్ రంగం అసక్తి కనబరుస్తోందని ఆయన తెలిపారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ శ్రీనివాస్ మాట్లాడుతూ గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సంఖ్యను రానున్న కాలంలో రెండింతలుగా పెంచుతామని సీమప గ్రామాలను ప్రభుత్వం పాఠశాలలను దత్తత స్వీకరించి పోషకాహర లోపాలను అధిగమించడం వాటర్ షెడ్ మేనేజ్‌మెంట్ గ్రామీణ అభివృద్దికి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వలంటీర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను వలంటీర్లు ప్రదర్శించారు. ఈసందర్భంగా ఉత్తమ వలంటీర్లుకు సర్టిఫికేట్స్ ఏజ్‌కేర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టి డాక్టర్ ఎన్ఎస్ రాజు,స్కూల్ ఆఫ్ లా డీన్ ప్రొఫెసర్ అనితారావు అందజేశారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లులో ఒబిసి మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించాలి

జగదాంబ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



మహిళారిజర్వేషన్ బిల్లులో ఒబిసి మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర పొలిటికల్ జెఎసి కన్వీనర్ గొర్లెశ్రీనివానాయుడు అన్నారు. బిసిలపై రాజకీయ పార్టీలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నారన్నారు. ఒబిసి మహిళలకు రిజర్వేషన్ కల్పిచాలని, లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమానికి కార్యాచరణ చేస్తామని గొర్లెశ్రీనివాసనాయుడు పేర్కొన్నారు. అలాగే కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు.

# విమ్స్‌కు 27 మంది వైద్యులు నియామకం

ఆరిలోవ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త




విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(విమ్స్)లో తాజాగా 43 మంది వైద్యుల పోస్టులకు నియామకాలు చేపట్టగా వీటిలో 27 మంది ఎంపికైనట్లు విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు తెలిపారు. ఏపీ మెడికల్ బోర్డు ఆధ్వర్యంలోజరిగిన వాక్ ఇన్ ఇంటర్వ్యూకు 43 పోస్టులకు 65 మంది అభ్యర్థులు వచ్చారని, అయితే 27 పోస్టులు భర్తీ కాగా, మిగిలిన 16 పోస్టులు రోస్టర్ పాయింట్ సరిపోకపోవడంతో ఎంపిక కాలేదన్నారు. వీటికి సంబంధించి ఏ విధంగా నియామకాలు చేపట్టాలన్నే అంశంపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నామన్నారు. ఎంపికైన నూతన వైద్యులంతా తక్షణమే విధుల్లో చేరాలని కోరారు. నూతన వైద్యుల పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే విమ్స్‌కు వచ్చే రోగులకు సకాలంలో మెరుగైన వైద్యసేవలు మరింతగా అందించేందుకు కృషి చేస్తున్నట్లు డైరెక్టర్ తెలిపారు.

# తోటగరువు స్కూల్‌లో అండర్ 17, అండర్ 14 సెలక్షన్లు



ఆరిలోవ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

విశాఖ జిల్లా తూర్పు నియోజకవర్గం అండర్ 17, అండర్ 14 బాలికలసెలక్షన్ ట్రయల్స్ స్థానిక 10వ వార్డు తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం జరిగాయి. ఈ ఎంపికల్లో 12 పాఠశాలలనుండి సుమారు 100 మంది విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలోకోకో లో తోటగరువు నుండి నలుగురు. , శ్రీ శారద విద్యాలయం నుండి ముగ్గురు,శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్ ముగ్గురు, ఆరిలోవ సెంటెన్స్ స్కూల్ నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. పటిల్ బ్యాడ్మింటన్ అండర్ 14 పోటీల్లో టెంపెనీ పాఠశాల నుంచి ఒకరు,సత్యసాయి ఎంపీపీ నుంచి ఒకరు. తోటగరువు జిల్లా పరిషత్ స్కూల్ నుండి ఒకరు, శారద విద్యాలయం నుండి ఒకరు ఎంపికయ్యారు. అండర్ 14 కబడ్డీ లో తోటగరువు పాఠశాల నుండి నలుగురు ,శారద విద్యానిల నుంచి ముగ్గురు,సెవెంత్ డే అడ్వాన్స్ నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. యోగాలో అండర్ 14కి తోటగరువు మరియు శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్ శారద విద్యానిలయం నుండి ఎంపకయ్యారు. అండర్ 14, అండర్ 17 అథ్లెటిక్స్ లో సెంటెన్స్ ఆరిలోవ స్కూల్ నుండిమరియు జడ్పిహెచ్ఎస్ తోటగరువు నుండి ఎంపికయ్యారు. నియోజకవర్గం స్థాయిలో ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయి ఆటల పోటీలకు పంపిస్తామని పాఠశాల పీడి వి. శ్రీనివాసరావు, చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భవాని మాట్లాడుతూ క్రీడాకారులను ఉద్దేశించి ఆటలలో మంచి ప్రావీణ్యం కనబరిచి విజేతలు కావాలని జిల్లా రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో మంచి ప్రావీణ్యం ప్రదర్శించి, పాఠశాలకు తల్లిద ండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# జర్నలిస్టుల క్రీడలు అభినందనీయం

## -ఏఎంసీలో క్రికెట్ టోర్నీ ప్రారంభం





విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

విశాఖయ వెబ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రికెట్ టోర్నీ ప్రారంభమైది ఇక్కడ ఆంధ్రా మెడికల్ కాలేజ్ గ్రౌండ్స్‌లో రెండు రోజుల పాటు జరగనున్న ఈ టోర్నీలో వివిధ ప్రాంతాలకు చెందిన ఏడు జట్లు పాల్గొన్నాయి. ఆయా క్రికెట్ పోటీనలు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు జాతీయ జర్నలిస్ట్ సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పాల్గొన మట్లాడుతూ జర్నలిస్ట్ క్రీడలు అభినందనీయం అన్నారు. ప్రతీ ఒక్కరూ క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి అందరి మన్ననలు పొందాలి అన్నారు. సమాజానికి నిరంతరం సేవలు అందించే జర్నలిస్ట్ లు క్రీడల్లో పాల్గొంటే మెరుగైన ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తాయన్నారు. అనంతరం వీరంతా శ్రీనుబాబు ను ఘనంగా సత్కరించారు. ఈపోటీల్లో నిర్వహకులు రామకృష్ణ మోహన్, సతీస్, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ ఛానల్ ఫుల్ ఫిల్మెంట్‌ను ప్రారంభించిన అమెజాన్

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

భారతదేశంలో మల్టీ ఛానల్ ఫుల్‌ఫిల్‌మెంట్ ని ప్రారంబించినట్లు ఆమోజాన్ డాట ఇన్ ప్రకటించింది. డీ 2 సీ బ్రాండ్‌లు తయారీదారులు పరిశ్రమలలోని రిటైలర్లతో సహా విక్రేతలు తమ ఫుల్ ఫిల్మెంట్ కార్యకలాపాలను విప్లవాత్మకంగా మార్చవచ్చు భారతదేశ వ్యాప్త కార్యకలాపాలు అత్యాధునికమైన ఫుల్ ఫిల్మెంట్ కేంద్రాలు వారి స్వంత వెబ్‌సైట్‌లతో సహా విస్తృత శ్రేణి విక్రయ ఛానెల్ నుంచి స్వీకరించబడిన కస్టమర్ ఆర్డర్‌లను నిర్వహించబడిన లాజిస్టిక్స్ తమ కస్టమర్ అనుభవమెరుగుపరచుకోవచ్చు ఇది అసాధారణమైన వేగం , సౌలభ్యంతో సౌకర్యవంతమైన ఫుల్ ఫిల్మెంటు ్న అనుమతిస్తుంది ఎంసీ ఎఫ్ ద్వారా అమెజాన్ కస్టమర్ ఆర్డర్ ఫుల్ చేస్తుంది. భారతదేశం 100శాతం సేవ చేయదగిన పిన్ కోడ్‌లలో ఆమెజాన్ యొక్క విస్తృతమైన కవరేజీని అందిస్తోంది.

# రెడ్‌బుల్ కెటిఎం ఫ్యాక్టరీ రేసింగ్ టీమ్‌కు మోబిల్ మద్దతు

జగదాంబ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ఎక్సాన్ మెబిల్ ఇనాగ్యుర్ మోటో జిపి భారత్‌కు టర్బో పవరంగ్ అందిస్తుంది. బ్బు ఇంటర్నేషనల్ సరూ ్కుట్ 2023 గ్రాంజ్ పిక్స్ ఇండియాను ఈనెల 22 నుండి 24 వరకుజరుపుతుంది. వీరురెడ్‌బుల్ కెటిఎం ఫ్యాక్టరీరేసింగ్ టీమ్‌తో అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని ఏర్పరచింది. ఎక్సాన్మోబిల్ రెడ్‌బుల్ కెటిఎం ఫ్యాక్టరీ రేసింగ్ టీమ్ వారి అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని ఇద్దరు అడ్రినలిన్పంపింగ్ రైడర్స్ ఆస్ట్రేలియన్ జాక్ మిల్లర్ ఇంకా సౌత్ ఆఫ్రికన్ బ్రాడ్ బిండర్‌లకుమద్దత ఇస్తూ సెలబ్రేట్ చేస్తుంది అంతర్జాతీయ సర్క్యూట్లలో వారిప్రతిభా పాటవాలను ప్రదర్శించాక వీరువురు వార కెటిఎం ఆర్‌సి 16 బైకుల పూర్తి స్థాయి సామర్థ్యాలను చూపించబోతున్నారు.ఈ ఇద్దరు రైడర్లు వారి గ్రాండ్ పిక్స్ బైకులతో అలాగేమోబిల్ అందించిన విశ్వాసంతో మరింత సమర్థవంతంగా వారి శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తారు.మోబిల్ కార్యక్రమంలో వారు వారి ఉత్తేజాన్ని అభిమానులతో పంచుకున్నారని మొబిల్ వీపిన్‌రానా చెప్పారు.

# గీతంతో అరవిందో ఫార్మా ఎంఓయు-ఎమ్‌డిపి శిక్షణ కార్యక్రమాలపై దృష్టి


విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



ప్రముఖ ఔషధ పరిశ్రమ అరవిందో ఫార్మా లిమిటెడ్ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులకు ప్రత్యేక మేనేజ్‌మెంట్ డవలపెమెంట్ కార్యక్రమాలను (ఎమ్‌డిపి) నిర్వహించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో శుక్రవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది అరవిందో ఫార్మా సీనియర్ ఉపాధ్యక్షులు (మానవ వనరుల విభాగం) యుఎన్‌బి రాజు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రొ-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గోతమ్‌రావు లు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ అమిత్ భద్ర, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్‌తరన్‌దాస్‌ల సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈసందర్భంగా గీతం ప్రొ-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ ఔషధ రంగంలో కాలనుగుణ మార్పులు నూతన అంశాలు నిబంధనలపై నిరంతర శిక్షణ ద్వారా అవగాహన పెరుగుతుందన్నారు పరిశ్రమలతో మెరుగైన సంబందాలకు గీతం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అరవిందో ఫార్మా సీనియర్ ఉపాధ్యక్షుడు యు ఎన్ బి రాజు మాట్లాడుతూ గత ఏడాది తమ సంస్థలో పనిచేస్తున సీనియర్ ఎగ్జిక్యూటివ్ లకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిపుణులు ఇచ్చిన శిక్షణ విజయవంతం కావడంతో సంస్థలోని ఇతర ఉద్యోగులకు గీతం ద్వారా ఆరోఅస్త్ర పేరిట ఎమ్‌డిపి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గీతంతో తమ అనుబంధం కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో గీతం కన్సల్టెన్సి మరియు కొలాబరేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ సోంభట్‌శాస్త్రి గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్, డాక్టర్ జి శ్రీలలిత, అరవిందో ఫార్మ జనరల మేనేజర్ సుహాస్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంతనాయక్

పాడేరు,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో పర్యటనకు వచ్చిన జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంతనాయక్ ముందుగా ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని శుక్రవారం దర్శించుకున్నారు.కమీషన్ సభ్యులతో అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,ఐటిడిఎ పిఒ అభిషేక్‌లను గర్భగుడిలోకి తీసుకువెళ్లి కమీషన్ సభ్యులు అనంతనాయక్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలను అందజేసారు.అమ్మవారిని దర్శించుకుని బయటకు వచ్చిన అనంతరం కమీషన్ సభ్యులు అనంతనాయక్ కు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,ఐటిడిఎ పిఒ అభిషేక్,ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారవు,ఉప్పలవెంకటరత్నం,కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు,బలరాంమజ్జీ,సల్లారామకృష్ణ.లకే భాస్కర్ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనువాసు.డిడి ఐ.కొండలరావు,ఎపిఒలు వెంకటేశ్వరరావు,ప్రభాకర్‌రావు, టిసిఆర్‌ఎన్‌టిసి అధికారి జి.చినబాబు,ఎస్టీ కమీషన్ అధికారులు పికె పరీడా,జయంత్,జె.సరోడే,రాధాక్రాంత త్రిపాఠి,ఆర్ఎస్ మిశ్రా,జిసిసి బ్రాంచ్ మేనేజర్ సింహాచలం,బిజెపి జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు,బిజెపి రాష్ట్ర కార్యదర్శి మఠం శాంతకుమారి,కూడా కృష్ణారావు,కాకరి చిన్నయ్య,అంగనైని ఆనంద్,మండల తహశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ**

ఆర్.సి. నెం.14/2022/ఎస్టాబ్లిష్మెంట్/హార్టి — తేది.01-09-2023

**ప్రకటన**

మహా విశాఖ నగరపాలక సంస్థ, హార్టికల్చర్ విభాగంలో పి. హెచ్ వర్కర్‌గా పనిచేయుచున్న శ్రీ పల్లంటి సంజీవరావు గారి పేరు, ఆయన సర్వీసు రిజిష్టర్ లో పల్లంటి సంజీవి అని తప్పుగా నమోదు కాబడింది కావున సదరు వ్యక్తి యొక్క పేరును అతని సర్వీసు రిజిష్టర్ నందు పల్లంటి సంజీవికి బదులుగా పల్లంటి సంజీవరావు (ఆంగ్లంలో PALLANTI SANJEEVI కి బదులుగా PALLANTI SANJEEVA RAO) అని నమోదు చేయుటకు ప్రతిపాదించడమైనది. సదరు వ్యక్తి యొక్క పేరు మార్పు విషయమై ఎవరికైన ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో మహా విశాఖ నగర పాలక సంస్థ సర్దభారతి ఇండోర్ స్టేడియంలో గల ఉద్యానవన విభాగం ఉప సంచారకులకు ఆఫీసు పనివేళలో ప్రకటన వెలువడిన తేది నుండి 30 దినములలోపు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తేది.21-09-2023, విశాఖపట్నం — కమీషనర్, జివిఎంసి, విశాఖపట్నం

PAPER PUBLICATION, (Substituted Service), Form No. 14 [See Regulation 33 (2)]

**OFFICE OF THE RECOVERY OFFICER-I**
**DEBTS RECOVERY TRIBUNAL**

(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**

(Notice under sections 25 to 28 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 and Rule 2 of Second Schedule to the Income Tax Act, 1961)

**RC/129/2019, Dt.22-08-2023**

**Bank of India, Madhurawada Branch, Mithilapuri, Visakhapatnam District**
**Versus**
**Mr. Emmanuel Mercy Angelin & another**

To

(CD-1) Emmanuel Mercy Angelin, D/o Emmanuel, Plot No.169, NGOS Colony, Madhurawada, Visakhapatnam District

(CD-2) Sri Appasani Vinod, S/o Sri Satya Prasad, D.No. 9-5-35, Peethavanipalem, Maddilapalem, Visakhapatnam District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/972/2018 an amount of **Rs.24,72,886.50 ps (Rupees Twenty Four Lakhs Seventy Two Thousand Eight Hundred Eighty Six and Fifty Paise Only)** along with pendentellite and future interest @ 10.75% p.a. Compounded with Monthly rests from 30-08-2018 till realization/date of payment and costs of Rs.49,000/- (Rupees Forty Nine Thousand Only) has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing

4. You are hereby ordered to appear before the undersinged on **05-09-2023** at **10.30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid, you will be liable to pay :

(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

**(Given under my hand and the seal of the Tribunal, on this day 22nd August 2023)**

**(Avasarala Anil)**
**Recovery Officer**
**Debts Recovery Tribunal, Visakhapatnam**

PAPER PUBLICATION, (Substituted Service), Form No. 14 [See Regulation 33 (2)]

**OFFICE OF THE RECOVERY OFFICER-I**
**DEBTS RECOVERY TRIBUNAL**

(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**

(Notice under sections 25 to 28 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 and Rule 2 of Second Schedule to the Income Tax Act, 1961)

**RC/309/2020, Dt.07-09-2023**

**Bank of India, Suryabagh, Visakhapatnam District**
**Versus**
**M/s King Fishers Sea Foods & another**

To

(CD-1) M/s King Fishers Sea Foods, Rep.by its Prop. Bade Appalakonda, S/o Appanna, Shop No.6, Opp. VBC Ice Plant, Fishing Harbour, Visakhapatnam-530001

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/784/2019 an amount of **Rs.10,14,132/- (Rupees Ten Lakhs Fourteen Thousand One Hundred Thirty Two Only)** along with pendentellite and future interest @ 13.10% p.a. Compounded with Monthly rests from 05-07-2019 till realization/date of payment and costs of Rs.38,005/- (Rupees Thirty Eight Thousand Five Only) has become due against you (Jointly and severally/Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing

4. You are hereby ordered to appear before the undersinged on **10-10-2023** at **10.30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid, you will be liable to pay :

(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

**(Given under my hand and the seal of the Tribunal, on this day 07th September 2023)**

**(Avasarala Anil)**
**Recovery Officer**
**Debts Recovery Tribunal, Visakhapatnam**

## కుంకుమ అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వయంభు



చోడవరం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఏకైక స్వయంభు దేవాలయంగా విరాజిల్లుతున్న చోడవరం శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 18వ తేదీ నుంచి వినాయక ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదో రోజేనా శుక్రవారం స్వామివారు కుంకుమ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తొమ్మిది రోజులు కూడా స్వామివారు తొమ్మిది అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు. సందర్భంగా కుంకుమ స్వామి వారిని భక్తులు పుర ప్రముఖులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి బృందించే పూజాది కార్యక్రమాలు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

## వచ్చేనెల 8న వాసవి క్లబ్ రీజనల్ మీట్



మాడుగుల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

అంతర్జాతీయ వాసవి క్లబ్ నిర్వహిస్తున్న తమ వార్షిక కార్యక్రమాల్లో భాగంగా వచ్చే నెల 8న కింతలి గాది రాయి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జంపిన వాసవి మాత ఆలయంలో రీజనల్ సమావేశం (రీ కాన్) నిర్వహించినట్టు అంతర్జాతీయ వాసవి క్లబ్ డైరెక్టర్ ఎస్.శ్రీను శుక్రవారం తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయన క్లబ్ నిర్వాహకులకు రీజినల్ మీట్ నిర్వహించాల్సిన తీరుతున్న గురించి ఏర్పాట్లు గురించి వివరిస్తూ అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆదేశాల ప్రజలను క్లబ్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వాసవి అమ్మవారిని దర్శించుకున్న ఆయన అమ్మవారికి పట్టు చీర బహుకరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ అపగడ్డి హరిబాబు, క్లబ్ చైర్మన్ మేడిశెట్టి అర్జునరావు, ఆలయ కమిటీ చైర్మన్ పుట్ట మోహన్‌రావు, పి.కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరసనల మధ్య జరిగిన కూనవరం మండల సర్వసభ్య సమావేశం

### కోతుల గుట్ట హాస్పిటల్‌లో వైద్యుల నియామకం వెంటనే చేపట్టాలి



కూనవరం, సెప్టెంబర్22, ప్రభాతవార్త

కూనవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశం ప్రజా ప్రతినిధులు నిరసనల మధ్య కొనసాగింది. ప్రధానంగా మండలంలోని కోతుల గుట్ట వద్ద ఉన్న సిహెచ్‌సి హాస్పిటల్‌లో గత కొంతకాలంగా వైద్యులు లేకపోవడం వలన రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై సిపిఎం, తెలుగుదేశం, జనసేన ప్రజాప్రతినిధులు సమావేశం ప్రారంభంలోనే కోతుల గుట్ట ఆస్పటల్ వరకు వైద్యులను నియమించి ప్లే కార్డులను చేత బూని నిరసన వ్యక్తం చేశారు. వైద్యుల నియమాకం జరిగిందని, త్వరలోనే వైద్యులు రావడం జరుగుతుందని ఫోన్లో అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ పుల్లయ్య, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కోటిరెడ్డిలు వివరించడం జరిగింది. దీంతో సభ్యులు తమ నిరసనను విరమించుకున్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ పాయం రంగమ్మ, అధ్యక్షత వహించారు. ప్రధానంగా జడ్పిటిసి గుజ్జా విజయ మాట్లాడుతూ మండలంలో పలు శాఖల అధికారులు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని, ఇతర ప్రాంతాల్లో ఉండి మొక్కుబడిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు సక్రమంగా నిర్వహించాలని, అలాగే వివిధ శాఖల అధికారులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండివిధులు నిర్వహించాలని అన్నారు. ఇదిలా ఉండగా పలు శాఖల పద్దులపై వాడి వేడిగా చర్చలు కొనసాగాయి. కోతుల గుట్ట హాస్పిటల్లో డాక్టర్ల నియమాకం జరగాలని, టేకుల బోరు నుండి వయా కొండ్రాజుపేట మీదుగా రోడ్డును నిర్మించాలని, చిన్నార్కుర్ సచివాలయం నుండి బోదుకూరు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని తదితర అంశాలతో తీర్మానం చేయడం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, వైస్ ఎంపీపీలు కొమరం పెంటయ్య, బందారు సాంబశివరావు, ఎంపీటీసీలు కొమ్మాని అనంతలక్ష్మి, సర్పంచులు హేమంత్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన



గాజువాక, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

జీవీఎంసీ 74వ వార్డు పరిధి అంబేద్కర్ కాలనీ ప్రాంతంలో శుక్రవారం నిర్వహించిన డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంలో జోన్-6 కమీషనర్ పొందూరు సింహాచలంతో పాటు 74వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొని డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా తదితర సీజనల్ వ్యాధుల నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలను స్థానిక ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ప్రతీ శుక్రవారం డ్రైడేగా పాటించాలని జోన్ ప్రజలందరికి సూచించారు. అలాగే ప్రతిఒక్కరూ ఇంట్లో లభ్యమయ్యే వ్యర్థాలను తడి-పొడి చెత్తతో పాటు ప్రమాదకర చెత్తగా వేరు చేసి తమ వద్దకు వచ్చే క్లాప్ వాహనాలకు అందజేయాలన్నారు. యూజర్ చార్జీలు కూడా నిర్ణీత సమయానికి చెల్లించాలన్నారు. అదేవిధంగా 120లోపు మందం కలిగిన ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వినియోగించరాదని వాటికి ప్రత్యామ్నాయంగా గుడ్డ, నారతో తయారు చేసిన సంచులను వినియోగించి తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ -2023 పోటీలలో ప్రజలంతా భాగస్వాములై విశాఖ మెరుగైన ర్యాంక్ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంఒహెచ్ఎస్ కిరణ్ కుమార్, సెక్టార్ అధికారి వెంకటబ్రావు, సిఓ శంకర్రావు, శానిటరీ సూపర్వైజర్ బి.వి.రామారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ టి.నర్సింగరావు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## 61వ వార్డులో ఘనంగా అన్నసమారాధన



ముషగాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీ ఎంసి 61వ వార్డు పరిధిలో వెంకన్న పాలెం యాదవ్ సంఘం బాయ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్న సమా రాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా వార్డ్ కార్పొరేటర్ కొణతాల సుధ పాల్గొన్నారు. అనంతరం 61వ వార్డు ప్రకాష్ నగర్ ఏడు గుడులు దేవాలయం వద్ద దాసర రవి, ఫోటో రవి ఆధ్వర్యంలో వినాయక చవితి మండ పాలను దర్శించుకుని ఆ స్వామి వారి ఆశీస్సులతో దీపారాధన కార్యక్రమంలో కొణ తాల సుధ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జివిఎస్ఎన్ రాజు, బోస అప్పలరెడ్డి, విజయ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చీరలు పంపిణీ



గాజువాక, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

హైకోర్టు న్యాయవాది ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండి బోయిన లక్ష్మీ అత్తగారైన స్వర్గీయ అండి బోయిన అప్పయమ్మ 16వ వర్ధంతి సందర్భంగా హెడా కాలనీ వినాయక నగర్‌లో పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, గాజువాక వైకాపా ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డిలు విచ్చేసి అప్పయమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గత 16సం. నుంచి అండిబోయిన లక్ష్మి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అండి బోయిన అప్పారావు, ఏఐటీయుసీ ప్రెసిడెంట్ కేఎస్ఎన్ వెం కట అప్పారావు, వనము నాగేశ్వరరావు, చెప్పిరి నాగరాజు, గొలుసు సత్యం, మజ్జల సూర్యనారాయణ, ముసలి శ్రీనివాసు, ఉండపల్లి శ్రీనివాసు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## దొంగ ఎస్టి ధృవీకరణ పత్రాలు రద్దు చేయాలి

### జేఏసి పాడేరులో ర్యాలీ.. ఐటీడీఏ వద్ద ధర్నా



పాడేరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

దొంగ ఎస్టి ధృవీకరణ పత్రాలు రద్దు చేయాలని పాడేరు అంబేద్కర్ జంక్షన్ నుండి ఐటీడీఏ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు ఫలాలు తిరస్కరిస్తున్న వారిని గుర్తించి వారికి కఠినమైన చర్యలు తీసుకోవాలని జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర డిమాండ్ చేశారు. అలాగే దొంగ ఎస్టి ధృవీకరణ పత్రాలతో పదవి పొందిన కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్‌ను పదవి నుండి తొలగించాలని అలాగే దిశుచూరు గ్రామం జల్లిబాబులు అదేవిధం గా పాడేరు మండలం వనుగుపల్లి పంచాయతీ సర్పంచ్ అశ్విర్తి వంతల మోదకొండబ్బ పై జరిపిన విచారణ నివేదికలు ఆధారంగా ఎస్టి ధృవపత్రాలు రద్దు చేయాలని అదేవిధంగా జాయింట్ కలెక్టర్లకు చెల్లించిన సుమారు రెండు కోట్లు రూపాయల నేషనల్ హైవే పరిహారం సొమ్ము ను తిరిగి రికవరీ చేయాలని ఆదివాసి జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా అధికారులు ఉద్యోగులు ఆదివాసులు సంక్షేమం కోసం సమన్వయంతో పనిచేయాలని అలాగే డిగ్రీ జూనియర్ కళాశాలలో నియామకాలు చేపట్టున్న గెస్ట్ లెక్చరర్స్ పోస్టులను స్థానిక ఆదివాసులకే భర్తీ చేయాలని అదేవిధంగా ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి జిల్లా కన్వీనర్ రామారావు దొర జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సోనాయి గంగరాజు, రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు మాదవరావు బాబులు అనిల్, వరలక్ష్మి, దానియేల్ మొదలైనటువంటి నాయకులు ప్రజలు విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## నేర నియంత్రణపై అవగాహన





గాజువాక,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త

గాజువాక పోలిస్టేషన్ పరిధి గాజువాక మార్కెట్ ఏరియాలో ఉండే వ్యాపార సముదాయాల నిర్వాహకులకు నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్, ఆదేశాల మేరకు డీసీపీ (క్రైమ్స్), క్రైమ్ ఉన్నతాధికారులతో గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహనా కార్యక్రమం నందు క్రైమ్‌ను నివారించడంలో పలు జాగ్రత్తలు తెలియజేస్తూ, ప్రతి షాప్‌కు సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవడం వలన మీ భద్రతతో పాటుగా నేరాలను నివారించడంలో, నేరస్థులను గుర్తించడంలో ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు. సిపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంనకు డీసీపీ (క్రైమ్స్) జి.నాగన్నతో పాటుగా ఏ.డీ.సీ.పీ (క్రైమ్స్) డి.గంగాధరం, ఏసీపీ (క్రైమ్స్), క్రైమ్ సీఐలు ఇతర నగర క్రైమ్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో రాజ్యాంగం ఉల్లంఘన

### తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర



అరకులోయ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అక్రమ కేసులు బనాయిస్తూ మానవ హక్కులను కాలరాస్తూ రాజ్యాంగం ఉల్లంఘనకు పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర ఆరోపించారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ అరకులోయలో తొమ్మిదో రోజు ఆ పార్టీ రిలే నిరాహార దీక్షలు కొనసాగించింది. ఈ దీక్షలో పాల్గొన్న దొన్నుదొర మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టును రాష్ట్ర ప్రజలంతా ఖండిస్తున్నారన్నారు. బాబుతో నేను అంటూ ఆయనకు మద్దతుగా ఒక మెసేజ్ పెడితే వేలాదిమంది ప్రజలు రోడ్డుపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారన్నారు. ఇప్పటికైనా జగన్ తన తప్పును తెలుసుకొని ఈ కేసును ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష సాధింపు పాలనకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి పునాదులు వేసిన చంద్రబాబుపై సీఎం జగన్ ఈ తరహా విద్వేషపూరిత ఆలోచన చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అరకు మండల పార్టీ అధ్యక్షులు శెట్టి బాబురావు, పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, బొర్రా సర్పంచ్ జన్నీ అప్పారావు, చీకుమద్దుల సర్పంచ్ బొజ్జన్న దొర, గిన్నేరు పుట్టు సర్పంచ్ కృష్ణారావు, సుంకరమెట్ట మాజీ సర్పంచ్ పెట్టెలి రాము, పద్మాపురం మాజీ సర్పంచ్ సోమలి ఒనాది, అరమ మాజీ సర్పంచ్ పాంగి సుబ్బారావు, శతక బొంజుబాబు, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి బూర్జ లక్ష్మి, టిడిపి మహిళా కార్యదర్శి కళావతి, నీరజ, వైస్ ప్రెసిడెంట్ నిర్మల చందు, శిరగం మాజీ సర్పంచ్ కిల్లోజగన్ కుమార్, అరకు సర్పంచ్ వెంకటరావు, మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్, కొర్ర పోలన్న, బొండం మాజీ సర్పంచ్ గొల్లూరి సుబ్బారావు, బొర్రా మాజీ సర్పంచ్ సమర్డీ ప్రసన్న కుమార్, అనంతగిరి మాజీ కోఆప్షన్ మెంబర్ షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలి...

### ప్రజా వినతులను సత్వరం పరిష్కారం చూపాలి... ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి... జగనన్నకు చెబుదాం... కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



గొలుగొండ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

జిల్లాలో శాఖల మధ్య సమన్వయం మరింత పెర గాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జిల్లా అధికా రులకు సూచించారు. అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం కలెక్టర్ అధ్యక్ష తన నిర్వహించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజా వినతులు స్వీకరించారు. వినతులను అందించేందుకు దరఖాస్తుదారులు తమ సమస్యలను తెలియజేస్తూ వినతి పత్రాలను కలెక్టర్కు అందజేశారు. ఇందుకోసం మండలంలో అన్ని గ్రామాల నుండి దరఖాస్తుదారులు క్యూ కట్టి మరి తమ వినతులను కలెక్టర్‌కు అందించారు. ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కారం కావాలని ఎంతో ఆశతో తరలివచ్చారు. అయితే ఉదయం 11గం.ల నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమం మండల పరిషత్ సమావేశ మందిరంలో కొనసాగింది. మధ్యాహ్నం రెండు గంటల వరకు, ప్రజావినతులను కలెక్టర్‌తో పాటు జెసి జాహ్నవి, నర్సీపట్నం ఆర్డీఓ జయరాం, డిఆర్డిఏ పిడి లక్ష్మీపతి, డిఎల్‌డివో మంజుల రాణి వినతులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 140 వినతులు అందయని వీటిలో ఎక్కువ శాతం రెవెన్యూ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయన్నారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యల మీద దరఖాస్తులు అందడం ఇక్కడ సమస్యలు ఎక్కువ ఉన్నాయని అర్ధమవుతుందన్నారు. వారంలో రెండు రోజులు జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నామని బుధవారం, శుక్రవారం ఈ రెండు రోజులు రెండు మండలాల్లో జగనన్నకు చెబుదాం నిర్వహిస్తూ వస్తున్నాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్యక్రమం ప్రతి మండల కేంద్రంలో నిర్వహించాలని ఆదేశాలతో నేడు గొలు గొండ మండలంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో మూడు మండలాల్లో జరిగిం దని అని అన్నారు. ప్రజావినతలు స్వీకరించి సత్వర పరిష్కారం చూపేందుకు అధికార యంత్రాంగం కృషి చేయాలి అన్నారు. జిల్లా అధికారుల మధ్య సమన్వయ లోపం గత కొద్ది కాలంగా కనిపిస్తుందని వీటిని అధిగమించి ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేందుకు శాఖల మధ్య అవగాహన పెరగాలన్నారు. ఆయా శాఖల అధికారులు పరస్పరం అవగాహనతో పని చేస్తే పురోగతి ముందుకు వెళుతుందని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం జగనన్న కాలనీలు, సచివాలయాలు, ఆర్‌బికేలు, ప్రైమరీ హెల్త్ సెంటర్లు మంజూరు చేసి ఉందని అన్నారు. వీటిలో హౌసింగ్ పురోగతి బాగుందని ప్రతి 15 రోజులకు రెండు నుంచి ఐదు శాతం అన్నారు. ప్రయారిటీ బిల్డింగ్స్ నిర్మాణంలో కొంత జాప్యం జరుగుతూ వస్తుందని వీటిని అధిగమించాలన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లు సమస్య ఇంకా కొలిక్కి రాలేదని త్వరలోనే స్థలాలు కేటాయించి పరిష్కారం చూపుతామన్నారు. అనంతరం కొత్త మల్లంపేట పంచాయతీలో నిర్వహిస్తున్న ప్రైమరీ హెల్త్ సెంటర్‌ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ నుండి ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు, వైద్యంపై ఆరా తీశారు. వైద్య సిబ్బంది ప్రతినిత్యం ప్రజలతో ఏ విధంగా మమేకమవుతున్నారు కిషోర్ బాలికల సంరక్షణ బాధ్యతలు పై వివరాలను సేకరించారు. ఈ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో 119 మంది కిషోర్ బాలికలు ఉన్నట్టుగా గుర్తించామని సిబ్బంది తెలిపారు. అయితే కలెక్టర్ విడివిడిగా వివ రాల కోరేసరికి లెక్కల మధ్య పొంతన కుదరకపోవడంతో సంబంధిత అధికారులతో కొంతసేపు మాట్లాడి సమగ్రంగా నివేదికలు, ఫీల్డ్ విజిట్లు ఉండాలన్నారు. అక్కడినుండి జడ్పీహెచ్ స్కూల్‌కి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు. ఇటీవలే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు నిర్వహించిన వైద్య పరీక్షల వివరాల ను పరిశీలిస్తూ వైద్య పరీక్షలు జరిపిన విద్యార్థులతో మాట్లాడారు. గతంలో జరిపిన వైద్య పరీక్షలు వివరాలను సరిచూస్తూ కలెక్టర్ సమక్షంలోనే మరొక్కసారి విద్యార్థుల ఆరోగ్య రక్షణ, వైద్య పరీక్షలు నిర్వహించి సిబ్బంది చేపట్టిన వివరాలకు మధ్య వ్యత్యాసాన్ని సమగ్రంగా అవగాహన చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలతో సమగ్ర వివరణ సేకరించే విధంగా ఉండాలని, గాలి కబుర్లు తప్పుడు వివరాలతో నివేదికలు తారుమారవుతాయని మరల ఇటువంటి తప్పులు జరగకుండా ఆయా శాఖల జిల్లా అధికారులకు హెచ్చరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పారిశుధ్యం మెరుగుకు ఎల్ పురం సర్పంచ్ లోచుల సుజాతతో పాటు పంచాయతీకి చెందిన కొంతమంది అందజేశారు. పప్పు శెట్టి పాలెం పంచాయతీలో చెరువుల ఆక్రమణపై సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. అలాగే గదబపాలెం భూములపై వినతి పత్రం అందజేశారు. జోగుంపేటలో తాండవ రిజర్వాయర్ అనంతరం పొందూరులో భూములు కేటాయింపుపై వినతిపత్రం అందజేశారు. ఏఎస్పి అది రాజ్ సింగ్ రాణా, డిఎం అండ్ హెచ్ఓ హేమంత్, వెంకట లక్ష్మమ్మతోపాటు అన్ని శాఖల జిల్లా అధికారులు, డివిజన్ అధికారులతోపాటు ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, తహశీల్దార్ జి ఆనంద్ రావు, పిఓపిఆర్డి రఘురాం, మండల స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## రాజ్యాంగంలో పొంది పరిచిన గిరిజన హక్కులను పరిరక్షిస్తా

### జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంత నాయక్





పాడేరు,సెప్టెంబర్22, ప్రభాతవార్త

రాజ్యాంగంలో పొందిపరిచిన గిరిజన హక్కులను పరిరక్షించి, గిరిజనులకు సత్వర న్యాయం చేయడానికి జాతీయ ఎస్టీ కమిషన్ ఏర్పడిందని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంత నాయక్ స్పష్టం చేసారు. ఆయన రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ గిరిజన సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. ఆయన హిందీలో మాట్లాడుతుంటే జిల్లా కలెక్టర్ తెలుగులోకి అనువదించారు. స్థానిక నేతలు తెలుగులో మాట్లాడితే హిందీలోకి అనువదించి కమీషన్ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్టీ కమీషన్ సభ్యులు మాట్లాడుతూ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించారు. నిర్దిష్టమైన ఆధారాలతో ఫిర్యాదు చేస్తే కమీషన్ పరిస్కరిస్తుందన్నారు. గిరిజన సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు చెప్పిన సమస్యలను విన్నారు. దేశంలో ఎన్నో రకాల కేసులు ఉన్నాయన్నారు. కేసులు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పెట్రోలియం మంత్రిత్వ శాఖ రూ.183 కోట్లతో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయడానికి సిద్దంగా ఉందని గిరిజనులు బంకులు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లడుతూ నిజమైన ఫిర్యాదులు వస్తే తప్పకుండా విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయాన్ని బలోపేతం చేయాలని కోరారు. పరిపాలనా యంత్రాంగం ఏజెన్సీ చట్టాలకు లోబడి పనిచేయాలన్నారు. రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ సంఘం జి.ఓ నెం.3ని సుప్రీం కోర్టు కొట్టేసిందని దాని వలన గిరిజన ఉద్యోగులకు పదోన్నతులలో నష్టం వాటిల్లుతుందన్నారు. అల్లూరి సీతా రామ రాజు జిల్లా గిరిజన ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడు నీల కంఠం మాట్లాడుతూ షెడ్యూలు 5లో భారత రాజ్యాంగ కల్పించిన హక్కులను కచ్చితంగా అమలు చేయాలని చెప్పారు. గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మఖిసేషాద్రి మాట్లాడుతూ అల్లూరి సీత రామ రాజు జిల్లాను జోన్ 1 లోనే కొనసాగించాలని కోరారు. అనంతరం గిరిజన సంఘాల నేతల నుండి ఫిర్యాదులు స్వకరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడి ఏ పిఓ వి. అభిషేక్, అదనపు ఎస్పీ పి.అనిల్, సెంట్రల్ కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు, బిజె పి జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, కమిషన్ అధికారులు, వివిధ గిరిజన సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## తనపై విచారణ చేయాలంటూ...

### జగనన్నకు చెబుదాం.. కార్యక్రమంలో జెడ్పిటిసి ఫిర్యాదు



గొలుగొండ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ఇటీవలే చీడిగమ్మల పంచాయితీ టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చేసిన వీడియో ఆరోపణలపై తమపై విచారణ చేయాలంటూ జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టికి ఫిర్యాదు అందజేశారు. తాను 20 ఎకరాల భూమిని బినామీ పేర్లతో అనుభవిస్తున్నా నని, 50 సెంట్లు భూమి కొని ఎకరా భూమిని స్వాధీనం చేసుకున్నానని, పోడు భూముల అనుభవి స్తున్నానని టిడిపి నాయకులు చేసిన ఆరోపణలపై నిజనిర్ధారణ చెయాలని జడ్పిటిసి గిరిబాబు తనపైనే కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మండల పరిషత్‌లో మాట్లాడుతూ తనపై వచ్చిన ఆరోపణలు తాను సాగు చేసుకుంటున్న భూముల హక్కుదారులతో వారి ఆధార్ కార్డులు జత చేసి ఐదుగురు చేత ఫిర్యాదు చేయించినట్లు చెప్పారు. వ్యక్తిగత దూషణలకు వ్యక్తిగత ఆరోపణలకు తావు లేకుండా తాను రాజకీయాలు చేస్తున్నానని, రాజకీయాలంటే సిద్ధాంతపరంగా పార్టీలపరంగా ఆరోపణలు చేయడం సహజమని అన్నారు. ఇలా తప్పుడు ఆరోపణలు చేసి వ్యక్తిగత హోదాలను దెబ్బతీసే విధంగా చేయడం తగదన్నారు అందుకే నేడు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో తనపైనే తాను ఫిర్యాదు చేసుకున్నట్లు తెలిపారు. వారం పది రోజుల్లో విచారణ పూర్తవుతుందని వివరాలు అధికారులే వెల్లడిస్తారని అప్పుడు తన నిజాయితీ ఏమిటో అందరికీ తెలుస్తుంది అన్నారు. అలాగే మరో రెండున్నర ఏళ్లలో తన పదవీకాలం ముగుస్తుందని అనంతరం దూరంగా ఉండాలని ఆలోచనలో ఉన్నట్టు ఒక సందర్భంలో అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా జడ్పీ టిసి సభ్యుల ఫోరం అధ్యక్షుడు దొండా దొరబాబు, ఎంపీపీ గజ్జల మణికుమారి, పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు సుర్ల ఆది నారాయణ, జక్కు నాగమణి, యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కలప స్వాధీనం చేసుకున్న అటవీ అధికారులు



గొలుగొండ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

కృష్ణాదేవిపేట అటవీ రేంజ్ పరిధి పాత కృష్ణా దేవిపేటలో ముందస్తు సమాచారం మేరకు అక్రమంగా నిల్వ ఉంచిన కలపను స్వాధీనం చేసుకున్నట్లు డిప్యూటీ రేంజ్ అధికారి రాజేష్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం సమాచారం అందుకొని పాత కృష్ణాదేవి పేటకు చెందిన కొమ్మోజి ఆచారి ఇంటి వద్ద అక్రమంగా ఉంచిన రోజ్వుడ్,నల్లమద్ది, గన్నర మొత్తం 13 చుక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. ఉన్నతాధికారులకు అందిన సమాచారంతో సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు చెప్పారు.స్వాధీనం చేసుకున్న కలపను డిపోకు తరలించినట్లు డిఆర్ఓ తెలిపారు.

## గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలి

### స్వాతంత్ర పోరాటంపై విద్యార్థులకు అవగాహన -జలియన్ వాలాబాగ్ సంఘటన తెలుసా.. జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంత నాయక్



పాడేరు సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

గిరిజన సంస్కృతి, భాషలు, సాంప్రదాయాలు పరిరక్షించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంత నాయక్ అన్నారు. శుక్రవారం పాడేరులో పర్యటించారు. ముందుగా శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ లాంఛనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహిం తీర్ధ ప్రసాదాలను అందజేసారు. అనంతరం పి.పి.ఎం.ఆర్.సి.భవనానికి చేరుకున్నారు. అక్కడ నుండి స్థానిక శ్రీకృష్ణాపురం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. కాఫీ, జిసిసి, వన్ధన్ వికాస కేంద్రం స్టాల్‌లను అయన సందర్శించారు. జిల్లాలో కాఫీ సాగు, ఉత్పత్తి, గిరిజన రైతులు కాఫీ సాగులో పొందుతున్న ఆదాయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాఫీ, సాగు, జిసిసి సేవలు ఉత్పత్తులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మండలానికి చెందిన 113 వన్ వికాస కేంద్రాల వివరించారు. పాడేరు మందికి 160 ఎకరాల భూములకు పట్టాలు పంపిణీ చేసారు. ముందుగా 30 మందికి అటవీ హక్కుపత్రాలు పంపిణీ చేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు భరోసా వ్యవసాయ పెట్టుబడులు గురించి అధికారులు వివరించారు.

#### పాఠశాల బాగుందా?.. ఇంటి దగ్గర బాగుందా?..

అనంతరం 10వతరగతి విద్యార్థులతో ముచ్చటించారు. ఇంటి దగ్గర బాగుందా, పాఠశాలలో బాగుందని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీని అధికారులు వివరించారు. వ్యవసాయ పనుల్లో తలిదండ్రులకు సాయం చేస్తారా, చేస్తామని విద్యార్థులు ఒరియా భాషలో వివరించారు. జలియన్ వాలా బాగ్ సంఘటన గురించి ప్రశించారు. భారత స్వాతంత్ర పోరాటంలో 1000 గోండు గిరిజనులు ప్రాణాలను అర్పించారని చెప్పారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింత్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, గిరిజన సంక్షేమశాఖ డిడి ఐ.కొండలరావు, ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకరరావు, ఎం.వేంకటేశ్వరరావు, టిసిఆర్‌టిఎం అధికారి జి.చినబాబు, ఎస్టీ కమిషన్ అధికారులు పి.కె.పరీడా, జయంత్ జె.సరోడే, రాధాకాంత త్రిపాఠి, ఆర్.ఎస్.మిశ్రా, జిసిసి బ్రాంచ్ మేనేజర్ సింహాచలం, కేంద్ర కాఫీ బోర్డు మెంబర్ కురసా ఉమా మహేశ్వరరావు, బి జె పి జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, లకే భాస్కర్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు లిల్లీ, తెడ బారికి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక గురుకుల కళాశాల ప్రాంగణంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. గిరిజన విద్యార్థులతో కమిషన్ సభ్యులు అనంత నాయక్, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో థింసా నృత్యం చేశారు.

## మెగా జాబ్ మేళాలో 42 మంది ఎంపిక





పాడేరు,సెప్టెంబర్22,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా శుక్రవారం నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో సుమారు తొమ్మిది కంపెనీ పాల్గొని హాజరైన యువతీ యువకులకు ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో 132 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారని ఇందులో 42 మంది సెలెక్ట్ అయ్యారని జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి జీ.ప్రశాంత్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాసు, ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, పాడేరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సి హెచ్ రమాదేవి, ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ సంగీత, ఇతర సిబ్బంది, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జి.ప్రశాంత్ పాల్గొన్నారు.

## యూటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల ప్రచార జాతను విజయవంతం చేయండి

### యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేష్ పిలుపు

పాడేరు, సెప్టెంబర్22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 49 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని 50వ సంవత్సరంలో ప్రవేశించిన సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ప్రారంభమై మన్యం జిల్లా పార్వతీపురం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో మీదుగా అల్లూరి సీతా రామరాజు జిలా పాడేరులో ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం ప్రవేశించనుందనీ కావునా యూటిఎఫ్ సంఘ నాయకులు, సభ్యులు, యూటిఎఫ్ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని యుటిఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా సహా అధ్యక్షులు సిహెచ్ నాగేశ్వరరావు, ప్రధాన వి.మహేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కర్రిబాబు, ఎస్.గంగధర్‌లు కోరారు.

## పాడేరులో బాంబ్ డిస్పోసల్ టీమ్ తనిఖీలు

పాడేరు,సెప్టెంబర్22,ప్రభాతవార్త

మావోయిస్ట్ పార్టీ ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా పాడేరులో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఆదేశాల మేరకు పాడేరు పట్టణంలో ఉన్న అన్ని ముఖ్య కార్యాలయాల్లో అతిధి గృహాల్లో మరియు ముఖ్యఅధికార నివాసాల్లో పాడేరు పోలీసులు బాంబ్ డిస్పోసల్ టీమ్, డాగ్‌తో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ మాట్లాడుతూ పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటామని, అనుమానిత వ్యక్తుల సమచారాన్ని తెలపాలని ప్రజలను సిఐ కోరారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు అనంత్ నాయక్‌కి ఆదివాసి గిరిజన సంఘం, గిరిజన సమాఖ్య, ఏఐటీయూసీ, ఎస్ఎఫ్ఐ వినతి

పాడేరు,సెప్టెంబర్22,ప్రభాతవార్త

విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రిలో ఆదివాసుల, వైద్యం సేవల కోసం ఐటీడీఏ ద్వారా నిధులు కేటాయించాలనీ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు ఆనంత్ నాయక్ వినతిపత్రం అందజేసి నట్టు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ సుందర్రావు, గిరిజన సమాఖ్య జిల్లా కూడ రాధాకృష్ణ. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ అమర్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చిన్నారావు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు పేర్కొన్నారు.పాడేరు జిల్లా ఆసుపత్రిలో వైద్య నిపుణులు, స్పెషలిస్టులను నియమించాలని ఆదివాసీల భూములకు రక్షణ కల్పించాలని ఆశ్రమ పాఠశాలలో తల్లిదండ్రులకు. విద్యార్థి ప్రజా సంఘాలకు అనుమతి కల్పించాలనీ, డిగ్రీ ఇంటర్, విద్యార్థులకు అడ్మిషన్ ఫీజులు తగ్గించాలనీ, ఆదివాసి ప్రాంతంలో పండుతున్న కాఫీ, మిరియాలు, పసుపు, గిరిజన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి పరిశ్రమ ఏర్పాటు చేయాలనీ తదితర సమస్యలపై తదితరులు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులకు వినతి ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.

## పాడేరులో కొనసాగుతున్న టిడిపి దీక్షలు

పాడేరు,సెప్టెంబర్22,ప్రభాతవార్త

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నిరసనగా పాడేరు ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న రెలేనిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం దీక్షలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, వంజంగి కాంతమ్మ, బొర్రా విజయ రాణి, చిట్టిబాబు, దప్పోడి వెంకటరమణ(బుజ్జి), కే.రమేష్, గంగపుజారి శివకుమార్, జ్యోతి కిరణ్, కోడా సురేష్ కుమార్, దుంబెరి విశ్వనాథం, రామరాజు, బొజ్జన్న, భీంబాబు, గబ్బాడ సింహాచలం, పిన్నయ్య రమనబాబు, లకే రామకృష్ణ, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 59వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని చేతలు ఊసి మాటలు చెప్పి వెళ్లిపోవడానికి రాలేదు అని శుక్రవారం 59వ వార్డు మాజీ సైనికుల ఉద్యోగుల కాలని సచివాలయం పరిధి గంగానగర్ లోని బంగారమ్మ గుడి దగ్గర కార్పొరేటర్ పుర్ర సురేష్ ఆధ్వర్యంలోగడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈనేపథ్యంలో 300మది లబ్దిదారులకు జగనన్న ట్రోఫర్స్ ను అందజేసి వివిధ సమస్యలపై వినతులను ప్రజల నుంచి స్వీకరించారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో రాష్ట్రం తో పాటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డిని నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా నన్ను ఆడారి ఆనంద్‌కుమార్ ని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. మీరు ఓట్లు గెలిపించిన వ్యక్తి ఇంటిలో పడుకుంటే ఓట్లు వేయని మీ సమస్యలు తెలుసుకోవడానికి మీ గడపకు వచ్చానని ప్రజలకు తెలియజేశారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని దానికి అనుగుణంగా నియోజకవర్గంలో అభివృద్ధి కి కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. మీతో ఆనంద్ యాప్ ను ప్రతి ఒక్కరు వినియోగించుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. మీ పరిధిలో సొంత స్థలం కానీ పట్టా భూమి గానీ డీ పట్టా భూమి గానీ 40గజాల దాటి ఉన్న లబ్ధిదారులకు 1,80,000తో సొంత ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని ఈసందర్భంగా ఆయన తెలియజేశారు. ముందుగా ఆయన బంగారమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్య క్రమంలో పశ్చిమ నియోజకవర్గం 59వ వార్డు అధ్యక్షులు రేవళ్ల సత్యనారాయణ, మండల క్లస్టర్ అధ్యక్షులు అంగారాపువారి పెంటారావు, మదగ రమణ, సచివాలయం కన్వీనర్లు బొబ్బిలి లక్ష్మి, కళిశా, సం పత్ అమరావతి పాపమ్మ, గంగాభవాని చిన్నమ్మ, వేణు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు గృహ సారధులు సచివాలయం కన్వీనర్లు, వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సానుభూతి కోసం చంద్రబాబు తిప్పలు

7వ పేజీ తరువాయి..

వ్యాధి ముదరడంతో అవి కనిపెట్టిన విషయమే మర్చిపోయారని పచ్చ మీడియా రంగులు అద్దుతోందన్నారు. వాటిపైనా పేటెంట్ హక్కులు కోసం చంద్రబాబు ప్రయత్నించే ఉంటాల్సిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రాల తలసరి ఆదాయం లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే టాప్ టెన్‌లో ఒకటిగా నిలిచిందని ఆయన తెలిపారు. ఆర్బీఐ నివేదికలో వెల్లడైందని ఆయన చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కేంద్రప్రభుత్వ వెలు అంశాలపై ప్రస్తావించారు. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో తలసరి ఆదాయం పెరుగుతున్నట్టు ఆర్బీఐ నివేదికలో వెల్లడించిందన్నారు. ప్రస్తుత ధరల ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రెండులక్షలు దాటిందన్నారు.సీఎం జగన్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంతోపాటు ఆర్థికంగా బలపడుతోందన్నారు. ప్రతిష్టాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటు లో ఆమోదం పొందిన నేపధ్యంలో దేశంలో మహిళలందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మహిళ రిజర్వేషన్ రాజ్యసభ, రాష్ట్ర శాసన మండళ్లకు విస్తరిస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ఏపీలో 50శాతానికి మించి మహిళలకు రిజర్వేషన్ ఇస్తున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు సీఎం జగన్ సారధ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం స్ఫూర్తి అని ఆయన చెప్పారు.

## నాణ్యతతో కూడిన సేవలు అందించడమే గడపగడపకు మన ప్రభుత్వం లక్ష్యం

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు మురళీనగర్ 3 సచివాలయం సింగరాయమెట్ట మురళీనగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు , 50వవార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తో కలిసి పర్యటించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గతంలో రాజకీయ నాయకులను చూసాము కేవలం రాజకీయాలు చేస్తే ఆయన పూర్తిగా సంపూర్ణ మనసుతో ప్రజలకు మంచి చేయాలని దృఢ సంకల్పంతో ఆయనకు ఉన్న సమయాన్ని మొత్తం కూడా ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం వెచ్చిస్తున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి, 50వవార్డు నాయకులు భోగవతి విజయకుమార్, పప్పుల సునీత, శ్రీ కృష్ణారావు, మాస్టర్ పొన్నాడ అప్పారావు, చిన్నారావు, దుంపల సంతోష్, రాజేశ్వరి దానియేల్ రాజు ఎం లక్ష్మి, సోని త్రినాథ్, సీపాన రాము, చంద్రమౌళి బుజ్జి రాజారావు, కృష్ణ అర్జున్ ప్రసాద్ రఘు పృథ్వీ దీలిప్ పొన్నాడ ప్రసాద్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర నియోజకవర్గం జెసిఎస్ మండలం -2 సమీక్ష

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం సాధికార కళ్యాణమండపంలో జెసిఎస్ మండలం -2 (26, 42,43, 44 వార్డులకు) సంబంధించి సమీక్ష సమావేశం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈసమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా శాఖ, అనకాపల్లి, విజయనగరం అల్లూరి సీతారామరాజు జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు. దసరా నుంచి విశాఖ నుంచి పరిపాలన సాగిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో కేక్ కటింగ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం ఉత్తరాంధ్ర జేఏసి కన్వీనర్ లజపతిరాయ్ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ కమిటీ మెంబర్ కంటాపాము కామేశ్వరి కార్పొరేటర్లు, కె అనిల్‌కుమార్‌రాజు, సాధి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, శ్రీనివాస్, పి ఉష శ్రీ, బర్కత్ అలీ, కె ఏవిన్ శేఖర్, పిల్లి సుజాత, సీనియర్ నాయకులు కాశీ విశ్వనాధం దామ సుబ్బారావు, ఫారూక్ వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మి నీలి రవి, నాయకులు డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఉక్కు కార్యదర్శి ...

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

బిజెపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి నాగేంద్రనాథ్ సిన్హా తోసమావేశమై రినిల్ విశాఖ స్టీల్ ప్లాంట్ అధికారులకు సంబంధించిన పలు సమస్యలపై సుదీర్ఘ చర్చలు జరిపారు. ఎంపి జీవీఎల్ తో పాటు ఆర్ఐఎన్ఎల్ కు చెందిన స్టీల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కెవిడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.రినిల్ ద్వారా ప్రమోషన్స్ పాలసీని ఖరారు చేయడంలో జాప్యం కారణంగా 2019నుంచి పెండింగ్ లో ఉన్న రినిల్ ఎగ్జిక్యూటివ్ పదోన్నతుల పెండింగ్ సమస్యను ఈ సమావేశంలో ఎంపీ జీవీఎల్ హైలైట్ చేశారు. గత వారం విశాఖలో ఎంపీ జీవీఎల్ నరసింహారావు రినిల్ ఎగ్జిక్యూటివ్ లను కలిశారు. ఇందులో అనేక మంది యువ ఇంజనీర్లు 2012లో ప్రీమియర్ ఇంజనీరింగ్ కళాశాలలో నుండి పెద్ద ఆశలు మరియు ఆకాంక్షలతో రినిల్ లో చేరారు. ఈ యువ ఇంజనీర్లను 2021 నుండి ట్రైమ్‌బౌండ్ ప్రమోషన్స్ ఇవ్వడం లేదని దీంతో వారి నైతిక స్థైర్యం బాగా దెబ్బతిన్నాయని ఎంపీ జీవీఎల్ స్టీల్ సెక్రటరీ తెలియ జేశారు. ఛత్తీస్‌గఢ్ లో నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కి చెందిన ఐరన్, కిరండోల్ ఇనుప ఖనిజం సరఫరా చేయాలన్న అంశాన్ని కూడ ఎంపీ జీవీఎల్ చర్చించారు. సమావేశంలో ఎంపి జీవిఎల్ రినిల్ యొక్క కఠిన ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి మార్గాల గురించి ఉద్యోగుల ప్రయోజనాల గురించి కూడ విపులంగా చర్చించారు. ఇటీవల విశాఖలోని ఆర్ఐఎన్ఎల్ ను సందర్శించిన ఉక్కు శాఖ కార్యదర్శి అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందించారని ఆర్ఐఎన్ఎల్, దాని ఉద్యోగులకు మద్దతుగా హామీ ఇచ్చారని ఎంపీ జీవీఎల్ నరసింహారావు సమావేశం అనంతరం ఆశాభావం వ్యక్తం చేసారు.

## స్థాయి సంఘం సమావేశంలో అన్ని అంశాలు ఆమోదం

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన జీవిఎంసీ స్థాయి సంఘం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం ఎజెండాలో 20అంశాలు, ఒక టేబుల్ ఎజెండా మొత్తం 21అంశాలు పొందుపరిచారని అందులన్ని అంశాలు సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారని చైర్‌పర్సన్ తెలిపారు ఇంజనీర్ విభాగానికి సంబంధించి సుమారు రూ.477.93లక్షల పనులకు ప్రజారోగ్య విభాగానికి సంబంధించి సుమారు రూ. 86.58లక్షలు ఆమోదం తెలిపారని రెవెన్యూ విభాగానికి చెందిన లీజులు,పొడిగింపులు తోపాటు తదితర అంశాలను ఆమోదించారన్నారు. ఈసమావేశంలో స్థాయి సంఘ సభ్యులతో పాటు ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ డిసి ఫణిరామ్, కార్యదర్శి పి నల్లనయ్య, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, వి రమణ, శివప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్ కార్ గవిరాజు, ఎస్టేట్ ప్రసాదరాజు, శేఖర్, ఏఎంఓహెచ్ సత్యనారాయణ, బయాలజిస్ట్ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

జిల్లాలో పోలింగ్ స్టేషన్లరేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నియోజకవర్గాలకు చెందిన ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ కు సంబంధించి ఏఈఆర్వోఈఆర్వోల స్థాయిలో నియోజకవర్గాలలో సమావేశాలను నిర్వహించడం జరిగిందని, ఆ నివేదికలకు అనుగుణంగా జిల్లాలో పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న 1945పోలింగ్ కేంద్రాలకి అదనంగా 27పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 212పోలింగ్ కేంద్రాలలో పేరు మార్పులు 31కేం ద్రాల తొలగింపు చేసినట్లు తెలిపారు. రేషనలైజేషన్ ప్రక్రియ తరువాత మొత్తం 1941పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ సూచనల ప్రకారం పోలింగ్ స్టేషన్లో ఉండవలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బిల్డింగ్ పాడైన పోల సొకర్యాలు లేని పోట లోకేషన్ మార్పులు చేసినట్లు తెలిపారు. రెండు కిలోమీటర్లు దూరం మించితే కొత్త కేంద్రా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కొన్ని కేంద్రాల పేరుమార్పులు చేశామని తెలియజేశారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు ఒక్కో పోలింగ్ స్టేషన్ కి 1500మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. అర్బన్ పరిధిలో ఒకే పోటు ఎక్కువ పోలింగ్ కేంద్రాలను లేకుండా ఉండేటట్లు మార్పులు చేశామని అన్నారు. అక్టోబర్ 17న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ పబ్లికేషన్ జరుగుతుందని చెప్పారు.ఈసమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్‌కుమార్ భీమిలి అర్డీవో భాస్కరరెడ్డి, వైఎస్ ఆర్‌సీపీ , టిడిపి, బిజెపి, కాంగ్రెస్, బిఎస్‌పి, సిపిఎం ఆప్ ఇతర పార్టీ ప్రతినిధులు ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ బ్రహ్మాస్త్రం.. బ్రాహ్మణి ..!!

7వ పేజీ తరువాయి..

పరిణమాలపై చర్చించుకుంటున్నారు.స్కిల్ డవలప్‌మెంట్ కార్పోరేషన్ నిధులు దుర్వినియోగంపై ప్రభుత్వం చంద్రబాబును అరెస్టు చేశారు. ప్రస్తుతం చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న విషయం పాఠకులకు తెలిసిందే. చంద్రబాబు అరెస్టుతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. కేవలం టీడీపీలో కాకుండే అధికార పార్టీ లోనూ రాష్ట్రంలో రాజకీయాలు మలుపు తిరిగాయి. చంద్రబాబు అరెస్టుతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు బ్రేక్ పడింది. ప్రస్తుతం చంద్రబాబుని జైలు నుంచి బయటకు తీసుకువచ్చే పనిలో ఢిల్లీలో కొద్దిరోజులుగా బిజీగా ఉన్నారు.కానీ మరోవైపు లోకేష్ కూడా ప్రభుత్వం అరెస్టు చేస్తారని వార్తలు వినిపిస్తున్నాయి.ఢిల్లీ నుంచి రాజమండ్రికి రాగానే లోకేష్‌ను అరెస్టు చేస్తారని సమాచారం టీడీపీకి ఉంది.ఈ విషయంపై ఢిల్లీలో సీనియర్ నాయకులు చర్చించారు. శుక్రవారం హైకోర్టు చంద్రబాబు క్యాష్ పిటిషన్‌ను డిస్మస్ చేయడం, ఏసీబీ కోర్టు రెండు రోజులకు కస్టడీకి అనుమతి ఇవ్వడం వంటి పరిణామాలతో టీడీపీలో మరింత గందరగోళం నెలకొంది.ఈ తరుణంలో భవిష్యత్తులో ఎటువంటి పరిణామాలు ఎదురైన ఎదుర్కొనడానికి స్వర్గీయ ఎన్టీఆర్ కుటుంబంలోనూ, పార్టీలో తీవ్ర స్థాయిలో చర్చలు జరుగుతు న్నాయి. పార్టీ బాధ్యతలు ఎవరు భుజాన వేసుకుంటారు? కేడర్‌కు మరింత మనోస్థైర్యం కల్పించడానికి చర్చలు జరుగుతున్నాయి. చంద్రబాబు అరెస్టు తర్వాత ఇప్పటివరకు ఒక్క జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణరామ్ తప్ప స్వర్గీయ ఎన్టీఆర్ కుటుంబమంతా చంద్రబాబుతో ఉన్నాయి.కొన్ని సంవత్సరాలుగా జూనియర్ ఎన్టీఆర్ మాత్రం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. చంద్రబాబు అరెస్టు కొనసాగితే సినీనటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ పార్టీని నడిపించగలరా? అంత ఈజీ కాదనే అభిప్రాయం పార్టీలోనూ, అభిమానుల్లోనూ వ్యక్తమవుతోంది. ప్రస్తుతం పార్టీలో అందరీ నోట నారా చంద్రబాబు నాయుడు కోడలు, బాలకృష్ణ కుమార్తె నారా బ్రాహ్మణి పేరు వినిపిస్తోంది. బ్రహ్మణికి రాజకీయాల్లోకి వచ్చేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని పార్టీలో సీనియర్లు చర్చించు కుంటున్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ మనవరాలిగా, చంద్రబాబు కోడలుగా పార్టీని నడిపించే అన్ని అర్హతులు ఉన్నాయని పార్టీ కేడర్‌లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే పార్టీలో సీనియర్ నాయకుడు, మాజీ మంరతి, పోలీట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు నారా బ్రాహ్మణి నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధమేనని ప్రకటించారు. టీడీపీ ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొందని ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొంటామని అయ్యన్న ప్రకటించారు. లోకేష్ జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని, టీడీపీని నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, అది సాధ్యంకాదుని అయ్యన్న ప్రభుత్వానికి హెచ్చరించారు.పార్టీలో నాయకులకు కొరత లేదని అయ్యన్న స్పష్టంచేశారు. ఈ మాటలన్నీ ఎన్టీఆర్ కుటుంబం అయ్యన్నతో ప్రకటించారని పార్టీ వర్గాలు అంటున్నాయి. వ్యూహంలో భాగంగానే బ్రాహ్మణి పేరును అయ్యన్నతో ప్రకటంచారని పార్టీ వర్గాలు అంటున్నాయి. అందు వల్ల చంద్రబాబు అరెస్టు, ఆతర్వాత లోకేష్ అరెస్టు ఉంటుందని వదంతులకుఫుల్‌స్టాపు పెట్టాలంటే, కేడర్ చెక్కు చెదరకుండా ఉండడానికి వెంటనే నిర్ణయం తీసుకోవడం మంచిదని పార్టీలో సీనియర్లు అభిప్రాయం వ్యక్తం చేశారని సమాచారం.ఇటీవల మీడియా ముందుకు వచ్చి బ్రాహ్మణి రాజకీయాలపై బాగానే మాట్లాడిందని, పాలిటిక్స్‌పై అవగాహన ఉందని కేడర్ అంటోంది. బ్రాహ్మణి రాజకీయాల్లోకి వస్తే, నందమూరి కుటుంబం సెంటిమెంట్ పార్టీకి బాగానే కలిసి వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇదీ ఇలా ఉండగా, టీడీపీకి వెన్నుముక బిసిలే.బీసీ ఓటు బ్యాంకు చేజారిపోకుండా పార్టీలో కొనసాగుతున్న సీనియర్ బీసీ నాయకులకు ప్రాధాన్యత ఇస్తూ, నారా బ్రాహ్మణికి పార్టీ బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందని పార్టీ కేడర్ అభిప్రాయపడుతన్నారు.ఇక ఎన్నికల సమయం దగ్గర పడుతుండడతోంది. లోకేష్ అరెస్టు అయితే బ్రాహ్మణి రాజకీయంగా యాక్టివ్ అవ్వడానికి సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే రాజమండ్రిలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా క్యాండిల్ ర్యాలీని చేపట్టారు.లోకేష్ అరెస్టు అయితే ఆగిపోయిన యువగళం పాదయాత్రను బ్రాహ్మణి ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. అయితే, ఏం జరుగుతుందో కొద్ది రోజులు వేచిచూడాల్సిందే.

## మార్కెట్ యార్డ్ అభివృద్ధికై...

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తోడ్పాటుతో భీమిలి నియోజవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధనరెడ్డికి అమరావతిలో కలిసి భీమిలిలో ఉన్న మార్కెట్ యార్డ్ లోపల సిసి రోడ్డు నిర్మాణం కై 87.50లక్షలు రూపాయలు వ్యయం అవుతుందని ఇప్పటికే 50లక్షలు మంజూరు చేయడం జరిగిం దని, అదనంగా మరో 30లక్షలు మంజూరు చేయాలని తగరపువలస 2వ వార్డు పరిధిలో నిర్మాణం చేపడుతున్న రైతు బజార్ నిర్మాణంకై మరో 10లక్షలు నిధులు మంజూరు చేయాలని ఆనందపురం మండలంలో రైతు బజార్ నిర్మాణంకై 47.50లక్షలు రూపాయలు నిధులుకై వ్యవసాయ శాఖ అంగీక రించడం జరిగింది. ఆ నిదులు త్వరగా మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది.

## జగన్‌రెడ్డికి దేవుడు....

7వ పేజీ తరువాయి..

భాగంగా శుక్రవారం మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాషనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి విజయబాబు ఆధ్వర్యంలో 51వ వార్డు లో సీనియర్ నాయకులు సనపల కీర్తి అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు రాజాన రమేష్ హాజరయ్యారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా చంద్రబాబు విడుదల కావాలి ఆయన క్షేమంగా ఉండాలని కోరుతూ సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదాలు చేశారు. అనంతరం బాబు అక్రమ అరెస్టు నిరసనకు మద్దతుగా సంఘీభావం తెలుపుతూ సంతకాలు చేశారు శ్రీ కనకమహాలక్ష్మి కనకదుర్గా గాయిత్రీ దేవి అమ్మవార్ల దేవాలయంలో చంద్రబాబు నాయుడు క్షేమంగా ఉండాలని త్వరగా విడుదల కావాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా విజయ్‌బాబు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డికి దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలని పూజలు చేస్తున్నామని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి కి సమయం దగ్గర పడినదని ఆక్రమ అన్యాయ పరిపాలన చేసిన ఎందరో దగా కోరు నాయకులు పోయారని జగన్మోహన్‌రెడ్డి ఎక్కువ కాదని త్వరలో చంద్రబాబునాయుడు విడుదలై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి తొలగించి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసి రాష్ట్రాన్ని పురుగతి పదంలో నడిపిస్తారని కోరుకుంటున్నాను అన్నారు. రాజాన రమేష్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి కేవలం రాజకీయ కక్షతో తాను అనుభవించిన జైలు శిక్ష ప్రతిపక్ష నేత అయిన నారా చంద్రబాబునాయుడు కూడా అనుభవించాలని అంతేకాక జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్ ఇతర ముఖ్య నాయకులు అందరికీ కూడా జైలు శిక్ష అనుభవించాలని అక్రమ కేసులు బనాయించుటకు సిద్ధంగా ఉన్నాడు. చంద్రబాబు అరెస్టు చేసిన తర్వాత లోకేష్, ఇతర నాయకులందరినీ అరెస్టు చేయిస్తానని కంకణం కట్టుకున్నట్లు కేవలం కక్షపూరిత చర్యగా చేస్తున్న జగన్మోహన్‌రెడ్డికి త్వరలో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి గద్దె దించి, మహా నాయకుడు 40ఏళ్ల రాజకీయ చరిత్ర గల చంద్రబాబునాయుడుని అరెస్టు చేసినందుకు త్వరలో శిక్ష అనుభవించడం ఖాయమని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్లమెంటు పార్టీ కార్యదర్శి బొడ్డేపల్లి లలిత జిల్లాల్ల పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి జాన్ జిల్లా తెలుగు మహిళ అదికార ప్రతినిధి ఈతలపాక సుజాత, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కుట్టా కార్తీక్ జిల్లా పార్లమెంటరీ వైస్ ప్రెసిడెంట్ బొడ్డేటి మోహన్, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీలు అక్కిరెడ్డి జగదీష్, కోయిలాడ వెంకటేశ్, లక్ష్మి, లావణ్య అప్పలనరసమ్మ, 14వ ఆర్డు ప్రెసిడెంట్ గొంప దర్మారావు, ముక్కా కిషోర్ 42వ వార్డు ప్రెసిడెంట్ కన్నం వెంకటరమణరావు 44వ వార్డు తెలుగు మహిళ అధ్యక్షురాలు మల్ల లక్ష్మి పుష్ప, 46వ వార్డు ప్రెసిడెంట్ పుక్కెళ్ల పైడికొండ, జోష్‌యాదవ్ నూకరాజు విశాఖ ఉత్తర నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు, అబిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేవన్ గెలుపు........ఆపేదేవరు

గాజువాక, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త

2019 అసెంబ్లీ ఎన్నికలలో సీనీహిరో జనసేనాని పవన్ కళ్యాణ్ ను మట్టి కరిపించి సంచలన విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టిన రియల్ హీరో తిప్పల నాగిరెడ్డి తనయుడు యువనాయకుడు గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల దేవన్రెడ్డి రాజకీయంగా దూసుకుపోతూ ప్రత్యర్థుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తిస్తున్నాడు సిఎంజగన్మోహన్‌రెడ్డి స్ఫూర్తిగా ప్రజా సేవా, పార్టీ కార్యక్రమాలతో నిత్యం ప్రజల తో మమేకమవుతూ గడప గడపను తడుతూ.... నేనున్నానంటూ భరోషా ఇస్తూ.... కష్టాలలో చేదోడు వాదోడుగా ఉంటూ, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలుస్తున్నాడు. తండ్రి ఎమ్మెల్యే నాగిరెడ్డి ఆదేశాల మేరకుఅధిష్టానం చొరవతో గత పాలకులు నిర్లక్ష్యంతో వెనుకబడ్డ గాజువాకను అభివృద్ధి పథంలో నడుపిస్తూ ప్రజా మన్నలను అందుకుంటున్నారు. గాజువాకలో తిష్ట వేసిన అనేక దీర్ఘకాలకి సమస్యలకు పరిష్కారానికి చొరవచూపుతూ వేల కోట్ల ప్రభుత్వ నిధులతో వార్డుల అభివృద్ధికిమెరుగైన ప్రజ జీవనానికి పునాధులు వేస్తూ ప్రజల నీరాజనాలు అందుకుంటున్నారు సుమారు 3లక్షల పై చిలుకు జనభా ఉంటున్న గాజువాకలో హౌస్ కమిటీ సమస్య, గంగవరం ఆదాని పోర్టు కార్మికుల సమస్య, ఉక్కు నిర్వాసితుల ఉక్కు ప్రవేటీకరణ, ఫార్మాసిటీ, ఎఐసిసి, గంగవరం బట్టీ సమస్యల పరిష్కారంతో పాటు కాలుష్య రహిత నియోజకవర్గంగా, మౌళిక సదుపాయాల కల్పనలలో తనదైనశైలిలో ముద్రవేస్తున్నాడు. అభివృద్ధి పథంలో ముందుకు పోతూ గాజువాకను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్న తీరుపై గాజువాక ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. దీనిపై గాజువాక వార్త ప్రతినిధితో ముచ్చటిస్తూ దేవన్ మాటలలో..... ప్రజా సమస్యల పరిష్కారంలో అనుభవం ఉన్న తన కుటుంబం దశాబ్దాలుగా రాజకీయాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజా సేవలో ఉందని అన్నారు. గాజువాకలో ప్రతీ కుటుంబంతో సాన్నిహిత్యం ఉందని, తమ కుటుంబం విశ్వానీయతకు మారుపేరని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ లతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం మమేకం అవుతున్నామని అన్నారు. 73సం. వయస్సు లో కూడా తన తండ్రి నిరంతరం గాజువాక ప్రజల అభివృద్ధిని ఆకాంక్షించడమే గాజువాక ప్రజలు తమపై చూపుతున్న ఆదరణకు కారణమని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టు బడి తన కుటుంబంపై ప్రజలకు ఉన్న నమ్మకమే రానున్న అసెంబ్లీ ఎన్నికలలో గెలుపుకు బాటలు వేస్తుందని దేవన్ రెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ప్రతి పక్షాలు కలిసి పోటీచేసిన, విడివిడిగా పోటీ చేసిన వైకాపా విజయాన్ని ఆపలేరని, మళ్ళీ సిఎం జగన్మోహన్రెడ్డి అని ఘంటాపదంగా చెప్పారు. తాను ప్రజల దీవేనెలలతో, దేవుడు ఆశీస్సులతో సిఎం జగన్మోహన్రెడ్డి అండతో తప్పకుండా గాజువాక వైకాపా ఎమ్మెల్యేగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయమని, గాజువాక ప్రజలకు సేవ చేసే భాగ్యం దేవుడు తప్పక కల్గిస్తాడనే నమ్మకం ఉందని అత్యధిక మెజార్టీతో అసెంబ్లీలో అడుగు పెడతానని దేవన్ ధీమా వ్యక్తం చేశారు.

## నాలుగు అంగన్‌వాడీ హెల్పరు పోస్టులకు 17 అర్జీలు : సిడిపిఓ యల్.దేవమణి

రాజవొమ్మంగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీ అయిన అంగన్‌వాడీ హెల్పరు పోస్టులకు శుక్రవారం సాయంత్రం ఐదుగంటల వరకూ గడువు సమయానికి 17 అర్జీలు వచ్చినట్లు సిడిపిఓ యల్.దేవమణి తెలిపారు. సిడిపిఓ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజవొమ్మంగి బిసి కాలనీ అంగన్‌వాడీ కేంద్ర హెల్పరుకి 6 అర్జీలు, దూసరపాము.1 కేంద్రంకు మూడు అర్జీలు, కింద్ర..2 అంగన్‌వాడీ కేంద్ర హెల్పరుకి ఐదు అర్జీలు, బోయిపాడు అంగన్‌వాడీ కేంద్ర హెల్పరుకి మూడు అర్జీలు వచ్చినట్లు సిడిపిఓ వెల్లడించారు. ఇంటర్వ్యూలు తేదీ, ప్రాంతం, సమయం వివరాలు అధికారులు నుండి వచ్చిన వెంటనే అర్జీదారులకు తెలుపుతామన్నారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ యల్. దేవమణి, సూపర్‌వైజర్లు పుల్లి అరుణలత, నాగజయలక్ష్మి, సింగిరెడ్డి అమ్మాజీ, అమ్మిరాజు, యుడిసి ఏ.సత్యకుమారి, చక్రవేణి, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు శ్రీప్రకాష్ విద్యార్థిని దివ్య ఎంపిక



పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 20వతేదీన విశాఖపట్నం స్కూలు నందు జరిగిన అండర్-17 బాలికల బాస్కెట్‌బాల్ పోటీలనందు శ్రీప్రకాష్ 10వ తరగతి విద్యార్థిని పిదివ్య అత్యుత్తమ ప్రతిభకనపరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రతిభకనపరచిన విద్యార్థిని దివ్యను విద్యాసంస్థల యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్తకార్యదర్శి సిహెచ్ విజప్రకాష్, ప్రిన్సిపాల్ మూర్తి,తదితరులు అభినందించారు.

## 25న సమగ్ర శిక్షా ఉద్యోగులు సత్యాగ్రహ దీక్షలు

కశింకోట,సెప్టెంబరు 22 ప్రభాతవార్త



ఈ నెల 25న విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద మరియు జిల్లా కేంద్రాలలో సత్యాగ్రహ దీక్షలు నిర్వహిస్తు న్నట్లు సమగ్ర శిక్షా ఉద్యోగులు పార్ట్ టైమ్ టీచర్లు, సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఆపరేటర్లు, ఐఈఆర్టీ టీచర్లు శుక్రవారం తెలిపారు. ఇందుకోసం 25న సామూహిక సెలవులు పెడుతు న్నట్టు తెలిపారు. అనంతరం బకాయి జీతాలు వెంటనే వేయాలని, ఉద్యోగులను పర్మినెంటు చేయాలని,ప్రతీ నెలా 5వ తారీఖులోపు జీతాలు చెల్లించాలని, పిఎఫ్,ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని,చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలని,62 సంత్సరాలకు రిటైర్ మెంటు కాలం పెంచాలని,రిటైర్‌చెంటు సమయంలో 10 లక్షలు బెటిఫిట్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రం కశింకోట ఎంఈఓ 2 మూర్తికి అందజేసారు. యూనియన్ ప్రతినిధులు నంబారు సత్యారావు,తట్టా కృష్ణ,పందిరి సత్తిబాబు,పివి రమేష్,జాన్సీ,వసంత, లక్ష్మణ్, నెలిముక్కి సత్యారావు,సూరదాసు,రవి,రామలక్ష్మి, రమణమ్మ,సారధి,గణేష్,దీపా,సంధ్య పాల్గొన్నారు.

## 24న యుటిఎప్ స్వర్ణోత్సవ బైక్ ర్యాలీ

### మండల యుటిఎఫ్ అధ్యక్షులు డి.పైడిమల్లి

రాజవొమ్మంగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త

యుటిఎప్ ఆవిర్భవించి 50 యేళ్ళు పూర్తి అవుతున్న తరుణంలో స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం యుటిఎప్ జెండా ఆవిష్కరణ, బైక్ ర్యాలీ మండల కేంద్రం నుండి నిర్వహిస్తున్నట్లు మండల యుటిఎప్ అద్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కౌన్సిలర్ మఠం ఉదయ్ మాట్లాడుతూ 1974సం. అగష్టు పదో తేదీన యుటిఎప్ ఏర్పడిందన్నారు. ఈసందర్భంగా ఇచ్చాపురం నుండి విజయవాడ వరకూ బైక్ ర్యాలీ యుటిఎప్ ఆద్వర్యంలో చేస్తున్న కార్యక్రమంలో 24 తేదీన మండలం నుండి పాల్గొంటామని పైడిమల్లి అన్నారు. మండలంలో ఉపాద్యాయులు అందరూ ఈకార్యక్రమంలో పాల్గొనాలని పైడిమల్లి, రమణలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పేట రాజకీయాల్లో స్కిల్‌గేమ్ జనసేనకోర్టులో టిడిపి బాల్

### రాజకీయాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొల్పుతున్న జనసేన, టిడిపి పొత్తు



పాయకరావుపేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

పాయకరావుపేట రాజకీయాల్లో టిడిపి జనసేనల మద్యపొత్తు స్కిల్‌గేమ్‌గా మారింది.జనసేన నాయకులు గెడ్డంబుజ్జికి నియోజకవర్గంలో జనాకర్షణలో మంచి స్కిల్ ఉండటంతో ఆయన చుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయి. జనసేన, టిడిపి పొత్తుకుదిరితే ఎమ్మెల్యే అనితకు టికెట్ ఇస్తే తాము టిడిపి అభ్యర్ధి గెలుపుకు పనిచేయమని జనసేన నాయకులు బహిరంగప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈప్రకటనచేసి సుమారు 4నెలలు గడిచింది. అయితే ఇటీవల జనసేన, టిడిపిల మద్య పొత్తుకుదిరిన విషయం కూడా విదితమే. దీంతో గతంలో గెడ్డంబుజ్జి చేసిన ప్రకటన ప్రకారం తెలుగుదేశం పార్టీతరుపున అనితకు టికెట్ ఇస్తే బుజ్జిపనిచేయరనే ఉద్దేశ్యంతో మాజీ ఎమ్మెల్యే అనితకు అత్యంత సన్నిహితులైన నియోజకవర్గంలోని 4మండలాల అధ్యక్షులు గెడ్డంబుజ్జిని కలిసి అనితకు సపోర్టు చేయాలని కోరినట్లు తెలిసింది.గెడ్డంబుజ్జి గతంలో అనిత ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాను జనసేన తరుపున మద్దతు ఇచ్చానన్న విషయం కూడా మరచిపోయి తనను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టారని వారివద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈనేఫద్యంలో మాజీఎమ్మెల్యే అనిత అభిమానులు గతంలో జరిగిన సంఘటనలు మరోసారి పునరావృతం అవ్వవని అందరం కలిసి పనిచేద్దాం అని బుజ్జితో అన్నట్లు తెలిసింది. ఈనేఫధ్యంలో జనసేన నాయకులు గెడ్డంబుజ్జి తాను నియోజకవర్గంలోని జనసేనపార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయంమేరకు నిర్ణయం తీసుకుంటానని చెప్పినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా మాజీఎమ్మెల్యే అనితకు వ్యతిరేకవర్గంగా పేరుపొంది, ఇటీవల సస్పెండ్ అయిన టిడిపి నేతలు గొర్రెలరాజబాబు, మజ్జూరినారాయణరావులు తమకు మద్దతు తెలుపుతున్న టిడిపి నేతలతో కలిసి జనసేన నాయకులు గెడ్డబుజ్జి నివాసంనకు వెళ్ళి కలిసారు. మాజీఎమ్మెల్యే అనితకు టిడిపి టికెట్ ఇస్తే ఆమె గెలుపుకు తాము పనిచేయమని జనసేన నాయకులు గెడ్డంబుజ్జి చెప్పడం, ఆయన మాటలకు సపోర్టుగా టిడిపిలో సస్పెండ్ నేతలు వర్గం కలవడం నియోజకవర్గంలో చర్చాంశనీయమైంది. అసలు గెడ్డంబుజ్జి మాజీఎమ్మెల్యే అనితతో కలిసి పనిచేయడానికి ముందుకు వస్తారా,, లేక జనసేన టికెట్‌సంపాదించి టిడిపిలో సస్పెండ్ వర్గం మాజీ ఎమ్మెల్యే అనిత అభిమానులతో కలిసి ఎన్నికల రంగంలోకి వెళ్ళాలని భావిస్తున్నారా,,,వేచిచూద్దాం.

## జెడ్పీటిసి నూకరాజుకు కొనసాగుతున్న పరామర్శలు



కొయ్యూరు, సెప్టెంబర్22, ప్రభాతవార్త

భూవివాదంలో గాయపడిన కొయ్యూరు జెడ్పీటిసి వారా నూకరాజును పలువురు మండల వైసిపినేతలు శుక్రవారం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో పరామర్శించారు. సోషల్‌మీడియా కన్వీనర్ గాడి అచ్చిరాజు, అడ్వకేట్ ఎస్‌కెనాయుడు, రెడ్డి నాయుడు, కొల్లుగంగరాజు, కొండబాబు తదితరులు పరామర్శించి జెడ్పీటిసి వారానూకరాజు ఆరోగ్యస్తితి గతులను అడిగితెలుసుకున్నారు. నూకరాజు కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.

## జెడ్‌పి నిధులతో సిసి రోడ్ల పనులు ప్రారంభం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ జెడ్డంగి గ్రామంలో జెడ్‌పి నిధులుతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ప్రజాప్రతినిధులు పూజలను చేసి ప్రారంబిం చారు. మండలంలో అమీనాబాద్ రూ.5లక్షలు, జెడ్డంగి రూ.17.40 లక్షలు, మారేడుబాక రూ.2లక్షలు, చెరుకుం పాలెం రూ.2లక్షలు, తంటికొండ రూ.5లక్షలు, రాజవొమ్మంగి రూ.5లక్షలుతో సిసి రోడ్లు పనులు చేపడుతు న్నట్లు జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, మండల సొసైటీ అద్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, గణజాల తాతారావు, అంకం రవికుమార్, వీరమళ్ళ సత్యనారాయణ (చిన్న), దబ్బకోట కాసులమ్మ, బొడ్డు విక్టర్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసీ ఉద్యోగ, ఉపాధ్యాయులపై అధికారుల కక్ష పూరిత చర్యలు ఆపాలి




పాడేరు,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త

ఆదివాసీ ఉద్యోగ,ఉపాధ్యాయులపై అధికారులు నిరంకుశంగా అక్రమ డిప్యూటేషన్లు,సరెండర్లు చేయడం తదితర చర్యలు ద్వారా కక్ష సాధింపు చర్యలకు నిరసనగా ఆదివాసీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మరియు ఎపి ఆదివాసీ యాక్షన్‌కమిటీ అల్లూరి జిల్లా ఆధ్వర్యంలో పాడేరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట రిలేనిరాహారదీక్షలను ఉద్యోగులు,ఉపాధ్యాయులు చేపట్టారు.ఈ దీక్షా శిబిరంలో రాష్ట్ర జెఎసి ప్రతినిధి కోడా సింహాద్రి మాట్లాడుతూ ఆదివాసీ ఉద్యోగ,ఉపాధ్యాయులపై అధికారులు కక్ష సాధింపు చర్యలను ఆపాలని,అలాగేఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్‌టిలను క్రమబద్దీకరించాలని, సిపిఎస్,జిపిఎస్‌ను రద్దు చేసి ఓసిఎస్‌ను పునరుద్దరించాలని,అలాగే ఆశ్రమాల్లో హెల్త్ వాలంటీర్లను నియమించాలని,ఆరోగ్య శాఖలో ప్రమోషన్లు పొందిన ఉద్యోగులను వెంటనే రిలీవ్ చేయాలని కోడా సింహాద్రి డిమాండ్ చేసారు.జిఓ నెంబర్ 3 రద్దు కారణంగా సుప్రీంకోర్టులో రివ్యూ కొనసాగుతున్న నేపధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి మార్గదర్శకాలు లేకుండా దొడ్డిదారినిరూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలు చేస్తూ వివిద ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం మాను కోవాలని ఫేసియల్ అటెండెన్స్‌నుండి ఆదివాసీ ప్రాంత ఉద్యోగ,ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వక పోవడం వలన ముఖాధారిత హాజరుతో జీతాలను లింక్ చేయడం ఆరోగ్య శాఖ ఉద్యోగులు,ఉపాధ్యాయులపై ఒత్తిడి తెచ్చి అమలు చేయడం అన్యాయం అని జెఎసి ప్రతినిధులు ఆవేధన వ్యక్తం చేసారు.డిమాండ్ల పరిష్కరించే వరకూ పాడేరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట రిలేనిరాహారదీక్షలు కొనసాగిస్తామని జెఎసి ప్రతినిధులు హెచ్చరించారు.ఈ రిలేనిరాహారదీక్షలో అఖిల భారత ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి,జిల్లా ప్రధానకార్యదర్శి బోయపల్లి సింహచలం,జెఎసి రాయకులు మొట్టడంరాజబాబు,రామారావుదొర, గంగరాజు,ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.జగన్‌మోహన్‌రావు,ఎం.ఈశ్వరరావు,ఎం.రామకృష్ణ,లోచలి రామకృష్ణ,సిహెచ్ నాగేశ్వరరావు,మాధవ్,ఎన్టీఓ సంఘం జిల్లా ప్రతినిధిగ సంజీవరావు వివిద సంఘాల ప్రతినిధులు దీక్షలో పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంతనాయక్ దృష్టికి దొంగ ఎస్టీ పత్రాలు జారీ.. జిఓ నెం.3 పునరుద్దరణకై వినతి

### ఎపి రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు లిల్లీ సురేష్



పాడేరు,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో పర్యటనకు వచ్చిన జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంతనాయక్ ను ఎపి రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ,వైసిపి అల్లూరి జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి తెడబారికి సురేష్‌కుమార్ మర్యాధపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ముందుగా పూలబొకెను అందజేసి శాలువా కప్పి అనంతనాయక్‌ను లిల్లీ సురేష్ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లాలో జారీ అవుతున్న గదొంగ కుటద్రువీకరణ పత్రాలపై చర్యలు తీసుకోవాలని అలాగే వాటిని జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అలాగే జిఓ నెంబర్ 3 ను పునరుద్దరించి స్థానిక గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని న్యాయం చేయాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంతనాయక్ కు వినతి పత్రం అందజేసారు.వీటిపై అనంత నాయక్ సానుకూలంగా స్పందించినట్టు లిల్లీ సురేష్ పేర్కొన్నారు.

## మధురవాడ పిఎసిఎస్ కాంప్లెక్స్ కూల్చి పెట్రోల్ బంక్ నిర్మించాలనుకోవడం దుర్మార్గం : మాజీ ఉపాధ్యక్షుడు మరుపిళ్ల పైడిరాజు

పీఎం పాలెం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

పూర్వికులు స్థాపించిన మధురవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన సముదాయం 2007లో నూతనంగా నిర్మించామని ఇప్పుడు ఆ భవనం కూల్చి ఆ స్థానంలో నూతనంగా పెట్రోల్ బంక్ నిర్మిస్తామని గురువారం సహకార అధికారులు వచ్చి కొలతలు తీసుకొని వెళ్ళారని ఇది పూర్తిగా సహకార స్ఫూర్తికి విరుద్ధమని సంఘం మాజీ ఉపాధ్యక్షుడు సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు తెలిపారు. శుక్రవారం మధురవాడ సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశం లో పైడిరాజు మాట్లాడుతూ 2007 సంవత్సరంలో ఈ వాణిజ్య సముదాయం నిర్మాణానికి అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కృషి హయాంలో మంచి కృషి చేశారని తెలిపారు. కేంద్రం ప్రభుత్వం ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం అమలు తిరస్కరించాలని అభివృద్ధి లో ఉన్న పిఎసిఎస్‌ని క్రెడిట్ సొసైటీగా మార్చి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ అంశం స్థానిక శాసనసభ్యులు ఎం.శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్తామని సమస్య పరిస్కారం కోసం సంఘం సభ్యులు, అభివృద్ధికి సహకారానికి కృషి చేసేవారందరితో చర్చించి ఈ సొసైటీని కాపాడుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు సిపిఐ నాయకులు కొల్లి మేఘరావు, పెంటపల్లి కాంతమ్మ, వి.సత్యనారాయణ, ఎండి బేగం జి.వేళంగినిరావు, ఎంఎస్ పాత్రుడు, కె.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి మహోత్సవం సందర్భంగా భారీ అన్నసంతర్పణ



పీఎం పాలెం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మధురవాడ 7వ వార్డు ఆదిత్య నగర్‌లో వినాయక చవితి మహోత్సవం సందర్భంగా భారీ అన్నసంతర్పణ జరుప బడినది. ఈ కార్యక్రమంలో నాగోతి సూర్య ప్రకాష్ అండ్ సన్స్, పోతిన సాంబ శివరావు అండ్ సన్స్, ఎల్ఎస్. నాయుడు, పోతిన ఉమా మహేశ్వర రావు, పితాని వెంకటే శ్వరావు, కల్మటి తాతారావు, బయిపిల్లి బాబు రావు అండ్ సన్స్, అను జెనరల్ స్టోర్స్, ఎస్ఎంజి ఈవెంట్స్ దుక్క అప్పారావు అండ్ సన్స్, వానపల్లి ఈశ్వరరావు, వాసివి ట్రేడర్స్ వాసు, కెవిఆర్ కేటరింగ్ గురునాథ, దిగ్విజయం కనస్ట్రక్షన్స్ ఆకుల భానోజీ పాల్గొన్నారు. అధిక శంకయాలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సిపిఎం కార్యకర్త కుంజా భాస్కరరావు మృతికి సిపిఎం నేతల ఘన నివాళి



వి.ఆర్.పురం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

సిపిఎం కుంజవారిగూడెం శాఖ సభ్యులు కుంజా భాస్కర్ రావు (58)కి ఆ పార్టీ నాయకులు ఘన నివాళి అర్పించారు. శుక్రవారం కుంజవారిగూడెం గ్రామంలో భాస్కరరావు అంత్యక్రియలు జరిగాయి. ముందుగా భాస్కరరావు పార్థివ దేహంపై సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ పార్టీ జెండాని కప్పి జోహార్లు అర్పించారు. భాస్కరరావు అకాల మరణం వారి కుటుంబ సభ్యులతోపాటు, సిపిఎంకు తీరని లోటన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. బాధిత కుటుంబానికి సిపిఎం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. నివాళి అర్పించిన వారిలో స్దానిక సర్పంచ్ సవలం మారయ్య, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, ఆ పార్టీ నాయకులు సొడి మల్లయ్య, కారం సుందరయ్య, భీమయ్య, గంగరాజు, కుంజ రాజయ్య, సిపిఎం సానుభూతి పరులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

## రేఖపల్లి విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో అన్నదానం



వి.ఆర్.పురం,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని, మండల కేంద్రం రేఖపల్లిలో శుక్రవారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట దాతలు తాటి గోపాలరావు కుటుంభ సభ్యులు భీమ వరం వాస్తవ్యుల నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు రేవు నాగేశ్వరరావు, సభ్యులు ముత్యాల అప్పన్న బాబు, పొడ్తుల సత్తిబాబు, బాగుల బాలు, బాగుల రాజు, ములకాల కిషోర్, శివగిరి రామకృష్ణ, ముత్యాల పులి రాజు, గంగుల నాగు, (నాగేశ్వరరావు) బాగుల కృష్ణ, బాగుల చక్రపాణి, బొర్రా సూర్య, గూటాల శివ, శివగిరి శ్రీను వాస్, ముత్యాల సత్యనారాయణ, గూటాల రమేశ్ కుమార్, యూనియన్ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనకు అంతం పలకాలి : టిడిపి సీనియర్ నేత సనపల కీర్తి



మాధవధార, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనకు అంతం పలకాల్సిన సమయం ఆసన్నమైందని టిడిపి సీని యర్ నాయకులు సనపల కీర్తి అన్నారు. శుక్రవారం 51వ వార్డు సీతాన గార్డెన్స్‌లోని టిడిపి, జనసేన నాయకులు కలిపి చేపట్టిన నిరసన దీక్ష శిబిరంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బాబుతో మేము అంటూ వివిధ రూపాల్లో మద్దతు ప్రకటిస్తున్న జనసేన ఉత్తర నియోజకవర్గం నాయకులు డా.రఘు తదితరులకు అభినందనలు తెలిపారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబును అరెస్టు చేయడంతో అభిమానులు పెద్ద ఎత్తున ఉత్తర నియోజకవర్గంలో నిరసనలు కొన సాగిస్తున్నారని, దీనిలో భాగంగా 51వ వార్డులో ఈ నిరసనలు తెలియజేస్తున్నామని అన్నారు. కార్యకర్తలు, అభిమానులు, నాయకులు బాబుతో మేము అంటూ ఫ్లెక్సీ ప్రదర్శించి నిరసనను తెలియజేశారు.

## విశాఖ జిల్లాలో గణనీయంగా తగ్గిన రహదారి ప్రమాదాలు



మాధవధార, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

2022వ సంవత్సరంతో పోలిస్తే 2023వ సంవత్సరంలో విశాఖ నగరంలో గణనీయంగా ప్రమాదాలు తగ్గాయని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు. గత ఏడాది జనవరి నుండి ఆగస్టు వరకు విశాఖ జిల్లాలో 996 రవాణా ప్రమాదాలు జరుగగా ఈ ఏడాది 767 ప్రమాదాలు మాత్రమే జరిగాయని ఈ విధంగా –229 రహదారి ప్రమాదాలు (23శాతం) తగ్గించడం ద్వారా ఎక్కువ ప్రమాదాలను తగ్గించిన జిల్లాగా విశాఖ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిచిందని జిల్లా కలెక్టర్, జిల్లా రహదారి భద్రతా చైర్మన్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశాలు నిర్వహించడంతో పాటుగా వివిధ రహదారి భద్రత పనులకు గాను ఖర్చుపెట్టడం జరిగిందని తెలిపారు. రూ.21 కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని దీనిలో స్పీడ్ బ్రేకర్లకు, రహదారి లైన్ మార్కింగ్‌లకు రూ.1.17కోట్లు, గుంతలు మరమ్మతులకు రూ.8కోట్లు, పార్కింగ్ ప్రాంతాల అభివృద్ధికి రూ.11.40 కోట్లు, జంక్షన్ల అభివృద్ధికి రూ.43.30 లక్షలు, అండర్ పాస్ అభివృద్ధికి రూ.42.50 లక్షలు, మీడియన్ గ్రిల్ నిర్మాణాలకు రూ.1.38 కోట్లు రహదారిపై లైటింగ్ కొరకు రూ.54.05 లక్షలు ఇప్పటికే ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. అంతేకాకుండా రహదారి భద్రతా కొరకు జి.వి.ఎం.సి. ద్వారా చేపట్టిన వివిధ పనులు వివిధ దశలలో ఉన్నాయని వీటితో పాటుగా పోలీసు, రవాణా శాఖల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్, ఇతర రహదారి భద్రత ఉల్లంఘనలపై దినదినం కేసులు నమోదు చేయడంతో పాటుగా 4145 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి రూ.50.88లక్షలు జరిమానాను విధించడంతో పాటుగా కొంత మందికి సమాజ సేవ శిక్షగా విధించడం జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడిన అందరి డ్రైవింగ్ లైసెన్సులను 3నెలల పాటు సస్పెండ్ చేయడం జరిగిందని వీటితో పాటుగా రవాణా, పోలీసు శాఖల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు కాలేజీలు, స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని జిల్లాలో ప్రమాదాలను పూర్తిగా తగ్గించడంలో రవాణా, పోలీసు శాఖలకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరామన్నారు.

## బల్క్ డ్రగ్ పార్కు వద్దు.. రాజయ్యపేటలో మత్స్యకారుల ఆందోళన



నక్కపల్లి, సెప్టెంబర్ 22ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట గ్రామ మత్స్యకారులు శుక్రవారం బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తే రసాయన పరిశ్రమల వల్ల తమ పరిస్థితి అతలాకుతలమవుతుందని, ఇప్పటికే మత్స్యసంపద నాశనమవుతోందని, ఈ పరిస్థితుల్లో మరిన్ని కెమికల్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం ఉనికే దెబ్బతింటుందని నిరసన తెలియజేశారు. కాకినాడలో వద్దన్న పరిశ్రమను తమ ప్రాంతంలో ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని లేకపోతే ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు.

## రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రెగం మత్స్యలింగం విస్తృత పర్యటన



పెదబయలు, సెప్టెంబర్ 22ప్రభాతవార్త

మండలం వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రెగం మత్స్య లింగం శుక్రవారం పలు గ్రామ పంచాయతీ కేంద్రాలను సందర్శించారు. స్థానిక ప్రజల కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వానభంగి పంచాయతీ వై.పెదపల్లి గలగండ పంచాయతీ శిరసపల్లి గ్రామాలను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయా లేదా అన్ని తెలుసుకున్నారు. అయ్యా గ్రామ యువతతో అనేకవిషయాలు ముచ్చటిస్తూ వైస్సార్సీపీ ప్రభుత్వం ద్వారా మంచి భవిష్యత్తులో జగనన్న ప్రభుత్వానికి బాసటగా నిలవాలని కోరారు. బడుగు బలహీన వర్గాలకు వైస్సార్సీపీ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. 2024 ఎన్నికల్లో ఎన్నికల్లో మరో అవకాశం వైఎస్సార్సీపీ ఇవ్వాలని కోరారు. ఆదివాసీ గిరిజన తెగ ప్రాంతాల్లో విద్యావేత్త మెరుగుపడాలన్నారు. యువత పిల్లలు చదువు ప్రోత్సాహం కల్పించాలన్నారు. ఆరుకువేలి కొత్తబాలుగుడ ఎంపీటీసీ స్వబి రామమూర్తి మండల వైస్సార్సీపీ రాంచందర్ యువజన నాయకులు పాంగి కామరాజు చీకుడు చంటి కిల్లో కొండలరావు కోరా మహేష్ రావు పాంగి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి పిల్లల వార్డును సందర్శించిన ఎస్సిపిసిఆర్ సభ్యులు సీతారాం




నర్సీపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలంలో పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం ఏరియా ఆసుపత్రిలోని పిల్లల వార్డును సందర్శిం చారు. పిల్లలకు అందుతున్న వైద్య సదుపా యాలపై, సిబ్బంది విధి నిర్వహణ, చికిత్సలు, వివిధ పరీక్షల నిర్వహణపై వారి తల్లిదండ్రులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలవేణి, పిల్లల వైద్య నిపుణులు శ్రీకాంత్ తదితర వైద్యుల నుండి ఆరా తీశారు. అనంతరం కమిషన్ సభ్యులు సీతారాం మాట్లాడుతూ పిల్లల అనారోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన వారికి మెరుగైన చికిత్సలను అందించడంతో పాటు తల్లిదండ్రుల్లో ఆత్మ స్థైర్యాన్ని, ధైర్యాన్ని నింపేలా ప్రణా ళికతో కూడిన సేవలు అందించాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణలో భాగం గా విఘాతం కలగకుండా నిర్విరామ వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్యం అందించడంతో నిర్లక్ష్యం వహిస్తున్నట్టు కమిషన్‌కు ఫిర్యాదులందితే చట్ట ప్రకారం చర్యలతో పాటు క్రమశిక్షణ చర్యలకు ప్రభుత్వానికి సిఫారసులు చేయనున్నట్టు తెలిపారు. పిల్లల సమస్యలుంటే ఏపీఎస్సిపిసిఆర్2018 ఎట్‌ది రేట్ ఆఫ్‌జిమెయిల్.కమ్‌కు ఫిర్యాదులందించాలని సూచించారు. చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్ మేరీ సువార్త, బాలల సంఘాల ప్రతినిధులు లవకుశ, బి.సంతోష్, పి.శేఖర్, అచ్యుత్, బిలాస్కర్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిర్మూలనలో ప్రజా ప్రతినిధులు అండదండలు కీలకం

### రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు సీతారాం



నర్సీపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో నిర్మూలన జరగాలంటే ప్రజా ప్రతినిధుల అండదండలు శతశాతం అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఐసిడియస్ నర్సీపట్నం చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్ మేరీ సువార్త నేతృత్వంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, కైలాస్ సత్యార్థి ఫౌండేషన్, జిల్లా బాలల సంరక్షణ విభాగం, పోలీసు, విద్యా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయాల మహిళా సంరక్షణ, సంక్షేమ, విద్యా కార్యదర్శులుతో బాల్య వివాహాలు నిలుపుదలలో ప్రజా ప్రతినిధులు, వార్డుల సచివాలయాల కార్యదర్శులు ప్రత్యక్ష పాత్రపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. సీడ్ సంస్థ బాల్య వివాహాలుపై రూపొందించిన వాల్ పోస్టర్లును సీతారాం చేతులు మీదుగా ఆవిష్కరించారు. అనంతరం కమిషన్ సభ్యులు సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాల్లోని అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు బాలలుతో పనిచేస్తున్న ప్రభుత్వేతర సంస్థలు, సంఘాలుతో వివిధ కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే జిల్లా వ్యాప్తంగా 21 బాల్య వివాహాలు నిలుపుదలలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, స్త్రీ, శిశుసంక్షేమ శాఖలతో పాటు మరిన్ని ప్రభుత్వ శాఖలు అద్వితీయమైన పనితీరు కనపరచడాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రశంసిస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌లు సంయుక్తంగా బాల్య వివాహాలు నిర్మూలనే ప్రధాన అజెండాగా పనిచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. బాల్య వివాహాలను ఆపిన అనంతరం సంభందిత బాలికలు ఎక్కడున్నారో డేగ కళ్ళతో పర్యవేక్షణ జరిపి వారికి మళ్లీ విద్యాబుద్ధులు కొనసాగించేలా స్థానిక ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో గ్రామ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు, వార్డుల అడ్మిని స్ట్రేటివ్ కార్యదర్శులు, ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టితో చర్యలు చేపట్టాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం జీ.ఓ.నెం.31 అమలులోకి తీసుకొచ్చిందని అన్నారు. దీనిలో వార్డ్ మహిళా సంక్షేమ కార్యదర్శులకు కీలక బాధ్యతలను అప్పిగించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ నేపద్యంలో అన్ని జిల్లాల్లోని నియోజకవర్గాల పరిధిలో మహిళా సంరక్షణ కార్యదర్శులతో బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను రూపొందించి అమలు జరిగేలా అన్ని శాఖల సమన్వయం అవసరమ న్నారు. ఈ కార్యక్రమంలో పోషణ మహోత్సవ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. నర్సీపట్నం మునిసిపల్ చైర్మన్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ మునిసిపల్ కౌన్సిల్ పరిధిలోని కౌన్సిలర్లు బాల్య వివాహాల్లో పాల్గొకుండా అవహనా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని అన్నారు, బాల్య వివాహ రహిత మునిసిపాలిటీగా పేరు ప్రఖ్యాతలు తెస్తామన్నారు. నర్శిపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి మాట్లాడుతూ మండల స్థాయిలో అంగ న్వాడీ వర్కర్, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసి, ఉన్నతాధికారులు వరకు ముక్తకంఠంతో బాల్య వివాహాలు నిర్మూలనకు అన్ని శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. నర్సీపట్నం సిడిపిఒ మేరీసువార్త మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు మొదలు కొని అన్ని శాఖల సమన్వయంతో బాల్య వివాహాలు నిలుపుదలకు సమాజంలో విస్తృత అవగాహనా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో నర్సీపట్నం మునిసిపల్ వైయస్ ఛైర్మెన్ కోనేటి రామకృష్ణ, కౌన్సిలర్లు ఆదిలక్ష్మి, రత్నం, తహశీల్దార్ అన్నాజీరావు, మునిసిపల్ కమిషనర్ కనకారావు, ఎంపిడిఓ జయమాధవి, ఎస్సై ధనుంజయ్, సీడ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి సన్యాసి రాజు నర్సీపట్నం, మాకవర పాలెం మండల విద్యాశాఖాధికారులు తలుపులు, పి.ఎస్.ఎన్.మూర్తి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద ఆసుపత్రికి కొత్త హంగులు



నక్కపల్లి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు గ్రామంలో ఆయుర్వేద ఆస్పత్రి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో ప్రభుత్వం ఆయుర్వేద ఆస్పత్రుల్లో కనీస సదుపాయాలను కల్పించేందుకు నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రిలో అవసర మైన ఫర్నిచర్, తాగునీరు, సుమారు 60 అడుగుల రహదారి నిర్మాణం, వాష్ రూమ్, అవసరమైన సదుపాయాలను రూ.3లక్షల వ్యయంతో కల్పించ నున్నారు. యలమంచిలి ఆయుర్వేద ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినయ్ కుమార్ ఇన్‌చార్జిగా ఈ పనులను తనిఖీ చేస్తున్నారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జి అయినంపూడి మణిరాజు, సర్పంచ్ ఏడిది నూకరత్నం సహా కమిటీ సభ్యుల పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే నెలాఖరునాటికి ఆయుర్వేద ఆస్పత్రి రూపురేఖలు మారిపోతాయని మణిరాజు చెప్పారు.

## తిరువీధుల మెరసీ దేవ దేవుడు






నక్కపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని ఉపమాక ఆలయంలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఇత్తడి సప్పరం వాహనంపై స్వామివారి తిరువీధి సేవ కన్నుల పండువగా జరిగింది. ఉదయం కొండపై వున్న నిజరూపానికి ఆలయ అర్చకుడు సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు పంచామృతాభిషేకం చేసి, ధూప, దీప నైవేద్య, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. కింద ఆలయంలో బాలభోగ నివేదన లు, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అనంతరం సుదర్శన పెరుమాళ్లను పల్లకిలో వేంచేపు చేసి గ్రామ బలిహరణలు పూర్తి చేశారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, అర్చకులు పీసపాటి వేంకట శేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు, నండూరి రాజ గోపాలా చార్యులు ఆధ్వర్యంలో ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామికి ప్రత్యేక హారతులిచ్చారు. తదుపరి ఇత్తడి సప్పరం వాహనంపై ఉభయదేవేరులతో కూడిన స్వామివారి ఉత్సవ మూర్తిని అలంకరించి, మంగళవాద్యాల నడుమ తిరువీధి సేవ నిర్వహించారు. ఆలయ సిబ్బంది గురవయ్య రావూరి సురేష్, కొర్లాపు మహేష్, గ్రామానికి చెందిన రేజేటి సింగరాచార్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## పదో రోజుకు జరిగిన దేశం నిరసన దీక్షలు



### సంఘీభావం తెలిపిన జనసేన

మాడుగుల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు తెలుగు దేశం పార్టీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న నిరసన దీక్ష కార్యక్రమాల్లో భాగంగా 10వ రోజైన శుక్రవారం నిరసన శిబిరం కొనసాగింది. నియోజకవర్గ ఇన్‌చార్జి పి.బి.జి కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో బాబు కోసం మేము సైతం అంటూ జనసేన పార్టీ నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పివిసి కుమార్ మాట్లాడుతూ ఈ దుర్మార్గపు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేవలం రాజకీయ కక్షతో కుట్రతో మాత్రమే నారా చంద్రబాబు నాయుడు మీద కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఒక మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయడం చాలా దారుణం అని చెప్పి అన్నారు. దీనిని రాజకీయ కక్ష కాకపోతే ఇంకా ఏమి అంటారని ప్రశ్నించారు. నారా చంద్రబాబునాయుడు నిప్పులాంటి మనిషి, మచ్చలేని నాయకుడుగా నిర్దోషిగా సింహం లాగా తిరిగి వస్తారని ఎద్దేవా చేశారు. నారా చంద్రబాబు నాయుడుకి న్యాయం జరిగేంతవరకు ధర్మం గెలిచేంతవరకు బాబుతో మేము సైతం అని చెప్పి పోరాడుతూనే ఉంటాం అని చెప్పి అన్నారు. ఎన్ని రోజులైనా సరే ధర్మం గెలిచి న్యాయం జరిగేంతవరకు నిరాహార దీక్ష చేసి పోరాడుతాం అని చెప్పి అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు, మండల పార్టీ కార్యదర్శి ఉండురు దేముడు, అనకాపల్లి జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు కసిరెడ్డి అప్పల నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పుప్పాల రమేష్, జనసేన నాయకులు రయపురెడ్డి కృష్ణ, మాడుగుల టౌన్ ప్రెసిడెంట్ రంజిత్ వర్మ, పోల్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఛార్జి జురెడ్డి రాము, యూనిట్ ఇంచార్జిలు లెక్కల కాసుబాబు, వొమ్మాలి సింహాచలం నాయుడు, కళ్యాణ్ చక్రవర్తి రాజు, జెల్లి సూర్యప్రకాష్, డిడి నాయుడు, సాంబమూర్తి, ఈశ్వరరావు తెలుగు యువత వడ్డీ, రాజుకుమార్, జనసేన నాయకులు రొబ్బా మహేష్, కళింగ బలరాం, యల్ల ప్రసాద్, దాసరి అచ్యుతరావు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలను సందర్శించి వాటర్ ప్లాంట్‌ను పరిశీలించిన ఎంపీడీవో

### మెనూ ప్రకారంగా భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచన



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలలో మెనూ ప్రకారంగా విద్యార్థు లకు ఆహారాన్ని అందించాలని ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు అన్నారు. కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్వి నగర్ బాలికల పాఠశాలను ఆయన సందర్శించి వాటర్ ప్లాంట్ విద్యార్థుల భోజన మెనూ పరిశీలించారు. రికార్డుల ను తనిఖీ చేస్తూ క్రమం తప్పకుండా ఉపాధ్యాయులు పాఠశాలకు హాజరుకావాలని లేకుంటే చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి పాపారావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షపై ఏఎన్ఎంలకు దిశా నిర్దేశం : ఎంపీడీవో



గూడెంకొత్తవీధి,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మండలంలో ఈనెల 30వ తారీకు నుండి నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసేందుకు సచివాల య ఏఎన్ఎంలు సమన్వయంతో పని చేయాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అందరికీ వైద్యం అందేలాగా కృషి చేయాలని అనారోగ్యంతో బాధపడుతున్న వారందరినీ గుర్తించాలని అన్నారు. వైద్య శిబిరాల ఏర్పాటుకు సంసిద్ధం కావాలని ఎటువంటి లోటుపాట్లు లేకుండా రోగులకు సౌకర్యాలు కల్పించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించి వివరించాలన్నారు. ఈఓపిఆర్డి పాపారావు సచివాలయ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## పిసా కమిటీ చట్టాలపై అవగాహన సమావేశం



పెదబయలు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో 23 పంచాయితీల సర్పంచులతో ప్రజాప్రతి నిధులతో పిసా కమిటీ చట్టాల గూర్చి ఎంపీడీఓ ఎల్.పూర్ణయ్య అధ్యకతన అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సమాశంలో ఎంపీడీఓ పూర్ణయ్య మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు గుర్తించి పరిష్కరించే దిశగా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాల న్నారు. గ్రామసభల ద్వారా 1/70 జిల్లా జిఓ నెం.3లను తీర్మానం చేసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిదికరించే విధంగా ప్రతినిధులు కృషి చెయ్యాలన్నారు. గ్రామం సభ తీర్మానం ఆమోదం పొందిన తరువాతనే అధికారులు శాఖపరమైన చర్యలు తీసుకొనుటకు వీలు కలుగుతుందన్నారు. గ్రామసభ పిసా కమిటీ చట్టానికి వీలుకలిగేలా విలువలుంటాయన్నారు. భూసమస్యలు పరిష్కరానికి పిసా కమిటీ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ మోహన్‌రావు మాట్లాడుతూ గ్రామం సభ ఆమోదం లేనిదే ఏ సమస్య పరిష్కారం కాదన్నారు. పిసా చట్టం గిరిజనులకు ఆయుధం లాంటిదన్నారు. రాజకీయ నాయకులు చేయలేని పనిని పిసా చట్టం చేస్తుందన్నారు.మండల ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు కె.బొంజుబాబు స్థానిక సర్పంచ్ పి.మాదివారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రామానాయుడు గృహనిర్బంధం : ఎం.కోడూరులో ఉద్రిక్తత



మాడుగుల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు నిర్వహించ తలపెట్టిన పాదయాత్రకు పోలీసులు ఆదిలోనే అడ్డుకట్ట వేశారు. శుక్రవారం ఉదయం మాడుగుల మోదకొండమ్మ వారిని దర్శించుకుని పాదయాత్రగా సింహాచలం వెళ్లాలని నిర్ణయించారు. దానిలో భాగంగా శుక్రవారం ఉదయం ఎం.కోడూరు చేరుకున్న రామానాయుడు తెలుగు రైతు నాయకుడు గొల్లవిల్లి శ్రీరామమూర్తి ఇంటివద్దకు చేరుకోగానే పోలీసులు అప్రమత్తమై ఆయన్ని చుట్టుముట్టి గృహ నిర్బంధం చేశారు. దీంతో సమాచారం తెలుసుకున్న మాడుగుల మండలంలో గల అనేకమంది తెలుగుదేశం కార్యకర్తలు తెలుగు మహిళలు అక్కడ చేరుకొని ప్రభుత్వా నికి వ్యతిరేకంగా, ముఖ్యమంత్రికి, పోలీసులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దైవదర్శనా నికి వెళ్లేటప్పుడు కూడా అడ్డుకోవడం వాసవిక చర్యని అసలు మనం ఎక్కడున్నామని రామానాయుడు మండిపడ్డారు. పాదయాత్రకు అనుమతి లేదంటూ పోలీసులు కరాకండిగా చెప్పి పాదయాత్రకు బయలు దేరుతున్న రామానాయుడును అడ్డుకొని సాయంత్రం వరకు గృహ నిర్బంధం చేశారు. కే.కోటపాడు సీఐ తాతారావు ఆధ్వర్యంలో మాడుగుల చీడికాడ కేకోటపాడు ఏ.కోడూరు పోలీసులు దామోదర్ నాయుడు రామారావు రామకృష్ణ ధనుంజయ్ వారి సిబ్బంది అక్కడ చేరుకొని చర్యలు చేపట్టారు.

## ప్రజాస్వామ్యంలో చీకటి రోజులు..

### ఎమర్జెన్సీ తలపిస్తున్న జగన్ రెడ్డి పాలన -మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే



మాడుగుల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో చీకటి రోజులు అలముకున్నాయని జగన్ రెడ్డి పాలన ఎమర్జెన్సీని తలపిస్తున్నట్టుగా ఉందని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు మండి పడ్డారు. శుక్రవారం నుంచి మూడు రోజులపాటు నిర్వహించ తల పెట్టిన పాదయాత్ర జరగకుండా రామానాయుడును పోలీసులు గృహ నిర్బంధం చేసిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విధా నాలు అసలు బాగుండడం లేవని కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ నాయకుడు చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లాంటివారని అలాంటి వ్యక్తిపై అక్రమ కేసులు బనాయించి జైలులో దోమల మధ్యలో ఉంచారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్యం బాగుండాలని క్షేమంగా బయటకి రావాలని దేవాతిదేవులను కోరుకునేందుకు బయలుదేరితే దైవ దర్శనం కూడా అడ్డుకోవడం జగన్ పరి పాలనకు నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి ఈ రాజ్యంలో పోలీసు వారు కూడా పార్టీ కార్యకర్తలుగా తయారయ్యారని ప్రజలు హర్షించారని ఆయన అన్నారు. హత్యలు చేయడం పరిపాటిగా మారిపోయిన వారికి కూడా చంపేందుకు కుట్ర పన్నుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ ప్రజలు రాక్షస పాలన చూస్తున్నారని ఈ పాలనలో అన్యాయాలు అక్రమాలు తప్ప ఇంకేమీ కనబడడం లేదని ఆరోపించారు. ప్రజలకు కానీ ప్రతిపక్షాలకు గాని స్వేచ్ఛ లేకుండా పోయిందని చీకటి రోజులు కనిపిస్తు న్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీని తరిమికొట్టేందుకు ప్రజల సిద్ధం గా ఉన్నారని అలాగే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారని అని చెప్పారు.

## రైతులకు వడ్డీ రాయితీ చెక్కులు పంపిణీ



మాడుగుల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మాడుగుల మండలం ఓకే శ్రీరాంపురం గ్రామంలో శుక్రవారం ఎంకే వల్లపురం పిఎసిఎస్ ఆధ్వర్యంలో రుణమేళా కార్యక్రమం నిర్వహించారు. పిఎసిఎస్ అధ్యక్షుడు కోట్ని వరహాల రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో మాడుగుల డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ కే.మహేష్ రైతులకు వడ్డీ రాయితీ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఎకరా భూమి హామీపై ఏడు శాతం వడ్డీపై రూ.65 వేలు పంట రుణం అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ రుణము మరల ఒక ఏడాది లోగా తిరిగి చెల్లించితే ప్రభుత్వం ఇచ్చే వడ్డీ రాయితీకి అర్హత పొందుతారని చెప్పారు. ఈ రుణము గరిష్టముగా మూడు లక్షల వరకు ఇవ్వబడునన్నారు. అలాగే భూమి మార్టిగేజ్‌లోను ఎకరం హామీపై ఐదు లక్షలు వరకు 12.50 శాతం వడ్డీపై అందిస్తామన్నారు. కోళ్ల ఫారం డైరీ ఫారం ట్రాక్టర్ మొదలగు వాటికి దీర్ఘకాలిక రుణములు ఇవ్వబడుననీ ఎంకే వల్లాపురం పిఎసిఎస్ చైర్ పర్సన్ కోట్ని వరహాల రాజు సీఈవో బొడ్డేటి లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంకే వల్లాపురం పిఎసిఎస్‌లో 375 మంది రైతులకు రూ.6,86,858 వడ్డే రాయితీ సొమ్ము పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాము జగ్గారావు, రొబ్బ రాజు సిబ్బంది కెవిఎస్ ప్రకాష్ రావు గాడి కొండలరావు పాల్గొన్నారు.

## తహాశీల్దార్ కార్యాలయం పున: ప్రారంభం



గొలుగొండ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

గొలుగొండ తహశీల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జెసి జాహ్నవితో కలిసి పునర్ ప్రారంభించారు. శుక్రవారం జగ నన్నకు చెబుదాం కార్యక్రమానికి హాజరైన కలెక్టర్, జెసి మరమ్మతులు పూర్తి చేసుకున్న తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించారు. గత మూడు నెలలుగా మరమ్మత్తులు చేపట్టి పూర్తిచేసిన భవనమును కలెక్టర్ పర్యటనలో తిరిగి ప్రారంభించడం రెవిన్యూ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. 1983లో మంజూరు చేసి 87లో ప్రారంభించిన తాసిల్దార్ కార్యాలయం అప్పటినుండి మరమ్మత్తులు చేయకుండా కార్యకలాపాలు కొనసాగుతూ వచ్చాయి. ప్రతి ఏడాది వర్షాకాలంలో ఇబ్బందులు పడుతూనే నెట్టు కొచ్చారు. గత పర్యటనలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంలో ఇక్కడ పరిస్థితులను పరిశీలించి మరమ్మత్తులు చేపట్టాలని తహశీల్దార్‌కు ఆదేశించారు. ఎందుకు రూ.4.30 లక్షలు జిల్లా కలెక్టర్ అందజేశారని తహశీల్దార్ ఆనంద్ రావు తెలిపారు. 2018లో అప్పటి మంత్రి అయ్యన్నపాత్రుడు ద్వారా సిఫార్సులు చేసినప్పటికీ కార్యరూపం దాల్చలేదని, మరల ప్రభుత్వం మారి ప్రస్తుత ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్‌ను 2020లో అడిగామని అప్పటికీ మరమ్మతులకు నోచుకోలేదన్నారు. జిల్లా కలెక్టర్ చొరవతో నేడు మరమ్మతులు చేపట్టి పూర్తిగా ఆధునికరించినట్లు తహశీల్దార్ తెలిపారు. పునర్ ప్రారంభంలో ఆర్డిఓ జయరాం, సిబ్బంది పాల్గొన్నారు.

## పాదయాత్రకు బయలుదేరిన తెలుగు తమ్ముళ్ళు అరెస్ట్
### 52మంది ధర్నా చేసిన కార్యకర్తలు అరెస్ట్

బొబ్బిలి:సెప్టెంబర్ 22ప్రభాతవార్త



చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్‌విఎస్‌కెకెరంగా రావు(బేబినాయన)ఆధ్వర్యంలో వివిధరూపాలలో ధర్నాచేసారు. 22న చంద్రబాబునాయుడు సంఫీ భావంగా బొబ్బిలిలో ఉన్న శ్రీవేణుగోపాల స్వామి ఆలయం నుంచి సింహాలం దేవస్థానంకు కాలినడకన వెళ్ళి మొక్కు చెల్లించుకొంటానని ముందుగా తెలియజేసారు. శుక్రవారం కోట నుంచి ఉదయం బయలుదేరి వెళ్ళుటకు సిద్దం కావడంతో డిఎస్పీ టి శ్రీధర్ ఆధ్వర్యంలో సిఐలు నాగేశ్వరరావు , తిరుమలరావు ఎస్సై ప్రసాద్ ఇతర సిబ్బంది కలిసి బేబినాయన దీక్షణు భగ్నంచేసి అడ్డుకొని బలవంతంగా కారులో ఎక్కించి కొని బొబ్బిలి పోలీస్ స్టేషన్‌ల్లో కాకుండా మొరకముడిదాం మండలం బుదరాయి వలస గ్రామం పోలీస్ స్టేషన్‌లో ఉంచించారు. అనంతరం ఉన్న కార్యకర్తలు బొబ్బిలి బస్‌స్టాండ్ కూడలిలో ధర్నాచేసారు. దీనిని పోలీసులు బలవంతంగా 52మంది తెలుగుతమ్ముళ్ళు అరెస్టులు చేసి నిర్బందించారు. ఇలా చేయడం పై రాష్ట్రవ్యాప్తంగా బేబినాయనకు సంఫీ భావం తెలియజేయడం విశేషం ,ఈకార్యక్రమంలో తెంటు లక్ష్మనాయుడు, రాంబర్కిశరత్,ఇతరకార్యకర్తలు అరెస్ట్‌చేసారు.జన సేన పార్టీ రాష్ట్రకార్యక్రమాల కార్యదర్శి పాలూరు బాబు, అతని అనుచరులు, చీపురుపల్లి ఇన్‌చార్జీ కిమిడి నాగార్జున, మాజీ మంత్రి ఆర్‌వి సుజయకృష్ణరాంగారావు విజయనగరం జన సేనపార్టీ నేత గురాన అయ్యాలు తమ సంఘాభావం తెలియజేసారు. ఆటవిక పాలనను ముగించే వరకు అందరు ఒక్కటవ్వాలని పిలుపు నిచ్చారు.

## రేజేరు గ్రామంలో డాక్టర వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం

బాడంగి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



రేజేరు గ్రామంలో డాక్టర వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి కె.శిరీష అధ్యక్షతన వ్యవసాయ సహాయకులు వి.సాయికుమార్ నిర్వహించడం జరిగింది. ప్రతివారం నిర్వహిస్తున్న పొలంబడి తరగతులలో రైతులు నేర్చుకున్న పాఠాలు అనుభవాలు రైతులతో చర్చించారు. ఎరువులు పురుగు మందులు తక్కువ వాడకం వల్ల పంట పరిస్థితిలు ఎలా ఉన్నాయోనని రైతు అనుభవాలు పంచుకున్నారు. అనంతరం పసుపురంగు జిగురు పల్లాలు, లింగాకర్షణ పిరిమోస్‌ట్రాప్స్ పొలంబడి రైతులుకి పంపిణీ చేశారు. ప్రస్తుతం ఉన్న చీడపీడలు యాజమాన్యంపై వ్యవసాయాధికారికి రైతులకి వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం ఈ పంట నమోదు అవశ్యకత తెలిపారు. ఈ పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతు బయోమెట్రిక్ ఒటిపి ద్వారా ఇకెవైసి చేయించుకుని ఈ పంట నమోదు ఫిజికల్ ఎకనాల్జమెంటు రిసిప్ట్ పొందాలని కోరారు. కౌలు రైతులకు రుణ సదుపాయం కల్పించాలని ఎపిజివిబి పినపెంకి బ్రాంచ్ మేనేజర్‌ని కోరడం జరిగింది. అలాగే బ్యాంకు బాటలో భాగగా ఎస్‌బిఐ, ఎపిజివిబి బ్రాంచ్‌లు బాడంగి కూడా సందర్శించి కౌలు రైతులకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు.

## హిందువుల ఆరాధ్య గ్రంథం భగవద్గీత : శ్రీరాధా మనోహరదాస్ స్వామీజీ

శృంగవరపుకోట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



హిందువుల ఆరాధ్యగ్రంథం భగవద్గీతని శ్రీరాధా మనోహరదాస్ స్వామీజీ తెలిపారు. శుక్రవారం మండలంలోని రాజీపేటలో శంబలనగరి ఆలయం (నాన్నగారి ఆశ్రమం)ను తిరుపతి ఇస్కాన్ టెంపుల్ నుంచి వచ్చిన శ్రీరాధామనోహరదాస్ స్వామీజీ (సనాతన దర్మం ప్రచారకర్త') సందర్శించారు. ముందుగా శంబలనగరిలో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన గాయత్రిమాత అమ్మవారి విగ్రహాన్ని స్వామీజీ దర్శించుకున్నారు. అనంతరం శంబలనగిరి ఆలయం నాన్నగారి ఆశ్రమంకు సంబంధించి విశిష్టతలపై ఆశ్రమంలో ఉన్న నాన్నగారి శిష్యులు ద్వారా స్వామీజీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ సనాతన దర్మం కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలని ప్రతీ హిందువు ఇదీ నా దర్మం. ఇది నాదేశం, ఇది నాకర్తవ్యం అనే భావనతో ముందుకు సాగాలని స్వామీజీ తెలిపారు. ప్రతీ ఒక్కరూ రోజుకు ఒక్కసారైనా భగవద్గీతను చదవాలని స్వామిజీ భక్తులకు సూచించారు. హిందువులందరూ ఐక్యతగా ఉండాలని మత మార్పిడిలకు దూరంగా ఉండాలని స్వామీజీ తెలిపారు. సనాతన దర్మాన్ని నిలబెట్టేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాల్లో నావంతు ప్రచారం చేస్తూ కృషి చేస్తున్నానని స్వామీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పలువురు విద్యార్థులు నాన్నగారి శిష్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గురుదేవ చారిటబుల్‌ట్రస్టు 25వ వార్షికోత్సవం

కొత్తవలస, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త




మండంలోని మంగళపాలెం గ్రామంలో శుక్రవారం శ్రీ గురుదేవ చారిటబుల్‌ట్రస్టు 25వ వార్షికోత్సవం సందర్భంగా విజయనగరం జిల్లా ఎస్.పి శ్రీ దీపికాపాటిల్ ట్రస్టు, హాస్పిటల్‌ను సందర్శించడం జరిగింది. ట్రస్టు చేస్తున్న సేవలకు ట్రస్టు చైర్మన్ శ్రీ రాపర్తి జగదీష్ కుమార్‌ని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగదీష్‌బాబు జీవితంను సామాజిక సేవకు అంకితం చేశారన్నారు. కార్యక్రమంలో యాభై మంది దివ్యాంగులకు ఉచిత కృత్రిమ కాళ్ల చేతులు వీల్‌చైర్స్, సంక కర్రలు, బ్లెయిండ్ స్టిక్స్, చెవుడు మిషన్‌లు, రేషన్, ఐదు గ్రామా భజన మండలి సభ్యులకు ఐడి కార్ట్స్, ఆడవాళ్లకి, మగవాళ్లకి బట్టలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌కుమార్, వైస్ చైర్మన వి.ఫనీంద్ర, డాక్టర సుజాత, డాక్టర్ రాఘవేంద్ర, ట్రస్టు, కొత్తవలస పోలీసులు పాల్గొన్నారు.

## అక్రమ గంజాయి నాటుసారా రవాణాపై గట్టి నిఘా

శృంగవరపుకోట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



అక్రమ గంజాయి రవాణాపై గట్టి నిఘా ఎస్‌ఈబి సూపరింటెండెంట్ శైలజారాణి ఎస్.కోట అక్రమ గంజాయి నాటుసారా రవాణాపై గట్టి నిఘా ఉంచామని జిల్లా ఎస్‌ఈబి సూపరింటెండెంట్ శైలజారాణి ఆధ్వర్యంలో గతంలో ఎక్సైజ్ కేసులో పట్టుబడిన మోటారు సైకిల్‌కు సంబందించి వేలం పాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో ఒకరు 4,897 రూపాయలకు మోటారు సైకిల్‌ను దక్కించుకున్నారని ఎస్.కోట ఎస్‌ఈబి సి.ఐ ఎస్ దర్మారావు తెలిపారు. అలాగే తంలో అక్రమ మద్యం రవాణాకు సంబందించి పలు కేసులో సీజ్ చేసిన 41 మద్యం సీసాలను ద్వంసం చేశామని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ ఎస్.రమ్యశ్రీ ఎస్‌ఈబి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరిడిలో జగనన్న ఆరోగ్య సురక్షిత కార్యక్రమం

గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని ఇరిడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్షిత కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా ప్రత్యక అధికారి జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్యాం పాల్గొని ఇంటింట సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శ్యామ్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాటిన వ్యక్తులకు బీపి, సుగర్, రక్తశాతం, మూత్ర పరీక్షలు, డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. రెండవ దపా సర్వేలో వైద్య సిబ్బంది వాలంటీర్లు కలిసి ఇంటింట సర్వే చేస్తారని ఆయన తెలిపారు. ఈ సర్వేలో పై వ్యాధులు గుర్తించిన వారికి మెరుగైన వైద్య ం అందజేస్తామన్నారు. వచ్చే నెల అక్టోబర్ 5వ తేదీన ఇరిడిలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డిఎంవో తెలిపారు. ఈ సర్వేలో ఆయన వెంట వైద్య సిబ్బంది వాలంటీర్లు ఉన్నారు.

## సమస్యలపై అంగన్వాడీలు ఛలో విజయవాడ

సాలూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు ఛలో విజయవాడ సమ్మె నోటీసును శుక్రవారం ఉదయం అద్యక్షురాలు బలగ రాధ ఆధ్వర్యంలో అంగన్వాఈ కార్యకర్తలు ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు సిడిపిఒ బి.సత్యవతికి అందజేశారు. రాధ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ మినీ వర్కర్స్ హెల్పర్లు కనీస వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని చర్చించాలని కోరారు. అలాగే ఎస్‌ఆర్ఎస్ ఇంకా వివిధ రకాలైన యాప్‌లను రద్దు చేసి ఒక యాప్ ద్వారా విధులు నిర్వహించేటట్టు మార్పు చేయాలన్నారు. ఇంతేకాకుండా వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ మెనూ చార్జీలు పెంచాలని గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని టిఏ బిల్లులు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని పలు సమస్యలు తెలిపారు. సెక్టార్ లీడర్ శ్యామల, హెల్పర్స్ లీడర్లు అరుణ, జ్యోతిలక్ష్మి, గౌరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

గరుగుబిల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



మండలపరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించనున్నామని మండల పరిషత్ అభివృద్ధి అదికారిణి జి.పైడితలిల తెలిపారు. ఈ మేరకు మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ సమావేశంనకు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిచర్ల బాపూజీ నాయుడు హాజరుకానున్నారని పేర్కొన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంకు మండల పరిధిలోని ఆయా శాఖాధికారులు విధిగా హాజరు కావాలని ఇప్పటికే తెలియజేయడం జరిగిందన్నారు. గత సమావేశంలో పలువురు సభ్యులు తెలియజేసిన సమస్యలు పరిష్కారానికి సంబందించి ఈ సమావేశంలో ఆయాశాఖల అధికారులు తెలియజేయాల్సి ఉందని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు విధిగా హాజరు కావాలని ఎంపిడిఓ పైడి తల్లి కోరారు.

## భారీగా అన్నసమారాధన కార్యక్రమం

గరుగుబిల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలో విమరుపెంట గ్రామంలో శుక్రవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రదాన వీదిలో వినాయకచవితి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారవు, స్థానిక సర్పంచ్ ఉరిటి నిర్మల ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. మరుపెంట గ్రామంలో ఎంపిపి రామారావు సర్పంచ్ నిర్మల ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. అదేవిధంగా వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వినాయకచవితి ఉత్సవాలు సందర్భంగా నిమజ్జనం ముందు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

## ధాన్యం రవాణా వాహనాలకు జీపీఎస్ తప్పనిసరి

పార్వతీపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



ప్రభుత్వం సేకరించిన ధాన్యం రవాణా చేసే వాహనాలకు జీపీఎస్ తప్పనిసరని జాయింట్ కలెక్టర ఆర్.గోవిందరావు అన్నారు. ధాన్యం చేయుటకు సంబందిత రవాణా యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ 2023-24 సీజన్‌కు సంబంధించి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం ఆవుతున్న తరుణంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైతు కళ్లం నుంచి ప్రభుత్వం నిర్దేశించిన ప్రదేశం నుంచి యాదృచ్ఛికంగా ఎంపిక చేసిన మిల్లుకు వెంటనే తరలించడం జరుగుతుందని ఆయన చెప్పారు. దీనికి సొంత వాహనాలు కలిగిన యాజమానులు రైతులు తమ వాహనాలను వినియోగించవచ్చని ఆ వాహనాలకు వాటి యజమానులే సొంతంగా జిపిఎఫ్ పరికరాలను అమర్చుకోవాలని ఆయన స్పష్టం చేశారు. జీపీఎఫ్ ఉన్న వాహనదారులు మాత్రమే ధాన్యం రవాణాలో పాల్గొనుటకు అర్హత పొందుతారని ఆయన పేర్కొన్నారు. జీపీఎస్ లేని వాహనాలకు బిల్లులు చెల్లింపులు కూడా జరగదని ఆయన స్పష్టం చేశారు. వాహన యజమానులు తమ వాహన వివరాలను జిల్లా పౌరసరఫరాల మేనేర్ కార్యాలయంలో సమర్పించి, వాహన వివరాలను అక్టోంబర్ 15వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన కోరారు .అటువంటి వాహనాలను పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి రైతు భరోసా కేంద్రాన్ని దాన్యం కొనుగోలు కేంద్రగా గుర్తించి, ప్రభుత్వం ద్వారా దాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. దాన్యం సేకరణకు ప్రదానంగా అవసరమగు గోనె సంచలు సిద్దం చేస్తున్నామని, కొనుగోలు కేంద్రాల్లో సిబ్బందిని నియమించినటకు నోటిఫికేషన జారీ చేశామని, త్వరలో నియామకం పూర్తి చేస్తామన్నారు. ఎక్కడా ఎటువంటి లోపాలు తలెత్తకుండా సహకరించాలని ఆయన పేర్కొన్నారు. పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.దేవుళ్ళ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది మూడు నుంచి 3.50లక్షల మెట్రిక్ ట్రన్నుల దాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. రవాణా అసోసియేషన్ అధ్యఓడుడు రమణ మాట్లాడుతూ గ్రామాల మద్య దూరం పక్కాగా లెక్కించాలని, చెల్లింపులు వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేవంలో జిల్లా రవాణాధికారి సి.మల్లికార్జునరెడ్డి, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారి ప్రచార రథం ప్రారంభం

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు, విజయనగరం ప్రజల ఆరాధ్యదైవం పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి ప్రచార రథాన్ని దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి కె.ఎల్.సుధారాణి ప్రారంభించారు. ఈ ఏడాది అమ్మవారి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, దీనిలో భాగంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో అమ్మవారి సిరిమానోత్సవం గురించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఉత్తరాంధ్రలోని ప్రధాన ఆలయాల్లో సిరిమానోత్సవానికి సంబంధించి వాల్ పోస్టర్లను విడుదల చేయడంతో పాటు భక్తులందరికీ తెలిసేలా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. అమ్మవారి సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు మాట్లాడుతూ అమ్మవారి సిరిమానోత్సవాలు అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15వ తేదీవరకు జరుగుతాయని చెప్పారు. దీనిలో భాగంగా అక్టోబర్ 30న అమ్మవారి తొలేళ్ల ఉత్సవం, 31న సిరిమానోత్సవం జరుగుతుందన్నారు. అమ్మవారి సిరిమానోత్సవాన్ని తిలకించేందుకు రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా, మిగతా రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల ఏడుకొండలు రమేష్, మణికంఠ, వేదపండితులు రాజేష్, శివప్రసాద్‌తో పాటు పాలక మండలి సభ్యులు, ప్రచార రథసారథి ఆర్.ఎస్.పాత్రో తదితరులు పాల్గొన్నారు.

## ప్యాలెస్ రోడ్డులో అన్న సమారాధన

కురుపాం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



అన్న సమారాధన కార్యక్రమం మండల కేంద్రంలోని ప్యాలెస్ వీధిలో శుక్రవారం ని ర్వహించారు. వినాయచవితి ఉత్సవాల్లో భాగంగా అన్న సమారాధన కార్యక్రమంను కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వచ్చిన ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్


మక్కువ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



మండలలోని ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 97 ఆర్జీలు అందాయి. జిల్లా కలెక్టర నేతృత్వంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం శుక్రవారం మక్కువ మండలంలో జరిగింది. జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించారు. మండల కేంద్రంలో ఉన్న బయరుసాగరం ఆక్రమణలకు గురైందని మావుడి ప్రసాద్ నాయుడు ఆర్డీవోకు వినతి అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ ఇపిడిసిఎల్ సంబంధిత సమస్యలపై ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నార. మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందుతున్న వినతులు పట్ల శ్రద్ద వహించి, తక్షణ పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. అందుతున్న ఆర్జీలకు పక్కాగా పరిష్కారం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా అధికారులు మండల అధికారులు పాల్గొన్నారు.

## ఫొటో యాజమాన్యం తీరు మారకుంటే ప్రతిఘటన తప్పదు
### మక్కు ఎన్ఎంయు జిల్లా అధ్యక్షుడు రాఫెల్ హెచ్చరిక

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



విజయనగరం ఆర్టీసీ డిపోకు సంబంధించి ఇటీవల కాలంలో యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని దీనివల్ల ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆర్టీసీ ఎన్ఎంయు జిల్లా అధ్యక్షుడు పి.జి.రాఫెల్ అన్నారు. యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలను నిరసిస్తూ ఎన్ఎంయు ఆధ్వర్యంలో విజయనగరం గ్యారేజీ గేటు ఎదుట శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాఫెల్ మాట్లాడుతూ విజయనగరం నుంచి విశాఖపట్నానికి సిటీ సర్వీసుగా బస్సును ప్రారంభించారని, అయితే రూటు సర్వేగాని, 1963 రెగ్యులేషన్‌ను అనుసరించిగాని నిబంధనలు పాటించకుండా 29 స్టేజీలతో, 15 రిక్వెస్ట్ స్టాప్‌లతో ఏ మాత్రం డ్యూటీ చేయడానికి అనుకూలంగా లేని సర్వీసు ప్రారంభించారని ఆయన తెలిపారు. దీనిని తన యూనియన్ త్రీవంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. అలాగే ఏ నెలకు సంబంధించి సిక్ చేసిన వారికి ఆ నెలలో జీతం ఇచ్చేలా చేయాలని లీవ్ సదుపాయం కల్పించాలని అసిస్టెంట్ మేనేజర్ కార్మికుల పట్ల అనుచిత ప్రవర్తనను విడనాడాలని, 281చార్ట్ వద్ద యూనియన్ పక్షపాతి దోరణిని విడనాడాలని, బస్సుల కండీషన్ మెరుగు పరచాలని, ఆధారం లేని కంప్లైంట్‌ల్లో కూడా పనిష్మెంట్ ఇవ్వడాన్ని నిరోధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిపో అధ్యక్షుడు బి.రామారావు, డిపో కార్యదర్శి డి.చంద్రమౌళి, కోశాధికారి జి.వి.ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## పదోతరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి

దత్తిరాజేరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని దత్తిరాజేరు జిల్లా పరిషత్ హైస్కూల్లో పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బి.ఉపేంద్రకు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు జివిఎఫ్ పవన్ కుమార్ ఉషాభాల సహకారంతో ట్రస్టు ప్రతినిధి గొర్లె ఈశ్వర్ చేతుల మీదుగా ఉపేంద్రకు పది వేల రూపాయలు చెక్కును శుక్రవారం అందజేశారు. 2015లో స్థాపించిన ఈ సంస్థ ఇప్పటికి 155 మంది టాపర్ విద్యార్థులకు నగదును అందజేశామన్నారు. 30 పాఠశాల సంస్థలకు టాపర్ విద్యార్థులకు ఈ సంస్థ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రోత్సహం అందించడమే మా సంస్థ లక్ష్యమన్నారు. అలాగే వచ్చే ఏడాది కూడా ఎక్కువ మార్కులు సాధించే విద్యార్థులకు కూడా నగదు బహుమతులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి బి.అప్పలనాయుడు, ప్రదానోపాధ్యాయులు రామునాయుడు, శ్రీరాం, వైసిపి నాయకులు మజ్జి అప్పలనాయుడు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టును అడ్డుకుందాం

కురుపాం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశంపార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా హరిజన విభాగం ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి సమక్షంలో రిలే నిరాహారదీక్ష శుక్రవారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్, అర్థపు మహేష్, కిమిడి సుందరరావు, వెంకటరమణ, గవరయ్య, గంగయ్య, ప్రశాంత్, అప్పారావు, పోల్ ఆనంద్, రమేష్, సుందరరావు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## కిమిడి నాగార్జునను పోలీసులు అదుపులోకి

గరివిడి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జుననను పోలీసులు అదుపులోకి తీసుకోవడం వల్ల చీపురుపల్లి జనసేన నాయకుడు విసినిగిరి శ్రీనివాసరావు ఖండించారు. ఈ మేరకు ఆయన తన సంఫీభావం తెలిపారు. జనసేన ప్రతినిధులు ఈయన వెంట ఉన్నారు. కాగా శుక్రవారం ఉదయం గుడికి వెళుతున్నట్లు నాగార్జున చెప్పినప్పటికీ బొబ్బిలి నియోజకవర్గ దేశం నాయకులు బేబీనాయన పాదయాత్రలో పాల్గొనున్నారని పోలీసులు సమాచారం అందడంతో అరెస్టు చేశారు. నాగార్జున అరెస్టు జనసేన, టీడీపీ నాయకులు తప్పుబట్టారు.

## అక్టోబర్ 28,29,30 తేదీల్లో ఆనందోబ్రహ్మ ఉత్సవాలు


విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



పెరిమిడ్ స్పిరి చ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలో అక్టోబర్ 28,29,30 తేదీల్లో మూడు రోజులపాటు జరిగే ఆనందోబ్రహ్మఉత్స వాలను, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను విజయ వంతం చేయాలని ఆనందోబ్రహ్మ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వి.ఎస్.గోపాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక జి.ఎస్.ఆర్ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయనగరం పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సంగీతం, ధ్యానం, కూచిపూడి నృత్యాలు, అన్నమాచార్య కీర్తనలు, పాశ్చాత్య నృత్యాలు, ప్రముఖ సినీ కళాకారులతో సినీ సంగీత విభావరి, జబర్దస్త్ కామిడీ, మిమిక్రి, అతిథి సందేశాలు ఈ కార్యక్రమంలో ఉంటాయన్నారు. ప్రతీరోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి పది గంటలవరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. పట్టణంలోని ఎల్ఐసి బిల్డింగ్ సమీపంలో పెద్ద చెరువు గట్టు వద్ద ఉన్న మాన్సాస్ మైదానంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఉత్తరాంధ్ర వాసులంతా ఈ కార్యక్రమాలకు విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పిరిమిడ్ సొసైటీ జిల్లా అద్యక్షుడు జి.రామారావు, కార్యక్రమ సీఈఓ తులసి, కనకమహలక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## చివరికి న్యాయమే గెలుస్తుంది...

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



న్యాయస్థానంలో చివరికి న్యాయమే గెలుస్తుందని, మూడుసార్లు సీఎంగా పని చేసి, మచ్చలేని నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించు కున్న చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. చంద్రబాబుపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కక్షసాధింపు చర్యలకు నిరసనగా శుక్రవారం సింహచలంలోని శ్రీవరహ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా చంద్రబాబునాయుడుపై రాష్ట్ర ప్రభుత్వం మోపిన అభియోగాలు తొలగిపోవాలని సింహాద్రప్పన్నను ఆమె కోరారు.గీత మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఎటువంటి అవినీతి చేయని ఒక విజన్ కలిగిన నాయకుడుగా ఎదగారని అలాంటి నాయకుడికే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు ఎలా ఉంటుందని ఆమె అన్నారు. ఏదిఏమైన చివరికి న్యాయమే గెలుస్తుందని చంద్రబాబునాయుడు కడిగిన ముత్యం వలె తిరిగి వస్తారనే ఆశాభావాన్ని గీత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సతివాడ చెరువు సుందరీకరణకు నిధులివ్వండి
### కలెక్టర్‌ను కోరిన సర్పంచ్ శ్రీనివాసరావు

నెల్లిమర్ల, సెప్టెంబరు 22 ప్రభాతవార్త

మండలంలోని సతివాడ గ్రామ కూడలిలో రోడ్డుకు అనుకుని ఉన్న చెరువు సుందరీకరణ చేసేందుకు, మొక్కలు నాటి ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు కోరారు.ఈ మేరకు ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి వినతి పత్రాన్ని అం దించినట్లు శ్రీని వాసరావు తెలిపారు.

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు అథారిటీ (SEIAA), విజయనగరం జిల్లా, మెరకముడిదాం మండలం, కొండలావేరు గ్రామంలోని సర్వే నెం.1లోని కోస్టల్ మినరల్స్ వారికి ప్రతిపాదిత క్వార్ట్ జైట్ క్వారీకి పర్యావరణ అనుమతులు తేదీ. 19.09.2023 న మంజూరు చేసినది. సదరు అనుమతుల ఈ.సి ఐ.డి నెం. EC23B001AP130972 ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ వెబ్‌సైట్ "environmentclearance.nic.in" లో అందుబాటులో ఉంది.

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు అథారిటీ (SEIAA), విజయనగరం జిల్లా, మెరకముడిదాం మండలం, కొండలావేరు గ్రామంలోని సర్వే నెం.1లోని శ్రీ. రుద్రరాజు సత్యనారాయణ రాజు గారి ప్రతిపాదిత క్వార్ట్ జైట్ క్వారీకి పర్యావరణ అనుమతులు తేదీ. 19.09.2023 న మంజూరు చేసినది. సదరు అనుమతుల ఈ.సి ఐ.డి నెం. EC23B001AP158301 ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ వెబ్‌సైట్ "environmentclearance.nic.in" లో అందుబాటులో ఉంది.



పిల్లలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసే గణేశ్ చతుర్థి వేడుకలు జరుగుతున్నాయి. రోజూ తీరిక లేకుండా గడిపేసే వారిని ఈ తొమ్మిది రోజులూ ఈ కార్యక్రమాల్లో పాలు

# నవరాత్రుల్లో పిల్లలు చలాకీగా..

పంచుకునేలా చేయడం వల్ల కొత్త విషయాలెన్నో తెలుసుకోగలరు. సామాజిక చొరవా అలవడుతుంది అదెలాగంటే..

❖ఇంట్లో మీరు వినాయకుడి ప్రతిమను కొనేటప్పుడూ, లేదా తయారు చేసేటప్పుడు పిల్లల అభిప్రాయాలకు విలువ ఇవ్వండి. గణేశ మండపం అలంకరణలోనూ పాలు పంచుకోనివ్వండి. వీలైతే వారినే నిచ్చనట్లుగా తీర్చిదిద్దమనండి. ఇది వారిలో సృజనాత్మకతనూ, బాధ్యతలనీ అలవాటు చేస్తుంది.

❖ మీ అపార్ట్‌మెంట్‌లోనో, కమ్యూనిటీలోనో నవరాత్రుల వేడుకను ఘనంగా చేస్తున్నారా? అయితే, అంతా పూర్తయ్యాక పిల్లలకు చిన్న చిన్న గణపయ్య కథలు చెప్పండి. అందులోని నీతిని వివరించండి. వీలైతే వారూ చెప్పేలా ప్రోత్సహించండి. చివరి రోజు వీటి నుంచి ప్రశ్నలు అడుగుతామని చెప్పండి. సమాధానాలు చెప్పివారికి చిన్నచిన్న కానుకలు ఇవ్వండి. ఇలా చేయడం వల్ల వారి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. పబ్లిక్ స్పీకింగ్ అలవడుతుంది.

❖ చిన్న పిల్లలు కదా వాళ్లేం చేస్తారు అనుకోవద్దు. తోటివారితో కలిసి వచ్చిన వారికి ప్రసాదాలు పంచడం, నీళ్లు పోసివ్వడం, ఇంటింటికి వెళ్లి పెద్దల్ని పూజ సమయానికి పిలుచుకురావడం వంటి పనులు చేయమని ప్రోత్సహించండి. దీనివల్ల బయట ఏం జరుగుతుందో, నలుగురితోనూ ఎలా ఉండాలో వంటివన్నీ తెలుసుకోగలుగుతారు.

❖ పండగల నుంచి మంచిని నేర్చుకోవాలి. నైతిక విలువల్ని అలవరుచుకోవాలి. అందుకే, వాటిని ఈ పిల్లల ఒంటపట్టించుకునేలా ఈ తొమ్మిది రోజుల్లో ఓ రోజుని సేవాకార్యక్రాలకు నిధులు పాత దుస్తులు, వస్తువులు వంటివి సేకరించేందుకు కేటాయించుకోండి. అన్నదాని చేయనివ్వండి దీనివల్ల సేవాగుణం అలవడుతుంది. ఇతరులు కష్టాలు అర్థమవుతాయి.

❖ ఆటలంటే ఇష్టపడని పిల్లలెవరుంటారు. అందుకే, ఈ సమయాన్ని చిన్నారులకు మంచి స్నేహబంధాన్ని అలవరిచే ఆటలకు ప్రాధాన్యం ఇవ్వండి. ఆ స్నేహాలు వారిలో బిడియాన్నీ, భయాల్నీ, దూరం చేస్తాయి. పండగను సంతోషంగా గడిపే ఉత్సాహాన్నిస్తాయి. ❑

# విద్యార్థులకు జీవిత కర్తవ్యాన్ని బోధిస్తూ..

**అమ్మలా పొదువుకుని అక్షరాలు దిద్దిస్తారామె. పాఠాలను కథలా చెప్పి ఊకొట్టిస్తారు. పేద పిల్లల ఆర్థిక స్థితిని అర్థం చేసుకుని.. వారి చదువులకు ఊతమిస్తున్నారు. క్రమశిక్షణ అలవరుస్తూ విద్యార్థులకు జీవిత కర్తవ్యాన్ని బోధిస్తున్నారు. అందుకే ఈ పంతులమ్మ అందరికీ ఆదర్శమయ్యారు. తాజాగా జాతీయ ఉత్తమ ఉపాధ్యా యురాలిగా ఎంపికయ్యారు. ఆమే మంచిర్యాల జిల్లా రెబ్బనపల్లి మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నూగూరి అర్చన.**

కేవలం పాఠాలు చెప్పి పనైపోయిందనుకునేవారే కాదు. పాఠశాల అభివృద్ధికి, పిల్లల భవిష్యత్తుకి బంగారు బాటలు వేసేందుకు నిరంతరం తపించే కొందరు టీచర్లూ ఉంటారు. వారిలో అర్చన కూడా ఒకరు. ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక .. అన్న కాళోజీ మాటలు నాకెంతో స్ఫూర్తి అనే ఆమె.. పిల్లలకు పాఠాలు చెప్పడంతోనే నా పని పూర్తయ్యింది అనుకోను. వారి అనుమానలను గమనించుకుంటా, వ్యవహారశైలిపై కూడా ఓ కన్ను వేస్తా. క్రమశిక్షణ అలవరుచుకునేలా దగ్గరుండి అడుగులు వేయిస్తా అని చెబుతారు. అందుకేనేమో, పదేళ్ల కిందట రెబ్బనపల్లి మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా అర్చన బాధ్యతలు తీసుకునే సమయానికి 34 మందిగా ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 270కి చేరుకుంది. ఈ స్థాయికి చేరడానికి ఎన్నో ఆటంకాలను ఎదుర్కొన్నారామె. సరిపడా వసతులు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో దాతల సహకారం కోరారు. ఎన్‌ఆర్‌ఐ రాజేంద్రప్రసాద్‌తో పాటు మరికొంతమంది సహకారంతో అవసరమైన బెంచీలు, కంప్యూటర్లూ, రక్షిత మంచినీరు, గ్రంథాలయం వంటివి ఏర్పాటు చేశారు. విద్యార్థులున్నా ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. దాంతో నలుగురు విద్యా వాలంటీర్లను నియమించారు. వారిలో ఇద్దరికి గ్రామస్థులు జీతమిస్తుంటే, మరో ఇద్దరికి ఆమె సొంత డబ్బులను ఇస్తూ పాఠాలు చెప్పిస్తున్నారు. దీంతో ఈ బడి ఓ గాడిన పడింది. ప్రస్తుతం ఇక్కడికి చుట్టు పక్కల ఉన్న ఎనిమిది గ్రామాలకు చెందిన చిన్నారులు వచ్చి చదువుకోగలుగుతున్నారు. కొవిడ్ సమయంలో పిల్లలు బడికి రాలేక చదువుల్లో వెనకబడతారని.. రెండు మూడు రోజులకు ఆయా ఊళ్లకు వెళ్లి స్టడీ మెటీరియల్ ఇచ్చి వచ్చేవారు. పల్లెకో వాలంటీర్‌ని నియమించి పాఠాలు బోధించేవారు. ఇవన్నీ పిల్లల్లో పురోగతికి కారణమయ్యాయి.





**వినూత్నంగా....** సాధారణ బోధనకు భిన్నంగా పిల్లలు ఎప్పటికీ పాఠాలను మరిచిపోకుండా వీడియోలు, చిత్రాలూ, ప్రజెంటేషన్ల ద్వారా బోధిస్తూ వారికి ఆసక్తిని పెంచుతారు. కథల రూపంలో కొత్త విషయాలెన్నో నేర్పిస్తారు. క్షేత్ర పర్యటనలు, ప్రయోగాలతో. విద్యార్థుల్లో ఉత్సుకతను పెంచుతున్నారు. ఇప్పటికే ఈ సేవలను గుర్తించి జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా పురస్కారాన్ని అందుకున్న అర్చన తాజాగా జాతీయ స్థాయిలోనూ గుర్తింపు పొందారు. మా గురువు పర్వతి సత్యనారాయణ స్ఫూర్తితో ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టా. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది. మరెంతో మంది విద్యార్థులకు దారి చూపే ప్రోత్సాహాన్నిచ్చింది అంటారామె. ❑

# మెడలో ముత్యాల గణపతి

విజయాలను ఇచ్చే గణేశుడి ప్రతిమను సెంటిమెంట్‌గా భావించేవారంతా ఇప్పుడు ఆ రూపుని ఆభరణాల్లో చేర్చుకుని ఆరాధిస్తున్నారు. ముత్యాలు, పచ్చలు, పగడాలు, బంగారు పూసలు.. ఒకటేమిటి ఏ నగలోనైనా ఇట్టే ఒదిగిపోతోంది. వీటిని ధరించిన వారిఅందాన్ని రెట్టింపు చేస్తోంది. అలాంటి డిజైన్లే ఇవన్నీ..















# ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో ఆకలి- 2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**హోమియో చికిత్స:**

**కాల్కేరియాఫాస్:** తిగిన పాలు కక్కడం, రక్తహీనత, కృశించిపోయి చిరాకుతో కాళ్ళు, చేతులు లాగుతుండే పిల్లలకిది మంచి మందు.

**ఆర్స్ ఆల్బ్ :** కాలి ఉండదు. నీరసం, దాహం ఎక్కువ, తిన్నది జీర్ణం కాక విరేచనంలో వెళ్ళిపోతుంది. బలవంతంగా పెడితే వాంతి అవుతుంది. ఆహారం సహించదు. ఆహారం పేరు చెబితేనే వికారం అవుతుంది.

**కాల్కేరియా కార్బ్:** పిల్లలు బొద్దుగా ఉన్నా ఆకలి సరిగా ఉండదు. పాలు జీర్ణం కాక వాంతి చేసుకుంటారు. చల్లటి ఆహారం, ఐస్‌క్రీమ్స్ ఇష్టం. తింటే కడుపునొప్పి, జలుబు, టాన్సిల్స్ వాపు, మలబద్ధకం వస్తుంది.

**పల్సటిల్లా :** జింక్‌ఫుడ్, నూనె పదార్థాలు, ఐస్‌క్రీమ్స్, బిర్యానీలు తింటే జీర్ణం గాక విరేచనాలు కావడం, అజార్తి చేయడం ఆకలి లేకపోవడం ఉంటుంది. నాలుక మీద మందం ఉంటుంది.

**బైరాటాకార్బ్:** తిన్న తర్వాత పొట్ట ముందుకు పొడుచుకొని వచ్చినట్లుండి నడి విరుచుకొని నడుస్తారు. తరుచు జలుబు, గొంతు నొప్పి, జలుబు, గ్రంధులవాపుతో కోలుకోకుండా సరిగా తినక చిక్కిపోతుంటే ఈ మందు వాడుకోవచ్చు.

**కేమోమిల్లా :** కోపం, చిరాకు ఏమిచ్చినా తినరు. ఊరికే ఏడుస్తుంటారు. దంతాలు వచ్చే సమయంలో ఆకలి ఉండక విరేచనాలవుతాయి. పొట్ట ఉబ్బరం, నరాల బలహీనత ఉండి వ్యాధి చిన్నరైనా నీరసించిపోతారు.

**లైకోపొడియా :** కొంచెం తినగానే పొట్ట నిండినట్లుంటుంది. చిప్స్ జింక్‌ఫుడ్, తీపి పదార్థాలు తింటే గ్యాస్ ట్రబుల్, మలబద్ధకం ఉంటుంది. పిల్లలు సన్నగా ఉండి నీరసంగా ఉంటారు. లివర్ ప్రాబ్లమ్స్ వల్ల అజీర్తి, ఆకలి ఉండక కుషించిపోయి ఉంటారు.

**ఆంటి వెరానియం క్రూడమ్:** దీర్ఘ వ్యాధుల వల్ల ఆకలి ఉండదు జీర్ణశక్తి తక్కువ. నాలుక మీద తెల్లటి పూత, త్రేన్పు లుంటాయి. తిన్న తర్వాత బాధలు ఎక్కువవుతాయి. పులుపు ఇష్టం నీరసంగా దోకులు, విరేచనాలతో బాదపడే మొండి తనం ఉన్న పిల్లలకిది మంచి మందు.



ఇవేగాక లక్షణాల్ని బట్టి, ఆల్‌పాల్‌ఫా , సల్ఫర్, ఆర్జెంటం నైట్రికం, నేట్రంమూర్, సోరినం, సైలీగియా మందుల్ని వాడుకోవచ్చు. ❑

# కంటి ఒత్తిడికి దూరంగా..

ఈ రోజుల్లో మహిళలకు మల్టీటాస్కింగ్ తప్పడం లేదు. పిని ఒత్తిడి, టివిలు, ఫోనులను ఎక్కువగా చూడటం, ఉద్యోగం చేసేవారైతే కంప్యూటర్ స్క్రీన్‌ల ముందు గంటల తరబడి కూర్చోవటం వల్ల నేత్ర సంబంధిత సమస్యలు పెరిగిపోతున్నాయి. తలనొప్పి, నీరు కారటం, ఎర్రబడటం, పొడిబారడం వంటి ఇబ్బందులు తలెత్తుతుంటాయి. ఇలాంటి పరిస్థితిని అధిగమించడానికి ఈ చిట్కాలు పాటించి చూడండి..



**మర్దనా:** చేతులను బాగా శుభ్రం చేసుకొని, రెండు వేళ్లతో నెమ్మదిగా మర్దన చేసుకోవాలి. ఇది కళ్లకు రక్తప్రసరణను అందించడమే కాదు, కండరాలకు సాంత్వన కలిగిస్తుంది.

**చల్లటి నీళ్లతో :** కళ్ళు బాగా ఒత్తిడికి గురైనప్పుడు చల్లటి నీటితో కడిగి చూడండి. రక్త ప్రసరణ మెరుగై, తక్షణ ఉపశమనం కూడా లభిస్తుంది. కళ్ల కింద వాపుని తగ్గించడానికి ఐస్‌ముక్కలు చక్కగా ఉపయోగపడతాయి.

**రెప్పలకు వ్యాయామం :** సాధారణంగా నిమిషానికి 20సార్లు కళ్ల మూసి తెరవాలి. కానీ, కంప్యూటర్ ముందు పని చేసేటప్పుడు, ఇంట్లో టివి చూస్తున్నప్పుడూ కేవలం 7 సార్లు మాత్రమే రెప్పలను మూస్తుంటామంటున్నాయి అధ్యనాలు. తేమని కోల్పోకుండా ఉండాలన్నా, కళ్ల పొడిబారకూడదన్నా.. ప్రతి ఐదు సెకన్లకు ఒకసారి రెప్పలను ఆడిస్తూ కసరత్తు చేస్తే సరి.

**విశ్రాంతి ...** ఇంట్లో, ఆఫీసులో రోజంతా పనులు చేసేసరికే సమయం సరిపోతుంది. ఆరేడు గంటల నిద్ర సమయం దొరకడం లేదంటారు చాలామంది. ఇతర పనుల ప్రణాళికతో పాటు నిద్రకూ కచ్చితమైన సమయం ఉండాల్సిందే. అప్పుడే కళ్లకు విశ్రాంతి దొరుకుతుంది. ఇక, నయనాలు ఆరోగ్యంగా ఉండాలంటే క్యారెట్, గుడ్లు, చేపలు, బాదం, ఆకుకూరల్ని తరచూ తీసుకోవాలి. ❑

# గుడ్డుతో బాదం బర్ఫీ



**కావలసినవి :** గుడ్లు–7, పంచదార, కోవా–250 గ్రాముల చొప్పున, ఏలకుల పొడి, కుంకుమ పువ్వు, బటర్–4 టేబుల్ స్పూన్లు (కరిగించాలి), బాదం–40పై (మిక్సీలో పొడి చేసుకోవాలి), నెయ్యి–కొద్దిగా


**తయారీ విధానమిలా:** ముందుగా గుడ్లను మిక్సీలో పగలగొట్టి వేసుకుని.. బాగా మిక్సీ పట్టుకోవాలి. అందులో పంచదార, కోవా, ఏలకుల పొడి, కుంకుమ పువ్వు, కరిగించిన బటర్, బాదం పొడి అన్నీ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బాగా మిక్సీ పట్టుకోవాలి. అనంతరం బౌల్ తీసుకుని.. దాని అడుగున బాగా నెయ్యి రాసి.. గుడ్లు–పంచదార మిశ్రమం వేసుకుని.. ఓవెన్‌లో పెట్టుకోవాలి, సుమారు 170 డిగ్రీల సెల్సియస్‌లో 45 నిమిషాల పాటు బేక్ చేసుకోవాలి. నచ్చిన షేప్‌లో కట్ చేసుకుని మీ అభిరుచిని బట్టి డ్రై ఫ్రైట్స్‌తో గార్నిష్ చేసుకుని సర్వ్ చేసుకుంటే సరిపోతుంది. ❑

# తిరుమల శ్రీవారి వైభవం!

ఆధ్యాత్మికం



సకల కోటి భక్త జనావళికి తిరుమల తిరుపతి శ్రీవారి ఆలయదర్శనం మహా పుణ్యప్రదం. ఏడు కొండలలోనెలొకని వున్న పరమ పవిత్ర ఆలయం తిరుపతి తిరుమల శ్రీవారి ఆలయం. అందరికీ నిత్యం కనిపించే బంగారు గోపురం ఒక అపురూపం ఏడు కొండల స్వామి వారి దర్శనం ఒక మహాభాగ్యంగా ప్రతీ ఒక్కరూ భావించాలి. సప్తగిరి వాసుని లీలలు మరుపురానివి. తిరుపతి తిరుమల పవిత్ర క్షేత్రం ప్రపంచ స్థాయిలో గొప్ప పుణ్యక్షేత్రం. ఈ ఆలయానికి ప్రతి నిత్యం అనేకమంది భక్తులు దర్శించుకోవడానికి విశేషంగా విచ్చేస్తారు. నిత్య కళ్యాణం పచ్చ తోరణంగా విలసిల్లే తిరుపతి తిరుమల శ్రీవారి ఆలయం మహావైభవం వర్ణింపశక్యం కానిది. ప్రతి రోజూ మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంట వరకూ ఎస్విబిసి ఛానెల్ కళ్యాణోత్సవం అందరూ తిలకించడం పుణ్య ప్రదం కన్నుల పండుగగా జరిగే ఈ కళ్యాణ ఉత్సవం ప్రతీ రోజూ తిరుమలలో జరుగుతుంది. ప్రతినెలా తిరుపతి దేవస్థానం వారు ప్రముఖ భారతీయ భాషలలో 'సప్తగిరి' ఆధ్యాత్మిక మాసపత్రిక ప్రచురిస్తున్నారు. హిందూ ధార్మిక సంస్కృతి కళా వికాసం కోసం కృషి చేసే ఈ పత్రిక అందరూ చదవదగ్గది. టిటిడి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలలో అనేకమందికి లబ్ది చేకూరుతోంది. తిరుమల శ్రీవారి వైభవం ప్రతి నిత్యం మనకు కనిపిస్తుంది. ఏడు కొండల వాడి దర్శనం కోసం ఎందరో భక్తులు కోట్లాది మంది తిరుమలకు రావడం విశేషం. తెల్లవారు జామునే శ్రీవారి దర్శనం ప్రారంభం అవుతుంది. 'కో' అని అనిపిలిస్తే 'ఆ' అని పలికే కలియుగ దైవం తిరుమల శ్రీవారు కోటాను కోట్ల భక్తుల కొంగు బంగారం, అయిన కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వా వారికి వందనం! అభివందనం!



- ఎల్. ప్రఫుల్ల చంద్ర

## టౌన్ ప్లానింగ్ ద్వారా రూ.12.37 లక్షలు ఆదాయం



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో ఈ ఏడాది టౌన్ ప్లానింగ్ ద్వారా 12.37లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని టిపిఎస్ సూర్యనారాయణ చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి కార్యాలయ ఆవరణలో ఇంజనీరింగ్ శానిటేషన్ రెవెన్యూ మరియు టౌన్ ప్లానింగ్ విభాగాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జనవరి నుంచి ఇప్పటి వరకు 56 బిల్డింగ్ ప్లాన్‌లు వచ్చాయని చెప్పారు. నాలుగు లేఅవుట్‌లకు అనుమతులు ఇచ్చామని, ఇంకో నాలుగు లేఅవుట్‌లకు అనుమతులు లేకపోడంతో పెనాల్టీ విధిస్తున్నట్లు చెప్పారు. డిపట్టా భూములకు ప్లాన్లు రీసర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 3.11 కోట్ల రూపాయల ఆస్తిపన్ను డిమాండ్ ఉండగా 83లక్షల వరకు వసూలైనట్లు చెప్పారు. షాపు రూంల ద్వారా 40లక్షల రూపాయల వరకు వసూలైందని, ఇంకా 35లక్షలు బకాయిలు ఉన్నాయని చెప్పారు. మొబైల్ టాయ్‌లెట్ బిల్లులు చెల్లించాలని, డిజిటల్ ఎం.బుక్ ద్వారా పెండింగ్ పనులు పూర్తి చేయాలని, గడపగడపకు మన ప్రభుత్వం, బోర్‌వెల్, చలివేంద్రం బిల్లులు ప్రాసెస్ చేయాలని చెప్పారు. 71 పనులకు గాను 1.60 కోట్ల రూపాయలు జనరల్ ఫండ్ నుంచి ఆమోదించగా 38 పనుల ద్వారా 92 లక్షల రూపాయలు పనులు పూర్తయ్యాయని చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధులు మొదటి విడత 81లక్షలు విడుదల కాగా 44లక్షల రూపాయల పనులు జరిగాయని 2వ విడతలో 80లక్షల రూపాయలు విడుదల కాగా 60 లక్షల రూపాయల పనులు జరిగాయని చెప్పారు. నాడు నేడు 90శాతం పనులు, అర్బన్ హెల్త్ సెంటర్ 95 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, మేనేజర్ హరిమోహన్, ఎఇ ఈశ్వరరావు, ఆర్.ఐ రేవంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ ఎన్.రమేష్ ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 కార్యక్రమంలో భాగంగా సురంగిరాజా మైదానంలో మార్నింగ్ వాకర్స్‌కు, క్రీడాకారులకు అవగాహన కల్పించారు. అంతకు ముందు 13 వార్డు బెల్లుపడలో దక్కత ఎర్రయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుని భార్య హేమకు వైఎస్సార్ బీమా తక్షణ పరిహారం 10వేల రూపాయలను మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్, సచివాలయం కార్యదర్శి బాలకృష్ణ, వాలంటీర్ బుడుపు గణేష్‌లు అందజేశారు.

## సత్యసాయి స్కూల్‌లో విద్యార్థులు కుంకుమపూజలు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఎం.తోటూరు సత్యసాయి స్కూల్‌లో విద్యార్థులు కుంకుమపూజల్లో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కరస్పాండెంట్ లక్ష్మి, నమ్రతల ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. విద్యార్థులు పూజల్లో పాల్గొన్నారు.

## జిపిఎస్ రద్దు చేయాలని రెవెన్యూ సిబ్బంది నిరసన



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

గ్యారెంటీ పెన్షన్ స్కీంను రద్దు చేయాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది నిరసన తెలియజేశారు. నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. తహశీల్దార్ గురుప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి, ఆర్ఐ శ్రవణ్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, టైపిస్టు చిరంజీవిసాహు, సర్వేయర్ తవిటినాయుడు, తదితరులు నిరసన తెలియజేశారు.

## తెలుగుదేశం నాయకులు పోస్టుకార్డు ఉద్యమం

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ తెలుగుదేశం నాయకులు పోస్టు కార్డులు పంపారు. 10వ రోజు నిరాహారదీక్ష శిబిరంలో మణిచంద్ర ప్రకాష్, కొర్రాయి వాసుదేవు, పుల్లట రాజు, బెందాళం విజయకృష్ణ, తెలుకల ధర్మాసాహు, బొడ్డు వీరాస్వామి, బల్లెడ శ్రీనివాసరావు, బల్లెడ రామానందం, బడ్డి మన్మధరావు, పూడి ప్రవీణ్, బల్లెడ రమేష్, పూడి అశోక్‌కుమార్, శ్రీనివాస్ రౌళో, తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎఎంసి చైర్మన్ ఆశి చిరంజీవులురెడ్డి సంఘీభావం తెలియజేశారు.

## బ్రెడ్స్ ఆధ్వర్యంలో మండల స్థాయి సమన్వయ సమావేశం


మెళియాపుట్టి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండల కేంద్రంలో బ్రెడ్స్ ఎపిపిఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో సమన్వయ సమావేశం జరిగింది. ముఖ్యంగా గిరిజన గ్రామంలో అర్హత ఉండి ప్రభుత్వ పథకం అందని వారు మరియు పంచాయతీ సర్పంచ్‌లు, మండల అధికారులకు మధ్య ముఖాముఖి చర్చ జరిగింది. ఈ చర్చలో తహశీల్దార్ పి.సరోజిని, ఎంపీడీఓ చంద్రకుమార్, ఎస్ఆర్జిఎస్ ఎపిఓ లత, ఐకెపి ఎపిఎం లత, ఇతర అధికారులు గ్రామస్తులు చెబుతున్న సమస్యలకు సమాధానాలు ఇస్తూ ధరఖాస్తులు పెన్షన్, రోడ్లు, గృహాలకు, మంచినీరు వసతులకు, కొండ పట్టా సంబంధించిన విషయాలు చర్చించి ధరఖాస్తులు మండల అధికారులకు అందించడం జరిగిందని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జె.వి.రమణ వివరించారు. అదే విధంగా ప్రాజెక్ట్ ద్వారా మెళియాపుట్టి మండలంలో 18 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పంట పండిస్తూ ఆరోగ్యం, భూమి తరిగిపోకుండా కాపాడాలి అనేది మరియు గిరిజన కుటుంబాలు అందాల్సిన ప్రభుత్వ పథకాలు వాళ్లకు అందేలా చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ ప్రాజెక్ట్ పని చేస్తుందని జెవి రమణ వివరించారు. అదే విధంగా గ్రామస్తులు అప్పన్న, నరసింహనాయుడు, తదితరులు ప్రకృతి వ్యవసాయం, జీవన పరిస్థితి గురించి వివరించారు. పంచాయతీ సర్పంచ్‌లు, ఇల్లయ్యపురం గోరీస్, కేరాసింగి సర్పంచ్ ప్రతినిధి మరియు గొట్టిపల్లి సర్పంచ్ జనార్దన్ పాల్గొన్నారు. బ్రెడ్స్ సభ్యులు ఈశ్వర్, క్రాంతి, శ్యాం, యోగేశ్వర్, ప్రసాద్, సంజయ్, పోలయ్య పాల్గొన్నారు.

## కక్ష సాధింపుతోనే చంద్రబాబు అరెస్ట్

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కక్ష సాధింపుతోనే అక్రమ అరెస్ట్ చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ భవన్ టీడీపీ కార్యాలయం ఆవరణలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ గత కొన్ని రోజులుగా నిరాహారదీక్షలు చేపడుతున్నారు. ఈ దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కక్షపూరితంగా వ్యవహరిస్తూ అధిక్య పదవుల్ని అవసరం లేదన్నారు. చంద్రబాబునాయుడు అరెస్ట్ వైసీపీ కుట్రలో భాగమన్నారు. రాష్ట్రంలోను, దేశ విదేశాల్లోను తెలుగు వారంతా చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, సినీ ప్రముఖులు చంద్రబాబు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కక్ష సాధింపు చర్యల్లో భాగంగా రాష్ట్రంలో గృహనిర్బంధాలు, కార్యకర్తలకు అక్రమ అరెస్ట్‌లు ఈ ప్రభుత్వంలో పెరిగిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, సంతబొమ్మాళి, టెక్కలి మండల పార్టీ అధ్యక్షులు జీరు భీమారావు, బగాది శేషు, కర్రి అప్పారావు, టీఎన్టీయుసి టెక్కలి నియోజకవర్గ అధ్యక్షుడు జి.నర్సింగరావు, బోర నాగభూషణరావు, పల్లి రాంబాబు, గుండ లక్ష్మణరావు, రెడ్డి అప్పన్న, తదితరులు పాల్గొన్నారని ఉన్నారు.

## శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో ఘనంగా కుంకుమపూజలు



రేగిడి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

శ్రీకాకుళం పట్టణంలో గల విశాఖ ఏ కాలనీలో వేంచేసిన శ్రీలక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మావుడూరు బాలమురళీ శర్మ పర్యవేక్షణలో రామవంతుల ప్రసాద్ శర్మ సహకారంతో శ్రీవినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మహిళలచే కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు బాలమురళీ శర్మ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ శ్రీవినాయక నవరాత్రి మహోత్సవంలో భాగంగా మొదటి రోజు లక్ష్మీగణపతి స్వామికి అభిషేకం, సహస్ర చామంతి పూజ నిర్వహించడం జరిగిందని అలాగే రెండవ రోజు క్షీరాభిషేకం, సుబ్రమణ్య పూజలు మూడవ రోజు నాగవల్లి దళార్చన నాల్గవ రోజు లక్ష గరికపూజ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఐదవ రోజు శుక్రవారం మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించడం జరుగుతుందని అలాగే లక్ష ఉండ్రాళ్లతో ఆదివారం గణపతి హోమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే సోమవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించడం జరుగుతుందని మంగళవారం విశేష లక్ష పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం ఉదయం ప్రాతఃకాల పూజలు నిర్వహించి ఉద్వాసన చెప్పడం జరుగుతుందని సాయంత్రం నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు బాల మురళి శర్మ, సహాయకులు ప్రసాద్‌శర్మ, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరుస విజయాలతో దూసుకుపోతున్న కొత్తపల్లి విద్యార్థులు



మందస, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఇటీవల కాలంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన క్విజ్ మరియు ప్రిభా పరీక్షలలో కొత్తపల్లి విద్యార్థులు సత్తా చాటారు. చినబహడపల్లిలో జరిగిన క్విజ్ పోటీల్లో ద్వితీయ స్థానం మరియు చిన్న బంజరి కేశుపురంలో జరిగిన జిల్లాస్థాయి ప్రతిభా పరీక్షలో ప్రథమస్థానం కైవసం చేసుకోవడం పట్ల స్థానిక ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సదరు విద్యార్థులు కొరకు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మందసమండల విద్యాశాఖ అధికారి ఎం.లక్ష్మణరావు, స్థానిక సర్పంచ్ సేనాపతి దివ్య మురళి పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన విద్యార్థులు కూడా భవిష్యత్తులో రాణించాలని ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు ఎస్.మురళి, పిఎంసి చైర్‌పర్సన్ జ్యోతి, ఉపాధ్యాయులు గవ్వ భీమారావు, ఎం.లక్ష్మణరావు, ఎస్.కిరణ్‌కుమార్, ఎస్.అబ్రహం, పి.రాంబాబు, ఎం.చిత్రసేను, జి.గోపాలకృష్ణ, ఎం.దామోదర్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## నియోజకవర్గస్థాయి ఆటల పోటీలు ప్రారంభించిన వైస్ ఎంపీపీ ప్రదీప్

పాతపట్నం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



పాతపట్నం ప్రభుత్వ స్టేడియం వద్ద ప్రభుత్వ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ టోర్నమెంట్‌ను శుక్రవారం వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్ చేతుల మీదుగా ప్రారంభించబడింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు ఆటలతోనే శరీర దారుడ్యం పెంపొందించుకోవచ్చని అన్నారు. నియోజకవర్గస్థాయి వరకు అనేక బహుమతులు పొంది పాతపట్నం నియోజకవర్గానికి మంచి పేరు తీసుకు రావాలని కోరారు. 14 నుంచి 18 సంవత్సరాల లోపు నియోజకవర్గంలో అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి, విద్యాకమిటీ చైర్మన్ పొత్రఖండ ధనుంజయరావు, నీలమణి దుర్గ ఆలయ కమిటీ సభ్యులు పద్ద నేతాజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, సిహెచ్‌సి డైరెక్టర్ మజ్జి వరదరాజు, పెద్దింటి తిరుపతిరావు, పీఈటీ వై.శేఖర్‌బాబు, వివిధ పాఠశాలలకు చెందిన పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## షిరిడీసాయిబాబాను దర్శించుకున్న జిల్లా అడిషనల్ ఎస్‌పి



పాతపట్నం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా అడిషనల్ ఎస్‌పి విఠలేశ్వర్ పాతపట్నం షిరిడీ సాయిబాబా మందిరంను శుక్రవారం దర్శించి భక్తిశ్రద్ధలతో బాబా విగ్రహానికి పూలమాలతో అలంకరించారు. అనంతరం తారకరావు మాస్టారు తన బృందంతో దుశ్శాలువతో సత్కరించారు. పాతపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.వినోద్‌బాబు, ఎస్‌ఐ ఎం.డి.యాసిన్ పాల్గొన్నారు.

## అభివృద్ధి నిరోదకులు ఎవరు

టెక్కలి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



టెక్కలి మేజర్ పంచాయతీ కోదండరామవీధిలో రోడ్డు, కాలువలు చిత్రమిది. గత 25 ఏళ్ల క్రితం వేసిన రోడ్డు, కాలువలు. శిథిలావస్థకు చేరిన రహదారి, కాలువలో మురికినీరు రోడ్డుపైనే ప్రవహిస్తుంది. మండలం నుంచి గ్రాంట్ ఇస్తామని హామీ ఇచ్చినప్పటికి 2వ వర్గం అభ్యంతరం చేస్తున్నట్లు వినికిడి. కోదండరామవీధిలో అభివృద్ధి నిరోదకులు ఎవరు...?

## త్వరితగతిన ఇంటింటికి త్రాగునీటి కొళాయిలు అందించాలి



టెక్కలి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఇన్‌చార్జ్ కార్యాలయంలో జలజీవన్ మిషన్‌కు సంబంధించి శుక్రవారం నాలుగు మండలాల ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో నియోజకవర్గంలో గల త్రాగునీరు సమస్యలు తలెత్తకుండా చూడాలని, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను, నియోజకవర్గ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి సూచించారు. పైప్‌లైన్ సమస్యలు, ఇంటింటి కుళాయి సమస్యలు ఎక్కడ ఉన్నా జాప్యం లేకుండా వెనువెంటనే పరిష్కరించాలని తెలిపారు.

## బోరుభద్ర వినాయకునికి 108 రకాల ప్రసాదం నైవేద్యం



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

వినాయక నవరాత్రులు వేడుకలలో భాగంగా మండలంలోని బోరుభద్రలో శుక్రవారం 108 రకాల ప్రసాదాలు నైవేద్యం పెట్టారు. స్థానిక కళింగ వైశ్య వారి ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్డులో ఉన్న వినాయకునికి ఈ ప్రసాదాలు పెట్టారు. స్థానిక నిర్వాహక కమిటీ సభ్యులు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఎంతో ఉత్సాహంగా చేస్తున్నామని ఇందులో భాగంగా నేడు ప్రసాదంగా 108 రకాలు పెట్టడం జరిగిందని శనివారం హనుమాన్ గుడి దగ్గర అన్నప్రసాద కార్యక్రమం, 8, 9, 10 తరగతి విద్యార్థులకు కలామ్ టాలెంట్ టెస్ట్ పెట్టి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమాలన్నీ విజయంతం చేయాలని గ్రామస్తులు మరియు కమిటీ సభ్యులు తెలిపారు.

## విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి

రాజాం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

రాజాం సురక్ష హాస్పిటల్ వెనుక భాగంలో వాటర్ సర్వీసింగ్ నడుపుతున్న చిటకం రాంబాబు (40) అనే వ్యక్తి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. మృతుడు సంతకవిటి మండలం ఇజ్జిపేట గ్రామానికి చెందిన వ్యక్తి అని సొంతంగా వాటర్ సర్వీసింగ్ నడుపుతూ కుటుంబ పోషణ చేసుకుంటున్నాడని, మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు రాంబాబు భార్య పద్మావతి ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానిక ఎఎస్సై భాస్కరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమగ్ర శిక్ష సత్యాగ్రహ దీక్ష కోసం ఛలో విజయవాడ



కొత్తూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

సమగ్ర శిక్ష సత్యగ్రహ దీక్ష కోసం జెఎసి పిలుపు మేరకు ఈ నెల 25న ఛలో విజయవాడకు పయనానికి సిద్ధంగా ఉండాలని ఎపి సమగ్ర శిక్షణ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జెఎసి కొత్తూరు మండల కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు మండల కమిటీ సభ్యులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష సొసైటీలో పని చేస్తున్న అన్ని విభాగాల ఒప్పంద మరియు పొరుగు సేవల ఉద్యోగులు ఈ నెల 25న సామూహిక సెలవు పెట్టి సత్యాగ్రహ దీక్షకు హాజరయ్యేందుకు కొత్తూరు మండల విద్యాశాఖాధికారులకు సెలవు కోసం ధరఖాస్తు ఇచ్చినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానంగా సమగ్ర శిక్ష సొసైటీలో పని చేస్తున్న ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్ పద్ధతిలోనికి మార్చి రెగ్యులర్ చేయాలని పిఆర్‌సి ప్రకారం సమగ్ర శిక్ష, కెజిబివి కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికి ఎంటిఎస్ మరియు డిఎ హౌస్ రెంట్ అమలు చేసి వేతనాలు పెంచాలని, పార్ట్ టైం ఉద్యోగులను ఫుల్ టైం లోనికి మార్చాలని, ఈపిఎఫ్ ఈఎస్ఐ మరియు హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని, ప్రతి నెల 5వ తేదీలోపు జీతాలు చెల్లించాలని, చైల్డ్ కేర్ సెలవులు మంజూరు చేయాలని, రిటైర్మెంట్ వయస్సు 62కు పెంచాలని, 10లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం విద్యాశాఖాధికార్లకు సామూహిక సెలవు అనుమతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష కొత్తూరు మండల కమిటీ సభ్యులు మండల విద్యాశాఖ సిబ్బంది ఐఈఆర్‌పి, డిటి ఈఓసి ఆర్‌ఎంటిలు, ఎసిటిఎన్‌టి మేసెంజర్, పిటిఐ తదితరులు పాల్గొన్నారు.

## షాప్సీ యొక్క గ్రాండ్ షాప్సీ మేళా ముగింపు

ఎల్.ఎన్.పేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైపర్ వాల్యూ ఇకామర్స్ ప్లాట్‌ఫారమ్ అయిన షాప్సీ బై ఫ్లిప్‌కార్ట్ ఇటీవల తమ మెగా షాపింగ్‌కార్నివాల్ ది గ్రాండ్ షాప్సీ మేళా యొక్క మూడవ ఎడిషన్‌ను ముగించింది. సేల్ సమయంలో షాప్సీ భారత్ నుంచి అధిక భాగస్వామ్యాన్ని గమనించింది. దేశవ్యాప్తంగా ఉన్న స్థానిక విక్రేతలు మిలియన్ల కొద్దీ వినియోగదారులకు సేవ చేయడానికి కలిసి వచ్చారని షాప్సీ ప్రతినిధి చెప్పారు.

## విలువలతో కూడిన విద్యను బోధించండి

వంగర, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను బోధించాలని వంగర మండల విద్యాశాఖాధికారి వై.దుర్గారావు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం వంగర మండల కేంద్రంలోని వివేక్ మాస్టర్ మైండ్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం ఆయన విద్యార్థులకు ప్రతి అంశం అర్థమయ్యే విధంగా బోధనను కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో 10, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు గణితం, ఆంగ్లం, తెలుగు సబ్జెక్టులలో విద్యాప్రమాణాలు పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం పాఠశాల రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట పాఠశాల హెచ్ఎం బి.ఈశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రాధాన్యం

శ్రీకాకుళం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, చట్టాలు, హక్కులపై వారు అవగాహన పెంచుకోవాలని శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎం.నవీన్ సూచించారు. విభిన్న ప్రతిభావంతుల చట్టం, ఆంధ్రప్రదేశ్ 2016లోని పలు అంశాలపై నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కమిటీతో జిల్లా వయోవృద్ధులు, హిజ్రాలు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, హక్కుల కోసం వికలాంగుల హక్కుల చట్టం 2016ను భారత ప్రభుత్వం రూపొందించిందన్నారు. సంస్థలు, ఆసుపత్రులు, పాఠశాలల్లో విభిన్న ప్రతిభావంతులపై వివక్ష చూపినా, వారిని నిర్లక్ష్యం చేసినా సెక్షన్ 92 ప్రకారం కేసు నమోదు చేస్తారన్నారు. రేషన్‌కార్డు, ఆధార్ అనుసంధానంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విభిన్న ప్రతిభాంతులకు పెన్షన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్రైసైకిళ్లను ప్రభుత్వం అందిస్తుందని, అర్హులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయిస్తుందని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల అసిస్టెంట్ డైరెక్టర్ కె.కవిత మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. వ్యాపారాలకు బ్యాంకు రుణాలను మంజూరు చేస్తామని లీడ్‌బ్యాంక్ ఎజిఎం జి.సూర్యారావు తెలిపారు. సమావేశంలో డిఆర్‌డిఎ పిడి ఎల్. విద్యాసాగర్, జెడ్పీ సీఈఓ ఆర్.వెంకట్రామన్, మెప్మా పీడీ కిరణ్‌కుమార్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ అనురాధ, డిసిహెచ్ ఎస్.భాస్కరరావు, జిల్లాలోని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం



ఆముదాలవలస, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని టీడీపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ టీడీపీ కార్యాలయం ఎదుట ఎస్సీ, ఎస్టీ మైనార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహారదీక్షలో కూన రవికుమార్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసమే పరితపిస్తున్న చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న సైకో జగన్‌రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు లేనిపోని హామీలిచ్చి ఒక్క అవకాశం అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను పాతాళానికి తొక్కి ప్రజల సొమ్ముతో విహారయాత్రలు చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కింద 2013లో 42 చోట్ల శిక్షణా కేంద్రాలు, 2.13 లక్షల మంది యువత శిక్షణ, 75వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా కృషి చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడిదేనన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని జగన్‌రెడ్డికి ప్రజలు ఇంటిబాట పట్టిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాడ విజయ్‌కుమార్, బోనెల అప్పారావు, కోట రాము, ఎచ్చెర్ల సంజివి, నవిరి చిన్నారావు, నాగళ్ల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ భూములు రీసర్వే త్వరగా చేపట్టాలి

ఆమదాలవలస, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



కట్యాచార్యులపేట రెవెన్యూ పరిధిలో భూములను రీసర్వే త్వరగా పూర్తి చేయాలని సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు సచివాలయ సిబ్బందికి సూచించారు. శుక్రవారం సచివాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు మాట్లాడుతూ భూమల రీసర్వే త్వరగా పూర్తి చేసి తప్పులను గుర్తించి వాటిని సరి చేయాలని సూచించారు. సరి చేసిన భూములను కంప్యూటరీకరణ చేస్తే భూ యజమానులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సర్వేయర్ బాడాన శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులతో పిలకల తొలగింపు, ఆకుల కత్తిరింపుపై ప్రయోగాలు



కొత్తూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండలం ఓంద్రుజోల గ్రామంలో నాల్గవ వారం డాక్టర్ వైఎస్సార్ పొలంబడి నిర్వహించినట్లు కొత్తూరు మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 10శాతం, 20 శాతం పిలకల తొలగింపు, ఆకుల కత్తిరింపు వంటి ప్రయోగాలు రైతులతో చేయించడం జరిగిందన్నారు. కాండం తొలిచే పరురుగు జీవిత చక్రం గురించి తెలియజేస్తూ నివారణ చర్యలు వివరించడం జరిగింది. మొక్కలలో పోషకాలు ప్రసరణ విధానం చార్టులు చూపించి రైతులకు అగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కొత్తూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రాజగోపాల్, మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు, ఓంద్రుజోల, బమ్మిడి, కొత్తూరు గ్రామ వ్యవసాయ సహాయకులు బూరెల్లి సౌజన్య, పాగోటి షన్ముఖ, వసంతకుమారి, ఓంద్రుజోల గ్రామ పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## లక్కుపురంలో 56 మందికి వైద్యసేవలు

బూర్జ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని లక్కుపురం గ్రామంలో శుక్రవారం బూర్జ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎంపిపి కర్నేన దీప ప్రారంభించారు. ఈ శిబిరంలో డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ పావని, 56 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, గర్భిణీలకు ప్రత్యేక వైద్య పరీక్షలను నిర్వహించారు. గత మూడు రోజులుగా ఈ ప్రాంతంలో భారీగా వర్షాలు కురవడం వలన వరదలు సంభవించాయి. ఈ వరదలకు గ్రామం పూర్తిగా బురదతో నిండి అపారిశుధ్య వాతావరణం నెలకొంది. దీంతో అక్కడ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ కాచి వడబోసిన స్వచ్ఛమైన నీటిని మాత్రమే తాగాలని, తాజా పదార్థాలను భుజించాలని, భోజనం చేసే ముందు సబ్బుతో పరిశుభ్రం చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చిన్న జ్వరం వచ్చినా అందుబాటులో ఉన్న పిహెచ్‌సిలో వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. ఈ శిబిరంలో సర్పంచ్ వియ్యపు కృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నాయకులు కర్నేన నాగేశ్వరరావు, కె.అప్పలస్వామి, హెచ్.ఎస్.తేజారావు, హెచ్.వి. ఎల్.సరోజిని, ఎఎన్ఎం చిన్నమ్మడు, ఎంఎల్‌హెచ్ పి.అలేఖ్య, ఎంపిహెచ్ ఎ.ముఖలింగం, ఆశా వర్కర్లు విజయ, భవానీ, కుమారి పాల్గొన్నారు.

## మహిళా ఎంటర్‌ప్రైనర్స్‌కు అధిక ప్రోత్సాహం



ఆమదాలవలస, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మహిళా స్వయం శక్తి సంఘాలలో ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న మహిళా ఎంటర్‌ప్రైనర్స్‌కు అధికంగా ప్రోత్సహిస్తున్నట్లు స్టేట్‌బ్యాంక్ చీఫ్ మేనేజర్ బిఎఎన్‌మూర్తి తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో పాడి పరిశ్రమ, డైరీ యాక్టివిటీస్, గొర్రెలు, మేకల పెంపకం, కోళ్ల ఫారాలు ఏర్పాటు, ఆహార ఉత్పత్తుల తయారీకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి, కోశాధికారి రేణుక, కార్యదర్శి వేణమ్మ పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల కోసం ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. బసవ కొత్తూరు అంగన్వాడీ కార్యకర్త పోస్టు ఓసినకు ఇచ్ఛాపురం కార్జివీధి, కంద్రవీధి సహాయకురాలు పోస్టులకు బిసి డి నకు, బెల్లుపడ కాలనీ సహాయకురాలు పోస్టు బిసి బినకు, ఒంటూరు సహాయకురాలు పోస్టు బిసి ఈనకు, పికెపాలెం సహాయకురాలు పోస్టు బిసిఎ నకు రిజర్వు చేసినట్లు చెప్పారు. ఈ నెల 30లోగా ధరఖాస్తులు అందజేయాలని కోరారు.

# వన్డే వరల్డ్‌కప్‌కు పాక్ జట్టు రెడీ




**కరాచి:** ప్రపంచకప్ ఆడే టీమ్‌ను పాకిస్థాన్‌బోర్డుప్రకటించింది ఆసియాకప్ ఆడిన టీమ్‌లో పలు మార్పులు చేసిన బోర్డు ప్రపంచకప్ టీమ్‌ను కొంత సవరించింది. ఆసియాకప్‌లో భారత్, శ్రీలంకచేతిలో ఓడిన పాకిస్థాన్ ఫైనల్‌చేరకుండానే ఇంటిదారిపట్టింది. ఈక్రమంలో ప్రపంచకప్‌లోకూడా ఇదే టీమ్ ఆడుతుందా అన్న ప్రశ్నలు వచ్చాయి. పాకిస్థాన్ చీఫ్ సెలక్టర్ ఇంజమామ్ ఉల్ హక్ అనేక కసరత్తులుచేసి పాక్ జట్టుపై నిర్ణయం ప్రకటించారు. గాయపడిన యంగ్‌పేసర్ నసీమ్‌షాను పక్కనపెట్టారు. ఆతని స్థానంలో వెటరన్ పేసర్ హాసన్ ఆలీని పిసిబి ఎంపికచేసింది. పాకిస్థాన్ 15 మంది బృందంతోపాటు అదనంగా ముగ్గురుట్రావెలింగ్ రిజర్వులనుప్రకటించింది. ఈ ముగ్గురుకూడా జట్టుతోపాటు ప్రపంచకప్‌కోసం భారత్‌కు ప్రయాణం అవుతారు. నసీమ్‌మా ప్రధానబౌలర్ ఆతడు గాయపడటం దురదృష్టమని హాసన్ నయిన్, ఇహ్సానుల్లాలు కూడా గాయాలతో ఉన్నారని, లంక ప్రీమియర్‌లీగ్‌సహా ఆతడు ఆడిన ప్రతిచోటా హాసన్ ఆలీ రాణించినట్లుచెప్పాడు. పాక్ తరపున బడా టోర్నీల్లో బాగానే ఆడినట్లు ఇంజమామ్ చెప్పాడు. నసీమ్‌కు గాయం కావడంతో కొత్త బంతితో బౌలింగ్‌చేసే బౌలర్ అవసరమని కొత్తబంతితోనేకాకుండా పాతబంతితో కూడి హాసన్ ఆలీ రాణిస్తాడనిందువల్లనే ఎంపికచేసినట్లు తెలిపాడు.

ఇక జట్టులో ఫకర్‌జమాన్, ఇమామ్ ఉల్ హక్, అబ్దుల్లా షఫీఖ్, బాబర్ ఆజమ్, మహ్మద్ రిజ్వాన్, సౌద్‌షకీల్, ఇఫ్తికర్ అహ్మద్; సల్మాన్ ఆఘా, షాదాబ్‌ఖాన్, ఉసామా మిర్, మహ్మద్:నవాజ్, షహీన్‌షా అఫ్రిది,హారిస్ రవూఫ్, మహ్మద్ వసీం జూనియర్, హాసన్ ఆలీలు ఉంటారు. రిజర్వులుగా మహ్మద్ హ్యారిస్, అబ్రార్ అహ్మద్, జమాన్‌ఖాన్‌లు ఎంపికయ్యారు.




## అండర్20 రెజ్లింగ్‌లో అంతిమ్ పంఘాల్ సంచలనం

**బెల్‌గ్రేడ్:** భారత్‌కు చెందిన మహిళా టీనేజ్ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ సంచలనం నమోదుచేసింది. హరియాణాకు చెందిన 19 ఏళ్ల అంతిమ్ ప్రపంచ సీనియర్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యపతకం సాధించింది. 53కిలోల మహిళల విభాగం కాంస్యపతక బౌట్‌లో అండర్20 డబుల్‌ప్రపంచ ఛాంపియన్, అంతిమ్ 16-6 పాయింట్ల తేడాతోప్రపంచ మూడోర్యాంకర్ యూరోపియన్ ఛాంపియన్ ఎమ్మాజోనా డెనిస్ మాల్మ్‌గ్రెన్‌పై విజయం సాధించింది. ఈ గెలుపుతో అంతిమ్ వచ్చే ఏడాది జరిగే పారిస్ ఒలింపిక్స్‌కు కూడా అర్హత సాధించింది. భారత్ రెజ్లింగ్ సమాఖ్యపై నిషేధం కొనసాగుతున్న నేపథ్యంలో ఈమెగా టోర్నీలో భారతరెజ్లర్లు యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ పతాకంపై పోటీపడుతున్నారు. అంతిమ్ 2022, 2023 ప్రపంచ అండర్20 ఛాంపియన్‌షిప్‌లో 53 కిలోల విభాగంలో స్వర్ణం సాధించింది. 2023 ఆసియా సీనియర్‌ఛాంపియన్‌షిప్‌లో రజతం కూడా సాధించింది.

## వరల్డ్ కప్ ప్రైజ్ మనీ రూ.83 కోట్లు




**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ 2023 ప్రైజ్‌మనీ వివరాలను ఐసిసి శుక్రవారం ప్రకటించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఐసిసి ఈసారి భారీ ప్రైజ్‌మనీని ప్రకటించింది. మొత్తంప్రైజ్‌మనీ రికార్డుస్థాయిలో పది మిలియన్ యుఎస్ డాలర్లుగా నిర్ణయించారు. ఇండియన్ కరెన్సీలో ఈ మనీ విలువ సుమారు 83 కోట్లు. 82 కోట్ల 93 లక్షల 57వేల 500 రూపాయలుగా ఉంది. ఈ ప్రైజ్‌మనీని విజేత, రన్నరప్, సెమీఫైనలిస్టులు,గ్రూప్‌స్టేజ్‌లో విరమించిన జట్లమధ్య విభజిస్తారు. ప్రపంచకప్ విజేతకు 40 లక్షల యుఎస్ డాలర్లు అందుతాయి. 33కోట్ల 17 లక్షల 8వేల రూపాయలువస్తుంది. రన్నరప్‌కు 20 లక్షల యుఎస్ డాలర్లు 16 కోట్ల 58 లక్షల 54 వేలరూపాయలుగా ఉంది. సెమీఫైనలిస్టులకు 8 లక్షల యుఎస్ డాలర్లు అంటే ఆరుకోట్ల 63 లక్షల 43వేల 600 రూపాయలుగా ఉంటుంది.

గ్రూప్‌స్టేజిలో విరమించినజట్లకు లక్ష యుఎస్ డాలర్లు అంటే 82 లక్షల 92 వేల 950 రూపాయలుగా ఉంది. గ్రూప్‌స్టేజిలో మ్యాచ్ గెలిచిన జట్టుకు 40 వేల యుఎస్ డాలర్లు 33 లక్షల 17 వేల 668 రూపాయలుగా ప్రైజ్‌మనీ అందుతుంది. ఇక ఐసిసి వన్డేప్రపంచకప్ భారత్ వేదికగా పది నగరాల్లోని స్టేడియాల్లోప్రారంభం అవుతోంది. ఇంగ్లండ్, గత రన్నరప్ మ్యాచ్ న్యూజిలాండ్ జట్ల మ్యాచ్‌తోటోర్నీ ప్రారంభం అవుతుంది. ఈటోర్నీలో భారత్ తొలిమ్యాచ్8వ తేదీ ఆస్ట్రేలియాతో ఆడుతుంది. టీమిండియా తన ప్రత్యర్థి పాక్‌ను 14వ తేదీ గుజరాత్ మోడీస్టేడియంలో తలపడుతోంది. నవంబరు 19న జరిగే ఫైనల్‌తో మెగాటోర్నీ ముగుస్తుంది.

## ఇండోపాక్ మ్యాచ్ రోజు చుక్కలంటిన విమాన టిక్కెట్ ధరలు



**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ ప్యాక్ మ్యాచ్ పుణ్యమా అని అహ్మదాబాద్‌కువెళ్లే విమాన టికెట్లు భారీగా పెరిగిపోయాయి. నెలరోజులక్రితం టికెట్ బుక్ చేస్తే ఐదునుంచి 12వేల రూపాయలు మధ్య ఉన్న టికెట్లు ఇపుడు 84 వేలరూపాయల వరకూ పెరిగాయి. అంటే 600శాతంపెరిగినాయి. భారత్ పాక్ మ్యాచ్‌కోసం దేశం నలుమూలలనుంచి ఫ్యాన్స్ ఇక్కడకురావడమే ఇందుకు కారణం. కొన్ని రోజులక్రితం ఈ మ్యాచ్‌టికెట్లను సెకండ్ సెల్లింగ్‌లో సేల్‌చేస్తే ఏకంగా రూ.57 లక్షల ధరపలికింది. ఇదంతా గమనించిన నిపుణులు ఈఒక్క మ్యాచ్ అహ్మదాబాద్ హోటల్స్ తదితరరంగాలు ఎంతో వృద్ధిచెందుతాయని అంటున్నారు. మ్యాచ్ రోజుల్లో అహ్మదాబాద్‌కు రానుపోను విమాన సర్వీసులు మరిన్ని కేటాయిస్తే ఈసమస్యలు రావని అంటున్నారు. ట్రావెల్‌కంపెనీలు ఎలాంటి నిర్ణ యాలు తీసుకుంటారో చూడాలి. అలాగే అహ్మదాబాద్‌లో హోటల్ ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. కేవలం అక్టోబరు 14వ తేదీనే ఈ మ్యాచ్ టికెట్ల ధరలు అత్యంత ఎక్కువ ఉన్నట్లు సమాచారం.

## అండర్19 ప్రపంచకప్‌కు ఐసిసి షెడ్యూల్

**న్యూఢిల్లీ:** సీనియర్ల వన్డే ప్రపంచకప్‌ముగిసిన రెండునెలల్లోనే మరో టోర్నీ అభిమానునలకోసం సిద్ధం అవుతోంది. జనవరి 13నుంచి ఫిబ్రవరి 4వరకూ అండర్19 ప్రపంచకప్ జరగనుంది. తాజాగా ఐసిసి ఈ షెడ్యూలును విడుదలచేసింది. పదిహేనో ఎడిషన్‌కు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనుంది. శ్రీలంక జింబాబ్వే జట్ల మధ్య తొలిమ్యాచ్‌తో టోర్నీ ప్రారంభం అవుతుంది. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత్ తొలిమ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో జనవరి14న తలపడుతుంది. మొత్తం 16 జట్లు నాలుగు గ్రూపులుగా విడిపోయి టైటిల్‌కోసం పోరాడుతున్నాయి. గ్రూప్ ఎ లో యువభారత్ ఆడుతుంది. లీగ్‌దశలో బంగ్లాదేశ్ జనవరి 14, యుఎస్ 189, ఐర్లాండ్ జనవరి 20న టీమిండియా మ్యాచ్‌లు ఉంటాయి. నాలుగుగ్రూప్‌లనుంచి టాప్‌మూడు జట్లు సూపర్‌సిక్స్‌కు అర్హత సాధిస్తాయి. మళ్లీ రెండు గ్రూపులుగా విడిపోయి తలపడతాయి. ఆయా గ్రూప్‌ల్లో తొలి రెండుస్థానాల్లో నిలిచిన నాలుగుజట్లు సెమీస్‌కు చేరుకుంటాయి. ఆ తర్వాత ఫైనల్‌కుచేరే జట్లేవో తేలతాయి.

## ఆరోప్లేస్‌లో సూర్య సరైనోడు

### - రాహుల్‌ద్రవిడ్



**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్‌లో సూర్య కుమార్‌యాదవ్‌కు చోటు దక్కింది. వన్డేల్లో పెద్దగా రాణించని సూర్యను ఎంపికచేయడంపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఆతనికంటే సంజూశాంసన్‌కు మెరుగైన రికార్డు ఉందని నెటిజన్లు సెలక్టర్లపై మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే సూర్యనుతప్పించి సంజూను తీసుకోవాలన్న డిమాండ్ వచ్చింది. ఆసీస్‌తో వన్డేకు ముందు మీడియాతో రాహుల్‌ద్రవిడ్ మాట్లాడుతూ సూర్యపై చేసిన విమర్శలు తిప్పికొట్టాడు. ఆరోస్థానానికి సూర్య ఒక్కడే సరైనోడు అని అన్నాడు. ప్రపంచకప్‌లో చోటుపై సూర్య దిగులుపడాల్సిన అవసరం లేదు. ఇప్పటికే జట్టును ఎంపికచేసాం. అందులో సూర్య ఉన్నాడు. ఆతనికి పూర్తిగా మద్దతిస్తాం. టి20ల్లో ఆతని సత్తా అందరికి తెలుసునని, వన్డేల్లో ఆరోప్లేస్‌లో సూర్య బ్యాటింగ్ చేస్తాడని, ఒంటిచేత్తో మ్యాచ్ గెలిపిస్తాడని అన్నాడు. అందుకే ఆతడికి మద్దతిస్తున్నామని, ఆసీస్‌తో వన్డే సిరీస్‌ల్లో కూడా ఆతడు సత్తా చాటతాడనే ఆశిస్తున్నట్లు రాహుల్‌ద్రావిడ్ అన్నాడు. ద్రవిడ్ వ్యాఖ్యలతో ఇక సంజుకు చోటులేదన్న అంశం స్పష్టం అయింది. ఎస్కేవై ఇప్పటివరకూ 28 వన్డేల్లో 24.41 సగటుతో 537 పరుగులుచేసాడు. సంజూశాంసన్ 13 వన్డేల్లో 55.71 సగటుతో 390 పరుగులు చేసాడు. ఇందుకు మూడు అర్ధశతకాలున్నాయి.

# సూచీలకు తప్పని నష్టాలు

**ముంబై, సెప్టెంబరు 22:** ఉదయం బుల్స్ జోరుతో తేరుకున్నట్లు కనిపించినా దేశీయ స్టాక్ మార్కెట్లలో మధ్యాహ్ననికి లాభాలు ఆవిరయ్యాయి. దీంతో వారాంతాన్ని వరుసగా నాలుగో రోజు నష్టాలతో మార్కెట్లు ముగించాయి. బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 221 పాయింట్లు క్షీణించి 66,009 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 68 పాయింట్లు కోల్పోయి19,674 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి చివరి క్షణాల్లో ఒడుదుడుకులతో స్వల్పంగా 12 పాయింట్లు క్షీణించగా, మిడ్‌క్యాప్ సూచి 46 పాయింట్లు కోల్పోయాయి. కొద్ది రోజులుగా విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు 12,140 కోట్ల రూపాయల విలువైన ఈక్విటీలను డంప్ చేశారు. ఎన్ఎస్ఇలో ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, ఎస్‌బిఐ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్



సర్వ్, ఎల్అండ్‌టి, కోల్ ఇండియా, హీరో మోటార్స్, టాటా కన్జూమర్, ఎల్‌టిఐఎం, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, టిసిఎస్, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, కోటాక్ మహీంద్రా, నెస్లే ఇండియా, బ్రిటానియా, గ్రాసిమ్ ఇండియా వంటి కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, డాక్టర్ రెడ్డీస్, యుపిఎల్, సిప్లా, బజాజ్ ఆటో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, దివీస్ ల్యాబ్, ఐటిసి, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ లైఫ్, టాటా మోటార్స్, బిపిసిఎల్, అదానీ పోర్ట్స్, ఒఎన్‌జిసి, ఐసిఐసిఐ బ్యాంకు, అదానీ ఎంటర్ ప్రైజెస్, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## సంహి హోటల్స్ ఐపిఒ ర్యాలీ

**ముంబై, సెప్టెంబరు 22:** సంహి హోటల్స్ ఐపిఒ శుక్రవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ కంపెనీ షేర్లు 3.61 శాతం ప్రీమియం ధరకు బిఎస్ఇలో రూ.130.55 వద్ద జాబితా చేయబడ్డాయి. ఆ తర్వాత మరింతగా లాభపడి ఇంట్రాడేలో గరిష్టస్థాయి రూ.133కి చేరాయి. ఇదే క్రమంలో ఎన్ఎస్ఇలో షేరు ధర రూ.134.50 వద్ద లిస్ట్ అయ్యాయి. దీంతో లిస్టింగ్ రోజునే ఇన్వెస్టర్లు లాభాలను పొందారు. ఈ ఐపిఒ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం సెప్టెంబరు 14-18 వరకు తెరిచి ఉంది. కంపెనీ ఒక్కోషేరును రూ.1 ఫేస్ వాల్యూతో రూ.119-126గా ప్రైస్ బ్యాంక్ నిర్ణయించింది. పెట్టుబడిదారులు కనీసం ఒక లాట్ షేర్లను కొనుగోలు చేయాలంటే కనీసం రూ.14,994 పెట్టుబడి పెట్టారు. గురు గావ్ కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ వ్యాపారాన్ని ప్రారంభించిన 13యేళ్లకు తన ఐపిఒను ప్రకటించింది. సబ్‌స్క్రిప్షన్ చివరి రోజున 5.57 రెట్లు ఐపిఒ స్పందనను పొందింది. మొదటి రోజు 0.07శాతం సబ్‌స్క్రిప్షన్ రాగా, రెండో రోజు 0.13 శాతం సబ్‌స్క్రిప్షన్ వచ్చింది. ఐపిఒ ఓపెనింగ్ చివరి రోజున అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులు అత్యధిక ఆసక్తిని కనబరిచారు. చివరి రోజున ఈ విభాగం 9.18 రెట్లు సభ్యత్వాన్ని పొందింది. అలాగే యాంకర్ ఇన్వె స్టర్ల ద్వారా కంపెనీ రూ.616.55 కోట్లను సమీకరించింది. 2019లో ఐపిఒకు అనుమతులు పొందిన ప్పటికీ కంపెనీ దానిని ముందుకు తీసుకెళ్లలేదు. తాజా ఐపిఒ ద్వారా వచ్చే ఆదాయంలో 750 కోట్ల రూపాయలను రుణాల చెల్లింపులకు, కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని కంపెనీ నిర్ణయించింది.




## 'లక్స్' ఆఫీసులపై ఐటీ దాడులు..

**ముంబై, సెప్టెంబరు 22:** దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్స్ అండ్ ఇన్నర్ వేర్ తయారీ కంపెనీ లక్స్‌కు చెందిన పలు ప్రాంతాల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు చేశారు. ఈ క్రమంలో పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఢిల్లీ కార్యాలయాలు, తయారీ ప్లాంట్లపై ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. కోల్‌కతా కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ప్రమోటర్ల ఇళ్లపై కూడా ఐటి దాడులు కొనసాగాయి. రూ.200 కోట్ల మేర పన్ను ఎగవేత జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వార్తలతో కంపెనీ షేర్లు మార్కెట్లో 3శాతానికిపైగా క్షీణించి రూ.1,465.75 వద్ద ఎన్ఎస్ఇలో కొనసాగుతోంది.



యేడాది వ్యవధిలో 20శాతానికిపైగా స్టాక్ పడిపోయింది. ఈ కంపెనీని ముందుగా బిస్వనాథ్ హోసిరీ మిల్స్ అని పిలిచేవారు. ఇది దేశంలోని ప్రముఖ లోదుస్తుల తయారీ సంస్థగా గుర్తింపు పొందింది. వ్యాపారంలో ఒత్తిడి కారణంగా లక్స్ కంపెనీ లాభాలపై ప్రభావం పడింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో గత యేడాదితో పోలిస్తే లాభం 57 శాతం మేర పడిపోయింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం యేడాది ప్రాతిపదికన 57శాతం తగ్గి రూ.44 కోట్లకు చేరుకుంది. అదే కాలంలో కంపెనీకి వచ్చే ఆదాయం 23శాతం పెరిగి రూ.715 కోట్లకు చేరుకుంది. లక్స్ ఇండస్ట్రీస్ ఇన్నర్‌వేర్, హోజరీ సంబంధిత దుస్తుల ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ వ్యాపారంలో నిమగ్నమై ఉంది. లక్స్ కోజీ, లక్స్ వీనస్, లక్స్ కాట్స్ వూల్ వంటి వివిధ బ్రాండ్ పేర్లతో లోదుస్తులు, చొక్కాలు, బ్రీఫ్‌లు, థర్మల్ వేర్ వంటి అనేకరకాల ఉత్పత్తులను కంపెనీ విక్రయిస్తోంది.

## గ్లెన్ మార్క్‌లో నిర్మా 75% వాటా

**ముంబై, సెప్టెంబరు 22:** రుణభారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్లెన్ మార్క్ కీలక నిర్ణయం తీసుకుంది. తన ఫార్మా విభాగం గ్లెన్ మార్క్ లైఫ్ సైన్సెస్‌లో 75 శాతం వాటాను నిర్మాకు విక్రయించింది. ఈ డీల్ విలువ 5,651 కోట్లు కాగా, డాక్టర్ కర్సన్ భాయ్ పటేల్ స్థాపించిన నిర్మా గ్రూప్ దీని ద్వారా ఎపిఐ విభాగంలోకి ప్రవేశించింది. ఈ మొత్తాన్ని తన రుణాల తిరిగి చెల్లింపునకు గ్లెన్ మార్క్ ఉపయోగించనుంది. ఈ డీల్ తర్వాత గ్లెన్ మార్క్ లైఫ్ సైన్సెస్‌లో తన మాతృసంస్థ గ్లెన్ మార్క్ ఫార్మా 7.84 శాతం వాటా కలిగి ఉంటుంది. దాదాపు 7,500 కోట్ల ఎంటర్ ప్రైజ్ విలువతో ఒప్పందం కుదరగా, సెబి నిబంధనల ప్రకారం పబ్లిక్ షేర్ హోల్డర్స్‌కు త్వరలోనే ఓపెన్ ఆఫర్ చేసే అవకాశం ఉంది. ఫార్మా రంగంలో మరింత ముందుకు సాగేందుకు ఈ డీల్ ఎంతగానో ఉపయోగపడుతుందని నిర్మా భావిస్తోంది.

'గ్లెన్‌మార్క్‌ను మరింత వృద్ధి పథంలో నడిపించడానికి నిర్మాతో కుదుర్చుకున్న ఈ వ్యూహాత్మక భాగస్వామ్యానికి సంతోషిస్తున్నాము. సైన్సెస్, డెర్మటాలజీ, రెస్పిరేటరీ, ఆంకాలజీ వంటి ప్రధాన చికిత్సా రంగాలపై నిరంతరం




దృష్టిపెడుతూ, లీడ్ ఆర్గనైజేషన్‌గా ఎదిగేందుకు ఈ ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నాం' అని గ్లెన్‌మార్క్ ఫార్మా చైర్మన్, ఎండి గ్లెన్ సల్దాన్హా అధికారికంగా ప్రకటించారు.

## వాణిజ్యం

### భారత్‌లో 'బ్యాటరీ స్టోరేజీ ఫ్యాక్టరీ' ఏర్పాటుకు టెస్లా ప్రయత్నాలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** గ్లోబల్ ఎలక్ట్రిక్ వాహనాల దిగ్గజం టెస్లా భారత మార్కెట్లో సరికొత్త వ్యూహంతో రాణించాలని ప్రయత్నిస్తోంది. దీని కోసం కంపెనీ 'బ్యాటరీ స్టోరేజీ ఫ్యాక్టరీ' ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు ప్రభుత్వానికి ఫ్యాక్టరీ నిర్మాణం కోసం ప్రోత్సాహకాలు కోరుతూ ప్రతిపాదనలు చేసింది. సోలార్ ప్యానెల్స్, గ్రిడ్ నుంచి విద్యుత్‌ను స్టోర్ చేసుకుని రాత్రి లేదా అంతరాయం కలిగినప్పుడు ఉపయోగించుకునే విధంగా బ్యాటరీలను వినియోగించాలని కంపెనీ భావిస్తోంది. టెస్లా ప్రతిపాదనను ప్రభుత్వం సానుకూలంగా స్పందించే అవకాశం ఉంది. అయితే ప్రోత్సాహకాలు ఉండక పోవచ్చని అధికారులు తెలిపారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లుతెలిసింది. దేశంలో విద్యుత్ సరఫరాకు సంబంధించి బొగ్గు ఆధారితం కావడంతో టెస్లా పవర్‌వాల్ ప్రతిపాదనను తీసుకొచ్చింది.

## 'మహీంద్రా' రెస్సన్ ఏరోస్పేస్ మూసివేత!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్‌నకు కెనడాలో అనుబంధంగా పనిచేస్తున్న 'రెస్సన్ ఏరోస్పేస్ కార్పొరేషన్' తమ కార్యకలాపాలను మూసివేసింది. ఈ విషయాన్ని ఎంఅండ్ఎం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఇబ్బందులు కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముంబై కేంద్రంగా పనిచేస్తున్న ఎంఅండ్ఎంకు రెస్సన్‌లో 11.18 శాతం వాటాలున్నాయి. 'రెస్సన్ ఏరోస్పేస్ కార్పొరేషన్' స్వచ్ఛందంగా తమ కార్యకలాపాలను మూసివేస్తున్నట్లు పేర్కొంటూ కెనడా కార్పొరేషన్స్‌కు దరఖాస్తు చేసుకుంది. అందుకు సెప్టెంబరు 20న ఆమోదం లభించింది. దీంతో కంపెనీ మూతపడింది. ఫలితంగా ఆ సంస్థతో తమ అనుబంధం కూడా ముగిసినట్లు ఎంఅండ్ఎం ఫైలింగ్‌లో తెలిపింది. మూసివేతకు కారణాలను మాత్రం ఎక్కడా వెల్లడించలేదు. కానీ ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ పరిణామానికి ప్రాధాన్యం ఏర్పడింది. రెస్సన్ మూసివేత వల్ల ఎంఅండ్ఎంకు 4.7 మిలియన్ కెనడా డాలర్లు లభించనున్నాయి. 'క్లాస్ సి ప్రిఫర్డ్ షేర్ల' కింద ఈ మొత్తం తమకు అందనున్నట్లు ఎంఅండ్ఎం తెలిపింది. స్టాక్ మార్కెట్లో ఎంఅండ్ఎం షేరు 1.45శాతం క్షీణించి 1,606.70 రూపాయల వద్ద స్థిర పడింది.

## ఇండియా-కెనడా ఉద్రిక్తతలతో ఆ షేర్లలో భారీ క్షీణత..

**ముంబై, సెప్టెంబరు 22:** ఖలిస్థాన్ వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యతో భారత్-కెనడా సంబంధాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ఆ దేశ ప్రధాని జస్టిస్ ట్రూడో ఆరోపణలను భారత్ నిర్ద్వందంగా తోసి పుచ్చినా, పదే పదే అవే నిందలు వేస్తూ మన సహనాన్ని పరీక్షిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇండియన్ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదుడుకులకు లోనవుతున్నాయి. దౌత్య సంబంధాలు తీవ్రంగా క్షీణించిన ప్రస్తుత సమయంలో ఇరు దేశ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడిదారులు ఆందోళన చెందుతున్నారు. కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్, కెనడా పెన్షన్ ప్లాన్‌లు మన మార్కెట్ల లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాయి. అక్కో, జొమాటో, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు సహా ఐటి దిగ్గజాలు ఇన్ఫోసిస్, విప్రో వంటి పలు భారతీయ సంస్థల్లో ఇన్వెస్ట్ చేశాయి. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనతో సిపిపిఐబి హోల్డ్ చేస్తున్న స్టాక్స్ వాల్యూ ఇప్పటికే దెబ్బతిన్నది. ఇండియన్ మార్కెట్లలో మొత్తం 21 బిలియన్ డాలర్లు తాము పెట్టుబడిపెట్టినట్లు యేడాది క్రితమే సిపిపిఐబి నివేదించింది. దీంతో అది ఇన్వెస్ట్‌చేసిన ఇండస్‌టవర్స్, నైకా,జొమాటో, పేటిఎం, డెల్లి వరీ షేర్లు నష్టాల్లో ట్రేడయ్యాయి.



## టెక్ కంపెనీలకు వీసా సమస్యలు

**ముంబై, సెప్టెంబరు 22:** భారత ఐటి కంపెనీలకు అమెరికా వ్యాపారం చాలా కీలకమైనదని తెలిసిందే. అయితే ఇండియా నుంచి అవసరమైన సిబ్బందిని తీసుకురావడంలో అనేక సవాళ్లు ఉన్నాయి. ట్రంప్ హయాంలో భారతీయులకు ఎక్కువగా వీసాల నిరాకరణ జరిగిన విషయం విదితమే. ఈ క్రమంలో దిగ్గజ టెక్ కంపెనీలైన టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రోలు తమ వ్యాపార విస్తరణకు కెనడాను కేంద్రంగా ఎంచుకున్నాయి. ఈ యేడాది జులైలో ఇన్ఫోసిస్ ఉత్తర అమెరికా అనుబంధ సంస్థ ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ కెనడాలో ఐపిఎస్ కెనడా ఐఎన్‌సి అనే అనుబంధ సంస్థను సృష్టించింది. డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్‌పై దృష్టిసారించి కెనడాలో ఉన్న కంపెనీలకు సేవలను అందించాలని ప్లాన్‌చేసింది. దీని కోసం 2024 నాటికి 8వేల మందిని నియమించుకోవాలని భావించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.